తోమాలియ

గ్రంథకర్త్రి:
కవితిలక, కవితావిశారద,
కాంచనపల్లి కనకాంబగారు



ప్రకాశకులు:
శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠము,
బెజవాడ.



1942 [వెల రు. 1-8-0.

రాణించెన్' అని కవయిత్రి స్వీయకవితాసార్థక్యమును బ్రక టించినది. వేదాంతదేశికులు పోతనమహాకవి మొదలగువారిదియు నిదియే మార్గము.

కవయిత్రి జీవితము పరమపవిత్రమైనది. స్వధర్మానుష్ఠానమందుఁ బరమప్రీతి కలది యగుటచే బాల్యమునుండియు భగవద్భక్తి, భాగవత శ్రవణానక్తి, సాహిత్యానురక్తి, కవితాప్రసక్తి యీ కనకాంబగారి యం దుద్భూతరూపములై క్రమక్రమముగా నయనగోచరములై ప్రఖ్యాతములైనవి.

తోమాలియలోని పద్యము లాచంద్రతారకముగా నాంధ్రదేశ మున(బ్రచారము గాఁదగినవి. అందలి సుభాషితము లిమ్మహోమాల నుండి యక్షయముగా స్రవించు మధుబిందువులవలె రసికుల కాస్వాద్య మాన మగుచుండు నని యీ మధుబిందుసందోహము నిందుఁ బొందు పఱచినాము.

బె జ వా డ,
26—10—1942.

ఇట్లు,
శ్రీ త్రిలింగ మహా విద్యాపీఠ పరిషత్తువారు.

త్రోమాలియ తేనెసోనలు

—:o:—

ప్రుటలు.

ఇట్లు,

శ్రీ త్రిలింగమహా విద్యాపీఠ పరిషత్తువారు,

—ప్రకాశకులు.

విషయసూచిక

పుట.



శ్రీభాష్యాయ నమః

శ్రీమత్యా కాంచనపల్లి కనకాంబయా శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ

కనకప్రాసాద సమర్పణమ్

శ్లో॥ తీర్థం కృష్ణానదీ యత్ర క్షేత్రం పాశుపతం మహత్
దైవతే యత్ర వై స్వర్ణదుర్గాంబామల్లికార్జునౌ. ౧

టీక:—కృష్ణానది యెచట పుణ్యతీర్థమో, యెచట క్షేత్రము పశుపతి సంబంధమైనదో, దైవతము లెచటఁ గనకదుర్గాంబా మల్లికార్జునులో యది విజయవాటిక. బెజవాడలో నున్న యింద్రకీలపర్వతంబున నర్జునుఁడు మున్ను తపం బొనరించి పాశుపతాస్త్రము శివుని వలనఁ గ్రహించె నని యైతిహ్యము. కావునఁ బాశుపత క్షేత్రమనియుఁ బర్యాంతరమునఁ బాశుపత క్షేత్ర మనగా శివక్షేత్రమనియుఁ జెప్పవచ్చును. విజయుఁడు పాశుపతాస్త్రము సంపాదించినచోటు విజయవాడ. దేశ్యము బెజవాడ యని యెఱుంగునది.

శ్లో॥ కేంద్రం త్రిలింగదేశస్య, సాంద్రం నానాకలాన్వితైః
స్థితం సాధుజనైః పూతం, పత్తనం విజయాభిధమ్. ౨

టీక:—ఈ విజయవాడ, త్రిలింగ దేశమునకు కేంద్రము (మధ్యభాగము). నానా విద్యలు, కళలు శిల్పము లెఱింగిన వారిచే నిండియున్నది. సాధుజనులకు స్థానమైనది. కావుననే పావనమైనది.

శ్లో॥ తత్పురీసరసీజస్య కర్ణికాయాం యథేందిరా
కనకాంబాకృతో హేమ, ప్రాసాదో భాతి భాస్వరః. ౩

టీక:—ఆ విజయవాడ యను పద్మమునకు మధ్యభాగమునందుఁ (కర్ణికయందు) గనకాంబానిర్మితమయిన సౌధము, "హేమ ప్రాసాదము", కనకప్రాసాద మను పేరుతోఁ గాంతితో లక్ష్మివలె ప్రకాశించుచున్నది.

శ్లో॥ అమృతానందశిష్యా యా సుధామధురభాషిణీ
కర్త్రీ యా జీవయాత్రాయా యోగినీ సుదృఢవ్రతా.

టీక:—శ్రీ కనకాంబగారు "అమృతానంద నాథస్వామి" శిష్యురాలు, అమృతమువలె మధురమైన కవిత్వము చెప్పునది. జీవయాత్ర మొదలగు మహాప్రబంధములు, గురుబోధగ్రంథములు రచించినది. "అమృతసారము" "ఆనందసారము" "హంస విజయము" "స్తోత్రమాలిక" మొదలగునవి పరమార్థప్రతిపాదకము లెన్నియో యామె రచించినవి కలవు. ఈయమ దృఢ వ్రతము గల యోగిని.

శ్లో॥ భవనం, భామణాం, భావా, హైమా నామచ శేముషీ
యస్యా స్సా విదుషీ స్వర్ణ సౌధం శ్రీపతయే దదా. ౫

టీక:—కనకాంబగారి యింటి పేరు కాంచనపల్లివారు. ఆమె పలుకులు బంగారువలె విలువగలవి. ఆమె భావములు నామము ప్రజ్ఞ బంగారువంటివి. అట్టి కనకాంబగారు "కనక ప్రాసాదము" ను దన పేరిట నిర్మించి శ్రీనివాసునకు సమర్పించినారు.

శ్లో॥ అమృతానందనాథేన గురునాథేన నిర్మితమ్
త్రిలింగాఖ్యం పురాపీఠమ్ శ్రీనివాసాధిదైవతమ్. ౬

టీక:—శ్రీనివాసమూర్తి, యధిదైవతముగాగల శ్రీత్రిలింగపీఠమును గురుశ్రేష్ఠులగు నమృతానందనాథులు మున్నే స్థాపించి యుండుట ప్రసిద్ధము.

శ్లో॥ మానసాత్ స యథా స్వర్ణ సౌధే శ్రీపీఠ ముత్తమమ్
హేమాంబా మ్ప్రతిష్ఠాప్య హేమాంబర మతోషయత్.

టీక:—తన మానసమునందు ముప్పు ప్రతిష్ఠించుకొని యున్న గురుపీఠమును శ్రీ కనకాంబగారు తాము నిర్మించిన కనకప్రాసాద నామక సౌధమునందు ప్రతిష్ఠించి, కనకాంబుని సంతోషపెట్టెను.

శ్లో॥ హేమసౌధాధినాథాయ హేమచేలాయ కల్పితా
హేమపద్యమహామాలా హేమహేమాంబయాఽనయా.


టీక:—హేమసౌధమునం దధిష్ఠించియున్న హేమచేలునికొఱకు హేమ హేమాంబ (కాంచనపల్లి కనకాంబ) హేమపద్య మహామాల (బంగారమువంటి పద్యములతో నిర్మించిన మహామాల- (స్తోత్రమాలిక) యను గ్రంథము సమర్పించెను.

శ్లో॥ సద్భక్త్యా మర్పితం భక్త్యా గురవే హారయే యయా
హేమాంబా సా పరం జీయాత్ హేమదుర్గాప్రసాదతః

టీక:—భక్తితో పరమగురుండగు శ్రీమన్నారాయణునకు దన సుమస్తక మును సమర్పించిన శ్రీ కవితిలక కనకాంబగారు కనకదుర్గాప్రసాదము వలన సర్వోత్కర్ష మొందుగాక.

శ్లో॥ దుష్టానాం భీషణం శిష్టతోషణం సాధుపోషణమ్
భూషణం పండితేందానాం సద్విద్యానంతభూషణమ్.

టీక:—శ్రీ [illegible] దుష్టులకు, భీషణము- భయంకరమైనది; [illegible] చేయునది; సాధువులను పోషణము చేయునది; పండిత శ్రేష్ఠులకు భూషణము- అలంకారమువంటిది.



శ్లో. హరిహరవిధిరూపమ్ హ్యార్త్రరక్షిప్రతాపమ్
కలిమలహరదక్షం కామజిత్పత్కటాక్షమ్
పరమమునిభగేయం సాత్వతాం భాగధేయం
పరమపురుష మీశమ్ భావయే వేంకటేశమ్.

పద్యమాలా మహామాలా రసామోదానురంజితా
శ్రీపతే రచితేయం తే హేమసూత్రసమన్వితా.

శ్రీ భాష్యాయనమః
శ్రీ శారదాగురుభ్యోనమః
అస్మచ్ఛ్రీగురుచరణారవిందాభ్యాం నమః.

తోమాలియ

కైసేత

శ్రీమానాయక నీకుఁ
దోమాలియఁ బద్యవితతితో రచియింతుఁ
ధీమంతుల కంఠమున మ
హామహమున వెలయు నది బుధామోదదమై. ౧

పుట్టితి నాఁడు దానవయి, పుణ్యవశంబున విద్యనేర్చి, చే
పట్టితి దేశికాంఘ్రివరివస్య కవీంద్రులకెల్లఁ గానుకల్
వెట్టితి గ్రంథరాజములు, విజ్ఞులు దీవనఁజేయ నెట్టులో
నెట్టుచునుంటిఁ గాలమును నీ భజనంబున నీరజేక్షణా. ౨

ప్రస్తావోచితములు, వి
ధ్వస్తతమస్కములు వస్తుతత్త్వఘనంబుల్
నిస్తుల రసభావధ్వను
లాస్తికులకుఁ బద్యశతము లగుఁ దోమాలెన్. ౩

మ॥ భగవద్భాగవతాంఘ్రిసేవనమె మద్భాగ్యంబుగా వ్రాసిపె
ట్టగఁ బంకేజభవుండు, లౌకికపుబాటల్ వీడి మోక్షంబుఁ ది
న్నఁగఁ జేర్పంగల సద్గురూక్తులను డెందంబందున న్నిల్పి దీ
క్షగ వత్కావ్యములన్ రచించెదను సాక్షాచ్ఛ్రీధరదాసత్కృపన్. ౮

2. మొల్లజయంతి

నెల్లూరు - 8—12—1935

అధ్యక్షోపన్యాసమునందుఁ జెప్పఁబడినవి.

ఉ॥ శ్రీలకు నాలవాలమయి సింహపురంబున వర్ధమానశో
భాలవదార్యగోష్ఠిఁ గవిపండిత భక్తసమక్షమందు భా
షాలలనాసపర్యలఁ బ్రశస్తముగా ఘటియించు సత్క్రియా
జాలము నిర్వహింప ననుఁ జాలఁగఁ జేసిన బాల నెన్నెదన్. ౧

ఉ॥ కేసరిపిల్చె సింహపురికిన్ నను మొల్లజయంతిలో సభా
గ్రాసనమందు నుండ నటులౌఁగద పుట్టినయింట నెందునేన్
జేసెద రగ్రపూజ యది చిన్నదొ పెద్దదొ, యూఁడుబిడ్డకీ
దోసము సైపుఁడంచు వినతుల్ పొనరింతు సదస్యకోటికిన్. ౨

ఉ॥ ధీరుఁడు కొమ్మనార్యుని ప్రతిష్ఠను గీరితి పేరు కొన్న గుం
టూరునఁబుట్టియున్ జనకుఁడున్ బిననాడె చనంగవచ్చి నె
ల్లూరవసించి నేఁ జదువులున్ బతకంబులు సత్కవిత్వమున్
జేరుచు కెంపుఁగంటి నిటఁ బెద్దలు వన్ను ననుగ్రహింప మా
యూరిది యేయటంచు ముదమొందెద శాంత యయోధ్యనుంబలెన్. ౩

శా॥ మా పెద్దల్ పలునాట నాటముగ మున్ మాచెర్లలో వెండి దా
చేపల్లిన్ గడు దానభోగముల వాసిన్ గాంచు వ్యాపారులై
భూమశ్రీవిలసిల్లినారు కళలన్ భూదేవులన్ దేవులన్
గాపాడంగఁ గడంగినారు భృతులన్ గల్పించి మేలెంచుచున్ ౪

శా॥ మామామాతామహు లందినారు మును సన్మానంబు గోల్కొండలో
హేమంబుల్ మణులున్ సువస్తువులు భూమీశుల్ సమర్పింప ను
ద్దామ ప్రేమ హరిన్ భజించిరి మహత్త్వంబంది వేదాద్రిలో
నామం బిప్పటికిన్ వినంబడెడు ధన్యత్వంబు మాకద్దియే ౫

ఉ॥ తా నొక ధర్మవాదిగఁ బ్రథన్ బురమందునఁ గన్న మంగరా
మానుజుఁ డా ప్రతిష్ఠఁ బ్రథమంబున నన్ గవయిత్రిఁ జేసి వి
ద్యానిపుణుల్ కవుల్ యతులుఁ దన్నొగి ధన్యునిఁ జేయ వారి స
న్మానముచేసి చూపె నొకమార్గము నాకును సాధుసేవకున్. ౬

శా॥ రంగారాయనిఁ బంగనామకులపారావారరాకాసుధాం
శుం గీర్తిప్రియు భావుకున్ దలఁతు నే శుద్ధాంతరంగంబునం
దుం గావ్యమ్ములు పత్రికల్ చదువఁగా నూల్కొల్పి నన్నింత దా
నింగా నేఁడు దివంబునుండి కనువానిన్ సాధుసన్మాన్యునిన్. ౭

చ॥ తెనుఁగున మల్లినాథుఁ డన ధీరత వ్యాఖ్యలు వ్రాసి సంస్కృతం
బునకుఁ దెనుంగుచేసి బుధముఖ్యుఁడునా జయమంది క్షేత్రతో
వను గృతులం బొనర్చి త్రిదివంబున కేగియు నౌర యీపురం
బున వెలుఁగొందు సత్కవికి మ్రొక్కెద వేంకటరాయశాస్త్రికిన్. ౮

ఉ॥ పెద్దలలోనఁ బెద్దయయి పిన్నలకున్ జనవిచ్చు పిన్నయై
గద్దెల మాటలాడెడు ప్రగల్భుఁడునై బుధకోటి కండయై
ప్రొద్దులు విద్దెలన్ గడపు ప్రోడయునౌ శివరామయార్యునిన్
వద్దన మానఁగావశమె పండితగోష్ఠిఁ బ్రశంసచేయఁగన్. ౯

శా॥ ప్రస్తావోచితు నేటితిక్కనను సుబ్రహ్మణ్యు బ్రహ్మణ్యుఁ గృ
ష్ణస్తోత్రప్రియునిన్ ద్రిలింగపరిషన్మాన్యున్ గలావేది స
ద్వస్తూపాసనలాలసున్ విమల దుర్భావంశ్యునిన్ సద్యశో
విస్తారున్ వినుతింతు సింహనగరీవిద్వత్కవీంద్రున్ హితున్. ౧౦

ఉ॥ శైవునికూతురయ్యు నృపచంద్రుని శ్రీరఘురామచంద్రు స
ద్భావమునన్ భజించియుఁ బ్రబంధము నాతనిపై రచించియున్

భూవలయంబునన్ గలుగు పుణ్యచరిత్రల నగ్రగణ్యయై
మావనితాళికెల్ల నుపమంబగు మొల్లఁ దలంతు నెంతయున్. ౧౧

ఉ॥ స్వాంతమునందు నమ్ముఁగను జయంతులు సేయుటె కాదు ధర్మదృ
ష్టాంతములట్లు నిల్చిన మహాత్ముల మార్గమునన్ జరించి వి
భ్రాంతులుమాని ఘోరభవబంధవిమోచనముం బొనర్చు శ్రీ
కాంతుని నంతరంగమునఁ గట్టి భజించుట మేలు చూడఁగన్. ౧౨

శ్రీమతి చిల్కపాటి సీతాంబగారికి
గృహలక్ష్మి కంకణముఁ దొడుగు సందర్భమున నాశువుగా
కవయిత్రి చెప్పిన పద్యము.

గీ॥ పలుకుఁదొయ్యలిముంజేతి చిలుకపాటి
సీతమాంబకు లక్ష్మి యిచ్చె వలయంబు
కరము మాటాడు టరుదు కంకణము నిదునె
యుత్త కోడలిదానిపై నాదరమున. ౧౩

3. తిక్కవజయంతి
21—3—1936

కవితిలక, కంచనపల్లి కనకాంబగారికి
తిక్కవరపు లక్ష్మినారాయణరెడ్డి బహూకరణము రు 116.

చ॥ దినదినవర్ధమానమగు తేజమునన్ దెసలెల్ల నిండ వ
ర్తనమునఁ బూర్వసత్కవిప్రథన్ బ్రతివత్సర మీ జయంతులన్
జనము లెక్కఁజేయు ఘనసంఘము సింహపురిన్ గనన్ జిరం
తనమగు నార్యవిద్యలకు స్థానముగాఁ విబుధాగ్రగణ్యమై. ౧

ఉ॥ కవియన బ్రహ్మమాటఁనికఁ గావ్యము తత్ప్రతిపాదకంబు కా
కవుల విడంబనంబు లెటుగాల్చిన నీ కలికాలమందు స
త్కవులవిప్రలంభ రాజములు తత్పరమాచుఁ దద్దై కృపాభావనన్
దవులుచుఁ దీయుటన్ నన నదా కవిప్రాణులు సల్పుచుందిరన్. ౨

గీ॥ వేదశాస్త్రపురాణముల్ వినఁగలేరు
భాష్యసిద్ధాంతముల మదిఁ బట్టలేరు
సద్గురూపాస్తి శ్రిద్ధతో జరుపలేరు
కవివరేణ్యులె తారకుల్ కలిసరులకు. 3

శా॥ నానాసత్కవినామధేయములతో నానాప్రబంధాలఁ గా
వ్యానందంబు పృథగ్జనాదిగతుల బ్రహ్మానంద సంధాయకం
బై నవ్యంబుగఁ బాఱు నాంధ్రపరమార్థైక్యప్రబోధాఖ్య వి
జ్ఞానాంభోనిధిఁ దిక్క సంగమున ముస్గక రెండు పుణ్యాత్ములౌ. ర

శా॥ లేఖ్యామ్నాయము వ్రాసె వ్యాసునటు నక్లేశమ్మునన్ దిక్కయ
జ్వాఖ్యుండౌ కవి భారతీవిభుఁడు నన్నప్పార్య సంసూచిత
ప్రఖ్యాతాంధ్రమహాపథంబున సపర్యాభావనన్ గీష్పతి
ప్రఖ్యుండై మనుమావనీపతికి సామ్రాజ్యంబు నీఁ గల్గియున్. ౫

ఉ॥ నన్నయయన్నఁ దిక్కనయనంగ ద్వితీయమహాకవీంద్రుఁడై
జ్జన్నయనన్ మఱెవ్వరన నాంధ్రులజ్ఞానసుధాప్రవాహసం
పన్నసుతీర్థ భావనను బావననామము లౌనుజుమ్మదే
మన్నను బాత్రభేదములెయా౽ బరమాన్న మ దొక్కఁడౌటచేఁ.

ఉ॥ దాయలు పర్వమం దిడెడు తర్పణమందునఁ దండ్రిపేరురా
దా యని తాను మానఁడు కదా యట రాజమహేంద్రమందు భా
షాయుతు లేల నన్నయకు సల్పరు భక్తి జయంతి నేఁడు రా
దాయిట నాద్యుపే రనుచు ధర్మ ముపేక్ష యొనర్పఁ జెల్లునే. ౭

కం॥ ఆద్యక్షరములు రెండున్
జోద్యంబుగ సమములగుటఁ జూమి తిక్కవరా
ఖ్యోద్యానపారిజాతం
బాద్యులఁ బూజించుఁ దిక్కయజ్వజయంతిన్. ౮

కం॥ నా కీ నూటపదార్లు మ
హాకవి సత్కృతిగఁ దిక్కయజయంతికి న

స్తోకకరివైరిపురమునఁ
జేకొనుభాగ్యంబు కలిగె శ్రీగురుకరుణన్. ౯

సీ॥ కృష్ణభారతముచేఁ గీర్తికెక్కిన ప్రోడ
కవిసార్వభౌముఁడై ఘనతకెక్క
శతవధానఖ్యాతి జగమేలు కవిసింహ
గర్జనంబులకు దిగంతము లదల
నాంధ్రవాల్మీకియై హరిభక్తి ధన్యుఁడు
వాసుదాసనుకీర్తి వసుధ నిండ
నరుదైన బ్రహ్మాండ మాంధ్రభాషను బట్టు
దిట్ట వాగ్దేవతాదీక్ష నూన

గీ॥ పూజ్యులీక సెందతో యాంధ్రభూమి నండ
నాద్యసత్కృతి నాకె చేయంగఁబూన
వారి యాశీస్సుఁ బొందుటవలన జూనె
ఆత్మపదమిత్తు రార్యులు హరియు గురుఁడు. ౧౦

శా॥ నా పుట్టింటను నాకుఁ దోర్లోలుత సన్మానంబు గావించినా
రే పెద్దందన మిందు లేదనుచు మీకే తెల్ల మెవ్వారు గా
నీ పాపం గని ముందు చేతనిడరే యింపైన దేదేని నా
లోపం బెంచక వత్సలత్వమున నాలోకింపుఁడీ సజ్జనుల్. ౧౧

శా॥ ఏకోటన్ దమ వంశకర్తలకు నెంతే యున్నతింగూర్ప నే
ర్పాటుం దిక్కిన యుత్సవంబులకు జల్పంబూని మెప్పున్ నిరా
ఘాటంబౌగతిఁ జెల్లు మాన్యములనుం గల్పించి మేలెంచునా
పాటూర్యాన్వయు లెల్లకాలమును శుభ్రఖ్యాతిఁ బెంపొందుతన్. ౧౨

4. కవక కంకణ తారావళి

మొల్ల - జయంతి

27-12-1936

ఉ॥ పాటియొకింగి సత్కవితభంగు లెటింగి చెలంగి నేఁడు నా
కోటికి కోటికొక్కఁడకుఁ బోవఁగ నేవము గల్గుదాని కీ

నూటపదారు లై దిటి ఘనుం డితఁ డిచ్చె నయాచితంబుగాఁ
గోటవదాన్య కేసరికి క్షోణితలంబున సాటికల్గునే. ౧

చ॥ వెదకినఁ గానరాఁడు పృథివీపతి యొక్కఁడు సత్కవీంద్రులన్
వెదకి యొసంగ నూరయిన వెంటఁబడంగఁ బడంగ నెట్టులో
వదలుచుకోఁగడంగు నృపవర్యుఁ డొకం డెట నుండునో కదా!
ముదితలసత్కవిత్వగుణముం గని పూజ లొనర్ప సాధ్యమే? ౨

ఉ॥ ఎల్లరు మోదమందఁ గవయిత్రిల నేరిచి కోరి తెచ్చి యీ
మొల్లజయంతినాఁడు సభఁ బూజలు సల్పును గంకణమ్మునన్
మొల్లము నిచ్చి నేఁడు బుధముఖ్యుఁడు కేసరి కన్నిసంపదల్
గొల్లగవచ్చు దేవుఁ డనుకూలత నుండెడి నెల్లకాలమున్. ౩

ఉ॥ పండితులున్ గవుల్ నృపులు ప్రాభవము గ్గల పెద్దవార లు
ద్దండకళాపరిపూర్ణులు సదస్యులుగాఁ గనుమాయ ధీర వే
దండములైన జంకుఁ గలదా? యిటువంటి పురంబు! దానిలో
నుండెను పుణ్యపూరుషు లోహో! యనఁబల్కుట నాకు సాధ్యమే. ౪

శా॥ సాకెన్ జిన్నతనాన సత్సభలలో సన్మానముల్ సత్కృతుల్
నాకున్ సింహపురంబు కూర్చి యిది జన్మస్థానమే కాన లో
నే కొంకు న్గొనఁబోక నే నిచట నేమేఁ బల్కినన్ బెద్దలా
గాకంచున్ సయిరింతురో యని నమస్కారంబు లర్పించెదన్. ౫

శా॥ ఏ పుణ్యంబుననో మదీయకృతు లెంతేఁ బెద్దలా సత్కవుల్
గాపాడంగఁ గడంగుట న్విమలవిఖ్యాతాఖ్యనై దుష్కలి
వ్యాపారం బిపు డేపుమీఱె, నిజధర్మాసక్తులున్ జాఱుటన్
స్థాపింపందగు నార్యధర్మమని యాస్థన్ జాటితిన్ మాటికిన్. ౬

ఉ॥ మొల్లజయంతినాడు బుధముఖ్యులునున్, గవయిత్రులు, న్గవుల్
పిల్లలు, పెద్ద లొక్కయెడఁ బ్రీతిగఁ గూడిన గోష్ఠియందు ను
త్ఫుల్లసరోజలోచను, విభున్, రఘురాముని, సంస్మరించి యీ
కల్లజగంబును న్మఱచి కాంతుము స్వాంతమునందు శాంతినిన్. ౭

ఉ॥ పంచుగ పబ్బమంచు, మఱి పర్వమటంచు, జయంతియంచు, రా
ముంచును గృష్ణుడంచు బరము న్దలపోసి తరింతురంచు నె
న్నండొ విధించి రట్లగుట నాదము నిల్వఁగ నేఁడు మొల్లకుల్
బంచుగ వచ్చెఁ జక్కని ప్రబంధము వ్రాసిన దామె చూడరే. ౮

ఉ॥ కుమ్మరివారియింటను జకోరవిలోచన యుద్భవించి, లో
కమ్ముఁ దృణమ్ముగాఁ దలఁచి కంజదళాక్షుని సేవఁ జేయ జ
న్మమ్ము పవిత్రమౌ ననుచు నమ్మి, మహాత్ముని రాముఁగూర్చి గ్రం
థమ్ము లిఖించి చల్లగను దాటెను మొల్ల భవాబ్ధి వెల్లువన్. ౯

ఉ॥ ఏమరుపాటు కల్గుఁగద యెంతటివారికి నెట్టులైన శ్రీ
రాముని సంస్మరింపఁగఁ దరమ్మె మనమ్మును నిగ్రహింప నో
భామినులార! నేఁడయిన బంధవిమోచను బద్మలోచనున్
నేమము మీఱఁ గొల్చి, భవసీరధిపారముఁ జేరు టొప్పగున్. ౧౦

ఉ॥ పూరుషపుంగవుల్ గవులు పూర్వము నేడునుగూడ భారతా
చారము, శీలము, న్దయయు, సత్యము, ధర్మము, నిల్పఁబెట్టఁగా
భారతము, ల్పురాణములు వ్రాసిగఁ జెప్పిరి నేఁడు కొంద ఱా
దారికిఁ గంపఁగొట్టి పెడదారులు దీయుదు రౌర ధీరులై. ౧౧

ఉ॥ కల్లలు బొల్లులుల్ బలికి కాదని యౌనని యెల్లకాలముల్
జిల్లరమాటలన్ గడప జీవుల కెల్లను జెల్లు నాయువుల్
డొల్ల సమస్త మిందు నొకఁడున్ మనవెంటఁ గొనంగఁబోల దో
పల్లవపాణులార! భవభంజనుఁ గంజదళాక్షుఁ గొల్వఁడీ. ౧౨

చ॥ చదివినవార లుండ రిల సాధ్వులలో, నొకవేళ నుండినన్
జదువుట వ్రాయుటే యగును శాస్త్రపురాణములంట వంతగాఁ
జదివిన సంప్రదాయముగ సద్విషయమ్ముల బుద్ధిఁబోవ దే
చదువుల నేర్వ వారలకు సత్కవితాకళనమ్ము కల్గునే. ౧౩

ఉ॥ రెంటను రెంటతో నివలు ధరిత్రిని జొక్కు పత్రీచి వానిలో
నంటెకు పారము న్గురునిషూక్తి నెఱింగి వచింతుఁ జింత లే

కండజయానలార! వినుఁ డందఱుఁ బౌరముఁ జేప్పుఁ బ్రెక్కా, వే
రండిక నొంటుమార్గముల రాదు ప్రశాంతి తరించి మించఁగన్. ౧౪

శా॥ మీరాబాయి తరించె మున్ గృహిణియై, మించెంగదా కన్యయై
ధీరుండైన విదేహునిన్ సులభయున్, దీక్షన్ భవంపుందరిం
జేరెన్ వెంగమ తా వితంతువయినన్, నిశ్శ్రేయసం బందఁగా
దారు ల్పెక్కులు ధీరచిత్తలకు శ్రద్ధం బూనుచో ధారుణిన్. ౧౫

ఉ॥ జాతి ప్రధానమా? గుణము సర్వజనస్తవనీయమౌటచే
నాతియు రామచంద్రుని గుణమ్ములఁ బ్రస్తుతిఁజేసి లోక వి
ఖ్యాతినిఁ గాంచె మొల్ల, కనకమ్మను గమ్మదనమ్మురీతిగాఁ
గైతయు భక్తియుం గలిసి గల్గఁజేయు నఖండమోదమున్. ౧౬

ఉ॥ ఏరులు శూరు లెయ్యెడల నెన్నఁడు పుట్టిననేమి వారిలో
సార మెఱుంగనేరని యసారుల చర్చలతోడనేమి సం
సారము దాటుదారులఁ బ్రచారముచేయు కవీశ్వరుల్ గదా
ధీరులు వారు చేయు నుపదేశ మెఱింగి చరించు టొప్పగున్. ౧౭

చ॥ ఇడుముల కోర్చి సంతతికి నెంతయుఁగూర్చి సుతుండు కూతురం
చెడ మొకయింతలేక భరియించి సమంబుగఁ బెంచు తల్లు లీ
యెడరునఁ గావకున్నయెడ నేఁడిఁకఁ గాతురు భారతీయులన్
కడు విషమంపుకాల మిది కాలునిలీల గ్రసించు ధర్మముల్. ౧౮

శా॥ ఆటల్ పాటలు నవ్వుమాటలు నసభ్యంబైన పొత్తంబులున్
బోటీల్ వోటులు వింతసొంపులును డెంపు ల్తంపులున్ విద్యలై
బోటు ల్నేటికి హద్దులం గడచి గుంపుల్గట్టి పోవంగ నా
ర్భాటంబుం బొనరించుటల్ చదువులే పాశ్చాత్యదుర్వాసనల్. ౧౯

మ॥ మగవా రెట్టెటు సంచరించినను ధర్మం బెప్డుఁ గాపాడఁగా
మగువల్ దీక్ష వహించి యింత దనుకన్ మర్యాదలన్ నిల్పినా
రుగదా! పెంచుట స్త్రీలకు న్గలుగు నేర్పున్ జూతుమే యెందు నీ
తెగువ ల్నేటికి నిక్కలిం గలిగి గోతిన్ జేసెఁబో నాతినిన్. ౨౦

మ॥ పరభాష ల్పరసంప్రదాయము పరప్రారంభము ల్నేటికిన్
బరమంబైన పదంబు నొందుట నసభ్యంబైన మార్గంబులన్

దరుణులొప్పంగ నైరి జీవిక కవస్థ ల్మారంగా నారయన్
బరమార్థంబు స్వధర్మము న్హితము లాపద్ధర్మ మెట్లుండినన్. ౨౧

ఉ॥ రాజ్యము లేలినారు రణరంగములన్ రిపుం దోలినారు సం
పూజ్యత నొందినారలు ప్రబుద్ధులలో జయమందినా రహో
భోజ్య మమర్చినారు తపముం బొనరింపంగ నేర్చినారు సా
మ్రాజ్యపదంబె కాంతలకుం బ్రాజ్య మగు న్గద భారతావనిన్. ౨౨

ఉ॥ సత్యము శౌచమున్ దయయు శాంతియు దాంతియు దానధర్మముల్
ప్రత్యుపచారముల్ గురుసపర్యలు మాధవపాదచింతనల్
ప్రత్యయ మాప్తులందు గృహభాండవిశుద్ధియు శ్రద్ధ, భక్తియున్
నిత్యముం గల్గి పైం జదువనేర్చిన స్త్రీకి సాటికల్గునే. ౨౩

శా॥ కాంతాసమ్మితమాను గావ్యమని తత్కాలంబునం దెంతయో
సంతోషంబును గూర్పనేర్పగ సదాచారంబు వేదంబులన్
గాంత ల్నేరుదు రంచు దెల్పుదు రలంకారజ్ఞు లట్లౌట నో
కాంతారత్నములార ! మీరు గురువు ల్గావందగున్ ధర్మముల్. ౨౪

ఉ॥ వేమకవి త్రైమై మగని వింతగ సంతసపెట్టునట్టి య
య్యామడుది పల్కు పల్కు నిగమార్థముకన్నను మిన్నయౌరా నికె
వ్వాం డది దాంటశక్తుడగు వాండు మనోహరియై మనోహరుం
గూడి స్వధర్మదీక్షం బురికొల్పెడు సాధ్వియుం గావ్యమొక్కండౌ.

గీ॥ గొప్పవంశంబునను బుట్టి గొప్పబుద్ధిం
గలుగు కవిహితం గలవాని ఘనుని సాధు
వినయ మందరు దీమంతు వెలయవిబుధ
పోషు శేకాల పట్టాభిరామునాము. ౨౬

చ॥ సిరియును విద్యయున్ గలుగు సింహపురంబున వర్ధమానసం
ఘరచితగోష్ఠిలో బుధవకాశముసన్ నను పెద్దం జేసి భూ
వరులు నొసర్పలేని విధమంబున సత్కరణం బొనర్చి కే
సరి కిదం దలంగం దెప్పుడు ప్రశస్తమహార్హ విశేషసంపదల్. ౨౭

5 అమృతానందనాథజయంతి

మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ, కవిసార్వభౌమ, ఆంధ్రవ్యాస
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి
కమృతానందనాథ పారితోషిక ప్రదానసమయమున

20–11–1935 యువ సం॥ కార్తిక బ ౧౦.

కం॥ పావనజలపూరిత గో
దావరితీరమున శ్రీపద కులంబున నాం
ధ్రావని గృష్ణాఖ్యను నే
డావిర్భావంబు నన్న పార్యం డొందెన్. ౧

కం॥ వైదికుఁడు, శ్రౌతి, పంచమ
వేదంబుఁ దెనుంగుఁజేసె విశ్రుతముగ, శ్రీ
పాద కవిసార్వభౌముఁడు
మోదంబున ముగురుకవుల మూర్తులు దానై. ౨

కం॥ తాఁదక్కఁ గొడుకు బలి నిడి
యీఁదెన్ భారతమహాబ్ధి నీ కృష్ణుండే
వాదంబు లేల యీతని
పాదంబులఁ గొల్తు రేన్నపై నెక్కు కవుల్. ౩

కం॥ బహుభాష లేల నిన్నున్
బహూకరింపంగఁజాలు ప్రభుఁ డేడీ ని
స్స్పృహుఁడ వయి సుకవిధర్మము
వహించు ధీరుఁడవు నిన్ను వశమే పొగడన్. ౪

గీ॥ నూట పదియారు లివి కావు కోటికోట్లు
అర్చనం బిది కనఁ గనకార్చనంబు
శారదాపీఠ మిది పరిషత్తు కాదు
సకలనుతనామ సత్కవిసార్వభౌమ. ౫



అమృతానందనాథజయంతి

ఆమ్నాయార్థవాచస్పతి వడలి లక్ష్మీనారాయణశాస్త్రిగారికి

అమృతానందనాథ పారితోషిక ప్రదాన సమయమున:

అధ్యక్షులు - శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు
1936.

క॥ వేదార్థ మితఁడు సెప్పును
వేదార్థం బితఁడు వ్రాసె వీరిరువురిలో
భేదం బించుక లే దా
వేదవ్యాసుండె రెండువిధములఁ దోఁచెన్. ౧

శా॥ ఈనాఁ డెవ్వఁడు వక్త శ్రోతయు నెవం డీ వేదశాస్త్రాలకున్
నానార్థంగుల ధర్మమూలము లహో నానాటికిన్ బోవ ల
క్ష్మీనారాయణశాస్త్రి వీరపురివాసిం గాంచి త్రైలింగ్యవీ
తానన్ శ్రోతల దన్వి శిష్టులఁ బ్రతిష్ఠన్ నిల్పె సద్గోష్ఠిలోన్. ౨

ఉ॥ విప్రకులావతంసుఁడు పవిత్రుఁడు మిత్రుఁడు వేదభావమున్
స్వప్రతిభన్ గదున్ వడలివంశకలాపుఁడు నింపె సభ్యులం
దప్రతిమానుఁడై మొగములైదును నెమ్మిని దాఁచివచ్చు గా
రీప్రియపుత్రుఁ డీతనిచరిత్రము చిత్రము కీర్తిపాత్రమున్. 3

క॥ వేదములచిక్కు లెడలిచి
వేదార్థము భారతమున వివరించిన యా
వేదవ్యాసుఁడు కృష్ణుఁడు
గాఁ దెలుగున భారతంబుఁ గల్పించె నోహో. ౪

క॥ కృష్ణుఁడు కృష్ణుఁడు కృష్ణుఁడు
విష్ణుఁడుగా కొరులవశమె వివరింపంగన్
నిష్ణాతుఁ డౌచు గీతల
వైష్ణవతత్త్వంబు నుభయభారతములలోన్. ౫

ఉ॥ కొంతకుఁ గొంత యాట నటు కొంతయె వ్రాసె కవిత్రయం బహో
సాంతము భారతంబును మహాత్ముఁడు కృష్ణుఁడు మున్ను నేఁడు దా

నంతయున్నై రచించె సురలాడెడు భాషను దెల్గుభాషలో
నెంతటిపున్నె మీ సుకవి నెన్నుట నాకు సభాంతరమ్ముననే.

కం॥ నన్నయభట్టారకుఁ డపు
డెన్నికఁ గన్నట్టి రాణ్మహేంద్రిపురిని నేఁ
డున్నతిని వెలుఁగు కృష్ణ క
వి న్నవయుగకర్త నెన్న విబుధుల వింటా. ౭

కం॥ భారతపారావారము
ధీరుం డొకఁ డెవఁడు దాఁటె ధీరుల కెల్లన్
ధీరుఁడు శ్రీపాదాన్వయ
కైరవమిత్రుండుగాక తన్మాత్రలమందున్. ౮

ఆ॥ ఆదరాద్వి రుక్తి యన్నారు ము న్నిపు
డాదరాద్బహూక్తి యయ్యె నౌర
పెద్దలైనవారిఁ దద్దయుఁ బొగడుట
కనకమకు సుకవిత గలుగుఫలము. ౯

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారికి
మహామహోపాధ్యాయ బిరుదము వచ్చినపుడు చెప్పినది

చ॥ గురుఁ డగుటన్ మహాకవులకున్ గని నేటికిఁ జాటినారహో
గురుఁ డనుచున్ మహామహులకున్ నిను నో కవిసార్వభౌమ య
బ్బురమె నిజంబె యాడి రిఁక భూపతు లెవ్వరికైన నీదు శ్రీ
చరణము కృష్ణమూర్తికవిచంద్రమ! వంద్యము తెల్గు సీమలోన్ ౧౦.



౬ పద్య కుసుమాంజలి

(1936) ధాతసం॥ కార్తిక బ ౧౦

మ॥ అమృతానంద గురుప్రతిష్ఠితము విద్యాపీఠ మీ తెల్గు దే
శమునన్ ధర్మముఁ దత్త్వముల్ నిలుప దీక్షంబూని విద్వాంసులన్
శమసంపన్నుల సత్కవీంద్రుల సమర్చల్ సల్పు నిత్యమ్మటుల్
సుమతుల్ దీనినిఁ బ్రోది సేయ నది కూర్చున్ లోకకళ్యాణముల్. ౧

చ॥ కృతయుగఖండ మిక్కలిని శ్రీపతి పీఠము దానియందు సం
తతము గనందగున్ గురుల తత్త్వము తత్త్వము సత్కవిత్వముల్
శ్రుతి విహిత ప్రవర్తనము సూరిజనాప్తవిశుద్ధకీర్తి యా
వతుల కుదాత్తమైన యమనస్కపదంబు ఘటించు బోధముల్. ౨

ఉ॥ పాయనిభక్తితోఁ బతితపావనమౌ నల వేంకటేశ పం
చాయతనార్చనం బహరహంబు ముముక్షులు మంత్రయుక్తితోఁ
జేయుదు రార్ద్రచిత్తముల శ్రీపతిపీఠమునందు దీక్షతో
న్యాయమె కాదె సద్గురులయాజ్ఞల శిష్యులు నిర్వహించుటల్. 3

మ॥ గురుమూర్తిన్ ధరియించి యా హరియె మాకున్ దోఁచి భక్తాళికిన్
స్థిరకళ్యాణముఁ గూర్పఁగాఁ దగినరీతిన్ నిల్పె పీఠమున్
భరియింపన్ దగు దీనినాంధ్రులు శుభప్రారంభసంపూర్తి యీ
శ్వరసంప్రాప్తియు నాత్మతృప్తియును విశ్వశ్రేయమున్ గాంచఁగన్.

ఉ॥ పూతచరిత్రునిన్ భువనపూజ్యుని సద్గురుమూర్తిఁ గొల్చి వి
ఖ్యాతి విభూతిఁ గాంచనగుఁగాని ప్రసిద్ధికి గుంపుదూరి యే
చేతలఁ జేసి రోతపడి చిత్తము తత్తరమొంది కుందనా
నే! తదధీన మీ జగములెల్ల యటంచుఁ దలంచు టొప్పగున్. ౫

మ॥ వరదాలన్ బరమార్థముల్ దొరకునా! శ్రద్ధాన్వితుల్ భక్తితో
గురుదీక్షన్ గొని సాధుసన్నిధిని వాక్కుం గట్టి యానందసం
భరితంబైన పదంబుఁ గన్గొనుట ధర్మం బుత్తమం బేటి కీ
పరిహాసంబగు నద్యమంబు లుభయభ్రష్టత్వసంప్రాప్తికా? ౬

శా॥ వేత్తల్ విత్తులు వారి నిల్పుకొనఁగా విజ్ఞానమున్ బందు సం
పత్తి భారతభూమి కయ్యదియె దౌర్భాగ్యంబగున్ భాగ్య మా
పత్తై నయ్యది కల్గియుఁ జనులు బాధ భ్రాంతి లోకంబులోఁ
గత్తుల్ కత్తులు కల్పికొంచు బహుసంగ్రామాలలోఁ దూలరే. ౭

ఉ॥ ఇక్కడ నేము చిక్కనని యెక్కడ పుట్టిన మొక్కలీం డ్రహో
దృక్కులు తూర్పుదిక్కునకుఁ ద్రిప్పి కనంగన, దిక్కులేని య
ట్లక్కట! పశ్చిమాననుఁడ వయ్యెడ వేలొకొ చూచు మాంధ్యుఁడా
దృక్కుగ నిల్పునట్టి యుపదేశము చేసిన దేశ మిద్దియే. ౮

ఉ॥ ఎంత నవీనశాస్త్ర ముదయించిన నించుకమారు దార్షసి
ద్ధాంతము సర్వకాలముల తత్త్వము శాస్త్రపురాణవేదవే
దాంతములందు నున్నది భవార్ణవతారకమైన చిత్తవి
శ్రాంతిని గూర్చు నర్థులకు సద్గురుపీఠము లెల్లకాలముఁ. ౯

ఉ॥ ధారుణి దేవతల్ గ్రహణధారణముల్ సమదృష్టిఁ బెంచి య
న్నారుగ నాల్గువేదములు నాలుకపై నటియింపఁజేసి క
న్నారుగ మౌనదీక్షలఁ గనంబడనట్టి సువస్తు వెట్టు లు
న్నారము నేటివార మనువారము నిల్పెడి పెద్దభారమై. ౧౦

శా॥ శాస్త్రాభ్యాసము, దేవతాగురునమస్కారంబులేకే యస
చ్ఛాస్త్రిల్ ఛత్రము దాల్చి సిద్ధి నిడు విశ్వాసంబు ఖండింతుగ్రి వా
క్ఛస్త్రంబుల్ గొని పామరుల్ కడు బ్రహర్షంబంద వారింపఁగా
శాస్త్రఁ గానఁగరా మిఁకేమిగతి కృష్ణా, యోగిరాడ్భూషణా! ౧౧

ఉ॥ దేవునితోడఁ బుట్టె మన దేశమున న్నిగమంబు లప్పుడీ
పావనభూమికిఁ దుల ప్రభావమునం దిల లేదు పూర్ణమై
కేవలతత్త్వముఁ దెలిపెఁ గ్రీస్తుకువెన్క నదెన్నినాళ్ళకో
లేవదొడంగెఁ జెప్పునవలేపమునన్ మతిలేనిదేశముల్.

ఉ॥ భావమునందు ముందుగఁ బ్రభావమునన్ బరిపూర్ణులై యహం
భావము మాని దేవుని సమానవిభూతిని గాంచి రార్యులీ

పావనభారతావనిఁ బ్రపంచము నిన్ననె నిద్రలేచి స
ద్భావము లేక యార్యుల నధఃకరణం బొనరించునేఁ డహో. ౧౩

ఉ॥ రెండును రెండు నాలుగు ధరిత్రిఁ ద్రికాలములందు సత్యమం
దుండదు భేద మెందు నెపుడో నచియించినవంచు నమ్మకం
బుండదుగాని శాస్త్రముల నున్నది నిత్యము నిన్ననుండి యె
ల్లుండికి మాఱుచుండు నిపు డుజ్జ్వలమైన నవీనశాస్త్రముల్. ౧౪

ఉ॥ సమ్మతి మ్లేచ్ఛభాషలకు ఛాందసుఁ డప్పకవీంద్రుఁ డిచ్చె ము
న్నమ్మక చెల్ల యెందు వ్యవహారపుహానికి జంకికాదె ప్రా
ణమ్ములు పోవునట్టితరుణమ్మున యావనభాషల న్నిషే
ధమ్మొనరించె శాస్త్రములు ధర్మము తత్త్వముకాచు బుద్ధితో.

మ॥ వ్యవహారంబున కంచు నొప్పుకొన ముంపంజొచ్చెఁ బో కొంప లి
ట్లవుగాదంచన కన్యభాష పరధర్మావేశముంగూర్చి మా
ధవసంసేవల నార్చి లౌకికవుచింతల్ పేర్చి స్వేచ్ఛాసము
ద్భవదుస్తంత్రములందు మార్చి పరమార్థం బెట్లొ పోకార్చుచున్.

ఉ॥ కొల్లగ నిండియున్న దెటకుం జననేల జగాన నెల్లెడం
జిల్లరదారులన్ విడిచి శ్రీగురుసూచిత రాజమార్గమం
దల్లనఁ బోవు భక్తుల కహో మును లందఱుకన్న హాయి రం
జిల్లకమున్ భజించె మెపు డేగునొ ప్రాణము వట్టిమాటలన్. ౧౭

ఉ॥ అన్నియునున్న రాజులకునైనఁ బ్రశాంతి మనంబులోపలన్
మున్న సమర్థుఁ డేని వగచున్ బరిశోధన లెన్నిచేసియున్
మున్న యెఱుంగలే రెటులఁ బోవునొ భూతము లెన్ని భంగులం
దున్నది బ్రహ్మ మీవు నది యొక్కఁడె సూ గురుసూక్తిఁ గన్నచో.

చ॥ కలుగుట దుర్ఘటం బెటులో కల్గినచోఁ బరమార్థబుద్ధి యి
క్కలి ఫలియించి శీఘ్రముగఁ గంబభవాదుల కెంత చేసినన్
గలుగని సత్ఫలంబు క్షణకాలముతోం ఘటియించునంచుఁ బె
ద్దలు వచియించువాక్యములె తారకముల్ భయవారకంబులున్.

శా॥ బాలత్వంబునఁ జిత్త మచ్ఛమగుఁ గాపట్యంబు లేకుండ మా
యాలోలంబగు నాసలన్ గను వదే ప్రారంభమం దల్పమై
స్థూలంబౌఁ గడ యేండ్లు చన్న నటు ముందుం బూర్ణమై తగ్గఁ బో
కాలంబుం జనఁ బ్రాచి పశ్చిమము నిక్కం బిప్డు వర్ధిల్లెడున్. ౨౦

ఉ॥ పౌండ్రికవాసుదేవులు ప్రభావవిహీనులు లోకమందుఁ బె
క్కండ్రు కలిప్రభావమునఁ గ్రాలుట వాస్తవతత్త్వవేత్తలౌ
వాండ్రికు జీవనంబును శుభస్థితియుఁ గఱ వయ్యె నెట్టులై
కొండ్రికో వారు సాధుబుధగోష్ఠులఁ బ్రోచు స్వధర్మనిష్ఠలన్.

ఉ॥ స్థూలము సూక్ష్మమంచు నిరుద్రోవలు ధర్మము, సందు నాద్యమున్
బాలనసేయఁగాఁ దగును పార్థివుఁ డన్యము సాధుసేవలన్
శీలమునన్ ఘటించుఁ గలఁచెన్ గలి రెంటి నికేమి దిక్కు వే
దాలకు ధర్మరక్షకవతారము శౌరి ధరింపకున్నచో. ౨౨

ఉ॥ పావకసన్నిభంబగు భవంబు మనం బతిచంచలం బెటేఁ
బోవు ధనంబు, సంతతియుఁ బోవును గీర్తియుఁ బోవు వెంటరా
వేవియు వేయు నేమిటికి విజ్ఞులు తజ్జ్ఞులు మున్న తెల్పెపెన్
ద్రోవకు సాటిరావు పెఱత్రోవలు పావను జేయ జీవునిన్. ౨౩

ఉ॥ ఏమొనరింప నేమి యగు నీ భరతావని మున్ను నేఁడు నే
మేమిట వన్నెకెక్కినవియే యెటులేనియు నిల్వఁబెట్ట నౌ
నేమరకుండ నాంధ్రజనుల్ పరిపాటి యెఱింగి ధీరులై
సేమము గాంతు రింక పరసీమల కెల్లను దామె నేతలై. ౨౪

ఉ॥ తెల్పెదు పెద్దలం గొలుచు ధీరత లేమి నహంకరించి నేఁ
డల్పులు స్వేష్టవాసనల కడ్డని యెడ్డెలదొడ్డిఁ బెట్టి యే
కల్పములేని జల్పముల కంఠము బొంగుపవోవ నాడి సం
కల్పితనీచసిద్ధులను గాంచి హసించెద రెంత వింతయో. ౨౫

ఉ॥ పాడినపాటె పాడ వినువారికి భారమె యౌను గాకిటుల్
పాడియుఁ బంథయున్ దొలగువారిని దారికిఁ దీయఁదీయఁగాఁ

బ్రాడిరి ప్రాసుచుండి రికఁ బాడెద రెండటో నన్ను బోంట్లు కా
పాడఁగ సాధులన్ భవము పారముఁ జేరుచు సారవాక్కులన్. ౨౬

శా॥ బెంగాలీయుల కాంగిలేయుల కహో విశ్వోపదేష్టృప్రతి
ష్ఠం గల్పించి తదీయమార్గముల నాస్థం బట్టి యాత్మీయ బు
ద్ధిం గోల్పోయిన ముగ్ధ లిద్ధమతులై దీపింపఁ ద్రైలింగ్య భా
షం గుర్వీశ్వరతత్త్వబోధకములన్ సద్గ్రంథముల్ చెప్పితిన్. ౨౭

క॥ అసలే కలికాలము పంచసహస్రములందు జరుగ సంకరమగు నన్
మునలయ్యాలన్న మాటకు,దొసఁగగునని నేటివారుతొడఁగుదు రేమో!

శా॥ యోషాశూద్రులకున్ బురాణము లవెన్నోయుండ గీర్వాణమం
దిక తద్గతభావముం దెలియలేరీ నేటివా రంచు మున్
భావన్ నన్నయభట్టు వ్రాసెను బ్రబంధం బద్దియున్ గ్రామ్యదు
ర్భాషాభూషులఘోషలో నణఁగె సంరక్షించువా రెవ్వరే. ౨౮

ఉ॥ నన్నయ చిన్నయల్ మొదలనన్ దుదిగాఁగల గ్రంథరాజిలో
మున్నతమైన భావములె యున్నవి మొన్నను నిన్న నేడొ య
వ్వన్న! యసభ్యభావము లపతితము పాత్రములందు నచ్చులై
పన్నకు నెక్కి సత్కవులవాక్కులు నొక్కుచు నున్న వక్కటా!

శా॥ ఆచారం బెటో కట్టుబొట్టు నటె తోరియంబోల దార్ఢ్యంబులన్
బ్రాచీనుల్ రసలుబ్ధులోట నెటు సైపంజాతురే కాక యి
ట్లే చెత్తేనియు మోపుగట్టి సభ నెంతేఁ బేరుతో నమ్మ నీ
వాచారంభులప్రల్లదంబులను సైపంజాల రొక్కింతయున్. 30

మ॥ అరయన్ బ్రహ్మమెయౌ రసంబనుచు బ్రహ్మజ్ఞాను లన్నారు దు
ర్భరమౌ గ్రామ్యరుతంబులన్ వినఁగఁ గర్ణంబుల్ గడున్నొచ్చు నీ
శ్వర తొట్లోర్వఁగ వచ్చు బ్రహ్మమె ప్రపంచంబన్మహావాక్యవి
స్ఫురణన్ దాలిమి గొంత పూనఁగను వచ్చున్ గాక చీకాకులో.

ఉ॥ నాహతమా వరాంబికయె నాకల మాడగఁ జేయఁ బోయకే
సిద్ధి వ్రాయుదానఁ దరమే నమటోటికి నిట్టిచో నహం
భావము పూని పల్కు గురుభావములన్ నిజధర్మదీక్షపై
భావము నిల్పుటాంధ్రుల స్వభావముగా విధియింపుదైవమా. 3౧

పారితోషిక ప్రదానము

మ॥ అమృతానందుని పారితోషిక మనన్యప్రాశ్య మీ తెన్గుదే
శమునం దుత్తములైనవారి కది యర్పించి సల్పి త్రిలింగపీ
ఠమునం దర్పణసేయుచుండుదురు నిష్ఠన్ శ్రోత్రియజ్ఞానబీ
జములన్ నిల్పఁగ దిక్ప్రదర్శనముగా సంపన్నభూపాళికిన్.



శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ విజయవాడ శాఖా స్థాపనావసరమున రచింపఁబడినవి.

ఉ॥ ఈశ్వరవత్సరాదిని ఫణీంద్రకలాపు త్రిలింగపీఠమున్
విశ్వజనోపయోగపదవిన్ బెజవాడను నిల్పె దుర్గ స
ప్తాశ్వ సుధాకరుల్ గలుగు నంతటికాలము జ్ఞానబీజముల్
శశ్వదనూనసత్ఫలములన్ వెలయింపఁగ సాధుగోష్ఠిలోన్. ౧

ఉ॥ ఏనుఁగు నెక్కి వచ్చి ద్విజు లెల్లఁ దనుం గొనియాడ నుత్తమ
స్థానమునందు నిల్చి కవిచంద్రుఁడు శ్రీపదుఁ డాంధ్రకృష్ణుఁ డి
మ్మానితపీఠశాఖ బుధమండలిలోఁ గొనియాడె నార్యవి
జ్ఞానము దుష్కలిన్ గడఁ బ్రకాశము దీననఁ గాంచునంచొగిన్. ౨

ఉ॥ నాటకవీశులన్ సభల సన్నుతిఁ జేసి బహూకరించె నా
నాటికి సోమయాజియు ఘనంబుగ రాజగు కృష్ణరాయఁ డా
మాట త్రిలింగపీఠ మసమానముగాఁ గడు నిర్వహించు నీ
నాటికి సాటి దానికిఁ గనంబడ దర్హులఁ బూజసేయుచోన్. 3



బ్రహ్మశ్రీ దెందుకూరి నరసింహశాస్త్రి, శ్రీపాద లక్ష్మీనరసింహశాస్త్రి గార్లకు స్వాగతము

మ. రా. శ్రీ. మంత్రిప్రగడ నరసింహము పంతులుగారు రచయితలు.

ఉ॥ నీ నరసింహ నామ మది నిక్కముఁ జేయఁగఁగాదె, పీఠికా
స్థాన మలంకరింతు, బుధచంద్రుల ఛాత్రులుగా గ్రహింతు, స

మ్మానముఁ గాంతు, వార్యజనమండలియందలి బ్రహ్మవిద్యకుఁ
స్థానమవై ధరించెదవు, శంకరతత్త్వవిశారదత్వమున్. ౧

శా॥ నీ కంఠంబున్ ఘనుఁ డెవ్వఁ డార్తులకు సందేహానలం బార్ప న
స్తోకాద్వైత సుధాసువృష్టి, విబుధస్తోమాంబుధిఁ సోముఁడై
వీఁకన్ బ్రోతువు నిస్పృహుండ వయి యుర్విన్ దేవతాతత్త్వముఁ
సాకల్యం బొనరింతు నీ కిదె నమస్కారంబు ధీరోత్తమా ! ౨

కం॥ కొండవలెఁబండితుల కిల, నండగ నిల్చితివి హో!మహాప్రళయమునన్
బండలు బ్రద్దలుచేసి య,ఖండబ్రహ్మంబు నెదుటఁగనఁబఱతు బళీ! ౩

శ్లో॥ భ్రాతాగుష్య ర్యస్యచ రామశాస్త్రీ, సద్దేశిక స్తార్కికచక్రవర్తీ
సోయంనృసింహోవిబుధేంద్రచంద్రః, త్రిలింగదేశేవితనోతికాంతిమ్.

మ॥ నరసింహుం డొకఁ డగ్రపీఠమున విన్నాణంబుగా నొప్పఁగా
నరసింహాఖ్యబుధేంద్రు లిద్ద ఱిట సన్మానంబునుం గాంచి యె
ల్లరకుం స్వాంతములందుఁ గూర్తురు మహాహ్లాదంబు త్రైలింగ్యదే
శరమానాథులు మంత్రితర్కవిధిశాస్త్రక్షోణిభృత్కోటులై. ౪

7 (అ) అమృతానందనాథజయంతి

1937.

అధ్యక్షులు : శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు

రు 116 లచే బహూకరింపఁబడినవారు

(1) బ్రహ్మశ్రీ దెందుకూరు నరసింహశాస్త్రిగారు, (2) బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీనృసింహశాస్త్రిగారు, (3) బ్రహ్మశ్రీ తాతా సుబ్బారాయశాస్త్రిగారు.

మ॥ అమృతానందునిపారితోషిక మనన్యప్రాప్య మీ తెల్గు దే
శమునం దుత్తములై నవారి కిదియుర్వన్ వచ్చి త్రైలిజ్గ్య పీ
ఠమువారల్ దర్పణ సేయుచుండుదురు నిమ్మన్ శ్రేష్ఠమౌ జ్ఞాన బీ
[illegible] నిల్పఁగ దిక్ప్రదర్శనముగా సంపన్న భూపాలికిన్.

శా॥ భోజాస్థానమునందు నుండఁదగు ముమ్మూర్తుల్ సభామధ్యమం
దోజల్ రాజులు సర్వవిద్యలకు నీయోజన్ సమావేశమై
పూజల్ సత్కృతముల్ గ్రహింతు రఁట నాపుణ్యంబె పుణ్యంబు ని
ర్వ్యాజప్రీతి ననుగ్రహింతు రటకున్ రప్పింప నే నేర్తునే? ౨

శా॥ తీర్థత్వంబు నొసంగఁజాలుదు రహో! తీర్థాళికిన్ వీరు స
ర్వార్థప్రాపకు లిట్టి ధీరులను గుర్వాజ్ఞన్ దలం బూని సి
ద్ధార్థుల్ నేఁడు త్రిలింగపీఠమున నాహ్వానించి మన్నింతు రా
త్మార్థం బిట్టిది గల్గు టిక్కలి ససాధ్యం బెట్లు చేకూరెనో! ౩

ఉ॥ నూటపదారు లిత్తుమని నోట వచింపఁగ సిగ్గు మాకు మీ
బోఁటుల కేడఁ గల్గుదురు పోటికి సాటికి నొక్కకోటియున్
గోటికిఁ జాలదన్న నిటకున్ బ్రసరించిన మీపదంబులన్
మాటికిఁ బ్రస్తుతించుచు ఘనంబగు సిద్ధిని గాంతు మిద్ధరన్. ౪

శ్లో॥ శ్రీపదా శ్శ్రీపదాంభోజమకరందరసాత్మకాః
శ్రీపాదకులసంభూతా స్త్రిలిఙ్గేషు ప్రతిష్ఠితాః. ౫

శా॥ శ్రీపాదుం డితఁ డక్షపాదుఁడు సుమీ శ్రీనారసింహాఖ్యతో
మా పుణ్యంబున నేఁడు రాజిలు సభామధ్యంబునన్ సూర్యరాట్
భూపారాధ్యుఁడు రామశాస్త్రియశంబు న్నిల్పఁగాఁ బొల్చువాఁ
డీ పృథ్విన్ సకలాంధ్రలోకమున కెంతేఁ గూర్చుఁ బ్రఖ్యాతినిన్. ౬

క॥ రాయఁడు మహామహోపా
ధ్యాయుఁడు శిష్యులకు మూఁడుతరములకున్ హృ
ద్ధ్యేయుఁడు సత్కవిగేయుఁడు
మా యతిథిగ వచ్చె నేఁడు మా భాగ్యమునన్. ౭

శా॥ తాతారాయఁడుశాస్త్రికిన్ సముఁడె యేతన్మాత్రుఁ డాంధ్రావనిన్
ఖ్యాతుండై వెయిమోములం బలికి శిష్యవ్రాతమున్ బ్రోచు వి
ద్యాతత్త్వంబు నెఱింగి పూర్ణముగ దివ్యంబైన వాగ్ధోరణిన్
నీతిన్ ధర్మముఁ దెల్పఁజాలు నితనిన్ గీర్తింప నే నేర్తునే. ౮

శా॥ గంగన్ మున్ను భగీరథుం డటులు వేడ్కన్ దెచ్చి యద్వైత వి
ద్యం గల్పించెను జ్ఞాన మాంధ్రులకు నీతం డెంతపుణ్యుండొ వి

నిం గొల్తు న్మది దెందుకూరికులమాణిక్యంబు శ్రీసారసిం
హాలం గుంటూరిపురీనివాసు నిగమాంతోద్ధారకుః దారకుః. ౯

క॥ వేదాంతసార్వభౌముః నిఁ గాఁ దెలియుదు రాత్మవిదులు కలకాలం బీ
శ్రీ దెందుకూరి నృహరిఁ, వా దేలా! యెదుటఁ దోఁచు వాక్పతినిజమా.

క॥ ప్రకటశ్రీపదనరహరి, యొక తార్కికచక్రవర్తి యుండఁగ విబుధా
ళికి నండదండయై నా, స్తిక భయమికనేల యాంధ్ర దేశమునందున్.

కం॥ అరుదగు సమాప్తిబ్బిరుదము
ధరఁ దాతారాయశాస్త్రి దాలిచి వైయా
కరణప్రపంచ మేలఁగ
సురనరభామలకు భయము సుంతయుఁ గలదే. ౧౨

శా॥ విద్యాగంధము లేనివారు కలిలో విశ్వోపదేష్టృత్వమున్
సద్యస్సిద్ధిగఁ బూని యార్షకృతులన్ సంస్కారమున్ జేయుటే
యుద్యోగంబుగఁ బూని తీసెదరు పోనున్నట్టి హాసం బహో
విద్యావంతులనోరు మూసి బుధవిద్వేషంబు పోషించుచుః. ౧౩

ఉ॥ ధీయులు సత్యదృక్కులు మదిన్ సకలంబు నెఱింగి తెల్పన
వ్వారల యాశయంబ్ బెఱుఁగువారికి, వారిని మించి నేఁడు సం
స్కారము చేయువారలకుఁ గావలయున్ గద మూల మార్ష సం
స్కారము సంప్రదాయముగ సాకఁగ నిల్పుఁడు జ్ఞానబీజముల్. ౧౪

చ॥ తనమది సంశయంబుఁ బుడుగఁ దమ్ము భజించిన శిష్యసంశయం
బును విడఁగొట్టి దిగ్విజయమున్ నృపసన్నిధి నొంద దీక్షతో
మునుపటివారు నేఁడు మనశాస్త్రిలు వెలుఁగు పుధీంద్రు తెల్ల వి
ద్యను గడియించి రండుఁగల యందమ్ము చంద్ర మికెందుఁ [illegible]

మ॥ అమృతానదిదగురూ త్తమున్ గొలుచు పుణ్యం బేడ దా నేత్ర పూ
ర్ణముగాఁ బండి యుపన్యాసాధ్యాల [illegible] [illegible] [illegible]
జము రూపొందిన మూఁడుమూర్తుల సమర్చల్ నేయఁగాఁ [illegible]
గ్యము కంటిన్ నరసింహాశాస్త్రులు నిదే [illegible] సమక్షంబునన్. [illegible]

శ్రీ భవాన్యై నమః

శ్రీ అమృతానందనాథ గురుజయంతి
1938.

ఉ॥ వేమరు తెల్పబడెను ప్రబోధములు మున్ను 'గురుం ప్రకాశయే
ద్ధీమహిమాతో సమంత్ర' మని, ధీరు భవార్ణవతారకున్ మహో
ద్దామగుణున్ రవిప్రభు సుధామధురోక్తి వశీకృతాశ్రిత
స్తోముఁ, దమోభిదున్, గురుఁ బుధుల్ వినమించి యుపక్రమించెదన్.

ఉ॥ పెద్దలు పెట్టిపోయినవి పీఠము లెన్నియొ యున్న నేటి యా
పద్దశ మాన్పలే కవి ప్రభావము గోల్పడఁ జూచి ధర్మమున్
దద్దయుఁ బెంప సద్గురుఁడు దా నెలకొల్పెఁ ద్రిలింగపీఠమున్
దిద్దఁగఁ దెల్ప నాశ్రితుల, ధీరుల గౌరవమిట్లు నిల్పఁగన్.

శా॥ ఆచార్యత్రయపీఠముల్ ప్రతిభ నార్యావర్త ధర్మమ్ములన్
బ్రాచీన ప్రతిపాదితంబులను నిల్పం దెల్ప నిన్నాళ్ళు న
ర్వాచీనుల్ ప్రజలున్ బ్రభుల్ వినయసంపద్యుక్తిఁ గోల్పోయి య
య్యాచార్యత్వము నిల్పరై రకట వాచారంభులై దంభులై.

మ॥ మనపెద్దల్ మును దెల్పినట్టివి జగన్మాన్యంబులౌ ధర్మముల్
వినరున్ సల్పరునుం బరోక్తుల సదా వించున్ బరప్రేరిత
మ్ము నిజద్వేషియు నైన డెందమున సమ్మోహంబునుం బొంది స
జ్జనదూరంబగు దారిఁ బోయెదరు శిష్టస్వాంతముల్ నొవ్వఁగన్.

శా॥ శ్రుత్యర్థంబు, స్మృతుల్ ప్రచారము పొసర్చంగాదె? యట్లేమునున్
బ్రత్యుత్థానముఁ జేసి స్వాములకు ధైర్యంబూని యీనాఁడు పా
శ్చాత్యస్వాంతుల శిష్టసమ్మతసదాచారంబునన్ నిల్పని
ష్ప్రత్యూహంబు త్రిలింగపీఠమునఁ బ్రారంభింతు మెన్నెన్నియో.

ఉ॥ వేదము శాస్త్రమున్ గళలు విజ్ఞులు మెచ్చఁగ నేర్పువారికిన్
వేదికలందుఁ బూజ లిడ వేడుక కల్గిన, దానికైన సం
పాదన యుండఁగా వలదె భాగ్యము గల్గినవారి కిందు న
మ్మోదము పెట్టఁ డీశ్వరుఁడు పోవు నెటో సకలప్రచారముల్. ౬

ఉ॥ పెద్దలయందు గౌరవము వేదములందు బ్రిమాణబుద్ధియున్
విద్దెలయందు శ్రద్ధయును వేత్తలయందుఁ బ్రపత్తియున్ మహా
పద్దశలందు ధైర్యము నుపాసనదీక్షయు నిన్నిలేమి యీ
కొద్దితనంబు వచ్చె బుధకోటికి మాటికి మాటలేఁటికిన్.

ఉ॥ ఒప్పులు లేక యుండుటయె యొప్పఁట, యిప్పుడు తప్పు లేమియే
తప్పఁట, సద్గురుల్ చనినదారులు తప్పఁట, సత్యశౌచముల్
తప్పఁట, తాలుకూతలు యథార్థములంట, విధుల్ నిషేధముల్
తప్పఁట, వేదశాస్త్రములు తప్పఁట, గొప్పఁట కొట్టఁ జప్పటుల్.

చ॥ పడమరగాలిదుమ్ము పడి బాటలు గానవు కన్ను, లడ్గులున్
దడఁబడు, వెన్కమాటలు వినంబడ, వారెను గుండె, ప్రొద్దెటో
గడపఁగఁ జూచు, నిద్ది యనఘంబు నఘంబన కాన్య మెండ నె
క్కడ నొకచుక్క చిక్క దెటుగాచుటసొక్కిన మంచిమొక్కలన్ ౹౯

శా॥ గుర్వాశీర్వచనప్రభావమున జంకున్ మాని యాంధ్రాఖ్యమా
నుర్విన్ మానవు లెల్లరున్ దనిసి సద్యోనిర్వృతిం బొందఁగా
నర్వాచీనులచిత్తమందలి యపోహల్ కుంక గ్రంథంబులన్
బౌర్వాపర్యము లెంచి చెప్పితిని విద్వాంసుల్ ప్రహర్షింపఁగన్. ౧౧

మ॥ అమృతానందగురూక్తులన్ దెలుగునం దాంధ్రుల్ ప్రహర్షింప గ్రం
థము లేఁ జెప్పితి, వాని యర్థములు భక్తశ్రేణికిం దెల్పు వ్యా
ఖ్యముగా నియ్యవధానిపీఠమున, గుర్వాజ్ఞన్ సదాశివ్యబృం
దము దేశానఁ బ్రచారమున్ జలుప శ్రద్ధంబూనె నేఁ డెంతయున్. ౧౨

మ॥ మమతాహంతలు వాసనల్ వదలుచున్ మానావమానంబులన్
సముఁడై యెవ్వఁడు సత్రియాగమున భిక్షాదీక్షఁ బంచాబ్దముల్
విమలుండై వహియించె ధీరుఁడయి యీ విజ్ఞుండు సుబ్బావధా
నిమనీషిన్ గురుఁ డోము నెల్లపుడు సందేహాంబులన్ బాపుచున్. ౧౩

ఉ॥ తమ్ములు తోడుగాఁగ నవధానియు వేంకటరెడ్డి సద్గురున్
సమ్మానధీయులై జగమునన్ వెలయింతురి త్రిలింగపీఠమున్

సామ్మ శ్రమంబు చూడక తిరిశుద్ధిగ భక్తులఁ గూర్చుకొంచు; లో
కమ్మున వీరికిన్ జయముగల్గఁగ దీవనసేయుఁ డెల్లరున్. ౧౪

ఉ॥ సార్థకనామధేయమున సాకినఁ దమ్మణి యమ్మవోలె రం
గార్థశరీరధారిణి మదగ్రజ పుత్రివతీలలామ గు
ర్వర్థసమర్పితాత్మ పరమార్థమునం జెయిదోడు నాకు శ్రే
యోర్థిని దాని నెంతుఁ బయి నుండెను రెండవనన్నుఁగా మదిన్. ౧౫

ఉ॥ అంగము లంతరంగములునై కడువేడ్కఁ దిరిలింగపీఠమం
దుం గురుదీక్ష భక్తు లిటు తోడ్పడి నిత్యము వేంకటేశు పూ
జం గలివేళలన్ జలుపఁజాలుట మేలగుఁగాదె వారి కే
భంగము గల్గకుండఁగ సభాసదులార! యనుగ్రహింపరే. ౧౬

సీ॥ లేరు సత్పురుషు; లున్నారన్నఁ గాలంబుఁ
గష్టంబుగా నెట్లొ గడపుచుంద్రు
లేరు విద్వాంసు; లున్నారన్న నేడనో
మాత్సర్యయుక్తులై మసలుచుంద్రు
లేరు ఘో రాజు; లున్నారన్నఁ బేరాసఁ
గరము కరగ్రహాకాంక్ష నుంద్రు
లేరు వదాన్యు; లున్నారన్న సేవాను
కూలురై యిత్తురు కొంతకొంత
ఎట్లు ధర్మంబు నిల్చునో యింకమీద
రాజులకుఁ బట్ట దేదియుఁ, బ్రజలు జడులు,
దేశనాయకు లలసిరి దిక్కులేక
కవులు తారకు లింక నీ కలి నరులకు. ౧౭

పారితోషిక ప్రదానము

సీ॥ ఒకనోటివిూదుగా సకలభారతము నాం
ధ్రమునఁ బల్కఁగఁజాలు దక్షుఁ డొకట
వేదార్థభావంబు విప్పిచెప్పంగ వా
చస్పతి యనఁజాలు చతురుఁ డొకట

భాష్యకారుం డక్షపాదుండు పాణిని
యన నొప్పు మూర్తిత్రయంబు నొకట
జయపూర్ణమహారాజచంద్రవిక్రమదేవ
ముకుళిత శ్రీకరాంబుజము లొకట
మున్నధిష్ఠించు గురుపీఠముననె బళిర!
నిన్నుఁ బూజించుభాగ్యంబు నేఁడు గలిగె
దేవతలఁబోలు సభ్యులభావ మలర
సరసవాక్సాంద్ర! వేంకటేశ్వరకవీంద్ర! ౧౯

చ॥ హరిహరులట్లు శంకరుఁడు నంబయు నట్టుల నెల్లవెంటలన్
దిరుగుచు నేకమై జగదధీశుల కప్పము లందుకొంచు దు
స్తరభవవార్ధిఁబోల్ శతవధానశతంబుల దాఁటిమించు నీ
తిరుపతి వేంకటేశకవిధీరుల గౌరవ మేరికా నిలన్. ౨౦

సీ॥ పంచమామ్నాయంబు ప్రజలెల్ల మెచ్చఁ బా
డించి రంగాల నాడించినారు
శతవధానముల విస్మృతపూర్వములను జూ
పించి పండితుల మెప్పించినారు
దేవ్యంకితంబు ద్వితీయభాగవత మ
ర్పించి సద్గురునిఁ బూజించినారు
ఆబాలగోపాల మాంధ్రిలోకంబు నూ
రించి పద్యముల వర్షించినారు
దిట్టలై తాకువారల నెట్టి యెట్టి
పెట్టిదపు వేళలను దమ పెట్టునిలుపు
కొనుచుఁ గవిలోకమున కెల్లఁ గొలఁది బుద్ధి
లైరి తిర్పతి వేంకటేశ్వరకవులు. ౨౧

శా॥ నూలుంబోగునఁ దప్పుతానుగద చంద్రుండున్ నేఁ గళాపూర్ణ భూ
పాలోత్తంసవతంసమునిన్ రసికమాద్యద్విద్వదాశీర్వచోందు వా
గ్లీలాకేళి సుధాపరిప్లుతవిబుధున్ గీర్వాంగనావల్లభున్
బాలున్ నాటువవార్ల వేంకటకవిన్ మంత్రిప్తునిన్ జేయుటన్.

ఉ॥ పద్యముఁ జెప్ప వేలిడెదు పార్థివు లెంతటో యుండ భక్తి నేఁ
బద్యము చెప్పి యిచ్చు నొకపాటి గ్రహించుట దాక్షిణ్యమందు నై
వేద్యము దాసురా లిడిన వేదికపైఁ దులసమ్ము గొన్న య
ట్లాద్యుఁడు వేంకటేశుఁడు మహాకవి నన్ను ననుగ్రహించుటల్. ౨౩

ఉ॥ ఓడుటయన్న నోర్వని మహోద్ధతుఁ డీతఁడు వేంకటేశుఁ డీ
నాఁ డనివార్యమైనకతనన్ గెలుపోటములందు నేరికిన్
నాడెకు తగ్గకుండు కదనంబున దేశికుతోడ నాడు వా
మోడఁగ నొక్కరొక్కరికి నొండు వచింపఁగ నెంతవారలున్. ౨౪

ఉ॥ ఏరులు పొంగిపార నెవరేమియొనర్పఁగఁ జాలువా రహో
దూరమునుండి మ్రొక్కెదరు దోసిట కుంకుమ పూలు చల్లుచున్
ధీరులు మీరు పోర నికఁ దెల్పెడువారలు లేరులేరు మీ
వైరముమాన్పి మాకు భగవంతుఁడు మేలొనరించుఁగావుతన్. ౨౫

శ్లో॥ భోజస్యేవ ముఖాంభోజమ్ యస్య దృష్ట్వా మహాకవేః
భవంతి కవయ స్సోఽద్య వేంకటేశః ప్రపూజ్యతే. ౨౬

━━━

శ్రీ భాష్యాయ నమః

అమృతానందనాథ గురుజయంతి

విజయవాడ—1939

ఉ॥ మానసచక్రమున్ దగిలి మానులు మున్నది యెందువ్రాలె న
ద్దానిని నైమిశం బని సదా యట సల్పిరి సత్రయాగ మీ
స్థానము కృష్ణనామమునఁ దా విజయం బిడుఁ దెల్గు భూమికిన్
గానఁ ద్రిలింగపీఠ మిట నాటితి మిందునె నిల్చె డెందముల్. ౧

చ॥ తిరుమల శ్రీనివాస వినుతిన్ జెలువొందెడు కల్పశాఖికిన్
గురువరుఁ డంటుకట్టి యెటొ కుండకు దింపిన దానిఁ దెచ్చి యీ
పురమున నాటినాము సురభూజము సద్ద్విజసేవ్య మిద్ది శ్రీ
కరము త్రిలింగపీఠ మని ఖ్యాతి వహించు జగద్ధితంబుగన్. ౨

ఉ॥ ఏము త్రిలింగపీఠమున నెంతయుఁ బూనిక సత్కళాన్వితుల్
క్షేమముగా స్వవిద్యలను శిష్యుల కీఁ దగు దారు లన్నియున్
సామములోడఁ దెల్పుదుము సర్వజనుల్ దరియింప బీజముల్
భూమిని నిల్పి పుణ్యమునఁ బొం డిఁక నేటికి రెండు మాటలున్. ౩

ఉ॥ జంకి కదా ద్విజోత్తములు శాస్త్రము వీడుచు నన్యభాషకున్
గింకరులై స్వధర్మముల నెట్టుచుఁ బట్టిరి మ్లేచ్ఛధర్మ మీ
వంకరమాన్పి బుద్ధులకు భారత సంతతి నెప్పటట్ల ని
శ్శంకతఁజేయు ధీరులఁ బ్రశంస యొనర్చెద మాటిమాటికిన్. ౪

ఉ॥ బాపలు రాజు లూరుజులుఁ బాదజు లిక్కలి నెల్లవారలున్
బాపులెయై స్వధర్మమును బాసి స్వరూపము మాసి వాసికై
యేపనియేని చేసి యెటులే సిరికై యొనరింతు రోసమో
శ్రీపతి నీవుగా కెవరిచే నగు నీ సడిఁబాపి ప్రోవఁగన్. ౫

ఉ॥ దేవుని "ద్రోసిరాజ"ని సుధీవరులన్ దెగనాడి శాస్త్రపున్
ద్రోవలఁ గంపఁగొట్టి వినుతుల్ పొనరింతురు లాతివారి, దు
ర్భావులు వారి మాటలను బట్టి చరింతురు లోకమాత్రులో
నేవము బుట్టు ధీరులకు నీశ్వర! దిక్కెవఁడీవు దక్కఁగన్? ౬

మ॥ అధికారంబును మించి కృత్యములఁ జేయంబూను బాలుండు దా
నధికారోచితమైన కృత్యముల జేయంబోడు లోలుండహో
యధికారంబును వీడి నీచకృతిఁ జేయం జూచు మూఢుండు మా
యధికారంబున మమ్ము నిల్పఁగదె దేవా! ధన్యులం జేయుచున్. ౭

ఉ॥ వింతలులేవు విజ్ఞులకు వీరుల కెత్తఁటిఁ గృత్యమెల్లఁ గా
వింతురు శాంతచిత్తముల, వేడుకకై భగవంతుఁ డెప్డు ని
శ్చింతగ నింతలంతలుగఁ జేయుచు జీవులఁబట్టియాడు, నే
వింతము వాని, నింకెవరి వేసము లేమి యొనర్చు దాసులన్. ౮

ఉ॥ వేదము శాస్త్రముల్ గళలు వేత్తలు తీర్థము సంస్కృతంబు ని
మ్మేదినికీ సమంబగుటఁ మేలగు ద్రావిడు లాంధ్రు లేకమై

వేదికఁగూడి సత్కళల వృద్ధికినై కృషి సల్పఁ డేఁటికే
భేదము వాదముల్ శ్వపచవృత్తికినై మది ఖేద మక్కటా!

ఉ॥ వాదము భేదముల్ మఱచి పండితులెల్లరు కర్మభూమిలో
మోదముతో స్వధర్మమును ముఖ్యముగా నిడికొంచు మించి ని
ష్ఖేదపదంబుఁ గాంచుటయె కీర్తికరంబగు మున్ను పెద్ద లా
మాదిరి భారతావనికి మంగళముల్ సమకూర్చి రన్నిఁటన్. ౧౦

మ॥ పరవస్తుప్రతిభుల్ మహామహులు శుంభత్కీర్తులాంధ్రోర్విక
వరభూషల్ పరవస్తుపండితులు నిల్పంబెట్టుటే కాక త
ద్గురుతన్ మించుటఁ బ్రన్నపాలువయి నీకున్ మా త్రిలింగాఖ్య స
ద్గురుపీఠంబున నగ్రపీఠమున దక్కెన్ బూజ రామానుజా!

శ్లో॥ మానసే మందిరే యస్య శంకర శ్రీ గురుశ్శివా
శ్రీరంగే మంగళే నిత్యం ప్రపూజ్యం తే ప్రతిష్ఠితాః. ౧౨

శ్లో॥ నృసింహ భారతిచ్ఛాత్రో గురుభక్త శిఖామణిః
పీఠే త్రిలింగపీఠేఽగ్రే సుబ్రహ్మణ్యః ప్రపూజ్యతే. ౧౩

శా॥ ఖ్యాతుం డౌదువు వావిలాల కులమం దాంధ్రావనిన్ సర్వ వి
ద్యాతంత్రమ్ముల బ్రహ్మసూత్రముల సారాంశమ్మునుం దెల్పి నా
వో తత్త్వజ్ఞ! శివావధాని బుధ! సద్యోగమ్మునన్ నిన్ను ని
ర్ణేతన్ జేసె త్రిలింగపీఠ మిది కర్తృత్వమ్ము రూపింపఁగన్.

చ॥ ఇటునటుఁ బారఁజూచి యిదియేసుమి పార మటంచుఁ బల్కు వా
క్పటిమఁ గలట్టి ధీరుఁ డవికారుఁడు నైన శివావధాని నేఁ
డెటులొ లభించినాఁడిట సభేశుఁడుగాఁ గఁ ద్రిలింగ పీఠమం
దిటునటుఁ జూడనేల జగమెల్లెడ నాంధ్రులకీర్తిఁ జల్లుడీ. ౧౪

శా॥ ధీరుల్ గావలె విద్యలంగళల వృద్ధింజేయ శ్రీరామ చం
ద్రారెడ్డిప్రభృతుల్ కడంగ మన యాంధ్రంబందు వైజ్ఞానిక
ప్రారంభమ్ములు నెగ్గు టబ్బురమె మీరల్ వీరలున్ వారలున్
జేరన్ భారతవర్ష మర్హమగు వాసిం గాంచు విశ్వంబునన్.



గురుజయంతి

(1940 సం॥ నవంబరు 23, 24, 25 తారీఖులలో)

అమృతానందనాథజయంతి సందర్భమున

బ్రహ్మశ్రీ పండితప్రవర మల్లాది రామకృష్ణ విద్వచ్ఛయనులుగారికి రు 116 లును,

బ్రహ్మశ్రీ 'కళాప్రపూర్ణ' జనమంచి శేషాద్రిశర్మగారికి
'మహాకవి' బిరుదము రు 116 లును,

మధ్వశ్రీ కాశీ కృష్ణాచార్యులుగారికి
'సాహిత్య ధర్మస్థాపక'యను బిరుదమును రు 116 లును సమర్పింపఁబడినవి.

ఆంధ్ర కవయిత్రి శ్రీమతి గుడిపూడి యిందుమతీదేవిగారికి
'కవయిత్రీమణి' యను బిరుద మొసఁగఁబడినది.

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ పారితోషిక ప్రశంస

క॥ శ్రీ విజయవాడ మర్గా, దేవీకరుణార్ద్రదృష్టి ధీరవరులకా
నేవేళఁ గనకవృష్టి సుధావృష్టియుఁ దుష్టిపుష్టి ధర్మముఁ దపమున్.

చ॥ ఇదియె త్రిలింగపీఠము, కవీంద్రులు వీరె, సమస్త దేవతా
స్పదమిదె సత్కళల్ చెలఁగుపట్టిదె ధీరుల కూతకట్టి యి
య్యదె సకలాంధ్రభూమి కిది యాఁగద గుండియ పండితాళి సం
పద యిదె కర్మభూమికి శుభంబిదె యియ్యదె ధర్మబీజముల్. ౨

శా॥ కర్మిష్ఠుండు రామకృష్ణబుధుఁ డిక్కాలంబునన్ ధీరుఁడై
ధర్మారంభ మొనర్చి శాంకరము దత్త్వంబున్ విమర్శించు దు
ష్కర్ముల్ దుష్టమతప్రచారమును బెల్చం జేయు శిష్టాళికిన్
శర్మంబుల్ ఘటియించు నింతటిప్రతిష్ఠం గాంచిరే యెవ్వరున్. 3

సీ॥ [illegible] నోటివిడుగా సకలభారతము వారి
ధ్రిముఖమునఁ బల్కఁగఁజాలుం దత్కరుఁ డొకట
వేదార్థ[illegible]ంబు విప్పి చెప్పంగ వా
చస్పతి [illegible] చతురుఁ డొకట

భాష్యకారుం డక్షపాదుండు, పాణిని
యనఁ జెప్పు మూర్తిత్రయంబు నొకట
శతవధానఖ్యాతి జగ మేలు కవిసింహ
వేంకటశాస్త్రి కవివరుఁ డొకట

గీ॥ మున్న ధిష్ఠించు గురుపీఠమున నె బళిర !
నిన్నుఁ బూజించు భాగ్యంబు నేఁడు గలిగె
దేవతలఁబోలు సభ్యులభావ మలర
శ్రీ కృపావర్మ జనమంచి శేషశర్మ! ౪

సీ॥ బ్రహ్మాండ మంతయుఁ బాణిపల్లవమున
నమరంగఁ దెనుఁగున నాడె నెవఁడు
రామాయణంబుఁ గరామలకంబుగాఁ
జేకొని యెవఁడు వాల్మీకి యయ్యె
భాగవతార్థంబుఁ బల్కంగఁజాలె నె
వ్వండు శ్రీగోవిందపాదభక్తి
లలితాంధ్రభాషలో లలితామహత్వంబు
దీక్ష రచించిన ధీరుఁ డెవఁడు

గీ॥ బుధుల మెప్పించు శ్రీకలాపూర్ణుఁ డెవఁడు
జగతి జనమంచి శేషాద్రిశర్మ నేఁడు
నాదు గురునాథుపేర సన్మానమునకుఁ
బాత్రుఁడై వచ్చి కొంట మద్భాగ్యగరిమ. ౫

క॥ శ్రీకరము కీర్తికరము మ,హాకవి బిరుదంబుఁ దగిన యట్లిచ్చెను సు
శ్లోకత్రిలింగపీఠము, నీ కో శేషాద్రిశర్మ నిరతముఁ దాల్పన్. ౬

శా॥ అధ్వం బించుక దోఁపకెల్లెడ నధర్మాంధ్యంబు వ్యాపింపఁ ద
ద్విధ్వంసం బొనరింప బోధములు గావింపంగ, నుద్యుక్తుఁడై
మాధ్వీస్వాదుకవిత్వతత్త్వగరిమన్ బ్రాణంబులం గూర్చు నీ
మధ్వశ్రీ యుతకృష్ణసత్కవికి సమ్మానం బివే యంజలుల్. ౭

ఇం దు మ తీ దే వి

మ॥ కవయిత్రీమణి నైతి నిందుమతి భాగ్యంబిద్ది యీ గోష్ఠిలో
నవురా! యెంతటి కీర్తి వచ్చె నళి! కావ్యంబుల్ సతీధర్మసం
స్తవనీయంబులు పల్కుచుంౘ సతులకుంౘ దత్వంబు రూపింపు మో
కవయిత్రీమణి! సర్వసంపదలు గల్గంజేయు నీ కీశుఁడే. ౯

బ్రహ్మశ్రీ పండితరాజ రాజేశ్వర శాస్త్రిగారికి
'సర్వతంత్ర స్వతంత్ర' బిరుద సన్మానసందర్భమున

శ్లో॥ శ్రీశైల శ్శేషశైలశ్చ కృష్ణా గోదావరీ శుభా
ఖ్యాతాః పూతా స్త్రిలింగేషు భూతలే చైవ శాశ్వతమ్.

శ్లో॥ కృష్ణత్యాగజగన్నాధరాజత్రయవిరాజితః
విద్యారణ్యాగ్రగణ్యోఽయం దేశ స్త్రైలింగ్యసంజ్ఞికః. ౧౦

శ్లో॥ వ్యాఖ్యాతా మల్లినాథశ్చ విద్యానాథమహాకవిః
అన్నంభట్టాదయో హ్యంధ్రాః హరిశాస్త్రీచ శాబ్దికః ౧౧

శ్లో॥ రాజేశః ప్రాజ్ఞరాజేశ స్సురేశగురుసన్నిభః
సర్వతంత్రస్వతంత్రశ్చ రాజరాజేశపూజితః ౧౨

శ్లో॥ సర్వతంత్రస్వతంత్రాయ ధీరశాంతాయ తేజసే
లక్ష్మణార్యతనూజాయ సర్వజ్ఞాయ నమోనమః. ౧౩

శ్లో॥ సాంగం వేద మధీయం తే కాశ్యాం యస్య ముఖాంబుజాత్
సోఽయం పండితరాజోఽత్ర రాజేశః పూజ్యతేఽధునా. ౧౪

శ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారి సన్మానప్రశంస

కం॥ పండితుఁడుఁ, గవి, యుపాధ్యా
యుండై పెక్కండ్లు కీర్తియుతుఁడై, నెల్లూ
ర్మండలమున నభినవతి
క్కండని ఘనమ్మలనఁగ నెగడు ఘనత యల్పతియే. ౧౫

కం॥ కవివరుఁడుఁ గవిహితుండును,
గవిపుత్త్రుఁడుఁ గవివరుండుఁ గవిగేయుండున్
భువి దుర్భాష్యయవార్ధికిఁ
గుణలయమిత్త్రుండుఁ గృష్ణగురుమిత్త్రుండున్. ౧౬



శ్రీ భాష్యాయ నమః

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ గురుపరంపర

విజయవాడ

14—11—1941

గీ॥ ఆదికాలంబునందు మఱ్ఱాకుపైన
బాలుఁడై పవ్వళించి యంబాముఖమున
భాగవత మర్థపద్యానఁ బడసె నెవ్వఁ
డాదిమగురుం డతండు నారాయణుండు. ౧

గీ॥ దిక్కుతోఁచక తమ్మిగద్దియను జేరి
లోతుపాతు లెఱుంగక చేతఁగాక
పద్మనాభునిచేత "తప తప" యనెడు
పలుకు విన్నట్టి యాదితపస్విఁ గొలుతు. ౨

గీ॥ కౌశికునిబ్రాతిబల మెల్ల గంగఁ గలిపి
బ్రహ్మతేజంబు వెలయించు బలియుఁ డెవఁడు
సవితృవంశాన కెవ్వఁ డాచార్యపదవిఁ
దాల్చె నట్టి వశిష్ఠసత్తముని దలఁతు. ౩

గీ॥ దివికి నేగినఁ దన్నుఁ గన్నవను గాంచు
శక్తి గల్గిన సుతుఁ గన్న శక్తి గల్గు
"శక్తి" నాల్గవయాచార్యు భక్తిఁ గొలుతు
నంబ పేరిట ఘనుఁ డెవ్వఁ డనఘుఁ డొరుఁడు. ౪

గీ॥ పాప మంటకయుండ నా పల్లె పిల్ల
కడుపునను వ్యాసమూర్తినిఁ గన్న మేటి
తత్త్వనిష్ఠుండు సత్తపోధనుఁడు పార్వ
తీశపదసేవకుండు పరాశరుండు. ౫

గీ॥ పంచె వేదంబు, రచియించె భారతము; పు
రాణములు చెప్పె; బ్రహ్మసూత్రములు చెప్పె
స్త్రీనిఁ జేపట్టకయె మహర్షిని శుకుఁ గనె
వ్యాసుఁ డన వేఱె? యతఁడె నారాయణుండు. ౬

గీ॥ సప్తదినములలోన మోక్షమువ కనిపె
శరణుఁ బొందిన యొక రాజచంద్రు నెవఁడు
లింగభేదంబు నెఱుఁగఁడు సంగి గాఁడు
శుకమహర్షికి సాటి వేఱొకఁడు గలఁడె. ౭

గీ॥ కారిక లవెవ్వనివి మోక్షకారిక లగు
పల్కు లెవ్వని వుపనిషద్వ్యాఖ్యసమము
లతఁడు శ్రీ "గౌడపదుఁడు" దివ్యతపఃప్రభావుఁ
డాత్మసౌభాగ్యభోగనిత్యానుభవుఁడు. ౮

గీ॥ గుహ వసించియు బ్రహ్మాండకోటి నెవ్వఁ
డాకళించి జగద్గురునంతవాఁడు
శిష్యుఁడై తన్ను భజియింపఁ జెప్పెఁ దత్త్వ
మున్న దున్నట్లు గోవిందయోగివిభుఁడు. ౯

శా॥ సర్వజ్ఞుం డన శంకరుం డనఁగ విఖ్యాతశ్రీయశుండ్ గూర్పఁగా
నుర్విన్ దుర్మతసంతతిన్ దునిమి శ్రుత్యాదివద్దత్త్వంబు హృ
త్పర్వంబౌనటు భాష్యపంక్తులను జెప్పంజాలె నాచార్యుఁ డం
తర్వాణుల్ వెఱఁగంది మ్రొక్కు లిడి యద్వైతంబుఁ జేపట్టఁగన్.

వ॥ ఇయ్యాచార్యపరంపరలోఁ బ్రాచీనులందుంబోలె నర్వాచీనుల
యందును గొందఱు నన్యాసులును, గొందఱు గృహస్థులు నుందురు.

గృహస్థులుగ నుండువారలు, శ్రీ విద్యాధురంధరు లనం బ్రథితు
లైన ధీరు లెందఱో గలరు. అందు, ౧౧

క॥ శ్రీవిద్య బ్రహ్మవిద్య మ, హావిద్యయనంగఁ బాదుకాంతంబగు దీ
క్షావిధిఁ బెద్దలు దాల్తురు, కైవల్యప్రదము సిద్ధికరము జగమునన్.

క॥ నతియున్ నుతియున్ లేకయ, యతులటు నీ పూర్ణదీక్షనలరిన గురు లా
నతభక్తకోటి కిచ్చెద, రతిలోకంబైన పద మనాయాసముగన్.

ఉ॥ భూపతి సేవ్యుఁ "డచ్యుతుఁడు" భూసురముఖ్యుఁడు, పాదుకాంతదీ
క్షాపరతంత్రుఁ డాప్తజనకల్పక మాంతరదృష్టిదీపసం
దీపితసర్వతంత్రుఁడు, సునిశ్చితతత్త్వుఁడు శిష్యకోటిహృ
త్తాపనివారకుండు ప్రథితప్రతిభాయుతుఁ డాఢ్యుఁ డన్నిటన్. ౧౪

మ॥ అతిలోకప్రభుఁ డాప్తరక్షకుఁడు "కృష్ణానందనాథుండు స
మ్మతుఁడై శిష్యుల, కాతతాయిగిరిజంభారాతియై, సంతత
స్తుతసంపూజితశక్తితార్చితమహాదుర్గాపదుండై జగ
న్నుతుఁడై మించెను సత్ప్రయోగములఁ దన్నుం భూతముల్ గొల్వఁగన్.

గీ॥ తనదు "మల్లాది" బిరుదు సార్థకము గాఁగ
బాహుబలజితవైరియై ప్రబలదీక్ష
నచ్యుతుం డన రాముండు ననఁగ నెగడె
నెల్లకడలందు మా పరమేష్ఠి గురుఁడు. ౧౬

మ॥ పరకోరాడ సుధాపయోధి విధుఁడై వాణీపుమాకారమై
పరమేశప్రతిమానుఁడై జపతపస్స్వాధ్యాయలోలాత్ముఁడై
సురభాషాకవిచంద్రుఁడై సకలుఁడై సుశ్లోకుఁడై మించె సు
స్థిరుఁడై యచ్యుతరామపూజ్యుఁ డగుచున్ శ్రీరామచంద్రుం డహో.

ఉ॥ తా మదిఁ గూర్చినట్టివి శతంబులు ధారణపట్టి పద్యముల్
ధీమహితుండు వ్రాయుఁ దనతీరిక వేళల సంస్కృతాంధ్రముల్
ఈమెయి సత్ప్రబంధము లవే యొకనూటికి మించియున్న వు
ద్దామయశుల్ కవీంద్రులు నెదన్ ముద మొందఁగ నెందు నేటికిన్.

మ॥ తనసాహిత్యము గానభంగులు కవిత్వప్రౌఢిమల్ ధీరు లెం
దు నపూర్వంబు లటంచు మెచ్చఁగ వరేణ్యుండైన శ్రీ శిష్టు కృ
ష్ణాని గృష్ణున్ మును గృష్ణుఁ డట్లు కొలిచెన్ గోరాడరాముండు శి
ష్యునకున్ సద్గురుమూర్తికిన్ గలిగె సద్యోగంబనన్ బండితుల్.

శా॥ రామస్వామిబుధుండు "హింగు" కులపారావారనీహారరుక్
స్తోముం డాఢ్యుఁడు మంత్రదీక్షల నగస్త్యుం డంబికాపాదపూ
జామాహాత్మ్యధురంధరత్వమున నిచ్చల్ దన్ గటాక్షింపఁగా
శ్రీ మాత్రాకృతి "రామచంద్రశివి" కాంచెన్ నిత్యయోగంబునన్.

మ॥ అతిశాంతుండు మహామహుండు ముని "యోగానందనాథుండు" సా
ధితసర్వార్థుఁడు దేశికాంఘ్రియుగభక్తిక్రీతముక్త్యంగనా
యుతుఁ డేకాంతుఁడు రామచంద్రపరిచర్యోత్సాహి "నాగేశుఁ" డ
ప్రతిముం డుత్తముఁ డాద్యయోగిజనసంభావ్యాంతరంగుం డహో.

శా॥ బాలోన్మత్త పిశాచవర్తనములన్ బ్రహ్మాత్త్వముం డాచి దృ
గ్జాలంబున్ మదిలక్ష్యమం దునిచి జాగ్రన్నిద్రఁ గైకొంచు నా
భీలంబౌ భవవారిధిం గడిచి, యీ విశ్వంబ తానై మహా
లీలన్ మా గురుదేశికుం డలరె నిర్లిప్తాగ్రగణ్యుం డనన్. ౨౨

శా॥ కారుల్ కత్తులు, కత్తెరల్ గొని తనున్ గాటించుచున్ గండలన్
జీరన్, వైద్యు లదేరినో యనుచు నిశ్చింతంబుగాఁ బండె నే
ధీరుం డక్షులు మూయకుండ నదియున్ దీరంగ జాగేలొకో
ప్రారంభింపుడటన్న యా ఘనుఁడె యోగానందనాథుం డహో? ౨౩

ఉ॥ పాయక "మంత్రవాది" దివిభాసురు సద్గురునాథు "సూర్యనా
రాయణశాస్త్రి" నర్థి వినినంతనె వ్యాకరణంబు సర్వమున్
దోయిటఁ బట్టి త్రావెఁగద తోయధిఁ గుంభజునట్లు లట్టులే
ధీయుతుఁ డెల్ల శాస్త్రములఁ దేలె నహీశుఁడు పూర్వసంస్కృతిన్.

చ॥ [illegible] రామచంద్రకవిచంద్రునిగ్రంథము లచ్చు గూర్చె వ్యా
ఖ్యల రచియించెఁ గొన్నిటికిఁ గావ్యములట్లుఁ జెప్పె భాష్యముల్

మనవియు నాన లే కొంటలమార్గము పోక యహీశదేశికుం
డనితరసాధ్యమైన పదమందు నెసఁగ ం ంకొంచె నెందునన్. ౨౫

గీ॥ అల్లగోవిందమనకు శంకరాద్యసల్లు,
భువిని నాగేశునకు నాగభూషణుండు
శిష్యుఁడై వెలుఁగొందె విశేషకాంతి
నెల్లదెసలందు రాజయోగీశుఁ డనఁగ. ౨౬

గీ॥ తాను నాగేశ్వరుం డఁట తనకు నాగ
భూషణుండు శిష్యుఁ డెందు నీ పొందుగలదె
తనకు గురుమూర్తి గురునకుఁ దాను భూష
ణంబుగా నొకఁ డైరి జగంబునందు. ౨౭

సీ॥ అల్ల పాలావఝ్ఝులాన్వయాంభోరాశి
కమృతాంశుఁడై యెవ్వఁ డవతరించె
వెలనాటికులమణి వేంకటరత్నధ
రామరుం డెవ్వని కయ్యెఁ దండ్రి
శ్రీలలామంబు మహాలక్ష్మి యెవ్వాని
గనుపారఁ గాంచి భక్తతతి కిచ్చె
సత్యనారాయణ సహజన్ముఁడై యేని
కాభాష్య మెఱఁగె బాల్యమ్మునందె
గీ॥ సోదరీమణి వేంకటసుబ్బమాంబ
బావ గంగాధరుం డేని బాంధవమున
నంతవాఁడైరో జగమున నతఁడె "నాగ
భూషణ" గురుం డనంబడు భువనమందు.

చ॥ దిన మొక విద్యగాగ మును దేశికునొద్ద నెఱుంగనేర్చె వె
న్నని యవతారమే యని తనుం గొనియాడఁ గుశాగ్రబుద్ధులం
దని వినువీథిఁ బట్టి గురుతత్త్వముఁ గాంచెను "కృష్ణభూషణుం"
డనితరసాధ్యమైన లవణాబ్ధిఁ దరింపఁడె వాయుపుత్రుఁడున్. ౨౯

చ॥ చదువు మనంగఁ దా జదువు సద్గురుమూర్తికి నిద్రపట్టినన్
జదువుట మానఁ డా ఘనుఁడు; నమ్మిక మెట్టిదొ దేశికేంద్రుఁడున్

జదివితె షేలుమే ల్పయిన సొగఁగ నిమ్మను నభ్యనుజ్ఞనే
చదువులఁ బాదుకొల్పెదరు ఛాత్రులమానసమందు సద్గురుల్. ౩౦

శా॥ ఏదో దగ్గఱతోవ యుండవలెఁ గానీ కానిచో శాస్త్రముల్
భేదింపంగలఁ డెట్లు బాలకుఁడు నిర్భీకుండు శ్రీకంఠు నే
వాదంబందున గెల్చు నీతనిప్రభావం బద్దిరా యంచు స
ద్వాదుల్ మెత్తురు కృష్ణభూషణుఁడు తత్త్వంబున్ బ్రసంగింపుచోన్.

ఉ॥ అడ్డమహంబె శాస్త్రముల నడ్డులు గడ్డలు లే వదెందు నా
యడ్డముతీరె నా, తెలివె యాత్మఁ డనన్ గురుమూర్తి తోడనే
గుడ్డను జోలెఁ గట్టుకొని కొంకక భైక్ష్యముఁ బూని భాష్యమే
యడ్డములేక జుట్టుకొనె నద్దిర కృష్ణవిభూషణుం డహో. ౩౨

చ॥ పలుకు లవన్ని మంత్రములు వాక్యము లన్నియు భాష్యపాఠముల్
సలిపెడు వన్ని లీల లగు సద్గురుమూర్తి శివుండె యం చహో
కొలిచెను కృష్ణభూషణుఁడు కోటికి నొక్కని కిట్టి భక్తి లే
దిలఁ గలివేళలం దనుచు వృద్ధులు తన్గొనియాడ గోష్ఠులన్. ౩౩

ఉ॥ తాను శివోహ మన్కొనుచుఁ దత్పరతన్ గురు డింట నుండ నెం
తేని ప్రమాణబుద్ధి గుడి కేగుచుఁ దా శివరాత్రివేళ మా
ర్గాన గురున్ భజించి తన కాయయు గప్పురమందె పెట్టి యై
క్యానుభవంబు నొందిన మహాత్ముఁడు పన్నగభూషణుం డహో. ౩౪

ఉ॥ లౌకికమైన లాభమె ఫలంబగు విద్యల కంచు నెంచుచున్
బ్రాకటమైనభక్తి, ప్రణిపాతము, ప్రశ్నయు, సేవ, లేకయే
చేకొని భాష్యముల్ చదువు శిష్యులు చెప్పఁగ సిద్ధమా బుధా
నీకము సద్గురుం డెద గణింపఁడు తత్త్వము దానఁ గానమిన్. ౩౫

శా॥ ఏ రామల్ సరివత్తురే! విభుఁడు తానే తా విభుండే యనన్
ధారాళంబుగ సర్వధర్మములలోఁ దాదాత్మ్యమున్ దాల్చి "సీ
తారామాంబిక" యున్న నాల్గుదినముల్ ధన్యాత్మ యైపోయె న
య్యారే! మ్రొక్కెదఁ గీర్తికాయ గురుజాయన్ ధీరగేయన్ సదా.

ఉ॥ ద్వాదశవర్షముల్ ఘనతపం బొనరించుచు సద్గురుండు స
మ్మోదముతోడ సోదరుని బ్రాన్పి గృహంబునఁ దాఁ ద్రిదండియై
పోదు నటంచు నుండగనె, పోయెను దమ్ముఁడు నిశ్చ శేచ్ఛ యే
మాదిరివారి నెట్టిటుల మార్చదు తాను స్వతంత్రి యాటచేన్.

ఉ॥ కొంప మునింగె నంచుఁ దలకొట్టుక యేడ్చుచు తల్లి దన్నుశా
సింపఁగ, సద్గురూక్తి నది సిద్ధముగా గణియించి, యెంచుచ
ర్చింపక "సుప్రసన్నము"ను జేకొని గాంచె సుతద్వయంబుఁ దీ
ర్పింపఁ బిత్రాణమున్ గురుఁడు పెద్దలమాటలు పాటిచేయుచున్. ౩౮

ఉ॥ "రాముఁడు" "సోముఁడున్" హరిహరంబగు పేరులటంచు నుంచెఁ ద
న్నామము లాత్మజాతులకు నాగవిభూషణుఁ డస్వాహంబు శ్రీ
రామపదామృతంబును నిరంతరమున్ జవిగొంచు నన్యమున్
మామకమంచు నెంచఁ డనుమానము నొందఁడు నుండు దండిగన్

మ॥ అమృతానందుఁడు యోగి, నిస్పృహుఁడు, ధీరాగ్రేసరుండు, శిష్టుండు, దృ
శ్యము నశ్వం బగునంచు దానిపయి విశ్వాసంబు చేయండు, బ్ర
హ్మముగాఁ జూచును సర్వమున్, శిశువునే నర్పించు శ్రీకృష్ణుఁగా
శమసంపన్నుఁడు లక్షణంబులకు లక్ష్యంబౌర సద్గోష్ఠిలోన్. ౪౦



శ్రీమదమృతానందనాథ జయంత్యుత్సవమునకు రు 116 లు విరాళ మొసంగిన
జటప్రోలురాణి ఇనుగంటి సరస్వతీదేవిగారికిఁ గృతజ్ఞతతో సమర్పించిన

ప ద్య త్ర య ము

గీ॥ శ్రవణమాత్రాన సద్గుణరాజి నెఱిఁగి
ధర్మసంస్థానములకు సత్కార మిట్లు
సలుపఁజాలిన రాణు లీ జగతిఁ గలరె
సాధ్వి నిను గంటి శ్రీ సరస్వతిని గంటి.

మ॥ అసిధారావ్రతచర్య నూనిన యసూర్యంపశ్య వో వాణి! యె
ట్లసమానంబగు విద్యనేర్చితివొ? కవ్యగ్రేసరుల్ మెచ్చ నల్
దెసలన్ నీదగు కావ్యకన్య కడుఁ గీర్తిందెచ్చె నో యమ్మ! నీ
దుసుతుల్ సింగపుఁబిల్ల లార్యజన సంస్తుత్యంబు నీ శీలమున్.

ఉ॥ భారతవిద్యకుం గళకుఁ బాదులనిల్పు త్రిలింగపీఠికిన్
దూరమునుండి విస్కలినె నూటపదారులు నీయఁజాల్ జమీం
దారిణి వో సరస్వతి గుణగ్రహణంబనదే యదేకదా
పేరును బెంపుఁదెచ్చుఁ బృథివిన్ బృథివీపతిజాతికంతకున్.



శ్రీమదమృతానందనాథ పారితోషిక ప్రదానము రు 116 లు

(1941 వ సం॥ జయంతి)

సహజపాండిత్య సంగీత చక్రవర్తి


శ్రీమదజ్జాడ ఆదిభట్ట నారాయణదాసుగారి

ప్ర శం స

ఉ॥ ఆదిమభట్టవంశమణివై, హరికీర్తనసేయువారిలో
నాదిమమూర్తివై సుకవి వౌదు ప్రవీణుఁడ వౌదు తెల్గునం
దాదిమభాష, నాంగ్లమున యావనభాష స్వతంత్రుఁడౌదు నీ
మాదిరి నీవె నీ కిల సమానునిఁ గాన జగాన ధీమణీ!

ఉ॥ చాక్షుషమైన యజ్ఞమని సత్కవి చెప్పెను మున్ను పుండరీ
కాక్షుని సచ్చరిత్రము సభాంగణమందున నృత్యయుక్తిఁ బ్ర
త్యక్షముగాఁగఁ జూపుట, మహాత్ముఁడ వీవొకరుండగాక త
ద్దీక్షితుఁ డెవ్వఁ డీక్షితి, నుతింతును సార్థకదాసనామునిన్.

మ॥ శివతో డెబ్బదియెన్మిదేండ్లకు మహాశీలన్ సభావేదిఁ దాం
డవకేళిన్ హరిఁ బ్రస్తుతింతువఁట స్వాంతంబుల్లసిల్లంగ నీ
స్తవముల్ సల్పుటచేతనే 'విదుష ఆత్మా త్వా' త్తనన్ శ్రీహరి
స్తవముల్ సల్పిన పుణ్య మబ్బఁగద విద్వద్వంద్య! నారాయణా!



శ్రీ భాష్యాయ నమః

శ్రీ కృ ష్ణ స్త వ రా జ ము

౧

చ॥ అడవులు తోటలుఁ బయళ్లు లావులు దూడలు, కృష్ణ! చల్దులున్
బుఱతలు వంకకోలలును, బూరలు, దాఁకలు, డొంక లేఁకలున్
గడు బ్రియమంచు నెల్లెడఁ బగల్ దిఱుగాడెదు సంజవేళ ని
న్నఱుగనరా దిఁకెన్నటికి నార్తుల సాధుల బాధ దీర్తువో. ౧

ఉ॥ ష్టులఁగాచి దుష్టులను శిక్షయొనర్చెదవంట కృష్ణ! మా
కష్టముగానవే? పరమ కారుణికుండవు పెచ్చుమీఱు నా
భ్రష్టులఁ గానవే సుజన పద్ధతి నుద్ధతిఁ ద్రోయువారికిన్.
బుట్టి ఘటిల్లు, పాపములు పూర్తిగఁ బండవ? నూఱు నిండవా?.

మ॥ నినుఁ బూజించిన ధర్మపుత్రు సభలో నిందించు నా చైద్యునిన్
గునుమన్ జక్రముఁ బంపునా డెటఁగె నా దుష్టాళి నీసత్త్వమో
వనజాక్షా! నిను నమ్మి పాండుసుతు లాపన్నుల్ జయమ్మొందినా
రనఁగా నచ్చెరువంది మ్రొక్కెదరు కృష్ణా! నీ పదంబుల్ జనుల్. ౩

మ॥ జననంబాదిగ ధర్మమూర్తివయి కృష్ణా! రాముఁడై, నాఁడు దు
ష్టనికాయంబును గూల్చి, యన్నిఁట వసిష్ఠప్రోక్త మాలించి, రా
ణ్మునివై లోకులకై సతీమణి వనిన్ బోఁదోలి వేసారి య
జ్జనమున్ నమ్మక నేఁడు గోగణములన్ సాకంగ మేకొంటివే. ౪

మ॥ మునులన్, సాధుజనమ్ములన్, గల నిజమ్మున్ గండ్రె మూర్ఖుల్ నదీ
తనయుండే గొనియాడఁ జైద్యునకు దుర్దైవంబు గాకేమి వ
చ్చెను బోగాలము మూర్ధ మునువరకున్ శ్రీకృష్ణుఁ డిట్టంగ? బం
ధుని గుర్తింతురె దేవు నేనియు దురుక్తుల్ వల్కు దుష్టాత్మకుల్.

ఉ॥ భూర్భువరాదిలోకములఁ బుట్టగఁజేసి భరించు నిన్నసం
దర్భుఁడవు, తోడబుట్టువనితామణిఁ బోలె, యెఱుంగఁడయ్యె వై
దర్భుఁడు తల్లి తోడయి యథార్థ మెఱుంగఁడు కంసుఁ డెన్నఁడే
నర్భకు లెల్లెఱుంగఁ గల రంబుజనాభ! భవత్ప్రభావమున్. ౬

పట్టిన పట్టునఁ నిలిచి, వంచిన యట్టుల వంగి యెవ్వనిఁ
గొట్టు మనంగఁ గొట్టి రిపుకోటిని గూల్చిన వంశమంచుఁ జే
పట్టితి కృష్ణ! యమ్మురళిఁ బాడెద వ్రాదుచు ముద్దుఁగొంచు; నె
వ్వట్టున లాలనంబునకుఁ బాత్రిలు శిక్షకు లొంగువారలే. ౭

ఉ॥ భావము భారమయ్యె మదిఁ బట్టఁగఁ జాలను కృష్ణ! నన్ను నీ
గోవుల మందలోన నొక గోవుగ నేలుము; నీ కరంబులన్
మోవిని వేణురూపమున మోపుము, కాంచనచేల! నన్ను నీ
ప్రావరణ మ్మొనర్చి భవబాధల బాపు మెటేని మాధవా!

ఉ॥ గోపకులంబు గోవులును గొల్లతనంబును జూచువారు సాం
దీపనియొద్ద నీ చదువు తీరు నెఱుంగరు, రాసలీలలో
గోపిక కొక్క మూర్తివయి కూడుచు నాడుట లెంతొ గాని
రూపము విశ్వరూప మని రూఢి నెఱుంగరు నందనందనా!

చ॥ కడుపునఁ గన్న దేవకిని గాదని నీవు యశోద బిడ్డవై
గడపితి బాల్యమున్, వలచుకాంతలఁ గాదని, శాంతమూర్త
యడవులనుండు సాధువులయం దనురాగము నీకుఁ గృష్ణ! నీ
యడుగుల జాడ గోపికలకా, సనకాదులకా, యెఱుంగనా.

ఉ॥ కీరితి నిచ్చి చేసితివి కృష్ణ! కిరీటికి సాయ, మందు నీ
నేరుపా వాని చేవడియొ నిక్కము నెవ్వఁ డెఱుంగు నిద్దఱుఁ
జేరినచో జయం బనిరి సిద్ధులు, గిట్టనివార లెంతగా
దూరిన దానికిం దగు గతుల్ గుడువం దొరకొంద్రు రంతయే

మ॥ అభిధానంబు సమాన మెవ్వరికి కృష్ణా! నీకు నవ్వారిపై
నభిమానంబు సమంబు, యట్ల యగుఁగాదా వంటయింటన్
సభలోఁ గావవె, ప్రోవవే సకలవిశ్వంబున్ బ్రదర్శించి నా
డభయం బీయవె సైంధవుం దునుము నాఁ డైక్యంబు రూపీ



శా॥ విష్ణుం డీవఁట యే మెఱుంగఁగలమే వ్రేపల్లెలో గొల్లలుఁ
గృష్ణా! కృష్ణ! యటంచు లోకమున నీవేయంచు ధ్యానిం

దృష్ణల్ దీరఁగ నాడి పాడుచును బ్రీతిన్ నీవ హైనారసన్
గృష్ణా! యుల్లము పల్లవించుఁగద మమ్మేలాగు రక్షించెదో. ౧౩

ఉ॥ వెన్నల, వెన్నలన్, బసుల, వ్రేతల, వేణుల, గొల్లపల్లెలన్
గన్ననినున్ గనన్ గలుగు నాకని, వారల వెంటనంటి, నిన్
గన్నటు పొంగెదన్, మఱిఁకాక, నినున్ మునులేని గానలే
రెన్నఁడు నిన్నుఁగాంతు ననియే మది, వెన్నుఁడ! దాసురాలికిన్.

ఉ॥ గీతలఁ జెప్పి క్రీడి ననికిన్ దగువాసిఁగఁ జేసినావు; సం
గీతముఁబాడి గోపికలఁ గ్రొప్పుల జేపును మాపుఁ గృష్ణ! సం
ప్రీతులఁ జేసినావు; బహుకీతుల నీతులఁ గొరవేంద్రు సం
పాతముఁ బన్నినా, వవనిభారము డింపఁగఁ, బ్రోవ ధీరులన్. ౧౫

ఉ॥ నమ్మినవారిఁ బ్రోచుట యనన్ వ్రతమో యదునాథ! నీకు; చ
క్రమ్మునుబట్టి నీవ్రతినఁగాదని భీష్మునిమాట నిల్పినా
వమ్మకచెల్ల! యాశ్రితులకై యొనరింపనిదేది, నిన్ యశో
దమ్మ యదెంత పున్నెమున నక్కునఁ జేరిచి ముద్దు లాడెనో. ౧౬

చ॥ యమునిలు సొచ్చినట్టి తనయాళినిఁ దెచ్చి యొసంగి బ్రాహ్మణో
త్తముఁ బరితృప్తుఁ జేసితి, పృథాసుతు పౌత్త్రుని గర్భమంద శ
స్త్రముఁగొని రక్షనేసితి శరన్నిశలందున గోపికాళి డెం
దములను జల్లఁజేసితివి తామరనేత్రణ! జాణ వన్నెఁటన్. ౧౭

మ॥ యమునాతీర మరుత్కిశోరముల రమ్యాంబా నికుంజంబులన్
బ్రమదారత్నములన్ మహార్హులను బ్రహ్మానంద సందోహ సాం
ద్రమహాబ్ధిన్ దరియింపఁజేసిన పరంధామున్ సుధానాము వేం
గమ హృత్కైరవసోము నా మదిని సంకల్పించి మేలెంచెదన్. ౧౮

ఉ॥ ఎక్కడఁదెత్తు నే యమున నెక్కడ దెత్తును గోపికాళి నీ
మక్కువగల్గు క్రీపులను మాధవ మాధవ యన్న వెన్నఁబోల్
చొక్కపు మానసం బొకఁడె చూడఁగ నాకడనున్న దిత్తునో
చక్కని నల్లనయ్య! యిదె సర్వ మటంచుఁ బరిగ్రహింపుమా!

ఉ॥ అంబర మైతి నీవుఁ గనకాంబర నేఁ గనకమ్మనౌట లో
నం బురుషోత్తమాకృతి గనంబడు దీవ కనంగనన్ సువ
ర్ణంబె కనంబడున్ పయికి నాకును నీకును గాక దీని త
త్త్వంబు నెఱుంగఁబోలదు సదా నను నీ మెయిఁదాల్చిప్రోవుమా.

శా॥ నీకుం బుట్టువు గల్గు పుణ్యదినమే నీ రేజపత్రేక్షణా
నాకుం బుట్టువు నిచ్చి సద్గురుని ధ్యానామృతాంకసద్భాషు న
స్తోకప్రీతి ఘటించి బోధము ప్రబుద్ధుల్ మెచ్చ వ్రాయించితో
శ్రీకృష్ణా సతతోషణా నిను మదిన్ జింతింతు నశ్రాంతమున్. ౨౧

ఉ॥ నీ కమనీయ విగ్రహము, నీ కరుణార్ద్ర విలోకనంబు న
స్తోక విభూతి గోపికలతోడుత నాదిమ దంపతీ రసో
ద్రేకము జీవు లాత్మ గను రీతులు నీతులు బోధచేయు లో
కైక సుపోషణా! పరమనాస్తికభీషణ! నందతోషణా! ౨౨

శ్రీ కృష్ణావతారతత్త్వము

చ॥ చెలువ్ముడ్వై వ్రజాంగనల చిత్తము విత్తము చూరఁగొన్న నీ
బలు కత లెల్ల లోకములఁ బాటలు పద్దెము లై చెలంగినన్
వల దన కెంతవారును భవద్గుణజాలము సన్నుతింతు రీ భీ
ష్ములు సనకాదియోగులు వశుల్ వశమా? నిను నెన్న వెన్నుఁడా.

కం॥ పిల్లలతోఁ దల్లులతో। గొల్లలతో నాలతోడ గొంతికొడుకుతో
నల్లనిసామి నటించిన। దెల్లన్ భాగవతమయ్యె నెల్లరుఁ దనియన్.

ఉ॥ ద్రౌపది నిగ్గుఁ దేల్చితి, పృథాసుత నిల్పితి; వాని పుత్రులన్
బ్రాపితి, ధర్మపుత్రునకుఁ బట్టము గట్టితి, గుడ్డివానికిన్
జూపితి విశ్వరూప మనుచున్ మఱి భీష్మునిఁ బ్రోచి తంచు నో
గోపకుమార! భారతమగుం గద నీ చరితంబుఁ ద్రోవ్వినన్. ౨౪

శా॥ రాసక్రీడతయు రాజసూయమున పంగార్చిమోర్వియున్ సైకతం
బోడ స్వామీ! పను పాటు తెల్లముగ నీ ఖ్యుల్లం బెఱుంగంగ జాల్
వాడ్దైవ మేన్వడో నెన్నలేచ్చాని గొల్లల్ మున్నుఁగొంద్దే మొ కృ
ష్ణా! మారున్గంం కడుంసదాం ప్రియము నా ధ్యానతంబు నీక్షిచ్చితిన్.

శా॥నందానందకరుండవయ్యు సకలానందానుసంధాతవై
బృందారణ్యములన్ జరించియును సద్బృందంబు డెందంబులం
దుం దీపింతువు నిత్యమున్ వ్రజవధూదోర్వల్లులన్ జిక్కియున్
బందంబుల్ విడిపించు వేల్పువట కృష్ణా! దేవకీనందనా! ౨౮

శా॥కంసధ్వంసకరంబులౌ కరములన్ గాళిందితీరంబునన్
హంసీయానల మానసంబులకు సన్న్యాసంబుఁ గల్పింపఁగా
వంశీనాదముఁ బర్వఁజేయుదఁట పర్వంబందు మా డెందముల్
సంసారంబున మున్గకుండునటు కృష్ణా! మమ్ము రక్షింపవే. ౨౯

ఉ॥ రమ్మని వ్రాసినట్టి జవరాలి విరాళి నెఱింగి కృష్ణ! కే
ల్దమ్మి నొసంగినావు; సభ ద్రౌపది భంగమునంది పిల్వ వ
స్త్రమ్ము లొసంగినావు; రణరంగమున న్నరుఁ డార్తిఁ గుందఁ ద
త్త్వమ్ము నొసంగినావు, సరి, ధ్యానమె చాలును దాసురాలికిన్.

చ॥ నరునకు నాకు నాకులకు 'నా' యని నిన్ దఱిఁజేరువారికిన్
గురుఁ డగుచుండు వండ్రు నిను గొల్లలు గోలలు మానితల్లజుల్
కరమనురక్తి గొల్తురఁటగా! నిను నించుక కొంచకేమి నీ
పరమరహస్య మందఱకుపాస్యుఁడవైతివి నాదనందనా! ౩౦

మ॥ ఎలయన్ నిన్ మునుగోరు సంయములకున్ శృంగార సన్న్యాసదీ
క్షల నిప్పించి యహర్నిశంబును భవత్సాన్నిధ్యమున్ ధ్యానమున్
గలుగం జేసితి సర్వభూతములఁ గృష్ణబ్రహ్మసాయుజ్యమున్
వెలయంజేసితి నందగోకులములన్ నీరేజపత్త్రేక్షణా. ౩౧

మ॥ చదువో, సంధ్యయొ, సామొ, యోగమొ, తుదిన్ సంగీతమో మానమో
యెదియే నొక్కటి పూర్ణదీక్షఁగొని మాసీంద్రుల్ నినుం జేరినా
రెదియున్నేరని వెఱ్ఱిగొల్లలకు నో కృష్ణా! భవత్తత్త్వమున్
విదితంబుం బొనరించు నీ దయకు నువ్విళ్ళూరు భక్తౌఘముల్. ౩౨

మ॥ అహమున్ డించినగాని చేకొనవు కృష్ణా, శత్రులన్ మిత్రులన్
సహజన్ముండని సంగడీఁ డనుచుఁ బక్షంబూన విల్గాలినే

స్పృహా జాలిం గన వింక శాత్రివులపై నేముండు? నేరైన ని
న్నహాహా! చచ్చియె చేరఁగావలయు దేహభ్రాంతులన్ వీడుచున్.

శా॥ నిన్నున్ నమ్ముచు సస్యమున్ విడుచు వానిం గావఁగాఁ బోవఁగా
మున్నీవిచ్చిన మాట నమ్మకయె లోభుల్ పౌరుషంబూని యె
న్నెన్నేఁ జేయఁగఁ జింత సేయుదు ఢహో కృష్ణా! నరుం బోలువాఁ
డు న్నేరం డోరు సుద్దు లేమిటికి నాఁడున్ నేఁడు నిన్వీడినన్. ౩౪

ఉ॥ సాదనలేని సిద్ధియును, సద్గురు సేవలులేని విద్దె, సం
పాదనలేని భోగము, తపంబు వినా భగవత్ప్రసాదమున్,
వాదములేని గెల్పు, కదనంబువినా బహురాజ్యలాభముల్
వేదనలేని మోదము భువిం గనరాదుగ నందనందనా. ౩౫

ఉ॥ వెన్నల కంగలార్చి రను వెన్నునివేడుక లూరకబ్బునే
వెన్నెలనార్తిఁగుంది రను వెన్నునిరాసము లూర కబ్బునే
యన్నియు వీడినారను పరాత్మని చేరిక యూరకబ్బునే
యిన్నియటంచు నెన్నఁదగునే యఖిల భక్తపదం బలంతియే. ౩౬

తే॥ గీ॥ వెతల నెన్నని పడె మున్ను వెంగమాంబ
చిక్కు లెన్నెనిపడె మున్ను సక్కుబాయి
గోతములఁ బడదే మున్ను ధీర మీరా
కృష్ణసాయుజ్య మొందినా రెన్నియైన. ౩౭

తే॥ గీ॥ ఒక్కరాత్రియె జననంబు నందినాము
బాదరాయణ సంబంధ బాంధవంబు
గలదు పైపెచ్చు మనకు నో జలజనయన!
తవకమును నన్నుఁ బ్రోవ్వు మో కనకచేల! ౩౮

తే॥ గీ॥ అన్ని రూపంబులనుదాల్చి యెన్నికొన్న
నెందు నే లంక లేక యానందమున్న
యావసంతము వేఱ తొన్నంగ తేమిఁ
గాక్ష్యతువ తారముల్పొందు గణన లేదు. ౩౯

ఉండి లేనట్టు బ్రహ్మాంబ యుండు నొకఁడె
లేకయున్నట్లు తోఁచు నీ లీల జగము
కనఁగ రెండుగనుండి యొక్కండెయాటఁ
జనదు తత్త్వంబుఁగాఁ దెల్పి ధన్యతముల
భక్తవరులను జేయంగఁ బ్రబలినాఁడు
కృష్ణవేషంబుఁదాల్చి శ్రీకృష్ణమూర్తి. ౪౦

క॥ మధురాపురీవిహారీ
మధుకైటభహారి శౌరి మాధవ నృహరీ
మధు మధురవచ శ్రీహరి
సుధాకర కలాప భూరి శోభాలహరీ. ౪౧

క॥ వెన్నుఁడ వని మునులందఱుఁ
బన్నగ నద్భక్తి నిన్ను భజియింపంగా
వెన్నల దొంగిలు టేలొకో!
మున్నా క్షీరాబ్ధి నున్న మురహరి నీకున్. ౪౨

క॥ ఏవిధి నున్నను శ్రీహరి
నీవని పరమార్థదృష్టి నెంచు బుధులకున్
గైవల్యమొసఁగి వారల
చే విజ్ఞానంబు గలుగఁజేయఁగఁ బ్రజకే. ౪౩

క॥ మాధవా! సురేశ! మధుసూదనా! హరీ!
వేదవేద్య! వరద! వేంకటేశ
పంచవిషయములఁ బ్రపంచంబు నాంచి
యాత్మ నిన్నుఁగాంతు నభవ కృష్ణ! ౪౪

క॥ నందానందవివర్ధను
నిందీవరవర్ణు నిందిరేశు ననీశున్
గందర్పజనకునిన్ గో
విందుని భక్తిఁ గొలుతు శ్రితబృందారకునిన్. ౪౫

మాయగనెంచి దాని నొకమాత్రగ నెట్టి భవత్స్వరూపమే
యేయెడఁ జూచుచుండెదము కృష్ణ! భవాంబుధిఁ దేలియాడుచున్.

మ॥ చెలివై, చుట్టమవై, గురుండవగుచున్ జేపట్టి దేవేళ ని
చ్చలు నిన్గొల్చు సుభక్తకోటి నని విశ్వాసంబుతో నెట్టి వా
రలమోమాటము జూడకుండుదుము మాపరిత్యర్థు లుంకింప న
న్యులు మా కౌదురె పార్థసారథి! యనన్యుల్ గారె నీవారహో!

ఉ॥ ఎవ్వరి కెవ్వరౌదు రెటకేగునొ కంబముతోడఁ జెప్పనే
దివ్వె సమస్తమున్ కలుగు దీరును నీ జఠరంబునందనన్
దవ్వని దాపటం చెద వ్యర్థమ్ ముదమున్ గననేల? నీ ముడిన్
బువ్వగ నన్ను నిల్పుచుఁ బ్రబోధ మొసంగుము నందనందనా?

ఉ॥ పోవదు రాదు విశ్వమున మున్నును నేడొకఁడే విధం బదే
జీవుఁడు చూచి వేడ్కపడుఁ జింతిలు సద్గురుమూర్తి బోధ స
ద్భావము గల్గ జిత్రము ప్రపంచము నీవయి తోఁచు నా యహం
భావముఁ బాపి సర్వము భవన్మయముం బొనరింపు మాధవా. ౬౭

ఉ॥ పుట్టితి సద్గురుండును బ్రబోధమొసంగెను దాని నాత్మలోఁ
గట్టిగ నిల్పు మేగడియఁ గాయ మపాయము నొందునో సదా
యిట్టుల నిల్చె నెవ్వనికిఁ గృష్ణ ప్రమాదము మృత్యువందు రె
వ్వట్టున దానివాత మము బొఱగనీక యనుగ్రహింపుమా. ౬౮

14. కవితానుభవము

(9—1—37)

క॥ కవితానుభవముగలదే
కవులకు సరసులకుద్ధక్కఁ గలవారల కీ
భువిఁ గవితె బ్రహ్మమగు వను
భవించువారలదు రారె! బ్రహ్మజ్ఞానుల్.

క॥ కవియన ఋషి, ఋషిబ్రహ్మము,
కవియన ఘూకవియుఁ గవియె, కాకవి కవియౌఁ;
గవులనఁగ నందు రెండఱో;
కవియనఁ దత్త్వంబుఁ దెలియఁగలవాఁ డొకఁడే. ౨

మ॥ అవియే వస్తువు లొక్కపాకమున రుచ్యంబౌ; నవే వండ వా
చవిగా నొక్కరిచేత; వాక్కులవె విశ్వశ్రేయమౌ కావ్యమౌఁ
గవికూర్పున్; గుకవుల్ పొనర్చెదరు దుష్కావ్యమ్ము లవ్వానినే
కవిచేసంబడి యెట్టిలోహములు చొక్కంబైన బంగారమౌ. 3

ఉ॥ భూవిభుఁడయ్యె నొక్కకవి, భూమినిదున్నె నొకండు, భూపసం
భావితుఁడయ్యె నొక్కకవి పార్థివుఁ దిట్టె నొకండొకండు వా
గ్దేవిని రాణిఁజేసె నొకధీరుఁడు శత్రులఁబాఱఁదోలె నే
త్రోవలఁ దత్పుపుల్ కవివరుల్ జనఁజాలుదు రీశులాటచేఁ. ౪

సీ॥ పోతుటీఁగకు నేనిఁ బోరాని యంతఃపు
రమునేని నేర్చు వర్ణనము సేయ
నరవిప్రభాభేద్యమౌ గుహావృత్తు లూ
హింపఁగా నేర్చు వర్ణింపనేర్చు
నీశుతోనైన భూమీశుతోనైన జం
కక యున్నమాట పల్కంగనేర్చు
రంగులతో వ్రాయరాని సోయగముల
నింపైన నుడులఁ జిత్రింపనేర్చు

గీ॥ నవ్వునవ్వించు నరుల నానందజలధి
ముంచి తేల్చును నవరసమ్ములను సతత
మాప్తవాక్యము బోధించు నాదరమునఁ
గవికిఁజాలిన మిత్రుండు కలఁడె? జగతి. ౫

15. ఆంధ్ర ప్రబోధము

పచ్చయ్యప్ప కళాశాలలో వాఙ్మయ సమితి కధ్యక్షత వహించినప్పుడు

21—2—1937

శా॥ భాసిల్లున్ బరి నెన్ని యేనియును వాక్ప్రౌఢత్వముం గూర్ప భా
షా సంఘంబులు తెల్గువారికిఁ గళాశాలానుబంధంబులై;
వాసిం బచ్చయయప్పశాలగనె విద్వత్పూజ కవ్వారిగా
ధీసంపన్నుల సత్ప్రసంగముల సంధింపన్ బ్రియత్నించుటన్. ౧

ఉ॥ సందియ మెందు దీరునదె శాస్త్రము; ధ్యానము సేయదేని నా
నందముగల్గు మంత్రమది; "నాయది నే ననుమాట పోలదీ
యందఱనున్న యాత్మ యొకఁడన్నదె తత్త్వము; ధైర్యమిచ్చు వా
నిం దగు దేశికుండనఁగ; నిక్కము దే యెది యొక్కఁడౌ సదా. ౨

శా॥ హృద్యంబైనది యాంధ్రభాష విన వాగీశుల్ కవుల్ సత్కవుల్
విద్యారణ్యుఁడు, రాయ లిర్వురు జగద్విఖ్యాత విద్వత్ప్రభుల్
సద్యోగీంద్రకృతుల్ తరంగములగుఁ సంగీత; మీ విశ్వమం
దాద్యం బాంధ్రులభూమి శ్రీనగము శేషాద్రీంద్రమం దుండుటన్

ఉ॥ విత్తన మెంతయైన వటవృక్షము పెద్దదిగాదె? బాలకుల్
విత్తులవంటివారు; పెనువృక్షములై ఫలియింతు రెంతగా
సత్తువ సేయ నంతగఁ; బ్రశస్త కవీశుల దోహదంబుచే
నుత్తమధర్మవేత్త లగుచుందురు కొందఱు మాత్ర ముర్విలో. ౪

చ॥ చదివిన దేదియైనఁ దమ సత్త్వము వ్యక్తులు వెల్వరింతురు; పూ
రిఁదినియు జంతువుల్ వెలువరించును గాదె పృథగ్గుణంబు లా
పదలయినన్ స్వధర్మమును బాయరు ధీరులు! బాలభక్తుల
భ్యుదయముఁ బొందరే? మనుధ్రువుండును దానవడింభకుండునున్.

ఉ॥ కాలము దేశమున్ దెలియఁగా వివదించుటకంటె సత్కవీం
ద్రాళి వచించు వాక్యముల యందలి భావములన్ గ్రహించి స

చ్ఛీలముదాల్చి డెందమునఁ జింతలమాని సుఖించుటొప్పునో
బాలకులార! వట్టివి చవాకు లవాకు లికేల? గోలకా? ౬

క॥ కాలంబుమారె నిపుడను
కూలంబులు లేవటంచు గోణిగెడ రథముల్
శీలముగల భక్తుల కే
వేళన్ సిద్ధంబు సిద్ధి విజ్ఞులసేవన్. ౭

మ॥ చదువుల్ నేర్చుట భుక్తికా? తినుటచే సార్థక్యముం జెందునే
బ్రదుకుల్? తిండికిలేక యెవ్వఁడయినన్ బ్రాణంబుఁ గోల్పోయెనే
బ్రదుకంగాఁ దిని సర్వసంశయములం బ్రజ్ఞాసి ఖండించి యా
పదలన్ ధైర్యముఁదాల్చి యార్యులనఁగా వర్ధిల్లుఁ డాంధ్రుల్ ప్రభన్.

మ॥ చదువుల్ నేర్వరె! సంపదం బొదలరే! సౌఖ్యంబు లాసింపరే!
కదనప్రౌఢిమఁ జూపరే! కనిరె చొక్కంబైన యానందమున్?
మదిఁ బూఁబోడులుపూరుషుల్ కొఱఁతలన్ మారోమ్ములై యుండుటే
కద శేషించెఁ బ్రతీచి! ప్రాగ్గృష్ఠల విజ్ఞానంబెఁ శాంతంబిడున్. ౯

క॥ ఆచదువులు నానుడులు ప్ర
తీచీ పద్ధతుల నేర్చి తీరిన వేళన్
బ్రాచీ ప్రాచీనము ల
ర్వాచీనుల కెక్కఁజేయు భాషాసమితుల్. ౧౦

ఉ॥ పండితుఁడన్న మున్నుభయభాషలలోనన యన్నమాటె; ధీ
రుం డిరుభాషలందుఁ జతురుండయి, మూలమునందు నర్థమున్
మెందుగఁ దెల్పు నెల్లరకు; నేటికి మూలముఁ జాలులేని యు
ద్దండుల దండకంబులె ప్రధానములై విలసిల్లు నెల్లెడన్. ౧౧

ఉ॥ సూరులు మున్ బ్రధానపరిశోధనఁజేసి తరించినారహా!
శూరుల కప్రధాన పరిశోధన సాధనయాట, నేటికే
దారియులేని వింతలు, కతల్, ప్రకటించుచు, ధీరులౌచు ను
న్నారెటువంటివారలు ననారత మేరనువారు లేమిచేన్. ౧౨

ఉ॥ భావము భక్తి లేకయె ప్రబంధములెవ్వఁడు వ్రాసె? వాన, ముం
దేవొ, పిఱుంద నేవొ, గ్రహియింపఁగ సాక్ష్యములున్న మేలెగా!
యేవియులేనియప్డు, మది కెట్టులఁ దోఁచి ననట్లువ్రాసి, త
ద్భావమెఱుంగ; కేటికి వృథాబుధులొందుదు రీ మనోవ్యథల్? ౧౩

ఉ॥ పిండనుమాట మాత్రమున వెన్కకు నన్నయభట్టు నెట్టి, చో
డుం డొకరుండు ముందున కెటుల్ చను నట్టులు రానినాఁడు భ
క్తుండు, బుధుండు, చోడుఁడు, నుతుల్ గొన నర్హుఁడు గాడె? యేటికీ
దండుగవ్రాఁత? గ్రంథపరతత్త్వవిచారణఁ జేయఁ జెల్లదే? ౧౪

ఉ॥ ఆగ్రహ మూను దానిని సమర్థనముం బొనరింప నేవియో
ప్రగ్రహశూన్యవాక్యములఁ బల్కుచు; నొల్లని శిష్టపాళిపై
విగ్రహముం బొనర్చెదు ప్రవీణులమాటలె చెల్లుఁగాని య
వ్యగ్రతఁ దత్త్వనిష్ఠఁ గొనునట్టి మహాత్ములపల్కు చెల్లునే? ౧౫

మంచిమాటలు

రాజధానీకళాశాలలో విద్యార్థులకు జెప్పినవి.

20—7—39

గీ॥ మాటఁబోలు మాట మాటకు మాటకు
నెంచిచూడ భేద మెంతొ కలదు,
మాటలందు మంచి మాటలు వేరగు
మంచిమాట లెఱిఁగి మహిమఁ గనుఁడు. ౧

గీ॥ మనసులోనఁ గలదు మంచియుఁ జెడ్డయు
మంచివాని కెల్ల మంచి యగును
చెడ్డవానికెల్లఁ జెడ్డగనే తోఁచు
నెంచ[illegible]ంచు మంచి లేదు. ౨

గీ॥ మంచి చెట్టకన్న మంచిగఁ దోఁచును
మంచి చెడ్డ, చెడ్డ మంచి, యగును
హితము మంచి, ప్రియము నెంచంగఁ జెడ్డయౌ
మంచివాఁడు హితము మెచ్చుగువాఁడు.

గీ॥ మాట వెన్నఁబోలు, మనసు పాషాణంబు
మాట కత్తియైన, మనసు వెన్న
మంచివారలట్లు పంచకు లుందురు
మంచి నెఱుఁగు బుద్ధిమంతుఁ డెవఁడో. ౪

గీ॥ ఎంత యెఱుపు, పొంక మెంతయో ముసిడికి
నాల్కమీఁదఁ బెట్ట నరకముగద
పైన మంచిఁ జూపి భ్రమపెట్టు నెన్నియో
మంచి నెఱుఁగ వట్టిమాట కాదు. ౫

గీ॥ సాధుబాధ సేయు శస్త్రంబు చెడ్డయౌఁ
గంతి గోయునట్టికత్తి మంచి
చేఁతలందు లేదు చెడ్డయు మంచియు
చిత్తమందుఁ గలదు చెడ్డ, మంచి. ౬

గీ॥ మెత్తనైన వెన్న మేలందురు, మేకులు
మెత్తనైన వాని మేలటండ్రె!
బట్ట మెత్తనైన బండయు మెత్తన
యైన మంచి యగునె యరసిచూడ. ౭

గీ॥ మంచిది భారతవర్షము
మంచివి గంగాదినదులు మలయాదిగిరుల్
మంచిది వేదము శాస్త్రము
మంచివి చౌషష్టికళలు మనతత్త్వంబున్. ౮

గీ॥ మంచివారలు మనకవుల్ మనవికావ్య
నాటకాదులు మంచివి నాణెమైన
యాంధ్రగీర్వాణములు మంచి వవనిలోన
మనము మనజాతి, తెలివియు మంచి వండ్రు. ౯

గీ॥ మంచి మంచి యన్నమాటలు మేలౌనె
మంచిగుణము లలవరించుకొనక

ఎన్న నేటి కరక యేనాటిమంచి ? యా
మాచి యెంత కలదు మనకు నేఁడు! ౧౦

గీ॥ కళయొ శిల్పమొ కవితయో కార్యదీక్ష
పూని తీరిక వేళల మానసమున
కంద మానంద మానటు లభ్యసింప
రాదె విద్యార్థు లూరక రచ్చలేల? ౧౧

గీ॥ పట్టి దేశాభిమానముల్ గిట్ట వెందు
దేశవిద్యలు కళలు సందేహమెడలి
బుద్ధిమంతులు నేరిచి సిద్ధిఁగాంచి
వి త్తనము భూమిలో నిల్పఁబెట్టవలయు. ౧౨

గీ॥ నేర్పలేక యున్న నేర్చినవారల
నెంచి గౌరవించు టెంతొ మంచి
మంచి మాటకన్న మంచినీ రన్నంబు
గలుగఁజేసి వారి నిలుప మంచి. ౧౩

గీ॥ బిరుదు కనిచ్చి వారి పాండిత్యమును శిష్య
కోటి కొసఁగు వీలుఁగూర్చి యేర్చి
పెద్దసభలలోన విద్దెలు నేర్చిన
వారిఁ బూజసేయవలయు నేఁడు. ౧౪

గీ॥ కన్నులున్న నేమి గ్రంథమున్నను నేమి
కర్త కర్మ క్రియయుఁ గల్గనేమి?
వెలుఁగులే కొకింత తెలియఁజాలని యట్లు
గురుఁడు లేక తెలిసికొనఁ దరంబె. ౧౫

సీ॥ ఆంగ్లవిద్య నేర్చి యాంగ్లరాజన్యులఁ
గొలిచి యెట్టి ఘనతఁ గొనిన యేని
తెలుఁగు సంస్కృతంబుఁ గలనైన మఱువక
మహిమ గాంచు టెంతొ మంచిమాట. ౧౬

17. వార్థా విద్యా విధానము

1939

క॥ కుక్షింభరిత్వ మొల్లక
యక్షరతత్త్వంబు నాశ్రితౌఘంబునకున్
శిక్షించి చెప్పు గురుఁడే
సాక్షాచ్ఛివుఁ డనఁగఁ జెల్లు సందియ మేలా? ౧

మ॥ కలుగం జేయును మంచిభావములు; పేఁకం బెంచు; శాస్త్రంబుచే
విలయంబుం బొనరించు వాసనల; సద్విజ్ఞానులం జేయు శి
ష్యుల; మూర్తిత్రయరూపుఁడై గురుఁడు సర్వోత్కృష్టుఁడై యుండును
జ్జ్వలమా తన్మతి భక్తితో నెఱిఁగి; విశ్వశ్రేయముం గాంచనా. ౨

మ॥ కలయం దున్ని పొలంబు సిద్ధముగఁ, జక్కన్ విత్తనాల్ చల్లి వె
గ్గలపూ కల్పును దీసి, చీడలను దొల్గంజేసి, పండించి, పం
దులపాల్సేయక జ్ఞానసస్యమును ముందుంగోల్చు శిష్యాళి యా
కలిదీరన్ గురుకర్షకుం డిడెను వీఁకన్ సర్వకాలంబులన్. ౩

శా॥ ఆనందాప్తికి హేతుభూతములు విద్యల్, సత్కళల్, శిల్పముల్
దానం గాదొకొ? తాళ్ళరంగులను సత్కావ్యమ్ములం బాటలన్
నానాభంగులఁ గర్మభూమిని జగన్నాథుం బ్రశంసించినా
'రేనాఁడెవ్వఁడు దేనఁ దేలునొ'? యటం చెంతో కృపన్ నేర్పరుల్. ౪

శా॥ పిండప్రాప్తికి సర్వధర్మములు లోపింపంగఁ గాకంబులై
యుండంగా ఫలమేమి? సింగములకోహో! పర్ణముల్ దింట మే
లంద్రే? లేడికి మాంసభక్షణము సేయన్ వచ్చునే శౌర్య? మె
వ్వం డే ధర్మముచేయఁబుట్టె నది తీర్పన్ బ్రాణ మర్పింపనా. ౫

శా॥ స్పర్థల్ మానినఁ గాననా సకల తత్త్వం బెన్ని దేశాలకున్
వార్థుల్ దాఁటిచనన్ గనంగలరె సర్వజ్ఞత్వమున్? వేద్యస
ర్వార్థప్రాపకులైన పెద్దల యభిప్రాయంబు లర్థింప కీ
వార్థాపద్ధతులేల ? యిప్పటివె లేవా ? దుష్టదైవాప్తముల్. ౬

గీ॥ కవితఁ జెప్పంగవలెనె వేంకటకవీశుఁ
డలరఁజేయును పట్టిమాటలకె సభల
భావములు తేటమాటలఁ బలుకవలెనె
సరసులఁ గఱంచు పద్యంబు చదివినంత. ౬

చ॥ కవులయి కైతగట్టి నృపకాండమునుర్ దనియించి యెట్టులో
నవనిఁ జరించు వ్యక్తులకు నంతకు నంతియ కాక తక్కనే
ప్రవిమలదీక్షఁ దత్త్వముఁ బ్రబంధములందునఁ దేటమాటలన్
జవు లొదవంగ వ్రాయు కవిచంద్రుల కబ్బు మహత్త్వసంపదల్. ౭

ఉ॥ నాడెము తగ్గుచున్నయది నాటికినాఁడు సభాంతరమ్ములన్
గూడెడివారికిన్ గవులకున్ రసికాళికి గ్రంథపాళికిన్
వేడుకఁ బుట్టఁజేయరె! కవిప్రవరుల్ భవబాధఁ బాపుచున్
గ్రీడఁగ నీ జగాన విహరించుట నేర్పు ప్రబంధరాజిపైన్. ౮

ఉ॥ వ్యాసునియంత వాని హృదయంబున శాంతి ఘటింపదాయె దు
ర్వ్యాసుని యంతవాని మనమందునఁ దాలిమి లేకపోయె నే
బాసలు వ్రాతనేర్పులు, ప్రభావము లేటికి? నెట్టిశీల మ
భ్యాసము చేయఁ బూర్ణఫల మబ్బునో దానిని దెల్పుఁడీ కవుల్. ౯

ఉ॥ రాఁదగినంత వచ్చెను దిరంబగు వన్నె కవీంద్ర! నీవు ని
ష్పేదపదంబున న్నిలిచి కీర్తికి నెక్కుడు పూర్తియాట స
ద్వాదివి గమ్ము పద్యములఁ దత్త్వము దెల్పుము సాధుగోష్ఠిపై
మోదము గూర్పుమీ ప్రజకు మోదము నొందుచునుండుమీవునున్.

ఉ॥ వేంకటశాస్త్రిశిష్యుఁ యని విశ్రుతమా సకలాంధ్రభూమి నే
ణాంకదివాకరంబుగఁ బ్రహర్ష మెలర్పఁగఁ బద్యధోరణుల్
జంకును గొంకులేని కవిచంద్రుల కెల్లను మేలుబంతివో
కింకవిరాజమత్తగజకేసరి నీ సరిలేరు ధారుణిన్. ౧౧

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ సందేశము

బ్రహ్మశ్రీ మహామహోపాధ్యాయ కవిసార్వభౌమ
శ్రీ పా ద కృ ష్ణ మూ ర్తి శా స్త్రి గా రి ని
విజయవాడలో రూ 1116 లచే సమ్మానించి శ్రీవారికి గజారోహణోత్సవము
చేసిన సందర్భమునఁ జెప్పిన

వి జ య తా రా వ ళి

ఉ॥ భాగ్య మనంగ నీ విజయవాడది, శ్రీపద కృష్ణమూర్తినిన్
యోగ్యుని, శ్రోత్రి, వైదికు, మహోన్నతు, సాత్యవతేయతుల్యునిన్
వాగ్యజనప్రవీణు, బుధవందితు, సత్కవిసార్వభౌము, ధీ
రాగ్రణిఁ ద్రిలింగవీరుని మహాసభ నర్చనసేయఁగల్గుటన్. ౧

ఉ॥ చేయనిరాజధానిగఁ బ్రసిద్ధిగనెన్ బెజవాడ యియ్యుపా
ధ్యాయవరేణ్యుఁడైన కవితల్లజుఁ డెల్ల త్రిలింగభూమి క
గ్రియుఁడు, సార్వభౌముఁడు ప్రకృష్టము మీ బహుమాన మిత్తఱిన్
రాయలె యుండెనేని తన రాజ్యమునన్ సగ మిచ్చి మెచ్చుఁడే. ౨

ఉ॥ పెద్దన కొంతఁజేసె పృథివీపతి కృష్ణుఁడు, కృష్ణమూర్తి కీ
పెద్దచరిత్ర కేమిడినఁ బెద్దగు! భోజుఁడు రాణ్మహేంద్రుఁడున్
దద్దయుఁ జేయఁజాలరనఁ దక్కిన బక్కల మెట్లు నేర్తు, మీ
కొద్దియె మున్గచేలునటుకుల్ బలెఁ దా గ్రహియించుఁగావుతన్. ౩

ఉ॥ ముష్కరకాలమందుఁ గవిపూజలు నీ బెజవాడ సల్పుటల్
దుష్కరమైనన్ గనకదుర్గకృపన్ నెఱవేర్చె నేఁటి కా
విష్కరణం బొనర్చె నిటు వేయును నూటపదార్లు వస్త్రముల్
పుష్కలమైన గౌరవము పొంపిరివో నిడి కృష్ణమూర్తికిన్. ౪

శా॥ దేవబ్రాహ్మణపూజనంబులకె పృథ్వీపాలురైనారు ము
న్నా వంశంబులఁ జిక్కియున్న దొరలియ్యాంధ్రావనిం జిక్కుభూ
దేవశ్రేష్ఠుల వేల్పులన్ మనుచు కీర్తిన్ గోరి యౌచిత్యమున్
గావంగాఁదగు సంతతం బదియె ధన్యత్వంబగున్ వారికిన్. ౫

ఉ॥ పండితపూజ యన్న నది పైఁబడునో యని తప్పుకొన్న నా
ఖండలుఁడైన నేమికొఱగాఁ డతఁ, డూఁగెడు విద్యలందుఁ జూ
పం డెవఁ డాదరం బతనిభాగ్య మభాగ్యము, వానికన్న వ్య
ర్థుం డిల లేఁడు, వాఁడు ధనదుం డగునేనియు దాత గానిచోన్. ౬

ఉ॥ వీసము కల్లగా దది కవిప్రవరేణ్యుఁడు కృష్ణమూర్తి తా
వ్యాసుఁడుగా జనించి యిసుమంతయు వీడక తెల్గుబాసలో
వ్రాసెను భారతంబును సెబాసన వేల్పులు వీనికెవ్వరున్
జేసెడిదేమి సత్త్వమున సిద్ధి సమగ్రము గొన్నవానికిన్. ౭

ఉ॥ పూజ్యుల కెల్లఁ బూజ్యుఁడు, ప్రబుద్ధుఁడు, సిద్ధుఁడు, సత్కవిత్వసా
మ్రాజ్య ధురంధరుండు బహుమాన్యుఁడు కాఁడని పల్కువాఁడపో
త్యాజ్యుఁడు ధర్మపుత్రుఁ డిడ కాగనె యర్ఘ్యము కృష్ణమూర్తికిన్?
వ్యాజ్యములేల వ్రాత్యులకుఁ బండితగౌరవమెల్లెఱుంగనా. ౮

శా॥ స్వాధ్యాయంబది శ్లోకరూపమున వ్యాసప్రోక్తమైయుండ న
య్యధ్యాయంబుల రెండుతొమ్మిదుల హృద్యంబైన పద్యంబులన్
విధ్యుల్లంఘనలేక వ్రాసి తనప్రావీణ్యంబుఁ జూపన్ మహో
పాధ్యాయాఖ్యను గృష్ణమూర్తికవి సంపాదించె సామాన్యమే! ౯

ఉ॥ వేదమునందు నున్నదె కవిప్రవరుల్ ఋషికల్పు లౌచు న
మ్మోదము పుట్టవ్రాయుదురు పాత్రములన్ బహుకల్పశాస్త్రమ
ర్యాద లెఱింగి భారతము వ్రాసిన శ్రీపదకృష్ణశాస్త్రికిన్
రాదనువంట శాస్త్ర మొకవ్రాయసకాఁ డనువార మీరసన్. ౧౦

చ॥ కవులకు శాస్త్రముల్ కళలు గల్గును పుట్టుకఁ బుట్టుపుట్టు వె
య్యవి చదువంగ నయ్యెను గవీశుఁడు మంత్రిబలంబె యాత్రఁగా
భువి దివి నంతయుం దెలిసి పూర్ణత గాంచుచు నాదికావ్యమున్
[illegible]లొదవన్ లిఖింపఁడె వ్రశస్తులు దానికి వ్యాఖ్య వ్రాయరే. ౧౧

శా॥ పాండిత్యంబు ప్రమాణబుద్ధియె యగున్ బ్రజ్ఞానసంపత్తి భ
క్తుండై పొందునుగాక శాస్త్రములఁ గైకోవచ్చునే క్రీడికిన్

బెండైపోవదె గాండివం బొకట మఱి విపార్థమై యేకల
వ్యూండున్ బాండవమధ్యమున్ గెలువఁడే యోహో గుహాపాస్తిచే.

ఉ॥ చిక్కిన పెద్దలిద్దఱె ప్రసిద్ధులు సిద్ధులు తెల్గుభూమి కం
దొక్కరి నొక్కరేమన నహో మన వేంకటకృష్ణశాస్త్రులన్
మ్రొక్కవలెన్ మహాత్ములఁ బ్రబుద్ధు లదెంతటివారు వారికిన్
దక్కవె యెవ్వరేమన యథార్థముఁ జూపెడ నాత్మతృప్తికై. ౧౩

చ॥ అలసిరి దేశనాయకు లహర్నిశమున్ వ్యవహారబాధలన్
గల బలముం జలం బుడుగఁ గావ్యమొ కల్పమొ వారెఱుంగ రీ
తెలుఁగులఁ బ్రోవఁగా సుకవిధీరులు మీరలుగాక తక్కొరుల్
గలరొకొ యాపదుద్ధరణకై బలగంబులఁగూర్చుఁ డెల్లరున్. ౧౪

శా॥ మీరల్ వ్రాయు మహాప్రబంధములపేర్మిన్ నిల్పు శిష్యాళియున్
మీరల్ చూపినదారిఁబట్టి మదిలో నిత్యంబు సన్మార్గ సం
చారంబుం గొను భక్తబృందము భవిష్యన్నాస్తికగ్రామ్య దు
ష్ప్రారంభంబులలో నణంగ కెటో నిల్వంజూడుఁడీ స్వస్థితిన్. ౧౫

ఉ॥ తారకులౌదు రిక్కలిని దత్త్వమెఱింగిన సత్కవీశ్వరుల్
ధీరులు మీరు ధర్మము ప్రతిష్ఠ యొనర్పుఁడు దీక్షఁబూని సం
చారముచేసి సల్పుఁడు ప్రచారము వాక్కుల వర్తనంబులన్
మీర లుపేక్షసేయ నవనిన్ దెనుఁగుల్ గనఁబోదు రెవ్వరిన్? ౧౬

ఉ॥ వందలువేలు సత్కవు లవారితసత్త్వులు మిమ్ము మీ ప్రభన్
ముందర నుంచుకొంచు బలమున్ యశముంగొని యాంధ్రభూమి కా
నందము పంచిపెట్టుదురు నాఁడెము వీడక శిష్టసమ్మతం
బందమునైన గ్రంథముల నాశ భయంబును వీడి వేడుకన్. ౧౭

ఉ॥ కొంకును జంకులే కెవియొ గోఁకెడు కాకవిమూకలెల్ల మా
వేంకటశాస్త్రి కొంతబిగివీడిన బాసలవాఁడు నంచు ని
శ్శంకతఁ బల్కవ్రాయ విన సాహస మూనకుఁడయ్య మీకు న
క్కింకవిరాజమత్తగజకేసరి కెంతటి యంతరంబొకో. ౧౮

ఉ॥ కుఱ్ఱలతోడ నాడుపలుకుల్ వలె వేంకటశాస్త్రి గారిమ్యపుల్
వెఱ్ఱిగలట్టిబొట్టియల వేడుకకై యటులాడునేడహో
యిఱ్ఱును బల్లముల్ దెలిసి యింటఁ జరించెడుదంటయైన నా
కఱ్ఱికి నీడులేఁడు విలుకాఁ డెదురాడెడువాఁడ దేడనో. ౧౯

ఉ॥ ఎవ్వరిసత్త్వ మేరెఱుఁగ రిద్దఱ సత్త్వమెఱుంగు లోకమా
ముగ్వుర గన్నయవ్వ యిటు బొమ్మలయాటలనాడుచుండఁగా
నెవ్వగ నవ్వులేల జననిన్ మనమిత్తఱి వేడుకొంద మీ
చివ్వలమాన్పి యెప్పటటు సేయఁగ వేంకటకృష్ణశాస్త్రులన్. ౨౦

ఉ॥ ఇద్దఱ నింతఁ జేసెఁ బరమేశ్వరి దానికి మీర లేలొకో
తద్దయు వాదులాడుట వృథా యిఁకఁ జాలును జాలుఁ జాల్మహా
పద్దశనొందియున్నది ప్రభావముఁ గొల్పెడి యార్యవిద్య మీ
రిద్దఱు నిష్ఠఁ బూని పరమేష్ఠిఁ బ్రతిష్ఠయొనర్పఁ దెల్లెడన్. ౨౧

ఉ॥ శిష్టులలోన వాదయినఁ జేసెడి దేమిఁక ధర్మరాజుతో
నిష్ఠతముండు పార్థున కొకింత యదెంతకుఁ దెచ్చె మైత్రితో
షష్టులు సప్తతుల్ గడచి స్వాంతము శాంతికిఁ దార్చువేళలో
భ్రష్టులు తుష్టినొందఁ దగవా? యిటు ధీరులు పోరు సల్పఁగన్.

చ॥ ఒకని కొకప్డు కల్గును మహోన్నతి యొక్కని కింకొకప్పుడో
నొకనికి నొక్క కారణ మికొక్కని కిఁకొక కారణం బగున్
కకవికలేల యీశ్వరుఁడె కారణ మో కవులార! దేశ మూ
రక యుడికింప కీ గ్గురుపరంపర నిల్పుఁడు తత్త్వదృష్టితోన్. ౨౩

ఉ॥ ఐదుగు రేము వారు శతమౌదు రొరుల్ మము మారుకొన్న మే
మౌదుము నూటయైదుగుర మన్న యుధిష్ఠిరవాక్యమాదుచున్
వేదము శాస్త్రముం గళ కవిప్రవరుల్ గడు డయ్యెవేళ నీ
వాదము మాని వాని నిలుపం జనుఁ డయ్య కవీశ్వరేశ్వరుల్. ౨౪

ఉ॥ శ్రీవగకాననంబునను చెంచెతె చెప్పినదారిఁ బట్టి నేఁ
బోవను ప్రాజ్ఞుఁడుండునె? ప్రభుండును బోయఁడు చెప్పెనంచుఁదా

మానునె మంచిదారి! బహుమాన్యులు మీరలు నేను నీశ్వర
ధ్యానము సేయువేళ మదిఁ దట్టిన దిట్టుల విన్నవించితిన్. ౨౫

శా॥ స్వస్థానంబున వేషభాషలన నుత్సాహంబు తగ్గించునే
ప్రస్థానంబు లవేల యాంధ్రులయశఃప్రాగల్భ్య మెక్కంగ హిం
దూస్థానంబున సర్వభాషలను నుద్యోగింపుఁడీ పాడఁగన్
స్వస్థాయిన్ విడనాడ నేరయిన స్వాస్థ్యంబున్ గనన్ జాలిరే. ౨౬

సీ॥ ఆంధ్రనాయకులు సర్వారంభములయందు
భరతవర్షంబునఁ బ్రబలునాఁడు
ఆంధ్రేతిహాసంబు లానందమున విన
భూజనుల్ గుంపులై మూఁగునాఁడు
ఆంధ్రమహాకవీంద్రాళి నూరేగింప
ఛప్పన్న దేశముల్ సాఁగునాఁడు
ఆంధ్రవిజ్ఞానబీజాంకురంబుల నిల్పు
పీఠంబు జగమున వెలుఁగునాఁడు
ఆంధ్రకేతన మెల్లెడ నాడునాఁడు
నాఁడనఁగనేల యన్నియు నేఁడె కూడు
నాత్మపౌరుష మాలంబ మనుచు నమ్మ
నాంధ్రనామంబు నిల్పుఁడీ యాంధ్రులార ! ౨౭

శ్రీ రా మ.

శ్రీ తిరుమల శ్రీనివాస శ్రీలిఙ్గ మహావిద్యాపీఠమున
శ్రీ కొప్పరపు సోదర కవులకు
ఆశుకవి 'సామ్రాట్' బిరుదముతో సన్మానించు సందర్భమున

21. పద్యమాల

ఉ॥ ఎందుగుణంబుగల్గు; నది యీశ్వర తత్త్వ మటం చెఱింగి, యా
నందము నొందుచుండెడు మనంబులు గల్గిన మాకుఁ గొప్పరా
ఖ్యం గనరారి యాశుగ మహాశుగవేగముతోడఁ బద్యముల్
వందలు వేలుఁ జెప్పఁ గవివర్యులఘాటి ముదం బొసంగదే? ౧

ఉ॥ ఆంధ్రకవిత్వమందు సకలావనిభాషల నెందులేని ని
ర్బంధము లుంట నిక్కము ప్రబంధములందున నెందునేని వా
గ్బంధములే కొకించుకయుఁ; బాఱును సత్కవితాప్రవాహముల్
బంధురమై ఫలంబొసఁగఁ బాఠకమానసభూము లెల్లెడన్. ౨

ఉ॥ పూరుషపుంగవుల్ గవులు పుణ్యయశోవిభవాభిరాము ల
వ్వారల యాశుధారకుఁ బ్రపంచమునందున సాటిలేదు సం
చారముఁజేసి రెల్లెడఁ బ్రచారముఁజేసిరి భూమిపాల స
త్కారముఁబొందినార లధికారము బీరము మీఱఁ బేరిమిన్. ౩

ఉ॥ ఊహకు మించినట్టిది రచోద్ధతి మీ కవనంబునందు సం
దేహము లేదు దాని కథ దీటనవచ్చుఁ గవీంద్రులార! మీ
సాహస మేరికిం గలదె? సర్వవిదగ్రణులందు నెందు వా
గ్వాహులభంగిఁ బద్దెము లవారణ నెల్లెడఁ జల్లుచుంద్రహో? ౪

చ॥ యతియఁట! ప్రాసమంట! శ్రమమౌ నివి యేలని? మాని వీలుగా
గతి యొకఁ డున్నఁ జాలునని కైతలు గట్టఁగఁ బూను కాకవి
ప్రతతిని; గొప్పరంపుకవి వారిదవాగ్ఝరిముంచి తేల్చి స
ద్గతి మతి ప్రాసమ్ముఁ యతియుఁ గల్గఁగఁ జేయు నటంచు నెంచెదన్.

చ॥ 'అభినయమట్టు లాశుకవితార్భటి యప్పటి కప్డు మోదముఁ
సభికుల కిచ్చు' నం చిలఁ బ్రశస్తికి నెక్కఁగఁ జాటినార లీ

యుభయులు గొప్పరంపుకవు లుద్ధతు లౌచు నపూర్వవైఖరిన్
బ్రభువుల మ్రోల మిక్కిలి ప్రభం గని రాంధ్రజగంబు నెల్లెడన్. ౬

చ॥ 'అడిదమువారి ధార' యను ఖ్యాతి జగంబున విస్తరిల్లె మున్
'గడియకు నూరుపద్దెములు గంటము లేక రచింతు' రన్న య
న్నుడి నిజ మంచుఁ గొప్పరఘనుల్ వినిపించిరి నూర్ల పద్యముల్
కడుఁబొగడంగ రాదె గుణగౌరవముం గల యద్వితీయులన్ ? ౭

తే॥ ఉఱుము సెలయేఱుఁ గలసిన యొప్పుఁ జూపు;
శ్రుతియు సన్నాయి మేళవహాగతి సెలంగు
శుకపికంబులు జతఁగూయు చొప్పు దోఁచుఁ
గొప్పరపువారి కవనంబు గొప్పధార. ౮

చ॥ కవనమె జీవనంబుగ నఖండసుధామధురోక్తిధారలన్
భువనము నింపి సద్ధృదయముల్ వికసింపఁగఁ జేయు దీక్షకున్
సవనము లెన్నియైన నిలఁ జాలునె ? శ్రీలగునట్టివారి సం
స్తవనము సేయునట్టి విబుధప్రకరంబున కెల్లకాలమున్. ౯

ఉ॥ కాలము చిత్రవైఖరినిఁ గ్రాలుచునున్నది నేఁడు ? వేదశా
స్త్రిలకు భూసురాళికి ధరాస్థలి మేలు లభించు వీలు సం
ఘాల సభాంతరాళములఁ గానఁగ రాదొకయింతయేని వా
చాలురు క్షుద్రసిద్ధులకు సర్వబలంబును నిర్వహించుటన్. ౧౦

ఉ॥ లేరనరాదు కార్య మవలీలగఁ జేయఁగఁజాలు వారలున్
లేరనరాదు దాన మవలీలగఁ జేయఁగఁజాలువారలున్
లేరనరాదు విద్యలఁ జలింపని నిష్ఠల నేర్చువార లీ
ధారుణిఁ బారమార్థికులఁ దన్పెడు ధీరులు గానరారుగా. ౧౧

ఉ॥ చిల్లులుఁ గల్గుఁబో! కవుల చేతుల భూతలనాథు లిచ్చు నా
చిల్లరరూక లప్పుడ నశించును వారికి! నిత్యమంగళం
బెల్లఘు డిచ్చువాఁడు పరమేశ్వరుఁ డొక్కఁడె! నానిమాని యీ
కల్లజగంబు నెప్డు కవికాండము నమ్మఁగలేదు నెమ్మదిన్. ౧౨

చ॥ కవనముఁ జిత్రలేఖనము, గానము, శిల్పము, వాగ్విలాసముల్
భువనవిమోహనంబు లయి పొల్చుట నిక్కమె కాని వాని వా
స్తవమగుసిద్ధి తత్త్వపరతం గనుకే ! ముని సన్మునీశ్వరుల్
పవిమలతత్త్వ మేకడలఁ బాడిరి! వ్రాసిరి! తాళ్ళ రంగులన్. ౧౩

ఉ॥ ఆయువుగల్గునంతవఱ కందఱుఁ దిందురు; కట్టుకొందు; రా
యాయువు దీఱినంత క్షణమైన మనంగలవారమే ? యశః
కాయము నిత్య మీయసునికాయముఁ, గాయ మపాయమహా నుపా
దేయము ధ్యేయముల్, సుకవిధీరులు దెల్పెడు! సారవాక్కులన్.

ఉ॥ జీవన మెట్టులో నలుపు చింతల వంతలఁ జిక్కి, యెంతయున్
భావము భ్రష్టమై చనఁ, బ్రభావముఁ గోల్పడు; నేటివారికిన్
దేవుఁడునున్, గురుండును, మదిం గనరా రిఁక నట్టివారికిన్
జీవముఁ బోసి, నిల్పఁ గవిసింహులధర్మము గుర్తెఱుంగుఁడీ. ౧౫

ఉ॥ కర్మము చాలమిన్, భరతఖండమునందుఁ గ్రమక్రమంబుగా
ధర్మము తగ్గుచుండె, వివిధంబులు మోహములందుఁ జిక్కుటన్
శర్మముఁ గోలుపోయిరి ప్రజల్; సుకవీశ్వరవాక్కెదొక్కఁడే
వర్మము రక్షసేయ బుధవర్గము మానము ప్రాణ మిత్తఱిన్. ౧౬

ఉ॥ మామిడి నీడఁ గోరి, మతిమంతుఁడు పెంచునె? పండ్లకై గదా !
ధీమహితుండు పెంచు; గురుదేవులు, దేవులు, గల్గు సత్తపో
భూమిని బుట్టినందులకుఁ బొందఁగఁ దగ్గ ఫలంబునొంద; కే
మేమియుఁ గాని చాయలకు నిట్టటుధావనసేయఁ జెల్లునే? ౧౭

శా॥ లోకానుగ్రహకాంక్షచేతఁ గవులున్ లోకంబులో సంచరిం
త్రే కానీ! తమకై చరింతు రని బుద్ధిం దల్పగానౌనె? యు
ద్రేకం బాత్మ జనించినప్పుడు మహాధీరత్వముం బూని; సు
శ్రీకంబౌ నువదేశ సంతతిని బూరింతుర్గదా దిక్కులన్. ౧౮

శా॥ నాకుం జూడఁగ సత్కవీశ్వరులె యీనాఁ డెన్నియో సత్కృతుల్
చేకోఁదగ మనీషులంచు మదిఁదోఁచెన్ వారలే ధీరులై
శ్రీకై వర్ణ్యము వాఙ్మయంబునన నిర్మింపంగ శక్తుల్ గదా!
చీకాకౌ జగంబు సత్కవుల నుపేక్షింపంగ నానాఁటికిన్. ౧౯

క॥ శాస్త్రములు నేర్చుఘనులకు
వస్త్రము, నన్నంబు వెతకవలసెఁగదా! యీ
భస్త్రిక వాయువు నిల్పఁగ
నిస్త్రైగుణ్యాల భరించు నిపుణుండేఁడీ? ౨౦

క॥ దేశముఁ, గాలముఁ, బాత్రము
వీసముఁ గనిపెట్టు సద్వివేకం బకటా!
లేశముఁ గానఁగరాదు నృ
థా! శ్రమ మగు సత్కవులకు ధరణిం దిరుఁగన్. ౨౧

ఉ॥ కావ్యము వాణికిన్ ముఖము, కన్నులు తత్త్వమటంచుఁబల్కి మం
తవ్యముఁ దత్త్వవేత్తలు మనంబున కెక్కఁగ బోధఁజేయఁ జి
త్తవ్యథఁజేయు పొత్తములు తత్త్వవిహీనము లెన్నియేని శ్రో
తవ్యములంచుఁ బంతురు వృథాగద! యచ్చన? మూఁక మెచ్చఁగాన్.

చ॥ చదివిననబ్బఁబోదు; పలుశాస్త్రములం గడు నభ్యసించినన్
గుదురదు పూర్వపుణ్యమునకున్ దగు లక్ష్యము వీరలిర్వురున్
మదిఁగలియన్ శరీరములుమాత్రము వేరుగఁ గానుపింతురి! సం
పదసుమి! యిట్టి మైత్రితలఁపన్ భువిఁదమ్మునకన్న కేనియున్. ౨౩

ఉ॥ సూరులు కొప్పరంపు కవిసోదరు లాదరమొప్పఁగా సభా
స్తారుల మానసంబుల ముదంబు జనింపఁగఁజేసి; గొప్ప స
త్కారముఁగాంచి యాంధ్రిజనతావినుతుల్ గడియించి; మించియు
న్నారలు చెన్నపట్టణమునన్ సమమానటు నాడునేడునున్. ౨౪

ఉ॥ పెద్దల పీఠమీయది కవిప్రవరుల్ ధరఁ గొప్పరాఖ్య మీ
రిద్దఱు సోదరుల్ ప్రణుతికెక్కితి రిక్కడ మాకుఁదగ్గ పీ
పద్దెములిచ్చి మెచ్చి మిముఁ బ్రస్తుతిసేయుట సుప్రసన్నులై
కొద్దిగ నెంచ కిద్ది గయికొండు మనంబున నిండుప్రీతితో. ౨౫

శా॥ మాకుందోఁచెను మీకు నాశుకవిసామ్రాడాఖ్యఁ గల్పింప; సు
శ్లోకుల్! కొప్పరపుంగవుల్! వినుఁడు! మీచొప్పారయన్ దీనికిన్
మీకంటెన్ దగువారులేరు ప్రభువుల్ నెమ్మిన్ బ్రజల్ మెచ్చఁగా
లోకంబందునఁ దొంటికంటె విలసిల్లుంగాత! మీ కైతముల్. ౨౬

ఆమంచర్ల కృష్ణారావుగారు

తి. శ్రీ. త్రి. మ. పీఠము సందర్శింప వచ్చినపుడు కవయిత్రి చెప్పిన

22. ప ద్య ర త్న ము లు

(7—5—1939)

శా॥ ఆమంచర్ల కులాబ్ధి చంద్రమ త్రిలింగాఖ్యన్ మహావిద్యకున్
భూమిన్ స్థైర్యము కూర్చు పీఠమిది మీబోంట్లిందు మేలెంచ నెం
దేమేమున్నవి విద్యలున్ గళలు నెందెవ్వార లత్యుత్తముల్
ప్రేమన్ వారికి వారి సంతతికిఁ గీర్తిం బెంపుఁ గల్పింపుచున్. ౧

చ॥ స్థిరతరకీర్తి సింహపురి సింహము శ్రీయుత కృష్ణరాయ! మున్
వరసభలన్ బ్రజల్ శుభమునన్ వెలయంగ నొనర్చి తెన్నో నేఁ
డరయఁ గలిప్రభావమున నంతకు నంతకు నంతమొందు నీ
వరకళ లిద్ధరన్ నిలుచు పద్ధతి చూడుము నేడు శ్రద్ధతోన్. ౨

ఉ॥ మంచియుఁ జెడ్డయున్ గనక మందికొలంది చరించి కొంపలన్
ముంచుచు సంప్రదాయముల నూతన శాస్త్రము దేశమెల్లడన్
నించుచుఁ గీర్తిఁ గాంచెదరు నిక్కము గాంచఁగలట్టి ధీరులే
కొంచెమొ కృష్ణరాయ! యెటుకూడును మేలు స్వదేశ విద్యకున్.

ఉ॥ పట్టఁగఁ జాలరెవ్వరుఁ బ్రవాహమునం బడిపోవు వానినిన్
బట్టదు పెద్దవారికిఁ బ్రభావము చాలదు కోరువారి కిం
కెట్టులొ విత్తనాలయిన నీ భరతావని నిల్పుఁ దేరికన్
దిట్టులొ కృష్ణరాయ మదినిన్ దలఁపోయుము కార్యసిద్ధికిన్. ౪

శా॥ నెల్లూర్మండల మెల్లఁ బీఠమును సన్మానింపం బడెన్ నేడు మా
యుల్లంబందున నెల్ల పూజ్యులను నెల్లూర్వారి ధ్యానించియో
సోల్లాసంబున నీకు స్వాగతము నోహో! కూర్తు మాంధ్రావనిన్
నెల్లందెల్లెడ విత్తనంబులను శాస్త్రంబుల్ కళల్ పండఁగన్. ౫

23. శ్రీ అబ్బరాజు హనుమంతరాయ శర్మగారి సన్మానసందర్భమున నధ్యక్షత వహించినప్పుడు

(11—4—40)

క॥ వరవిజయవాడ హనుమం
త రాయ కవిశేఖరునకు నల్వూరిలోఁ బె
ద్దఱికమ్ము నిచ్చి మెచ్చుట
సరసులకున్ సజ్జనులకు సంతోషముగున్. ౧

క॥ దీక్షితశిష్యుఁడు దీక్షితుఁ
డక్షరకుశలుండు పాకయాజి కవినుతుం
డక్షీణపద్యరచనా
దక్షుం డీ సుజను బుధులదరిఁ బొగడఁదగున్. ౨

క॥ కవిలక్షణంబు లివి కా
కవిలక్షణము లని తెలియఁగల విబుధులకే
సువిదితము కవులభేదము
భువి నితరులు పక్షపాతమునఁ దెలియుదురే. ౩

క॥ నవరసములు కవినోటన్
బ్రవిమలమోదం బొసంగు రసికుల కెల్లన్
భువి ఖేదమోదదము లవి
అవురా! కవిసృష్టి బ్రహ్మకైనఁ దెలియునే? ౪

గీ॥ చదివి చదివి యగును సర్వజ్ఞుఁ డొక్కండు
చదువకయె యెఱుంగు సకల మొకఁడు
చదువు జపములేక వదనంబుఁ దెఱచెడు
కవులు కవులె దాన గవులు గవులె. ౫

గీ॥ కవులు శపియింప దీవింపఁ గలిగినారు
కవులు శాసింప శిక్షింపఁగలిగినారు
కవులు వర్ణింప రంజింపఁ గలిగినారు
ధీరకవివరుల్ తారకుల్ గారె ప్రజకు. ౬

గీ॥ పుణ్యమును పురుషార్థంబుఁ బొందకుండ
పణ్యమౌ పరభావప్రపంచ మెల్ల
బంధమున నల్లనయ్యది ప్రతిభ యౌనె?
ప్రతిభకలవారి నియతికిఁ బ్రతియెగాన. ౭

గీ॥ పొలము పాటలు రుచియించుఁ బొలములోనఁ
బడవపాటలు రుచియించుఁ బడవలోన
దంపుపాటలు రుచియించు దంపుసాగ
సభ్యములుగాక పోయిన సరసములవి. ౮

గీ॥ బీళ్ళపచ్చిక కంటికిఁ బ్రియముఁగూర్చు
గడ్డిమోపులు సభలలో గౌరవింతె?
కుసుమముల తావు లింపగు కొమ్మలందు
సభల సభ్యులమెడలలో శౌరితలను. ౯

గీ॥ 'గౌతమవ్యాసశేషులగణన యేమి?
సరససాహిత్యసిద్ధుల సరస' ననియె
మున్ను బండితరాయఁ డన్నన్న నేటి
"కేమి చదువక వచ్చు సాహిత్య"మంద్రు. ౧౦

గీ॥ యశము నర్థంబు నిడు వ్యవహార మెఱుక
వఱచు నశుభము లన్నింటి భంగపరచు
అప్పుడే కూర్చు నానంద మన్ని తెలుపు
మనసుఁ గరగించి కావ్యంబు మగువఁబోలి. ౧౧

గీ॥ తీపి చేపుటయేగాని తెలుపరాదు
కావ్యమందురు కొందఱు నవ్యకవులు
గుబులు పుట్టించి యురికించు గురియ లేక
పాడు గీతాలు తాలేరి వేడుక కగు. ౧౨

గీ॥ తీపిమాటన బుద్ధులు దెలుపఁదగును
తీపితో భక్తి నేర్పనా దేవునందు

తీపితోఁ బతిభక్తినిఁ దెలుపనౌను
తెంపులకు నేల గీతాల సొంపు లకట! ౧౩

గీ॥ కట్టలో నది పొంగును గాక యొకటఁ
దటినినై పాఱు సతతంబుఁ దరులఁడుమ
వానవెల్లువ లెల్లెడ వఱదఁబాఱి
ముంచు నన్నింటి నేరికి మోద మొసఁగు ? ౧౪

---

24. శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠమున రాజగోపాలాచారిగారి యధ్యక్షతక్రింద జరిగిన సభలో

(20—6—40)

చ॥ ఎవరిది వారి కింపగుచు నీ యిల వేయివిధాలు వెల్గి వా
స్తవమగు వేదశాస్త్రములు సత్కళలున్ రసవత్ప్రబంధముల్
సవనము లాశ్రమంబులును సద్గురుబోధను సాధుసేవలున్
నవవిధభక్తులున్ గడుఘనంబులు మా కొరుసుద్దు లేటికిన్. ౧

చ॥ తిరుపతి వేంకటేశ్వరుఁడె దేశికసూక్తి త్రిలింగపీఠమున్
బరమపవిత్రధర్మములఁ బాలనచేయఁ బ్రతిష్ఠచేసెనో
వరమతులార! యివ్విజయువాటిక నేటికి రాజధానియై
స్థిరముగ నొప్పు దానికిఁ బ్రసిద్ధియు సిద్ధియు సిద్ధమేగదా. ౨

మ॥ కులధర్మంబులు నిర్వహించుటయు జంకున్ మాని శ్రీసద్గురూ
క్తులఁ బాలించుట వేదవాక్కులన యుక్తుల్ మాని కేల్మోడ్చు టు
జ్జ్వలమా బ్రహ్మముపాస్య మంటయు సదాచారంబులా మాకు ని
క్కలిలో వేంకటనాయకుం డొకఁడె నిక్కంబైన దిక్కారయన్. 3

మ॥ బ్రదుకంజాలక చావఁజాల కెటు లీ ప్రాణంబు లెడ్డేగునో
యదియుంగానక మానఁజాల కెది చేయంజాల కెందేని మం
చిదియే గానక దేవులాడుఁగద యీ జీవుం డహంకారమున్
మదిఁ బూనున్ మమకారమూను బుధులన్ మన్నింపఁ డెన్నండున్.

ఉ॥ వేదముఁ గాదనన్ బుధుల వెఱ్ఱులనన్ గురుదేవనిందకున్
మోదము గాంచుఁ బెద్దల ఘనుండయి దిద్దును దోస మెంచు వ్యా
సాదుల నార్యధర్మ మపహాస్య మొనర్చును నేఁ డొకండు దు
ర్వాదము నాస్తికత్వ మపవాదము తోడుగ నెంతొ వేడుకన్. ౫

శా॥ మింటం బారిన నీట దూరినను భూమిన్ గెల్చి తా నేలినన్
గెంటంజాలునె కాలునిన్ హరి నెదన్ గీర్తించి సంసారపున్
దంటాలన్ గడవంగ నేర్చునతఁడే ధన్యుం డదే నాటికిన్
ఘంటానాదము వోలె వేద మది మ్రోగన్ జంక నింకేటికిన్. ౬

ఉ॥ కీనుఁగుపెంటలోచుఁ బృథివీతల మెంతయుఁ గంపుకొట్టినన్
గానరు మానవుల్ శుభముగా మనుమార్గ మహంకరించుటన్
మానరు దుష్టమార్గములు మాధవపాదసరోజపూజపై
మానస మూన రీ దురభిమానులు మూఢు లెఱుంగ నేర్తురే? ౭

మ॥ మనకున్ లేదని వారి కున్నదనుచున్ మావార లగ్గింతు రా
ఘనతన్ జూడమె నేఁడు మాడుఁగద లోకం బంత సంగ్రామభూ
మిని గ్రామంబుల నాండ్రబిడ్డలను బల్మిం జంపుటే యోగ్యమా
పనిగాఁ దోఁచెడు ధర్మమోక్షములఁ దల్పన్ వచ్చునే యచ్చటన్.

ఉ॥ ఆసురసంపదల్ ప్రబల నా సురసంపద లెల్లఁ గల్లఁగాఁ
జేసిరి చేయుచుండి రికఁ జిల్లరయోజన లెన్నొ చేయుచున్
భూసురులే; కలిప్రభవముల్ వికృతుల్ చెలరేఁగ విత్తనాల్
పోసినఁజాలు పక్కశిలఁ, జిక్కుట దక్కిన వేదశాస్త్రముల్. ౯

మ॥ పెరుమాళ్ళున్నను బెద్దలన్నఁ బరమప్రీతిన్ దదీయార్చనల్
జరుపంగావలె వేదశాస్త్రముల విశ్వాసంబుతో భక్తితో
ననివార్యంబుగ నేర్వఁగావలెను సంసారంబులో సారమా
హరినామం బని నమ్మఁగావలెను దేహాప్తిన్ బోనాడుచున్. ౧౦

25. వావిళ్ల త్రిలింగరజతోత్సవసంచికకు

(6—2—41)

శా॥ భాషోద్ధారక ధర్మదీక్ష యది శ్రీవాగ్దేవి మీ కిచ్చి సం
తోషంబొందఁ ద్రిలింగదేశమున కాప్తుల్ మీరె! గ్రంథాకృతిన్
భూషల్ ధీపలచేతులం దమరు మీ పుణ్యంబునంగాదె? యో
భాషోద్ధారక వేంకటేశ్వర సుధీవంశాబ్ధి చంద్రాకృతీ! ౧

శా॥ రామస్వామి భవద్గురుండు తొలి గీర్వాణంబునం దాంధ్రమం
దామూలాగ్రము గ్రంథసంతతిని దా నచ్చొత్తి మేల్చేసె నీ
వా మార్గంబునఁ దండ్రి మించితి! బుధప్రారంభముల్ నిల్వఁగాఁ
బ్రేమంజేసెద వెంతొ సాయ మది కీర్తింపందగున్ సర్వధా. ౨

ఉ॥ ఆస్తికులైన వారల సమాదరణంబునఁ బ్రోత్సహించుచున్
నాస్తికదుష్ప్రచారము నణంతువు భారతధర్మబోధనన్
స్వస్తి యొనర్తు వాంధ్రులకు వారము వారము నీ "త్రిలింగ"లో
వాస్తవతత్త్వబోధకుల వార్తను వర్తన ముగ్గడింపుమా. ౩

ఉ॥ చిల్లర పొత్తముల్ సరకుసేయక పండితసత్కవీంద్రసం
ఫుల్లముఖారవిందములఁ బుట్టిన పుస్తకరాజి లోకమం
దెల్లెడ నింతు నీకు సరియే పృథివీశులు వేంకటేశ! వా
విళ్ళ గృహప్రదీపమ! కవిప్రవరుల్ నిను నెంతు రెంతయున్. ౪

ఉ॥ సామ్యుఁడ వౌదు వాంధ్రకవిచంద్రుల కీవు సఖుండ వెందునున్
సామ్యములేని శీలము సనాతనధర్మహితైకభావ మ
గ్రామ్యము నీ ప్రచార ముపకారము నైజము నీకు ధాత్రిలో
రమ్యము నీ చరిత్ర బుధరాజి నుతింపఁగఁ బెంపుఁ గాంచుమా! ౫

---

26. వావిళ్ళ త్రిలింగ రజతోత్సవము

(14—8—1941)

మ॥ ఒకనూఱేండ్లు త్రిలింగదేశమున కెంతో చేయు వావిళ్ళవా
రికి సత్కారము సేయఁ బెద్ద లిటు సంప్రీతిన్ సభన్ గూడినా
రకదా! "కెల్కరు" నాయకత్వమున ధీరుల్ ధీరు మన్నింప లె
క్కకుఁ వచ్చున్ గుణగౌరవం బిచట నిక్కంబయ్యె నీనాఁ డహో. ౧

శా॥ ఏరాజన్యులు ప్రోదిచేసి రని పీ రీకృత్యముల్ సేయు చు
న్నా రవ్వారికి గ్రంథరాజములపై నన్ జూపులే దట్టిచో
నౌరా! వావిళవేంకటేశ్వరుఁడు ధైర్యం బూని సద్గ్రంథముల్
ధారాళంబుగ నచ్చుగూర్చుఁ దన సద్వంశస్వధర్మంబుగన్. ౨

ఉ॥ అట్టులఁ గాగితాలఁ గల యందము డెందము విందుఁగూర్పలో
నెట్టులనుండు నద్ది కవియే యెఱుఁగం డదె మేలటందు రె
వ్వట్టుల నొండ్లొకళ్ళకయి పాడుదు రెంతయు మెచ్చుకొంచుఁ జ
ప్పట్టులగొట్ట సభ్యులు ప్రభావకవిత్వమహత్త్వ మల్పమే. ౩

క॥ సీమం బించుక లేని సి
సీమాలకుపోను * మానినీదూషణకుఁ
గ్రామీణవాక్కులకు నం
గ్రామాలకు నకట పత్త్రికలు పుట్టెనొకో! ౪

గీ॥ కొండచిలువగాక కోడెత్రాచునుగాక
యాదిశేషునటు సహస్రముఖము
లలర మీ త్రిలింగ యాంధ్రరంగమునందు
సాదుకొనుము ధర్మ మన్నిగతుల. ౫

---

*నిషిద్ధయాశల చట్టములు పొందలగునవి మానము గల మానినులకు దూషణము అట్టివో పత్త్రికలు విలుప్తుద రనుట.

27. "దివ్యవాణి" ప్రశంస

(19—2—41)

క॥ సవ్యంబై కవివరసం
స్తవ్యంబై ధర్మకర్మతత్త్వపరంబై
శ్రావ్యంబై బుధజనులకు
భవ్యంబౌ "దివ్యవాణి" పలుకుల్ దెసలన్. ౧

క॥ భువి జీవకోటి కిక్కలిఁ
గవులే తారకులు పట్టికళవళ మేలా
కవి దివ్యవాణి పలుకన్
జవులూర శుభంబు కలుగు సమయము వచ్చెన్. ౨

క॥ దివ్యంబు వేదవాక్కగు
దివ్యము ఋషివాక్కు మఱియు దేశికసూక్తుల్
దివ్యములు శాస్త్రవాక్కుల్
దివ్యంబులు "దివ్యవాణి" తెలుపున్ వానిన్. ౩

క॥ సవ్యం బపసవ్యంబున్
భవ్యంబు నభవ్య మెఱుఁగఁ బలుకున్ గద ! క
ర్తవ్యంబు మఱచు వేళన్
నవ్యంబగు "దివ్యవాణి" నాలుగు దెసలన్. ౪

గీ॥ "దివ్యవాణి" పలుకు దెసలెల్ల వినఁబడె
దేశదేవభక్తి దేశికోక్తి
వేదశాస్త్రరక్తి విద్యలనాసక్తి
నాంధ్రదేశమందు నమరఁజేయు. ౫

28. వి జ య న గ ర ము

వేదవిజ్ఞానవర్ధనీ పరిషత్తున స్వాగత సందర్భమున

(15—6—41)

శా॥ తాతావంశకళాపవిపూర్ణుఁ డురుశబ్దబ్రహ్మ తత్త్వార్థవి
ద్యాతంత్రజ్ఞత నాగభూషణు త్రిలింగాభిఖ్యతారాయఁడై
ఖ్యాతుండయ్యె గురుప్రసాదమున లోకంబందు నాతండు సం
ప్రీతిన్ బిల్వఁగఁ జూడఁగంటి మిముఁ గీర్తిం గంటి మీ సత్కృపన్.

శా॥ భీమాచార్యుఁడు సంగమేశ్వరుఁడు తృప్తిన్ గాళి కృష్ణుండు నెం
తో మైత్రిన్ నడపింతురేని యెడఁ దన్నున్ "మూలరామప్రియా"
ఖ్యామర్యాదను జీరె సద్గురుఁడు నా కాన్యూర్తి కృష్ణుండె మున్
దా మా యింటికి వచ్చి పిల్చె నను వాత్సల్యంబు దీపింపఁగన్. ౨

శా॥ ఎంతే బండిన గుట్టమెత్తయినఁగాదే యేనుఁ గీపట్టణం
బెంతేఁ దగ్గియు రాజచిహ్నములతో నీ నాటికిన్ మించు శ్రీ
మంతుల్ స్థాపకు లెల్ల విద్యలకు మీ మధ్యంబునందున్న పా
రంతర్యాణు లహో! విజేనగరమాహాత్మ్యంబు సామాన్యమే. ౩

ఉ॥ మున్ను త్రిలింగపీఠమునఁ బూజల నందిన పండితేంద్రులన్
గన్నులఁ గాంచి సంతసముఁ గాంచితి; నేఁ డిట జ్ఞానబీజముల్
గొన్నిఁటినైన నిల్ప ననుకూలత గూర్పఁ దటంచు సద్గురుం
డన్నది ముఖ్యధర్మము దయన్ బుధు లయ్యది నిర్వహింపుఁడీ. ౪

ఉ॥ బ్రతుకఁగలేక యెవ్విధినో ప్రాణము దీసికొనంగఁ బూనుట
న్నది యిపు డాంగ్లవిద్యలఁ గనంబడుఁ దొల్లిటి సంస్కృతంబునన్
జదివినవారు శాంతముగ సత్త్వముతో బ్రదుకంగనేర్చి సర
సదద యని యుబ్బ రాపణల మాన్పెడు శాంతదృష్టిఁ బొల్చుచున్.

ఉ॥ పరసమ్ము సంస్కృతం బది ప్రశస్తము భారతవర్షమందు ని
ర్భరముగ నుండు పండితులపాలిటి కల్పక మద్ది తోఁచి సం
బరమున హిందీ నేర్చు మనవారలు బాలురు రాజ్యకాంక్షఁ దాం
దరపడుటం తె కాక యది ధర్మమ[illegible] త్వమ? యాంధ్రజాతికిన్. ౬

ఉ॥ ఆయువు నెట్టొ నెట్ట ఘనమా? పశుపక్షిసరీసృపంబులున్
బాయవు నైజధర్మము శుభప్రదవైదికధర్మపద్ధతిన్
ద్రోయుచుఁ గాయచింతనముతోఁ బరమార్థము నీడవీడు ట
న్యాయము సాధులార! కనరా! వినరా! పరరాజ్యవృత్తముల్. ౭

ఉ॥ ఓసిక లేనివారిఁ దమ కోపినయట్టులఁ జేయనిచ్చియే
చూపిరి ధర్మసూత్రములు స్థూలము సూక్ష్మము రెండుత్రోవలున్
బాపురె! నేఁడు జేపు మనవారలు శూరులు ధర్మరూపమున్
మాపఁగ దీక్షఁబూని రణమాత్రము జంకక పెద్దవారికిన్. ౮

ఉ॥ దేశము బాస వేసము విధించెను సన్నయ మున్ను నేటికే
బాసను వేస మూనెదరొ పల్కు వశంబొకొ! వీలువెంబడిన్
వేసము వేసినన్ మది "నివృత్తిస" మానని ధీరచిత్తు ల
గ్రేసరు లాత్మబంధులు ధరిత్రి భరింత్రు స్వధర్మ మిక్కలిన్. ౯

ఉ॥ వైదికవేష మూనియును బాలుర కన్యము నేర్పి యర్థసం
పాదనసేయువారిఁ గని భాగ్యము పండె నటంచుఁ బొంగి యీ
మాదిరి చేసిపెట్టిరి సుమా మన ధర్మము పోయెఁ బోయె నన్
వాదము సేయువారె ప్రతివాదులు నవ్వఁగ నేమనం దగున్. ౧౦

మ॥ పరదృష్టిన్ స్వమతమ్మునున్ గనుట సంభావ్యమ్ము గా దందునన్
బరమార్థంబును గాన కెట్టెటులొ దుర్వ్యాఖ్యానముల్ సేయు లే
కరులం గాంచి విముగ్ధులౌ జనులు చుల్కం జూతు రాత్మీయులౌ
గురులన్ శిష్టుల మానసంబులకు సంక్షోభంబుఁ గల్పించుచున్. ౧౧

ఉ॥ మాటలె వేదశాస్త్రముల మార్గము పెంప భరింప వట్టి కా
మాటము లెన్ని గల్గవు కుమార్గములందుఁ? బ్రమాణబుద్ధి నా
నాఁటికిఁ దగ్గ నొక్కఁడు గనంబడఁ డొక్కెఁ డధీరుఁ డక్కటా
యేటికి నేటికయ్యె నెదురీదుట పిన్నలు పెద్ద లౌటచేన్. ౧౨

29. శ్రీ వావిలికొలను సుబ్బారావుగారి నిర్యాణము

ఉ॥ ధీరుఁడు; సత్కవిత్వగురుదీక్షితుఁ; డారయ గోలుకొండ వ్యా
పారి కులావతంసుఁడు; ప్రబంధకృదగ్రణి; శిష్టసమ్మతా
చారుఁడు; భక్తిశీలుఁడు; ప్రచార విచార పరాత్మధర్మ వి
స్తారుఁడు; వాసుదాసుఁడు; ప్రశస్తయశస్తనుఁడయ్యె నయ్యయో.

చ॥ పరమహితుండు, బాంధవుఁడు, భక్తవరుండు, మహానుభావుఁడున్
హరిభజనైక తత్పరుఁడు, నాంధ్రమహాకవి శేఖరుండు, స
ద్గురుఁడు కళాధురంధరులకుం; బ్రతి యేరిఁక సుబ్బరాయధీ
వరునకు నాతఁ డాదికవి వార్తకుఁ జాలిన మూర్తియౌఁగదా. ౨

చ॥ తలఁపున వ్రాత వర్తనము తథ్యమొకంతగ వాసుదాసుఁ డా
ర్యులు పొగడంగ నియ్యెల మహోజ్జ్వలుఁడై ఋషివర్తనుండునై
వెలిఁగె నటుండఁగావలదె విద్యలనేరిచి నేర్పి భూజనం
బుల కొక లక్ష్య మట్టు లదివో కవివర్యుల కిచ్చు గణ్యతన్. 3

ఉ॥ ముమ్మరమైన తాపమున ముంచుచుఁ దేల్చు భవమ్ముతోన నో
యమ్మ పనే మిఁకన్ మనమునందు హరిన్ భజియింపుమమ్మ వెం
గమ్మనుబోలె యోగినివి గమ్మ లిఖింపఁగదమ్మ భక్తికా
వ్యమ్ముల నాంధ్రమందుఁ గనకమ్మ యటంచనె మున్నునాఁడు బా
ల్యమ్మున వాసుదాసుఁడు మహాత్ముఁడు వాని నుతింపఁ జెల్లదే. ౪

చ॥ సముఁడయి వాసనాత్రయ విసర్జనముం బొనరించి మించి యు
త్తముఁడయి చెప్పఁజేతఁగొని ధర్మము నాశ్రమయోగ్యమున్ వహిం
చి ముదముతోఁ బ్రచారమును జేసి సమస్తము ధారపోసి ని
త్యముగుపదంబు వాసుకవితల్లజుఁ డొందెఁ దరించె సంసృతిన్. ౫

30. రవీంద్రు నస్తమయము

[7—8—41]

ఆంధ్రమహాసభ స్త్రీశాఖ సభలోఁ జెప్పినవి

గీ॥ 'అలరవీంద్రుండు గనలేనియది కవీంద్రుఁ
డెఱుఁగఁజాలెడు' నండ్రు దేవేంద్రసుతుఁడు
భాసురేంద్రుండు, సత్కళాభాసురుండు
ఘనరవీంద్రకవీంద్రుండు గననిదేది? ౧

గీ॥ ఎలుఁగు మిన్నంటఁ బలుకు సురేంద్రనాథు
నెలమిఁ బాడంగ వినిరి రవీంద్రనాథు
వంగదేశీయు లవ్వారిభాగ్య మేమొ
విశ్వభారతి విఖ్యాతి వెలసినారు. ౨

గీ॥ భరతభారతి మానసాబ్జ మకరంద
పానపరవశులై యుండ భారతీయు
లెల్లకడలందుఁ జల్లె రవీంద్రగంధ
వాహుఁ డద్దానఁగల సౌరభంబు నెల్ల. ౩

గీ॥ రవి రవినిఁ జేరె ముక్తుఁడై రాహుబాధ
లేనివాఁ డీ రవీంద్రుండు వీని కస్త
మయము లేదెందుఁ బ్రాక్పశ్చిమముల సమత
వేయికరముల సతతము వెలయుచుండు. ౪

గీ॥ కోకిలంబోకో! యితఁడు వాల్మీకి యగునొ
యెలుఁగు మధురంబు నాకృతి ఋషినిబోలు
సరససంగీతసాహిత్యసామరస్య
మితనియందుంట వాణి రవీంద్రుఁడేమొ. ౫

చ॥ పలుకక యున్న నా మొగమె పర్వముఁజూడఁగ, మాటలాడినన్
బలుకువెలంది పల్కినటు భావము రంజిలుఁ, బాటపాడినన్
దలిరులుబుట్టు మోడులకుఁ దాపసయోగ్యము నీ నికేతనం
బలవియె? నిన్ను నెన్నఁగ మహాకవిచంద్ర! రవీంద్ర! యేరికిన్. ౬

---

31. కావ్యపరమార్థము

(రాజా రంగయ్యప్పారావుగారి కళాశాలలో)

7—11—39

గీ॥ పలుకు వెలఁదికి మొగము కావ్యంబటందు
రమృతలోచనము లగు వేదాంత మండ్రు
ఋషులె యుత్తములైన కవీంద్రులండ్రు
కవులె తారకులందు రిక్కలి నరులకు. ౧

గీ॥ ప్రభుని శాసనమటు వేదవాక్కులండ్రు
మఱి పురాణము చెలికాని మాటలండ్రు
సరసరీతుల గుణముల వరునిఁ దేల్చు
కాంత కెనవచ్చు నెందు సత్కావ్యమండ్రు. ౨



32. భ్రమరాంబా మల్లేశ్వరపుస్తక భాండాగార ప్రశంస

(బెజవాడ, 3-9-1940)

శా॥ భక్తి శ్రద్ధలు తగ్గ వేదములపైఁ బ్రామాణ్యముల్ తగ్గ నా
సక్తుల్ హెచ్చఁ బరప్రబంధములపై శాస్త్రాలపై నెట్టులో
యుక్తుల్ పన్నుచు భుక్తిగూర్చికొనుటే యుద్యోగమా నొక్కటన్
భుక్తిన్ ముక్తిని గూర్చుపద్ధతులపై మోదంబెటుల్ గల్గునో!

ఉ॥ హంగగు గ్రంథరాజముల నన్నిటిఁ బొత్తులుగాఁగ బీరువా
లం గరముంచి దాని నొక లైబ్రరియందురుగాని దానిలో
నం గలదేదొ తేల్పఁగల నైపుణిగల్గిన వారి సంగతిన్
సంగతులన్ని బోధపడు నవ్యపురాతన రీతు లెంతయున్ ౨

మ॥ చదువంజాలిన వార లే కొలఁదియో సాహిత్యమున్ గల్గు వా
రు వయున్ దక్కినవారికిన్ దెలుప వారున్ విజ్ఞులై నిల్తు రా
పవలందున్ గడు ధైర్యమూని యదివో పాండిత్య మెట్టెట్టులో
చదువన్ వ్రాయనుగాదు పత్రికల హాస్యగ్రంథరాజంబులన్. 3

గీ॥ భావముల వెల్లడింపంగ భాషవుట్టె
దోషములులేక పల్క వైదుష్యమంద్రు
నియమములు లేక పల్కుట నేర్పుకాదు
శుద్ధమగు వాక్కు మనుజు విశుద్ధుఁజేయు. ౪

గీ॥ జాతిరతనాలు వెలుఁగొందు సానదీరి
కదను నేర్చిన గుఱ్ఱాలు ఖ్యాతిఁగాంచు
చదువులను నేర్చి మనుజులు, సామునేర్చి
వీరులును, లోకమం దెంతొ వెలయుచుంద్రు. ౫

గీ॥ మెఱుఁగులకునేమి కనుఁడయ్య మేల్మి యొరసి
చౌకచూడక మేలైన సరకుఁగొనుఁడు
నీటు చూడక జనులలో నీతిఁ గనుఁడు
అట్టలకునేమి ? కనుఁడు లో నర్థగరిమ. ౬

---

33. దోమా వేంకటస్వామిగుప్తకుఁ గవిరత్న బిరుద మొసగు నపుడు

శా॥ ధీరుం డొక్కఁడు జాజిలిందెలిపి కీర్తిన్ గాంచినాఁ డత్తులా
ధారున్ మీరలెఱుంగరే యతనిపంథం బోయి యెంతెంత వ్యా
పారంబుల్ నడపించినన్ మది బరబ్రహ్మంబును న్నిల్పి సం
సారంబుం దరియింపవచ్చునని వైశ్యశ్రేష్ఠు లూహింపుఁడీ.

శా॥ కోమట్లందునఁ బేరుఁగాంచె నొకమాఘుండందు రెన్నండొ? యీ
దోమావేంకటసామిగుప్త కెన యొందుం గందుమే? సద్గురుల్
బ్రేమన్ జూడ వధానకౌశలముఁ బేర్మిం జూపి, పౌరాణికుం
డై మాన్యత్వము గాంచె నీతఁడగు వైశ్యశ్రేష్ఠుఁ డీనాఁటికిన్.

మ॥ కులధర్మంబును నిర్వహింపుఁడని మీకుంజెప్పఁగానేల ? యి
క్కలిలో వేదము, శాస్త్రముల్ గళల సాంకల్ మీరుగాకెవ్వరేఁ
గలరే ! పండితులన్ గవీశ్వరుల సత్కారమ్ముఁ గావించి శ్రీ
లలనాలాలితులైన పుణ్యమును నిల్పం బెట్టుఁడీ శ్రేష్ఠులై.

34. వైద్యరాజ దంటు సుబ్బావధానిగారి పండితరాయ బిరుద ప్రశంస

(10—11—1940)

క॥ ఎటుచూచిన నటుపోవుచు
నిటునటు చూడకయె తెచ్చిరింతకు దేశం
బిటుపైన నెటుల సేమము
ఘటింపఁజేయుటయొ యనుట కలదె యొకనికే. ౧

క॥ మొడలుపడ నడుఁగులెత్తుక
పడిపడి చూచితివికాదె పడమటికై నీ
యొడిలోన నేమిపడెనో
కొడుకా యను భరతమాతకుయి వినఁబడదా. ౨

క॥ ముక్కులు మూసుక యుక్కిరి
బిక్కిరియై కనులఁ జెవులఁ బిడుగులు పడఁగా
బొక్కల దూరుట మేలే
ముక్కంటిం గెలువ ముక్కుమూయఁ డొకండున్. ౩

క॥ నలుగురు పదుగురు వేవురు
తెలిసియొ తెలియకయొ పోవు తెఱఁగునఁ బోవన్
మలు వేటికి నెదురీదం
గల ధీరతగల్గు నీశుకరుణ నొకనికే. ౪

క॥ విద్యల విత్తముసేయక
విద్యల విత్తనముసేయు వెతచే నతమున్
విద్యావంతులఁ గూర్చుచు
నుద్యోగము సేయు టెంత యొప్పున్ గలిలోన్. ౫

క॥ తనవారని, తానని, నె
మ్మనమునఁ దలఁపకయె మాయమర్మ మెఱుఁగ కొ
క్కనికొక్క సేయకే దే
వునిగా దేశమును గొల్చు బుద్ధి యలఁతియే. ౬

క॥ ఈశుండని, ధర్మంబని,
దేశంబని, శాస్త్రమంచు దేశికుఁడఁ చా
వేశంబున లేశంబే
యాశయు లేకుండ మెలఁగు టది యెవ్వనికౌ౯. ౭

క॥ అవధానులు కవిధీరుం
డవు ఘనవైద్యుంకు సాధు సంతప్తముఖుఁడు౯
సవపండితరాయుండు౯
భువి సకలులపాలికల్పభూజం బగుత౯. ౮

---

35. దేశోద్ధారక విశ్వదాత కా॥ నాగేశ్వరరాయుని

ఆ యు రా రో గ్య ప్రశంస

20—2—37

శ శి క ళా ప ద్య మా ల

శా॥ కాశీనాథునివారు శైవులును భక్తశ్రేష్ఠులు౯ గారె! నా
గేశా! విశ్వపదంబు నీకు నిడె నెంతేఁ బ్రీతి విశ్వేశ్వరుం;
డీశుండైతివి సర్వతంత్రములలో నీవి౯ భువి౯ నీవకా?
దేశోద్ధారకుఁడంచు మించితివి కీర్తి౯; నీకు దీర్ఘాయువౌ. ౧

చ॥ అలయక విశ్వదాత వయి; యన్వహము౯ సకలోపకారకం
బుల నొనరించుచు౯; నిముసము౯ వృథగాఁ జననీవు; నీకునెం
జిలియును వేఁకియు౯ గలుగఁజేయఁగనౌనె విధాత? యాపతం
జలియును హాయి నీ కిడగఁ జల్పుఁడె ప్రార్థన వేయిమోముల౯? ౨

చ॥ తమ యవివేకముండెలిసి; తామె నిలింపులు నీకు హాయి వే
గమ సమకూర్చినా; రుపమగల్గునె యొండ్లకు నీకు? నీదు చి
త్తము పలుకుల్ క్రియల్ శివపదంబుల కర్పణమౌట; నీసమీ
పమునకు రాఁగ జంకు సమవర్తియుఁ గాలగళైకభూషణా! 3

మ॥ నమకమ్ముఁ జమకమ్ముఁ జెప్పుచు మహాన్యాసంబుతో రుద్రునిన్
విమలంబైన స్వరమ్ముతో ద్విజులు సంప్రీతిన్ భజింపంగ; నీ
దుమదిం బుట్టు మహాప్రమోద మని విందున్; శైవుఁడై పుట్టి; ధ
ర్మము నిక్కాలమునందు నెవ్వఁ డిటు నిర్వర్తించు? నాగేశ్వరా! ౪

ఉ॥ ఆపదలం దహీశ! మనమందున నెయ్యది నిల్పు నద్దియే
లోపలిస్థాయి యందు కవులున్, నిను మెచ్చఁగఁ గాలకాలుఁడే
నీపయిఁ బ్రీతితో నిలిచి నిల్పె నినున్ భువి సాధురక్షకై
శ్రీపుల భూపుల న్నడువఁ జెల్లునె సాటికి నీకు మాటికిన్. ౫

శా॥ మీమాత్రంబును ధర్మమార్గములఁ బ్రేమింపంగ లేనట్టి వా
రే మర్యాదల నొల్ల కెట్టితఱి నొక్కింతేని శంకింప కా
గాముల్ చూడక సిద్ధపద్ధతులఁ జీకాకౌనటుల్ చేయుచుం
డ్రేమందున్? మఱివేఱు మందుగలదే యీ మందులన్ దిద్దఁగన్. ౬

మ॥ చదువుల్ సంధ్యలు పోయె, వేదములునున్ శాస్త్రమ్ములున్ బోయె నా
పదలందున్ ముదిమిన్ స్వధర్మమున సద్భావంబుఁ బుట్టంగ వాఁ
డెదియున్ జేయఁగలేక చింతిలుఁ గదా యెంతేని స్వాంతమ్మునం
దదియున్ స్వానుభవైకగోచరము గాదా నేఁడు? నాగేశ్వరా! ౭

మ॥ కులమున్ గోత్రము శౌచమున్ దయయుఁ దక్కంగల్గు సద్ధర్మముల్
గలుగన్ భారతజాతికిన్ గలుగు నిక్కంబైన జీవం బహో!
విలయంబున్ మఱివానికే బలిమిఁ గావింపంగ, జీవింప జీ
వులు లేవే యెటులెట్లు పొట్టకొఱకై పుట్టంగఁ బోవన్ భువిన్. ౮

ఉ॥ ఎందఱ నెందఱం గన మహీనుల మానుల? నేమియైరి వా
రందఱు? శాంతిలేకయకదా జగమందుఁ బ్రవృత్తిమాని? రా
చందము ధీరచిత్తులగు సాధుల కెన్నఁడు రాదు సద్గురూ
క్తిం దెలివొందిన కాంతుని కృతకృత్యత సాంబునిభృత్యభృత్యులై.

ఉ॥ దేశము, భాషయున్, బ్రజయు, దేవుఁడు దేశికుఁడంచు లేక; యా
నేఁడు పదవిగ్రహాంబున కొందఱెంద రా

భాషపు దేశభక్తినిఁ బ్రభం గనుచుండరు నీ వెఱుంగ? నా
గేశ! బుధుండు శ్రేష్ఠు నొక యుంచుక నాకి; వ్రతంబు వీడునే? ౧౦

చ॥ ఒక పదియేండ్లు చన్న గుఱుతుండదు, భారతజాతికీ ధరన్
సకలము నేకమై సకట సంద్రమునందు మునింగినట్లు నా
యకు లిది గాంచలేక వ్యవహారమె పట్టుచుఁ, గోఁతిపట్టుగా
నొకటొకటే మునుంగఁ గనుచుందురు ముం దెఱుఁగంగనేరమిన్. ౧౧

ఉ॥ ఈ వొకరుండ! వొక్కరుఁడవే! సుమి! నేఁటికి నాంధ్రభూమిలో
భావము విప్పిచెప్పఁదగువాఁడవు తక్కిన నాయకోత్తముల్
పోవు పథంబు నే నెఱుఁగ! లోపముఁ బాపి; భవాబ్ధి దాఁటఁగా
నావగ నుండఁగాఁ దగు ఘనంబగు విద్యలఁ బ్రోవు మాస్థతో ౧౨

శా॥ నీతోఁ గాక మఱెవ్వరితో ననఁదగున్? నీ కన్న మాకున్న ప్ర
ఖ్యాతుం డెవ్వఁడు నేత? నిక్కముగ వక్కాణింతు నాగేశ్వరా!.
జాతిప్రీతి, స్వవేషభాషలను విశ్వాసంబు, చౌషష్టివి
ద్యాతంత్రంబులరక్తి, భక్తి పరతత్వంబందు నాంధ్రత్వమా. ౧౩

ఉ॥ పెద్దల బోధముల్ పెడచెవిం బడుచుండును బిల్లకాయ; కా
పద్దశలందు నయ్యది యెపట్టు భవాంబుధి తేలియాడఁగాఁ
దద్దయు మించినప్పుడు వృథాయగునంచుఁ; బ్రబుద్ధు లెప్పుడున్
బుద్ధులు చెప్పుచుందురు, ముముక్షుల కాపదఁ బాప నోపికన్. ౧౪

ఉ॥ ఆయువు దీర్ఘమై! భగవదాజ్ఞను నీవు బలంబుఁ దేజమున్
శ్రీయును దాల్చి; చిత్తమున శ్రీపరమేశ్వరుఁ బాదుకొల్పి నీ
కాయముతో స్వధర్మమునకై యెది యెయ్యది చేయవచ్చునో;
చేయుమ వన్నియున్ యశముఁ జెందు మనన్యవిధాన మూనుచున్.

ఉ॥ దేశమునందు నెవ్వరి మదిన్ నిను నెట్టులఁ జూచిరేని నా
గేశకలాపసేవకుఁడ వీవని భావనసేయుదాన నా
గేశ! గతుల్ స్థితుల్ కలి నవెట్టుల మాఱినఁ; గొండగుర్తులన్
లేశము దారితప్పక చలింపక ధీరుఁడు చేరుఁ బారమున్. ౧౬

36. రాధాకృష్ణ పండితునకు

హంసవిజయముఁ బంపునపుడు రచించినవి

19—11—34

క॥ మేధావికి నాంధ్రజగ
ద్బోధాచార్యునకుఁ బూర్వపుణ్యోదయసం
సాధిత సద్యోగునకున్
రాధాకృష్ణార్యునకు వినతి నిటు వినుతున్ ౧

మ॥ సకలోర్విం జరియించి వేత్తల ప్రశంసల్ గాంచి యాధ్యాత్మవి
ద్యకు వ్యాఖ్యాతనసం బ్రసిద్ధిఁ గని హృద్యంబైన వాగ్ధోరణిన్
సకలస్వాంతము లుల్లసిల్లఁగ నుపన్యాసంబుఁ గావించు వ్య
క్తికి నీ కెవ్వరు సాటి? హంసవిజయోక్తిన్ వే విమర్శింపఁగన్ ౨

ఉ॥ కూలికి వ్రాయలే దొరులకోసము లేశము నాసఁజేసి భూ
పాలుర వేఁడలే దిఁక శబాసనిపించుకొనంగఁ గాదు క
య్యాలకుఁగాదు హంసవిజయమ్మున నేఁ బ్రకటింతు దేశదే
శాలకుఁ గర్మభూమిఁగల సద్గురుబోధము జ్ఞానసౌధమున్. 3

క॥ తెలివిఁగలవాఁడ వొరులం
దెలియంగలవాఁడ వెల్ల ధీమంతులకున్
దెలుపఁగలవాఁడ వనుచుఁ
దొలిపలుకును వ్రాయఁగోరుదును నిను ననఘా ౪

చ॥ గురుమథనంబునంబడి యకుంఠితభక్త్యనిలప్రధూతమై
గురుతరమైన తేజమునఁ గూర్చిన నాటకదీపమున్ భవ
త్కరమున నెత్తిచూపుమని కాంక్షయొనర్చెద లోకమంత కి
పురుతరవిక్రమంబున 'మహోన్నతవీథిఁ జరించుచుండుటన్ ౫

37. రాధాకృష్ణయ్యగారి హంసవిజయాభిప్రాయముపై
22—3—35

గీ॥ హంసవిజయంబుఁ జదివి నీ వంపినట్టి
యాంగ్లపత్రిక భక్తితో నందికొంటిఁ
దలఁపఁ బైమూఁతలే గాక తాత్త్వికులకు
భాష లోక యాఁకయే లోని భావ మరయ ౧

ఉ॥ తప్పదు నీకు హంసజయతత్త్వము లోకమునందుఁ జాలఁగాఁ ?
దప్పుకొనంగఁ జూడకుము ధర్మముగాదది యాంధ్ర దేశమం
దొప్పుగనున్న సద్గుపులసూక్తులనాణెము, లోకమంతకున్
గుప్పఁగ నాంగ్లభాష సరికూర్చెద నీ కయి! తత్త్వకోవిదా ! ౨

ఉ॥ వంగరవీంద్రనాథుని ప్రబంధమునందలి తత్త్వమెల్ల ; నీ
కుం గనవచ్చె; నిచ్చలును క్షోణితలంబునఁ దత్త్వగోష్ఠులం
దుం గడుమన్ననల్ గను బుధుండవు; నీ దగు మాతృభాషలో
నం గల మత్ప్రబంధములనాణెముఁ దెల్పుట నీ కనర్హమే ? 3

శా॥ మోమోటంబున కిచ్చు పత్రికలు సమ్మోదంబునుం గూర్పఁ; వాఁ
గాముల్ దెల్పఁగలట్టి పెద్దలు పరీక్షల్ సల్పి; యేమన్ననున్
సేమంబౌఁ గృతికర్తకున్ గృతికి; నీ చిత్తంబు దుష్కాలమం
దీమాత్రంబగు ధర్మదీక్ష దగదే యిప్పట్ల మా బోంట్లకున్. ౪

---

38. శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యా పీఠపక్షమున శ్రీయుత సర్ రాధాకృష్ణ పండితులకుఁ గవితిలక కుటీరమున

సమ్మానము
14—1—36

క॥ సర్వోపల్లికులంబున, సర్వారాధ్యుండు పుట్టె సకలజనులకున్ !
పూర్వాపరఖండంబుల, నిర్వాణము బోధసేయు నేర్పరి; కలిలోన్.

మ॥ తమలోఁ గల్గిన పెద్దవారలకుఁ బ్రాధాన్యంబుఁ గల్పించి; లో
కము నెల్లం బ్రకటించుచుంద్రు గద! పెక్కండ్రిక్కటా! యాంధ్రదే

శమునం దన్యుల గొప్పఁజేయుటయె నిచ్చల్ గాంతు మీ భావదా
స్యమునన్ వీడి, తెనుంగు లన్నిఁటను బ్రాశస్త్యమ్ము నొందందగున్.

ఉ॥ తేరది యాంధ్రవిశ్వకళ; ధీరుఁడు కృష్ణబుధేంద్రుఁ డారయన్
సారథి; రెండుపక్షము లసందగుఁ బూర్వముఁ బశ్చిమంబునున్
భారతుఁడౌ గిరీటి యరివర్గము జ్ఞానఖరాసిచేత సం
హారముఁజేయఁగాఁ దగు మహార్థముఁ బల్కెడు నూత్నగీతలన్. ౩

ఉ॥ ఆంతరతత్త్వమిచ్చటి మహాత్ములు నిర్ణయముం బొనర్ప; ఖం
డాంతరపండితాళిపయి నాస లవేల? మనోగతాజ్ఞతా
ధ్వాంతముఁ బాప సద్గురుపథంబు వెలుంగఁ; ద్రిలింగదేశమం
దెంతయు భ్రాంతి నిట్టు నటులేల చరింపఁ? ద్యజింప స్వీయులన్. ౪

ఉ॥ అంతటిదానఁ గాను జగమంత యెఱింగిన మీకుఁ దెల్ప శ్రీ
మంతులు, బ్రహ్మవిద్యఁగల మాన్యులు, ధన్యులు, మీరలో పర
స్వాంత మెఱుంగ నేర్తురు శుభస్థితి భక్తుల కీయఁగల్గు వే
దాంతముఁ దాల్చుపీఠ మిది ధర్మమునం దగఁ బ్రోదిసేయుఁడీ. ౫

---

39. శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ సందేశము

(తత్త్వాచార్యులుగా "ఆక్సుఫర్డ్"నకుఁ బోవునపుడు)

క॥ బోధింపఁగఁ దత్త్వము సం
బోధులు వరియించి; నీవుఁ బోయెడి నీకో
రాధాకృష్ణాచార్యా!
మాధవుని యనుగ్రహమున మంగళము లగున్. ౧

శా॥ నీ వేతెంచు పథంబునందు శుభమౌ! నీవారికిన్ క్షేమమౌ!
నీవిద్యార్థుల కెల్ల భద్రమగు సందేహంబులం బాపి స
ద్భావంబుం గలిగింపు విజ్ఞులకు నా పాశ్చాత్యదేశంబులన్
శ్రీ[illegible]కరుణాకటాక్షమున వాసిం గాంచు నీబోధముల్.

శా॥ "వాచారంభణమాత్రమే యగును ద్వైత్వం" బన్న లోకోక్తి మా
ప్రాచీ దేశమునందుఁ జెల్లదు; మహత్త్వం బంది భక్తాళి య
వ్వాచాతీతుని జీవరూప పరమబ్రహ్మంబు నిక్కంబుగా
నాచారోక్తిని నిల్పి చూతురని; యన్నా ! చాటుమా యెల్లెడన్.

శా॥ ఏదీ తేలక; యర్థకామముల నెంతే మున్గుచున్ దేలుచున్;
మోదంబందఁగ లేని దేశములకున్ మోక్షప్రదంబైన స
ద్వేదాంతంబును దెల్పఁబోదువఁట ! నీ విజ్ఞాన మేమందు ? సం
పాదింపంగదె ; యాంధ్రభారతికి విశ్వశ్లాఘ్య మాహాత్మ్యమున్. ౪

శా॥ నీ కుద్యోగము పెద్దదైన దనుచున్ నీవారిసంతోష మే
మో ! కానీ ! సకలాంధ్రలోకమున శోహో ! కల్గు సమ్మోదమా
నాకంబంటఁగ బెత్తెడే యెడమునుమ్మా ! యిట్టి నీవారికిన్
లోకఖ్యాతిగ నాంధ్రుఁ డీవని యటన్ ఘోషింపుమా ! గోష్ఠులన్.

ఉ॥ మోడయినిల్చె భూరుహము మూలములం దినుచుండెఁ గీటముల్
చీడలుపట్టె శాఖలకుఁ జిక్కులకే కఱవయ్యెఁ గోతులున్
బాడొనరించుఁ బిందెలఁ బ్రభంజనుఁ డూచెడుఁ గాండ మింతకున్
వాడని పూలవాసనల వాడలవాడలఁ బర్వఁజేయుమా ! ౬

ఉ॥ ఆదర మింతలేక విపదంబుధి మున్గుచుఁ దేలుచున్న యీ
వేదములం దదంగముల వేత్తల సాధుల సత్కవీశులన్,
నీదు హృదంతరాళమున నిల్పుము వారు భవన్ముఖంబునన్
గాదె ? ప్రసిద్ధి కెక్కెదరు కంటికిఁ గానఁగరానిసీమలన్. ౭

చ॥ అవసరమందు నాంగ్లమున నందఱకుం దెలియంగఁ జెప్పినన్;
బ్రవిమల సంస్కృతంబును స్వభాషను వీడకుమయ్య ! నీకు నీ
వివిధసపర్యలన్ జలువువీరలు నీదగు ప్రాతినిధ్యమున్
స్వవిషయకీర్తిగాఁ దలఁచి; సంతసమందుచు నున్నవారహో ! ౮

ఉ॥ జంకఁబనేమి ? జన్మమున సద్గురుమిత్రదయార్ద్రదృష్టులన్
బంకమునఁ బాసి; హంసల సమాగమముం గని; తీర్థవాసమున్

గొంకకసల్పి; యె త్తటిని గుర్రికక; పై బయిఁ దేలియాడుచుండ్;
బంకజమట్టు లుండఁ గలపాజ్ఞులు పాచ్య్య లటంచుఁ జాటుమా!

సీ॥ ఆవేశమేగాని యధికార ముండదు
పాతినిధ్యముఁ బూనువారి కొకట;
నధికార ముండిన నవకాశమది కల్గ
దెంతటి వేత్తలకేని నొకట!
నవకాశముండిన నది యదృష్టములేమి
ధీరులకై నను బేరు రాదు
ఇన్ని గల్గిన యేని నున్న చోటనెగాని
వ్యాపింపలేరు ప్రపంచ మెల్ల

గీ॥ సకలసద్గుణములు నీకు సంక్రమించె
సత్కవీశుల దీవనల్ సఫలములుగ
సాధు బుధజనసేవచే శాశ్వతముగఁ
బోయి రావయ్య! జయమొంది బుధవరేణ్య! ౧౦

---

40. శ్రీ రాధాకృష్ణ బుధేందుని పుత్రిక
శకుంతలా పరిణయ సందర్భమున
4—5—1936

క॥ నూతనము నీదు సౌధము
నూతన ముద్యోగలబ్ధి నూతనశుభ మీ
కూఁతురు పెండ్లియు సౌఖ్య
వ్రాతంబగు నూతనముగ రాధాకృష్ణా! ౧

చ॥ మనమున సంశయించె బుధమండన కణ్వుఁ డహా! గృహస్థులే
యనువున నిల్తురో? నుతల వల్లురయిండ్లకు నూతనంబుగా
ననిపెడువో నంచుఁ దనయాకృతి నీవుగ నీ శకుంతలా
వనిత [illegible] సాధుగృహావరణ న రన సల్క బోలెడిన్. ౨

శా॥ నీ కేమున్నది కీర్తికాక జగతిన్? ధీవర్య! యర్ధాంగియై
నీకున్ సర్వముఁ గూర్చు నీ గృహమునన్ నిత్యోత్సవం బబ్బఁగా
సాఁకున్ నీదగు బంధుసంతతిని నీ సంతానమున్ సౌఖ్యమున్
శ్రీ కామేశ్వరి నీ యదృష్టము! పురంధ్రీరత్నమా నారయన్. ౩

మ॥ ఎలమిన్ యోగి ధనుర్ధరుండు నగుచున్ గృష్ణార్జునుల్ భిన్నులై
రలనాఁ డిర్వురు నేఁటి కొక్కఁడయి నీ యాకారమున్ దాల్చి యి
ట్టులఁ బెండ్లిండ్లని పేరఁటంబు లని హాళిన్ గేహమందుండి చూ
పుల శ్రుత్యంతమునందు నిల్పెదరు నీ పుణ్యంబు రాధాపతీ! ౪

ఉ॥ ఆంధ్రుల కాంధ్రపండితుల కాంధ్రకవీశుల కాంధ్రవాణి కీ
య్యాంధ్రులసచ్చరిత్రమున కాంధ్రులవ్యక్తికి నాంధ్రశక్తి కీ
యాంధ్రులతత్త్వసంపదకు నాంధ్రుల కీ జగమందు నెందు నీ
రంధ్రయశంబుఁ దెత్తు వని వ్రాయుటకా కిటు మాట్రికేటికిన్? ౫

---

41. జయపురాధీశ్వర విక్రమదేవవర్మ ప్రభునకు హంస విజయము పంపునట్టిసందర్భము

క॥ అవధారు! జయపురేశ్వర!
భవదాస్థానంబు దుర్లభంబగు రాధా
ధవనామబుధవరేణ్యుని
యవిరళకృప నీకు వినుతు హంసవిజయమున్. ౧

క॥ మముఁబోటి కవుల గొడవలు
మమతన్ వినునట్టిరాజు మహిఁ గలఁడే? వి
క్రమదేవ కవిసుధాంశుని
నుమ జయపురి నిల్పె బుధులయుల్లము లలరన్. ౨

క॥ ఋషివర్తనులకు సచ్ఛే
ముషి గలవారలకు, భక్తపుంగవులకు స
ద్విషయమును హంసనాటక
మిషమునఁ బల్కితిని హరిని మెప్పింప; నృపా! ౩

క॥ రాధాకృష్ణాచార్యుఁడు
మేధావియుఁ దత్త్వఘనుఁ డమేయపదవిక్రీ
సాధనమగు నానాటక
బోధము విని; మదినిఁ బొంగి; పూర్ణప్రీతిన్.

చ॥ తొలిఫలు కేను వ్రాయు టొక దొడ్డది గాదిఁక, భారతా
గల నృపకోటి కెల్లను శిఖామణి ; శ్రీజయపూరు నాయ
డలఘు కవిత్వతత్త్వనిధి; యాతఁడు విక్రమదేవవర్మ ని
స్తుల భవదీయ సత్కృతికి శోభను గూర్చునటంచుఁ దెల్పు

క॥ తెంపున నా నాటకమున్
బంపితిఁ ద్వత్సభను జదువఁ బండితరాజా
లింపంగ నుత్సహించుట
కింపై యుండుటయ కాదె ? కృతికి ఫలంబౌ !

మ॥ గురుపుత్రుండు,సతీర్థ్యుఁడున్,హితుఁడు,నాకున్ మాన్యుఁడు
వరివస్యాకుశలుండు, రాజసభలన్ భవ్యుండు దంట్యాన్వయా
భరణుం డీ యవధాని మత్కృతిని భూపా! నీ సభన్ విన్పు
బరమోత్సాహముతోడఁ బాడుచు, మహాప్రౌఢుల్ ప్రహర్షి

క॥ ఆ కుశలవులన్ మున్ వా
ల్మీకులకై పోలె; లీల మేదిని సభలన్
నాకృతుల భక్తిఁ బాడన్;
శ్రీకృష్ణగురుండు సేసె శ్రీ యవధానిన్.

గీ॥ కవనముల కేమి ? యెన్నైనఁ గట్టవచ్చుఁ
బరమపురుషునిపై భక్తిఁ బ్రబలఁజేయు
పాత్రములు వ్రాయుటది పూర్వపుణ్యఫలము !
కమ్రసద్గుణజాల ! విక్రమనృపాల !

మ॥ కవు లన బ్రహ్మముం దెలియఁగల్గిన వేత్తలు! బ్రహ్మవిద్యా
దెవ్వలు ఘటిల్లుకాలమున ధీరతఁ దత్త్వముఁ జాటుచుపట్టి స
త్కవితల కేమిసేయ నధికంబగు, సత్కవిరాజవైన నీ
కిపుడు వచింప నేర్పు కల దేల్కిక పాలనసేయు ధర్మమున్.

42. విక్రమేశతారావళి

క॥ యుక్తమె విక్రమదేవుని
సూక్తుల వక్తవ్య మనుట; సుకృతులలోనన్
యుక్తి మయుక్తం బెఱిఁగెడు
శక్తికిఁ దక్కువిన్నృపాలుసాటిఁ గలుగమిన్. ౧

క॥ భవదీయాస్థానంబునఁ
గవిభూషణుఁ డైన సెట్టికవిసింహాకృత
స్తవ మెఱిఁగి; యలరితిన్ వా
స్తవమున్ సత్కవులు దెలియఁజాలుదు రనఘా!

ఉ. హంసజయమ్ముసంగల మహత్తరతత్త్వము గుర్తెఱింగి వి
ద్వాంసులకున్ ముదంబొదవు వైఖరి వ్యాసమునున్ లిఖించి సా
రాంశముఁ దేల్చె నీ జయపురాధిపుఁ డద్దిర! యార్యధర్మ వి
ధ్వంసము గల్గుకాలమున దక్కెను దిక్కన సాధుపాళికిన్. ౩

శా. వాణిజ్యంబ యగున్ గవిత్వమును జేర్పన్ రాణివాసంబులన్
వాణీదత్తము మత్కవిత్వ మది భూపా! తత్త్వమున్ దెల్పుటన్
రాణించెన్ నరకాంతమానుగద! యీ రాజ్యంబు నద్దాన గీ
ర్వాణప్రఖ్యుల జ్ఞానబీజధరులన్ బ్రహ్మణ్యులన్ బ్రోవుమా. ౪

క॥ శుకనాసోపన్యాస
ప్రకటితగర్భేశ్వరత్వభంగు లకట! నేఁ
టికినెందుఁ గాననో? ధా
ర్మికులం బోషించు ఱేఁడు పృథివిం గలఁడే? ౫

ఉ॥ ఎక్కడనుంటి? వేమి గతి? యెచ్చటఁ దింటి? వదెట్లు వచ్చి తీ
విక్కడ? కెట్లు వ్రాసితివి? యింతటిగ్రంథము చిక్కలేదు; నీ
యక్కఱ లన్ని దీఱు నిఁక నంచుఁ గవీశుల నాదరించు ఱేం
డ్రెక్కడ నుందురో! జయపురీశ్వర! దేవుఁ డెఱుంగు నిక్కలిన్. ౬

చ. కవనము నేర్చి పద్దెములుగట్టి నృపాలుర బట్టులట్లు సం
స్తవములుచేసి జీవనము సల్పెడు వారలకేమొ? కాని వా
స్తవమగు శక్తిగల్గి పరతత్త్వము సద్గురులొద్దనేర్చు సా
ధువులగు వారికిన్ స్థితిగతుల్ కసిపెట్టెడి ధీరుఁ డెవ్వఁడో! ౭

ఉ. భారతధర్మబీజముల భక్తులకై పరిరక్షసేయు న
వ్వారలు ధీరులవ్విబుధవర్యుల నార్యులఁ బ్రోచుచుండు నా
భారమణంచు ధీరుఁడు ప్రబోధ మొసంగఁగఁజాలు కావ్యముల్
తారకమూర్తిపై నుడువు ధన్యులు ధీరులు విక్రమాధిపా! ౮

ఉ. నూరులు తొల్లి సత్యమును జూడఁగఁ గల్గిరి రాజులో క్రియా
శూరులు ధర్మవీరు లగుచున్ భరియించిరి సాధుపాళి వా
క్చారులు నేఁడు పత్రికలఁ జూపుచు నుండఁగ విద్దె; లాస్థతో
ధీరులు సద్గురూక్తవరదీక్షుల రక్షయొనర్తు జ్ఞానముల్. ౯

ఉ॥ అన్నిటి మించినట్టి పురుషార్థము మోక్షము దానికన్న నె
న్నెన్నియొ విఘ్నముల్ గలుగు; నెవ్వఁడొ నేర్చును గోటికొక్కఁడ
న్నన్న! ఫలం బతండె! జగమంతకు నాతఁడు వృద్ధిపొందఁగాఁ
డెన్ను ఘటించు జేని కిల దీటగు నెవ్వఁడు? విక్రమేశ్వరా! ౧౦

ఉ॥ ఒక్కొకవిద్య కొక్కొకని, నూపిరితోడుత నిల్పరాదొకో!
యొక్క నరేశ్వరుండయిన నోపికతో సకలాంధ్రభూమికిఁ
దక్కిటి వొక్కఁడీ వెటులు ధర్మము నిల్పెదొ! విక్రమేశ్వరా!
దిక్కటి రూపుమాసినవి దేశపువిద్యలు పట్టు వీడుటన్. ౧౧

చ॥ పదిపదియేండ్ల కొక్కతఱిఁ, బండితులన్ గణియింప; నక్కటా!
హృదయము వ్రీలు వృక్షములకేఁ గల దొక్కట లెక్క నేఁడు; ప్రాఁ
జదువుల వారు పుట్టినను, ఇచ్చిన నెంచెడువాఁ డెవండు? పె
ల్లొదవె విపత్తు విద్యలకు నో పృథివీశ్వర! యెట్లు మాన్పెదో! ౧౨

అవసరమందు దత్తమగునట్టిది, దానమటండ్రు కుంభినీ
ధవ! పదిలక్షలిచ్చిన వృథాగద! తొల్లిటిబ్రహ్మవిద్య సా

ధువులకు నీయఁగల్గు విబుధుల్, నిలువందగు నీడనీని వె
ట్టివియుచు సంస్థ లెన్నికల డిగ్గుపఱుః బరమార్థగోష్ఠిలోః. ౧౩

ఉ॥ చేసెడు బుద్ధియుండియును, జేయఁగఁజాలమి; బుద్ధిమంతు లా
యాసము నొందుచుందు రెప్డు డా తరుణం బని చూచుచుంద్రు నీ
కీసిరి వచ్చి పైఁబడుట యెంతయు మేల్గద! దీప ముండ నా
వాసముఁ జక్కఁబెట్టుము నృపా! తటిమించినఁ జేయవచ్చునే. ౧౪

చ॥ కవసము సత్యమున్ దెలుపఁగల్గునె? సత్యము సత్యవంతుఁడే
భువి నెఱుఁగుః గుహూ త్తములనోల సహంకరణమ్ము మాని ని
క్కువమగు వర్తనంబుఁగను కోవిదుఁ డీశ్వరతత్త్వమెల్ల వా
స్తవముగఁ గాంచు బ్రహ్మమయి తాఁ గనఁగల్గునుగాదె బ్రహ్మమున్.

చ॥ పలుకఁగ నేర్చు సత్కవికె బత్తెముపుట్టనినాఁడు చాటుగాఁ
బలుకక సత్యమున్ దరుచు భక్తుల కెవ్వఁడు భుక్తిఁబెట్టు రా
జులు గనుఁగొందురే యెదుటఁ జూచియుఁ గాననివారు దేవుఁ డ
వ్విలయముఁ బాప నిన్నుఁ బృథివీపతిఁ జేసెను విక్రమాధిపా! ౧౬

ఉ॥ ఏనుఁగు లమ్మి కార్లపయి నెక్కెడు కక్కుఱితిన్ జరించు భూ
జానులు సత్కవీశ్వరుల సాఁకఁగ నేర్తురె సర్వవిద్యలః
దాను భరింపఁడేని నిలఁ దా నొక రాజుగ నుండనేల? సం
స్థాన మదేల? వాని కొకస్థాన మదేల? మదించి మించఁగన్. ౧౭

ఉ॥ బొమ్మలఁ జేసి యెవ్వ రెటు మోసుకపోయిన నట్లపోవుద
ద్దమ్మలు పార్శ్వవర్తులకు దాసులు; రాజులు; వారి కేల త
త్త్వమ్ములు ధర్మముల్ గుహపదమ్ములు నేనుఁగుపై జివాది సం
ద్రమ్మున వృష్టియున్ మరుపదమ్మునఁ బెట్టిన శాలిబీజముల్. ౧౮

ఉ॥ మంచిది మంచిదిద్ది; కడు మంచిది; మంచిద యంచు మాటలః
ముంచినఁ బ్రాణపంచకము పోవదె.?. ప్రోవకయున్న నద్దికా..
మంచియ! కాదయేని గడమంచియ! వంచనమేల? యేమి కా
వించిన బ్రహ్మవిద్య కిలబజను నిల్చునొ; చూడు! భూవరా..! ౧౯

ఉ॥ ఇచ్చక మేల రాజుల? కొకింత కవీశుల కుండుఁగాక! నీ
మెచ్చుటయే నిజంబయిన; మేకొనకుందువె! హంసనాటకం
బచ్చుపడంగఁ దెల్పు పరమార్థము నర్థము పాఠిమున్ వెసన్
బొచ్చెములేక; సాధువులఁ బ్రోవను; గావను; దేవె? భూవరా!

ఉ॥ తక్కువ లేక సద్గురుఁడు తత్త్వముఁ దెల్పెను నాకు; భక్తికిన్
దక్కువలేదు గౌరవము తక్కువలేదు: సభాంతరమ్ములన్
మక్కువ మీఱ మత్కృతుల మన్ననఁ జేసిరి సత్కవీంద్రు లో
ధిక్కృతవైరి! విశ్రమసుధీనృపమాళి! పరాంబ సత్కృపన్. ౨౧

ఉ॥ అచ్చునఁగూర్ప గ్రంథముల నచ్చట నిచ్చటఁ ద్రిప్పకుండఁగా;
లచ్చికృపన్ ఘటిల్లె నవిలంబముగా నిఁక నొచ్చె మేమి? నీ
మెచ్చుట చాలదే? కృతి కమేయఫలం బది పైనఁ బెచ్చుఁగా
న చ్చతురాస్యుఁడో జయపురాధిప! యేమని నిర్ణయించెనో!

గీ॥ దీక్ష సద్గురులొద్ద నధీతి యయ్యె;
నర్థులకు బోధమొనరింతు నహరహంబు
హరికృపావశమునఁ గొంత యాచరింతు
సాగవలసిన దింకఁ బ్రచార మొకఁడె. ౨౩

ఉ. ఎన్ని ప్రచారముల్ గలుగు నిక్కలి; నేఁడొక బ్రహ్మవిద్యకే
మన్నన లేకపోయె మునిమాన్యులు తొల్లిటిరాజు లెల్ల నా
పన్నులఁ గాచుపొంకెను దపస్విలఁగా చెడుపొంకె దీక్షఁ గై
కొన్న దెటుంగవే? యడమిఁ గుయ్యిడ డయ్యుటగాదె? భూవరా! ౨౪

ఉ. యోగ్యుఁడ వీవుగావ నిటు లోపికతో వచియించుదాన దౌ
ర్భాగ్యులు మెచ్చ నెన్నఁడును వ్రాయదు నాకల మేమి నిత్య మీ
భాగ్యములం దవార్ణిశము మున్ మును తొందిపసిద్ధిఁ బొందఁగా
వాగ్యతులైన భక్తులకుఁ బట్టగు నింకను విశ్రమాధిపా! ౨౫

గీ॥ సౌమ్యుఁడవయిన దిందుఁ జెప్పంగఁబడె విశ్ర
మేశ వినఁగఁదగుదు వీవటంచు

నీకు నచ్చుకున్న నిక్కంబుగా నాకు
భర్తృహరికి నొకఁడె భాగ్య మవని. ౨౬

క॥ దేవబ్రాహ్మణ భక్తియు
భావజ్ఞత కార్యదీక్ష పాత్రజ్ఞత స
త్సేవయు శ్రీహరి! విక్రమ
దేవున కిడి ప్రోవు మాంధ్రదేశవిబుధులన్. ౨౭

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగమహా విద్యాపీఠమున
43. జయపురాధీశ్వరులు విక్రమదేవవర్మగారిసమ్మానసందర్భమున

ఉ॥ వెన్నునియంశముండుఁ బృథివీపతులన్ ఘను నట్టి రాజు వి
ద్వన్నుతు నాంధ్రభూమికిఁ బ్రధానుని విక్రమదేవవర్మ నేఁ
డిన్నగరంబునన్ విబుధు లిందఱలోన బహూకరింపఁగాఁ
గన్న త్రిలింగపీఠ మెటుఁ గాంచదె యున్నతి భారతావనిన్. ౧

క॥ అమృతానందుని సందే
శము వింటిరి కవులు నృపులు సర్వజనులు ధ
ర్మము నిల్పఁబెట్టు టీ దే
శమునకుఁ గర్తవ్య మఖిలసంపద లదియే. ౨

ఉ॥ ఆర్చునొ తీర్చునో పిదప నాదరమొప్పఁగ పన్నవాఁడు పం
కార్చును జింతఁ గొంత వెనుకన్ మునుగానక సిద్ధహస్తు లి
ట్లోర్చుచునుండ నున్నవియు నేఁగిన ధర్మము లిన్ని నా జమా
కర్చు లిఖింపఁగాఁగద ప్రకాశితమా నిదమిత్థమం చొగిన్. 3

ఉ॥ ఎక్కడ నేమియున్న దెవ రేమి యెఱుంగుదు రార్యవిద్యలన్
జిక్కినవాని; వానఁ గృషిచేసినవారిని లెక్కవ్రాసి యం
దొక్కొకవిద్య కొక్కొకని నొక్కొక మండలమందు నిల్పినన్
దక్కును బీజ మిప్పుని వృథాయన కీరలు ప్రోత్సహింపరే. ౪

ఉ॥ వేడుకకాదె యిక్కలిని విజ్ఞుఁడొకండు డొళ విద్యయందు ను
న్నాఁడని విన్నఁ బ్రాణపవనంబుల నాతఁడదెట్లు నిల్పుచు
న్నాఁడని చూడఁ బాప మగునా! కలవేత్తల శిల్పు లందఱన్
గూడఁగఁజేసి వారి కొసఁగుండు బహూకృతులున్ ధనంబులున్. ౫

ఉ॥ కొమ్మల నుండఁగాఁదగిన కోఁతులఁ గొంపల నిల్పి; రాజమా
న్యమ్ముగ నుండఁదగ్గ సకలాళిని, వీథులలీలఁ దోలు బి
చ్చమ్మున కౌర! కాలము పరీక్షను నొక్కని దిబ్బమీద దీ
పమ్మును బెట్టి నిల్పుఁ డనుపాటికి నోచమె? వట్టి మాటకేన్. ౬

ఉ॥ వాడలఁ బోవునట్టి ప్రతివాఁడును దాల్చెడు ఱాళ్ళకుండునే
నాఁడెము? మేలుజాతిరతనంబుల మూల్యము చూడ నెంతురే?
తేఁడులు వాని జాడల నెఱింగి, వరించి భరింతురి క్రైతలన్
జేఁడులు, జోగితేఁడులు, గణింతురు సద్గుణరత్నజాలముల్. ౭

వా॥ ఇచ్ఛాద్వేషము లీ జగమ్ముపయి మా కేమాత్రమున్ లేవు? తా
స్వేచ్ఛన్ శ్రీహరి దాల్చినట్టి తను వెల్లెనుండు మా కేమి! ధ
ర్మేచ్ఛన్ వేరికిఁ గూర్చె; వా రొకట నెంతేఁ బూన్కితో నేకమై
స్వేచ్ఛమ్మైన స్వధర్మరక్షణము నాత్మార్థంబుఁ జేయంగనా. ౮

చ॥ ధనమున కేమి? వచ్చునది తానె ప్రసక్తి ఘటిల్ల! నుద్యమం
బునకు బుధానుమోదమది ముఖ్యము శ్రీగురువాక్య మూని; స
జ్జనపతు లూఁతగా, నిగమశాస్త్రపురాణకళల్ సెలంగు న
య్యనువు త్రిలింగకీశమున నౌనటు మీర లనుగ్రహింపరే! ౯

44. ఆంధ్రసాహిత్య పరిషచ్చంద్రికామాల

కాకినాడలో మ॥ రా॥ శ్రీ॥ సాహిత్య సమ్రాట్ విక్రమదేవవర్మ, జయపూరు మహారాజావారి యాజమాన్యమున జరిగిన పరిషత్తునకుఁ బంపఁబడినవి.

క. ప్రార్థనములేకె జన్మము
సార్థక్యముఁ జెందఁ బారమార్థికులకు స
ర్వార్థములు గూర్పఁ జాలు స
మర్థుఁడుగద విక్రమాంక మనుజవిభుఁడహో! ౧

ఉ. కన్నడియుండఁగాఁ దెనుఁగుఁగైతనె ఖ్యాతివహించె రాయఁ డా
తెన్నున నోఢ్రముంచి వినుతింగనె విక్రముఁ డాంధ్రభాషలో
వెన్నునిపెండ్లిఁ జేసె నొకవీరుఁడు, వ్రాసె నొకండు, నాఁడు నేఁ
డున్నదె భేద మిద్దఱు మహోజ్జ్వలులౌర త్రిలింగభూమిలో. ౨

శా. ఎట్టెట్టేఁ జనురాజు నేమనఁగ నేమేమున్నె? సాహిత్య సా
మ్రాట్టై దుర్గమసత్కటాక్షమున సామ్రాట్టైన రాజుండఁగా
ముట్టున్ మిన్ను బుధాళి కాన, యది తప్పుంగాదు, నేఁడెల్లి క
న్పట్టున్ బట్టును భాగ్య మాంధ్రపరిషన్మధ్యంబునన్ విద్యకున్. ౩

చ. అభినవభోజుఁడై రవిసమాఖ్య నొకండును సార్థనాముఁడై
యభినవ విక్రమాంకుఁడనఁనైన మహామహుఁ డొక్కఁ డిత్తఱిన్
విభవము విద్యయుం గలిగి విశ్రుతు లౌచుఁ ద్రిలింగభూమికిన్
బ్రభఁ గలిగింపఁగా సకలపాళికి వేళకు నేమి లోపమా. ౪

ఉ. నాడె మెఱుంగునట్టి ప్రభునాయకమైన సదస్సు దీనఁ గా
కేడనొ పల్కనేమి యగు నింతి వచించు నిదెంత? యంచెదన్
జూడకుఁడయ్య సద్గురుని సూక్తులె భక్తిగ విన్నవింతు వా
యోడక జ్ఞానబీజముల నుర్విని బర్వఁగఁజల్లుఁ డెల్లెడన్. ౫

మ॥ నవరత్నంబులు నష్టదిగ్గజములానాఁ డట్టులీనాఁడు నీ
నవనామాంకుల సన్నిధానమునఁ గానవ్వచ్చు టబ్రంబె బాం

ధవులై తెల్పెడు ధీరులుండఁగఁ గొఱంతల్ దీరఁగా. కొందు స
త్కవుల౯ సాధుల శిల్పుల౯ మనుపఁగాదా ? కర్గె సంస్థానముల్. ౬

ఉ॥ ముప్పదియేండ్ల కీవలనె మున్గిన దెంతయొ విద్య యెట్టు లీ
ముప్పది పాయు జ్ఞానతరు మూలము లేతెగ నిట్లుచూచుచు౯
జప్పనిమాటల౯ సభలసల్పుచు సంతసమొందు చుండఁగా
నొప్పునె తప్పునే యసువు లుండ స్వధర్మము నిర్వహింపఁగ౯. ౭

ఉ॥ భారతభూమినిం గల పరిభావము భావము లంతరింప ని
స్సారమగుం జగం బది, పరిశాంతికి మూలము బ్రహ్మవిద్య, సం
తారక మీ భవాబ్ధికి బ్రిధానముల౯ బరిరక్ష సేయుఁడీ
ధీరులు ! సత్కవుల్ ! తెలుఁగుదేశము వాసికి వన్నెకెక్కఁగ౯. ౮

శా॥ బంగాలీయులు నాంగిలేయులటుఁ బైపై వేసము ల్వేసి తె
ల్గుం గీర్వాణము లాక,యాంగ్లమునఁబల్కు౯,హిందితో నూఁగుఁబా
డుం గీతంబుల, నాంధ్రతత్త్వమును వీడు౯, వీఁడు త్రైలింగ్యభా
షం గుర్వీశ్వరతత్త్వబోధకముల౯, సద్గ్రంథముల్ నేర్పునే ? ౯

గ. ఒకపదియేండ్లు ముందొ వెనుకో? యెపుడైన నదేమిపోవు? మా
౧౦ రకములు పుట్టువుల్ ధరఁ దొరంగిన వారికి ధీరులైన పూ
ర్వకవులతత్త్వముల్ తెలుపరాదొకొ? యేలొకొ? పట్టెతద్దినా
లక్షుఁ దిథులెప్పు డంచు మిగులన్ దగవుల్ ఘటియింత్రు శోధకుల్.

ఉ. ఇచ్చిన యుక్తియుచ్చు నతియొందునఁ బొందదు, సత్కవీంద్రుల౯
మెచ్చిన యుక్తిఁ దెచ్చునొక మేలొనరింపఁడు, సత్యమున్ సభన్
దచ్చినయుక్తి తచ్చునను, యథార్థము తెల్పఁడు నట్టివారి వా
క్రుచ్చఁగనేల ప్రాలఁ గవికుంజరుఁడొ ప్రభుఁడుండ దండిగన్. ౧౧

ఉ॥ కీడును మేలుఁగంగనక కేవల మైహికమోహమందిడు
ల్లాడెడు లోకులం గనుచు నక్కట, యక్కరణిం జరింపఁగా
[illegible] నాడనేల ? మన్నవిజ్ఞులు తదజ్ఞులు నాఁడు నేఁడు నే
[illegible] పరమసాధు లటుల్ చనఁ దారకం బగు౯. ౧౨

ఉ॥ ఉన్నది యున్నయట్టులనయుండఁగ శ్రీరులు ధీసనాండ్రు సం
పన్నులునై దరిద్రులు సమంబుగఁ బంచితపామరాళి య
భ్యున్నతమైన సత్పథము నొందెడు మార్గముఁ జూపుచుందు రా
పన్నులనున్ గురూత్తము లపారకృపన్ దరిఁ జేర్చి సర్వదా. ౧౩

ఉ॥ ఎక్కువ తక్కువల్ గనక, యేకపదార్థముఁ జందు నాత్మలో
మక్కువ భక్తపాళికి సమంబుగఁ బంచి తెనుంగుసీమలోఁ
జిక్కిన యార్యవిద్యలఁ బ్రసిద్ధికిఁ దెండిఁక లెంసు చాలుఁ జా
ల్యైక్యసమమ్యో జీవితము, వేవితముల్ పరధర్మచింతలన్. ౧౪

చ॥ పడమటిగాలి దుమ్ము పడి, పాటలు గానవు కన్ను లన్గలున్
దడఁబడు, వెన్కమాటలు వినంబడ, వాడెను గుండె, ప్రొద్దెటో
కడపఁగఁ జూచు, నద్ది యనఘుంబు సఘుంబనఁ డాస్యమొండ నె
క్కడ నొకచుక్క చిక్కదెటు గాచుట సొక్కిన మంచి మొక్కలన్.

శా॥ హృద్యంబైనది తెల్గుభాష విన వాగీశుల్ కవుల్ సత్కవుల్
విద్యారణ్యుఁడు రాయ లిర్వురు జగద్విఖ్యాతవిద్వత్ప్రభుల్
సద్యోగీంద్రకృతుల్ తరంగము లగున్ సంగీత మీ విశ్వమం
దాద్యం బాంధ్రులభూమి శ్రీనగము శేషాద్రీంద్ర మిం దుండుటన్.

45. శృంగారప్రబంధతత్త్వము

శా॥ సార్థక్యంబుఁ గనున్ బ్రబోధ మది సమ్యక్ప్రార్థితంబైనఁ; బ్రా
ప్యార్థంబుల్ భువి నాలుగే యనిరి బ్రహ్మణ్యుల్ సదా వానిలో
నర్థంబున్ మఱిఁగామమున్ నరులుఁ బశ్వాదుల్ సమానంబుగా
నర్థింతు ర్పరమార్థతత్పరుల కాద్యంతంబులౌ ముఖ్యముల్. ౧

మ॥ పరమార్థంబు తురీయమైన; నృపతుల్ వర్గత్రయంబందె సు
స్థిరతన్ లోకము నిల్పి రీ జనము తా ర్తీయంబునం దెప్పు డా
దరమున్ జూపు ద్వితీయ సంపదనె చూ ధర్మంబుఁ గామంబు ని
ర్భరమౌ ధర్మవిహీనమై చెడును సర్వస్వమ్ములుం గామముల్.

శా॥ ఈయర్థంబునె వేదముల్ నుడివె భూమీశుల్ దగన్ బ్రోచి రా
ప్యాయంబౌగతి సత్కవీశ్వరులు రమ్యంబైన కావ్యంబులన్
జేయంబూనిరి నేటికాలమున నిస్సీ! ధర్మముల్ మీఱఁగా
వ్రాయంబూనిరి నేఁటికాలమున ధర్మం బెట్టులో మాఱఁగా
శ్రేయోదాయక సంప్రదాయములు విచ్ఛిన్నంబు లయ్యెంగదా!

శా॥ శృంగారం బన నాద్యమౌరసము పేర్మిం గాంచె లోకంబునం
దుం గావ్యమ్ములఁ దల్లిదండ్రులకు ముందుం జెల్మికిన్ హేతువై
సింగారంబుగ దానిసత్కృతులలోఁ జెప్పందగున్ బామరుల్
పొంగన్ క్షుద్రులు వ్రాయుపొత్తములు మున్పున్ నేఁడు నింద్యంబులే.

శా॥ కావ్యాలాపము వర్జనీయమని వక్కాణింపరే మున్నస
త్కావ్యమ్ముల్ నిరసింప భక్తిమెయి రాధామాధవోదంతమున్
భవ్యండౌ జయదేవసత్కవి ప్రబంధంబున్ లిఖింపండె స
త్సేవ్యండై భువినట్టి సత్కృతుల నిందింపంగ న్యాయ్యంబొకో! ౫

ఉ॥ లేశము శంకిలంజనదు; లీలగ మున్ను గవీంద్రు లల్ల జీ
వేశులు భిన్నులై విరహ మెంతయుఁ జెందుట పొందుపెల్ల నా
వేశముతోడఁ బాడిరి; పవిత్రముగాఁ దలఁ దాల్చి రద్ది యీ
దేశమునందు శిష్టులు మదిన్ గనలే రది మూఢమానవుల్. ౬

క॥ విరహమునఁ గరుణరసమగు;
విరహార్తి హరించు రామవిభు యోగమునన్
విరహం బెఱుఁగని యోగం
బరయఁగ శృంగార మదియు నడఁగు సమాధిన్. ౭

శా॥ సాపాపంబున జాఱిపోవు సతికిన్, ఛందానుసారంబుగా
నేవో చెప్పుచు; హంసవింశతిని మున్నెట్లో కవీశుండు నా
రీవృత్తంబునుగాచె నయ్యది విచారింపంగ, సత్కావ్యమా?
గా; వీతస్పృహు లౌచు ధర్మ మెపుడున్ గాపాడఁగాఁ బూనుఁడీ. ౮

46. దేశోద్ధారక - విశ్వదాత - నాగేశ్వరరాయ నిర్యాణము

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ సంతాపము

శా॥ కాశీనాథునివాఁడవై తిగద నిక్కంబిప్డు నాగేశ! కై
లాసావాసము సాంబుసన్నిధిని సల్పంబోయి నీకేమి! నీ
యాశన్‌గాదె! త్రిలింగదేశ మొకఁడై యత్యుజ్జ్వలంబయ్యె నో
దేశోద్ధారక మందభాగ్యుల కిఁకన్ దిక్కేఁది నీ వేగినన్. ౧

ఉ॥ నాయకులౌట కేమి యొకనామము రూపము నీవుపెట్ట నీ
సాయము పొందకుండ నొక సత్కృతిఁ జేసినవాఁడు లేఁ డిలన్
బాయకుఁ డీవహో కనకవర్షమునన్ గురిపించినావు నీ
చేయని దేది నీ కుపమ చేయఁగ నొక్కఁడు లేఁడు వేయిటన్. ౨

మ॥ క్షమసారుండవు సర్వపక్షములకున్ సాయంబు గావించి స
ర్వము బ్రహ్మంబని నిర్ణయించితివి యైశ్వర్యంబుతోఁ బాటు శాం
తము నీభాగ్యము సర్వసమ్మతము నీదానంబు నీదౌకుటుం
బము లోకంబు, యశంబు శాశ్వతము నీవారౌదు రేవారలున్. 3

శా॥ నిన్నున్ జూచుక మిన్నుముట్టిరికదా నీవారలై యెందరో
యన్నా! యెందర కెన్నిరూపముల సాహాయ్యంబు గావింతు నిన్
గన్నన్ లేమికి లేమి వచ్చుకద నీకన్నన్ భువిన్ లేరె సం
పన్నుల్ ? వారు గడింపగల్గిరొకొ ? నీ ప్రఖ్యాతి నాగేశ్వరా! ౪

మ॥ భవునిన్ గొల్చితికాని నాఁ డిటు మహైశ్వర్యంబు నీకుండునే
శివుతాదాత్మ్యము సర్వమంగళ మహాశ్రీ నిచ్చె నేపాటిభూ
ధవుఁడున్ జాలునె నీకు నర్థులిల హస్తంబందు శల్యంబు లే
దవురా నిక్కము విశ్వదాతకని నిత్యం బెల్లెడన్ జాటుటన్. ౫

---

47. డైసుడేలు దొరసాని

క. తనవారని పెఱవారని
మనమున భేదంబు లేమి మా మా కోర్కుల్
ఘనకృపతో నెరవేర్చుచు
మనుచు మిసెస్ డైసుడేలుమాతకు శుభమౌ. ౧

ఆ. వె. డైసుడేలు భర్త ఐసుహౌ సేపిల్ల
తాను దల్లిగాఁగ ధరణి వెలసె
చిత్రరీతి నిట్లు పుత్రికఁ గాంచిన
మాత కిదుత! శుభము సీతమగఁడు. ౨

శా. భీమాకారము వైరులందుఁ బరమప్రేమంబు మాయందు నీ
ధామారత్నము మాకుఁగాదె సృజియింపం బడ్డదంచుఙ్ సదా
రామాలోకము ప్రస్తుతింప నిను నీ రాష్ట్రంబులో నచ్చటన్
రామబ్రహ్మ మొసంగు ముక్తిని మిసెస్ డైస్ డేల వేయేలనే. ౩

శా. బాలారత్నములన్ గృపన్ గనరు స్వపాపీణ్యాబద్ధస్పృహుల్
లోలాత్ముల్ గద పూరుషుల్ దమ కెటో లోనా నుపాయంబులఙ్
జాలం బన్ని విముక్తలన్ బొనరుపన్ శంకింతు రంచుఙ్ మదిఙ్
జాలింజెంది దయార్ద్రదృష్టిఁ గనుటఙ్ స్వస్థానముల్ వీడి నీ
నీడఙ్ నిల్చితి మన్న నెన్నవలెనా? నీ మాతృవాత్సల్యముఙ్. ౪

చ. కలకల నవ్వు మాయెడలఁ, గార్యము పట్లఁ బ్రగల్భభావముఙ్
వెలఁదులయందు గౌరవము, వేడుక వేడుకలందు, విందుగా
జిలిబిలి పాటలందుఁ, గృతిసేతకుఁ బ్రీతిని జెందు, డెంద మా
కులమును బొంద దెందు, ననుకూలపువృత్తి సుహృత్తులందు, స
త్కులములయందు ధర్మములకున్ సరియౌనడకందు ముందు, నీ
వెలఁదికి నీమె నెన్నఁ బదివే లవి నాల్కలు చాలవందు, నె
చ్చెలి మునుముందు, మందు నరిచేష్టల కెందును, బెంచుటందుఁ ద
ల్లిల మఱపించు నందునరి లో వెలిసంపద. మాకు నీగఁ దా
నిలిచెను సుస్థిరాత్మయయి నేటికి శ్రీయని యందు డెందమా!

క॥ కనుబొమముడిచే లోకము
ననయము ముడివేయఁజాలు నతివల్ నిన్నే
కని యాడువారు నిల్చిరి
మనమందిరమందు భక్తమై చిత్రించే? ౫

48. శ్రీ పిఠాపురము మహారాణీగారిని దర్శించిన సందర్భము (1920)

చ॥ **తిరుమల** వేంకటేశ్వరుని దీవన సూర్యనృపావతంసు పే
రురమున లక్ష్మివౌచు విభవోజ్జ్వలవై తనరారి పుత్రిలన్
మరు మఱపించువారల సమర్థులఁ గాంచుచుఁ గుక్కుటేశుప్రో
లరుదుగ నేలుమమ్మ! శతహాయనముల్ కవివాణి కింపుగాన్. ౧

చ॥ **వరదుఁడు** శ్రీనివాసుఁడు శుభస్థితి సుస్థిరరాజ్యలక్ష్మి మీ
ర రుచిరసత్కవీంద్రనికరప్రకటావనదీక్ష చెల్ల నీ
దు రవిధరాధిపుల్ నిను విధుం డుడువీథి వెలుంగుదాఁక నేఁ
డు రహిఁ గటాక్షదృష్టినిఁ గడుం గను సాధుజనావనార్థమై. ౨

చ॥ **మనమును** నూర్చు శ్రీహరిసుమా! మననెయ్యము పెంచు; నీదు నా
ననమును గన్న నీగుణగణంబులు విన్నవి యున్నవయ్యెఁ జా
లని చిటిబోటులన్ మదిఁ దలంపను ధీరవు సాధ్వివైతి భా
నునియెడఁ జాయవోలెను నినుం గని మెచ్చఁగనుంటిఁ బీఠికన్. ౩

చ॥ **నిరతముఁ** దెల్గువాడల జనించెడువారికి నర్థసంపదా
ర! రమణమీఱఁ గొల్వ సుకరంబగు కోశము నిల్పె సత్సభాం
తరమున నీదుభర్త; ప్రమదంబున నాతని తోడు నీడవై
మురిపెపుమూర్తిఁ దాల్తు నిజమూర్తినిఁ జిత్రము పుణ్యమెన్నెదన్.

చ॥ **కృపఁ గను** నిన్ను వత్సలతఁ గృష్ణుఁడు సాధుహితార్థ; మెందుఁ బా
పపుఁ గలికాల మార్యులకు బాధ యొనర్చెడి నంచుఁ; గావునన్
గపటులఁ ద్రోచి సాధువులఁ గాచి స్వధర్మముఁ బ్రోచి స్వామితో
నుపమకుఁ జాలియుండుము తలోదరి! సోదరి! యాదరంబునన్. ౫

49. పతిభక్తి

సీ॥ మగని నారాధించు మహిమచే ననసూయ
ముమ్మూర్తుల నొనర్చె బుడుతలట్లు ;
సావిత్రి పతిభక్తి శమనునితోఁ బోరి
ప్రాణనాథునకు జీవంబుఁ బోసెఁ
బ్రాణేశు భక్తి నారాధించి దమయంతి
పైకొన్న బోయని ప్రాణ ముడిపెఁ ;
పతిభక్తిగల్గు ప్రభావమ్మునను గదా !
దావానలమ్ముఁ జంద్రమతి యార్చెఁ;
గీ॥ తాపసుల కించుకేనియుఁ దగ్గకుండ
సతులు పతిభక్తి నతులితశక్తిఁ గలిగి
భరతభూమిని సర్వప్రపంచమునకు
దర్పణములట్లు నిలుతు రుదాత్తమహిమ. ౧

క॥ పతియన శ్రీపతి వాణీ
పతి గౌరీపతియు విశ్వపతి యాతండే !
మతి యెట్టులో గతి యటులోఁ ;
బతిభక్తికి సిద్ధి పరమపద మగు టరుదే ? ౨

క॥ ప్రత్యక్షదైవతంబులు
పిత్రయు మొకఁ డున్నఁ జాలుఁ బతులున్ గురులున్
నిత్యారాధనయోగ్యులు
శ్రుత్యుపదిష్టమగు ధర్మసూక్ష్మ మిదిసుమా. ౩

క॥ గురుమూర్తిన్ శిష్యులు, భూ
వరమూర్తిన్ బ్రజలు, సతులు వరమూర్తి, భిష
గ్వరమూర్తి రోగులున్, భూ
సురమూర్తిన్ జగము, గొల్చుఁ జుమి పరమేశున్. ౪

క॥ [illegible]రమాత్మధర్మముఁ
[illegible]లు వహింపలేక పురుషులపై నం

గర మొనరింపఁగఁ గడఁగెద
రరయమి నేమేమి సేయ రక్కట కలిలోన్. ౫

క॥ గురులం గొల్వని నరులును
వరులం బూజింపలేని వనితలు నకటా
ధరలో వెలిసిరి నేఁటికిఁ
దరణోపాయంబు పెంకెతన మయ్యెఁగదా. ౬

ఉ॥ వేదమునందు భక్తియును విప్రులయందుఁ బ్రపత్తి ధర్మమం
దాదరముల్ మహాకవులయం దనురక్తియు సాధుసేవలో
మోదముఁ గల్గుధన్యులు ప్రబుద్ధులు భారతభూమిలోన మ
ర్యాదలు నిల్పుచుంద్రు భువి నా రవిచందిర తారకంబుగాన్. ౭

50. గృ హ ల క్ష్మి

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహాంగణభూమిని రంగవల్లు లిం
పొదవు; ద్విజోత్తమాంఘ్రిజలజోదకముల్ ప్రవహించు; లేఁగలున్
మొదవులు నిల్చు ధాన్యములు ప్రోవగు వేడుక ముద్దుబిడ్డ లా
డుదురు శుభంబులున్ జరిగెడున్ గడు సంతసమంద బంధుగుల్. ౧

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహాంగణభూమిఁ బురాణసత్కథల్
చదువఁబడున్ హరిప్రణుతి సల్పఁబడున్ ఫలపుష్పపల్లవా
స్పదమగు వృక్షరాజి పెనుపంబడు సాఁకఁబడుం గురంగముల్
ముదితలచే ననారతము ముద్దుగ హారతి పాడఁగాఁబడున్. ౨

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహాంగణసీమ సమస్తవిద్యలున్
జదువుదు రాస్థతో వటులు సద్గురుసన్నిధి నర్థికోటికిన్
ముదమగుఁ దైర్థికాళిపదముల్ గను విశ్రమ మెట్టివారికే
నుదకము నన్నముల్ దొఱకునో యడుగంగనె యర్ధరాత్రిమేన్. ౩

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహాంగణసీమను గీరశారికా
వదనవినిర్గళన్నిగమవాక్కులు గీతము శ్రోత్రపాళికిన్

వదలుచు శంక, శాంతి నిడు వాకిట నిల్చినఁ, గుద్యచిత్రముల్
ముదమగుఁ జూడ "లేద"నుట బొత్తుగ లే దెటువంటి వేళలన్. ౪

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహాంతరమందున వస్తుజాతమం
దెది యెటనుండ నౌ నచటనే కనుపట్టును సంజలందు వే
ల్చెదరు హుతాశునందు మురళీనినదంబులు వీణపాటలున్
హృదయమునించు మించులటు లింతలు నంతలు సంచరింతురో! ౫

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహంబునభాండములున్ బదార్థముల్
సదమలరీతి నుండు సకలంబును లెక్కగ నుండుఁ జూచినన్
హృదయము పొంగుచుండు నెదియేనియుఁ దత్త్వముఁ దాల్చియుంటసం
పదలు సమస్తముండు హరిభావనయుండును గన్నదానిపై. ౬

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహంబునఁ బండుగ లుండు వేడ్క న
ల్పెదురు గృహోచితక్రియలు మోదముతోడ స్వయంబుగానె చే
యుదు రుపచారముల్ గురుల కోర్వఁగ లేరు పరాపవాదముల్
చదువుచు విన్పుచుంద్రు బుధసమ్మత పూర్వనవీనకావ్యముల్. ౭

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె గృహంబున నూత్నవధూవరుల్ వటుల్
ముదమున మ్రొక్కుచుందురు పూజ్యుల నెమ్మది నున్నదానితో
నొద్ధ మెడఁ జక్రవర్తి మదినుండ నితృప్తి నిజాధినాథు న
భ్యృదయము గోరి యేమరక భూషణముల్ ధరియింతు రింతులున్.

చ॥ అడి గృహలక్ష్మి యెవ్వతె హృదంతరమందు మగం డెటుంగ రా
నిది యొక యింతకల్ల దతనిం దనియింపఁగఁ జేయఁబూను నె
య్యెదియు సుమంబు సౌరభము నిందుని వెన్నెలయట్టు లైక్యసం
పదఁ బొదలున్ విభుం గలసి మాన్యులు మెచ్చ ననన్యభక్తికిన్. ౯

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె హృదంతరమందు నిజాధినాథుఁ డె
య్యెదియును సద్దికాని మఱియేదియు నుండదు, వానికిన్ వ్రతం
బెది తనకేవి సద్వ్రతము దేయగు రూపులు రెండు తోఁచినన్
మది యొకఁ డట్లులై కను సమంచితభావము నిండియుండెడున్. ౧౦

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె హృదంతరమందున నార్యధర్మముల్
చదువులు, సంప్రదాయములు, సచ్చరితంబులు, సాధుగోష్ఠులున్
ముదమునఁ గూర్చు, నాత్మజులు మోదముతో నవి నేర్చునట్లు దో
హదమును సల్పు, నన్యమగు నట్టి వాకించుక పట్టకుండఁగన్. ౧౧

చ॥ అది గృహలక్ష్మి యెవ్వతె హృదంతరమందలి దైవభక్తి నా
గఁడరము కాదు బంధులకుఁ గాంతునకేని సుశీల, సత్కృపా
ర దరిసిఁ జేరినట్టుల స్థిరంబగు దీక్షను జేరు బారముల్
వదలని కూర్మితోడఁ దనవారల కెల్లను దారకంబగున్. ౧౨

చ. అది గృహలక్ష్మి యెవ్వతె హృదంతరమందునఁ దాను శక్తియా
చు దయితుఁ డీశుఁడంచుఁ దలఁచున్ దనసంతతి వక్రితుండ ష
డ్వదను లటుల్ దలంచు సుదృఢంబుగఁ దారకమంత్రమూర్తిపై
వదలని భక్తియున్ విబుధవర్గముపై నెనరుండు దండిగన్. ౧౩

చ. అది గృహలక్ష్మి దేని నెలకంతకు స్వాంతము సంతసంబునన్
బొదవఁగఁ జాలు వింతలుఁ బ్రబోధములున్ గథ లెన్నొ చిత్రముల్
చదువఁగ ముద్రితంబయి ప్రచారమగున్ సకలాంధ్ర దేశమం
దెదితమ యింటలేమి యదియెంతయొ లోపమటందు రందఱున్. ౧౪

చ. అది గృహలక్ష్మి దేనిహృదయంబున భారతభూమి కెల్ల శం
పదమగు నుద్యమంబుల ప్రవక్తల సూక్తులు వెల్గు ధర్మముల్
వదలక తాల్చు ధీరుల ప్రవర్తనముల్ గను గౌరవంబు బ్రా
జదువులు నూత్నవిద్యలు ప్రశస్తముగా వివరింపఁగాఁ బడున్. ౧౫

చ. అది గృహలక్ష్మి కేసరి గృహంబున వెల్వడి సర్వగేహినీ
హృదయము లుల్లసిల్లఁగ సమీరిత ధోరణి వ్యాసరాజముల్
పదములు పద్యముల్ సరసభంగులనుం గవయిత్రులుం గవుల్
చదువరులున్ లిఖించినవి చల్లెడు నెల్లెడ వేయిమోములన్. ౧౬

---

51. గృహలక్ష్మలకు

(21—8—39)

గీ॥ తనదు దేశంబు వేసంబుఁ దనదు బాస
తన కులాచారపద్ధతి తనకు మేల
టంచు నెవ్వారు నిజధర్మమందు నిల్తు
రార్యు లాంధ్రులు వారలే యండ్రు బుధులు. ౧

గీ॥ పరులభాషల వ్యవహార బాధ బొరయ
కుండ నేర్చిన నంతలో నుంచవలయుఁ
బరుల ధర్మాలపై బుద్ధి పారెనేని
హాస్యభాజనమై పోవు నాంధ్రజాతి. ౨

గీ॥ జంతువులు చెట్లు తాళ్ళు స్వజాతిగుణము
మానకుండుటఁ గనఁడు సీ! మానవుండు
పరుల ధర్మం బనుష్ఠింపఁ బరువులెత్తు
ఘనకలిప్రేరణంబున జ్ఞానమెడల. ౩

గీ॥ వ్యర్థమా ధర్మరహితమా నర్థమట్ల
కామములు దుఃఖదంబులై కానవచ్చు
నేకవాక్యత గానరా దెందునేని
దేవగురు వర్జితంబైన దేశమంచు. ౪

గీ॥ స్వైరవృత్తియు గాలిలో సాము సమము
సంప్రదాయానువర్తన సౌఖ్యమిచ్చు
మోహాలంబట్టి జీవులు సాహసమునఁ
గట్టు దప్పి చరింతురు కలియుగమున. ౫

గీ॥ తోఁచినట్లెల్లఁ జేయంగఁ జూచునొకఁడు
చూచినట్లెల్లఁ జేయంగఁ జూచు నొకతె
చూచి నది తోఁచినది రెండుఁద్రోచి యాప్త
మార్గమెంబడిఁ జరియింప ముక్తికలుగు. ౬

గీ॥ కట్టుబాటుల నిలుపంగఁ గష్టమండ్రు
తోఁచినట్టులఁబోవ సంతోషమండ్రు
పామరుల కార్యలకుఁ గట్టుబాట్లునుంట
సద్గురూక్తుల నిలుచుట సంతసంబు. ౭

గీ॥ పట్టకుండుట తప్పొప్ప పట్టఁదప్పు
విడువకుండుట తప్పొప్ప విడువఁదప్పు
పట్టువిడుపులు పెద్దలవలన నెఱిఁగి
సత్పథంబునఁ జరియింప సౌఖ్యదంబు. ౮

గీ॥ తోఁచినటుచేసి చెడియె ముక్క దోవలజేఁడు
చూచినదికోరి సీతయు శోకమొందెఁ
జూచుటయు యోజనయు మాని ధీచతురత
నాత్మతాదాత్మ్య మొందంగ నగును శుభము. ౯

ఆ॥ ప్రాతదియని యేది పథ్యంబుకాఁబోదు
క్రొత్తది యయినంత ఱోఁతకాదు
క్రొత్తప్రాత లేదు గురు నిగమోక్తికి
సర్వకాలములఁ బ్రశస్త మదియ. ౧౦

గీ॥ ప్రాతదైనంత నెయ్యది పాడుకాదు
క్రొత్తదైనంతమాత్రాన గుణము లేదు
ఆత్మధర్మంబు ప్రాతదై యమృతసమము
అన్యధర్మంబు క్రొత్తదై హాలహలము. ౧౧

గీ॥ ఆపదలయందు స్థితిగతు లట్టునిట్టుఁ
దారుమారయ్యు ధర్మంబుఁ దప్పరాదు
మున్ను ద్రౌపది దమయంతి బన్నములను
బడియుఁ దమతమశీలముల్ విడువరైరి. ౧౨

ఆ॥ ఇహముఁ బరము నుండు నెవ్వారికవ్వారి
కుండు మంచిచెడ్డ లుర్విలోన

నిహాముఁ బరములేక యిల్లేదియూ లేది
పశులమందగాక ప్రజలమూఁక. ౧౩

గీ॥ కానఁబడుదానికంటెను గానరాని
దానియందున మతిఁబెట్టి ధర్మమందు
స్త్రీలు బురుషులు నిలిచిరి ధీరవృత్తి
భరతఖండంబునందు స్వాభావికముగ. ౧౪

గీ॥ పుణ్యమని పాపమంచు నపూర్వమంచు
కర్మమని జన్మమంచు నాకంబటంచు
శాస్త్రమని వేదమని సాధుసంఘ మనియు
బ్రిగ్రిహము లివిసూ జీవుఁ బట్టి నడప. ౧౫

ఆ॥ ప్రియుని మీఁదిప్రేమ పిల్లలపైఁ బ్రేమ
యత్తమామలందు నతిథులందు
గురులపైని భక్తి కుదిరిన యిల్లాల్రు
కలినిఁ గోటి కొకతె కానవచ్చు. ౧౬

---

52. రాధాకృష్ణానందాశ్రమము

శ్రీ రామమోహన గ్రంథాలయ స్త్రీ శాఖా భవనాష్టమ వార్షికోత్సవము

(12—4—1940, బెజవాడ.)

క॥ రాధాకృష్ణాశ్రమ మిది
సాధింతురు తత్త్వమిందు సాధ్వీమణు లా
రాధయె జీవుఁడు దేవుఁడు
మాధవుఁ డిరువురును గలియ మంగళము లగున్. ౧

క॥ మగవాఁ డాడుదియును గా
మిగడా జీవుండు మేనితో భేదం బా
పగ జీవుఁ డబ్ధి దేవుం
డగు మథయుల యోగమందు నానంద మిలన్. ౨

క॥ బోటులకు మిమ్ము బోటుల
కేఁటికి మాటికిని దెల్ప నెన్నటికైనన్
సూటిగఁ బెద్దలు చెప్పిన
మాటకుఁ బైమాట లేదు మదిపరికింపన్. ౩

క॥ పతియును, గురువులు, దేవుం
డతివల కందఱకు సేవ్యు లగుదురు సతికిన్
పతిమతికి గురుఁడె దైవము
మతిలేమిని గతులు పెక్కు మదవతి కకటా! ౪

క॥ వేదాంతము "చాదస్తము"
కాదది ధర్మంబు నర్థకామములన్ సం
పాదించుఁ బుణ్య మక్షయ
మోదంబిడు మోక్షమార్గములు సులభములే. ౫

క॥ నారులకై శూద్రులకై
పౌరాణికగాథ లనిరి భారత మని ము
న్నేరీ! గీర్వాణంబున్
ధారాళముగాఁగఁ జదువు తన్వంగులెటన్. ౬

క॥ అమరభాషయు నాంధ్రము
వామాక్షులు విడిచి నేఁడు పామరభాషన్
గామింతురి నలువరాణికి
సామర్థ్యము కలుగ శక్తి చాలదె మనకున్. ౭

తే॥ భవమునం జిక్కి చచ్చు నా బ్రతుకుకంటె
సమరమునఁ జచ్చి స్వర్గంబు చనుట మేలు
భోగములఁ జిక్కి రోగాలఁ బుచ్చుకంటె
యోగినిగ శాశ్వతానంద మొంద మేలు. ౮

తే॥ ఒంటరిగ నుండి యాపద నొందుకంటె
జంటగా నీద మేల్ భవసాగరంబు

వంధ్యగా తన జన్మంబు వ్యర్థ మగుట
కంటెఁ గొడుకులఁ గూఁతులఁ గనుట మేలు. ౯

సీ॥ గోడసంచులు బొమ్మలకొలువు లాట
పాటలును పనిపాటలుఁ బడఁతి వేడ్క
కర్త్రె నొనరించుఁ దాను వేడ్కగఁ జరించుఁ
గొంపలను వీడి రచ్చలఁ గూడరాదు. ౧౦

గీ॥ సంస్కృతిని మానిచేసెడు సంఘసేవ
సంకరమె కాక యదియు సంస్కార మగునె
పట్టువీడిన కొమ్మయై పడదె చెడదె
పడఁతి పతిదైవతంబుల పట్టుతప్పి. ౧౧

గీ॥ అందముగనుండి చెట్టున కంద మిచ్చు
తీఁగ యట్టుల మగనికిఁ దీవబోఁడి
క్రిందనే పాకులాడిన యంద మేమి?
దున్న లెద్దులు మేకలు దొక్కఁగాక. ౧౨

గీ॥ పశువులను జేయు రమ్యను పద్ధతులకు
భారతసతీమణులు పాలుపడఁగ రాదు
మగలబిడ్డల నతిథుల మఱియు గురులఁ
బోషించుకంటెను లేదండ్రు పుణ్యమనుచు. ౧౩

గీ॥ కలియుగంబిందు ధర్మముల్ కలఁతఁ జెందు
కావఁదగుదురు కాంత లీ కలినరులను
కావ్యమే కాంత, కాంతయే కావ్య మండ్రు
సహజపాండిత్య విలసిత చాన గాన. ౧౪

గీ॥ అక్కయై చెల్లెలై యమ్మ యగుచు మిగుల
ప్రేమగల భామయై యుపచరించి కాంత
పూరుషుల నుపదేశించి దారి నిలుపు
తరుణియే తగుఁ బూనంగ ధర్మదీక్ష. ౧౫

53. స్వాస్థ్య గీతము

విజయవాడ—ఆరోగ్యవారము

2—1—40

గీ॥ దేవుఁ డున్నాఁడు మనుజుల దిద్ది ప్రోవ
ధర్మ మన్నది యున్నది దారి తెలుపఁ;
బెద్ద లున్నారు తత్త్వంబు వెలువరింపఁ ;
గర్మభూమినిఁ బుట్టు జిజ్ఞాసువులకు. ౧

గీ॥ భరతఖండంబు త్రిజగదాభరణ మిచట
వేదవేదాంగములు కళల్ వెలయుఁ దెలివి
మోదమును గూర్ప జనులకుఁ బుణ్యమార్గ
ములను జూపింపఁ బాపంబువలన మాన్ప. ౨

గీ॥ తినుచుఁ దిరుగుచుఁ బిల్లలఁ గనుచు, జనులు
పశువు లట్టులఁ జరియింపఁ బాడికాదు ;
ధర్మమున నర్థకామముల్ దగ గడించి
తుదిని మోక్షంబు సాధింప దొడ్డబుద్ధి. ౩

గీ॥ తల్లిదండ్రులఁ బోలి సంతాన ముండు ;
బలమునందు సుగుణమందుఁ దెలివియందు
గుణము పితరులయందునఁ గొఱఁతవడిన ;
పందిపిల్లల యటు వృద్ధిఁ జెందు నంది. ౪

ఆ॥ తల్లి కడుపుచేటు తనయులు ధర్మంబు
లేని గుంపు ప్రబలెనేని; ద్యూత,
మద్యపానములను, మచ్చరంబుల, యుద్ధ
ములను, మున్గుచుందురు ముంచుచుందురు. ౫

గీ॥ వరుస దోషత్రయంబును బొళ్ళు తప్పి
రోగము గుణత్రయంబు విరోధ మంది
రాగముఖమానసవ్యథల్ ప్రబలఁజేయు
వ్యాధి మొదటిది రెండవ దాధియండ్రు. ౬

గీ॥ శుకులు హనుమంతు లుండె భీష్ములును గలరె
సులభలను బోలు సుదతుల సులభమె కన
నాంధ్రుమగలును గార్హస్థ్యమందె నిలిచి
మనుచు టది మేలు సర్వధర్మముల నిలను. ౭

గీ॥ దంపతిసపర్య సలిపిరి ధర్మ మెఱిఁగి
యతుల వటుగులఁ బోషించు టధికభక్తి
వృద్ధిగాంచంగ వంశాలు పెంచినారు
తొంటి పృథివీశ్వరులు గృహస్థుల నెఱింగి. ౮

గీ॥ గురుఁడు దైవంబు లేనట్టి నరులు నేఁడు
కాపురంబులు సేయుట కట్టిపెట్టి
పూటకూళ్లను గాలంబు బుచ్చుచుంట
పుచ్చుటయె చూవె యాభాస భోగములును. ౯

గీ॥ తిరముగా నుండు నొక్కటి తిరుగు నొకటి
రెండు జాల్ చేరి తిరుగలి పిండి విసరు
విడివిడిగ నుండెనేనియు విసరుటాళ్ళు
టాళ్ళెయా భారమగుఁ గాపురంబునట్టె. ౧౦

గీ॥ ధీరురాం ద్రుంద్రు కొందఱు తీవఁజొండ్లు
తీఁగ లాలంబరహితమై స్రాగఁదగదు
కాపురము భారమని మాను కాపురుషుఁడు
సంఘమున కెల్ల చేటు నిస్సంశయముగ. ౧౧

గీ॥ సత్తుల నేడ్పించు పురుషులుం శాపదగ్ధ
లతివలును బూరుషుల నేచి నధములు రాండ్రు
పూవుఁ దావియునుం బోలి పురుషుఁడతివ
పొంది పొసఁగిన లోక మహామోద మొందు. ౧౨

గీ॥ పిల్లలం గని పెంచుట తల్లి యొగుట
బరువు కొందఱు కదియును బరువు కాదు

పురుషుఁ డొకజాతి యొకజాతి పొలఁతి యండ్రు
జాతియగు నెట్లు కలియక సతియుఁ బతియు. ౧౩

గీ॥ తల్లిలేనట్టి పిల్లయుఁ దండ్రి లేని
పిల్ల లొంటరిగా నుండు వెలఁది పురుషుఁ
డరయ దేశంబునకు నెంతబరువు వీరి
దిద్ది పోవంగఁ గలఁ డెట్లు దేవుఁడైన. ౧౪

గీ॥ రెండు సగములు మగువ మగండు రెండు
నిండురూపగు శక్తి శివుండుపోలె
నొక్క సగ మెంతగా సాఁగి యూగనేని
గోలయగుఁ గాని యొక్కింత మేలు లేదు. ౧౫

గీ॥ మానసవ్యాధు లన్నియు మాసిపోవుఁ
బొంది పొసఁగిన నింట నానంద మొదవు
దైవగురు భక్తిగల్గిన దంపతు లిల
ధర్మమూర్తులు వారని తలఁపరమ్మ. ౧౬

గీ॥ నాగరికులము మేమన్న నాణె మేమి?
నడవడియె నాడెమై కీర్తి నాతి కిచ్చు
చదువుకొన్నామటన్న పాశ్చాత్యమేమి
సతులు పతులను బిడ్డల సాఁకరేని. ౧౭

గీ॥ పాలు చాలక డబ్బాల పాలుచేసి
భాగ్యమని యెంచి దాయీల పాలుచేసి
ప్రాలుమాలికఁ గాఫీల పాలుచేసి
బాలకునిఁదల్లి రోగాల పాలుచేయు ౧౮

గీ॥ పిడుతతోఁ బిల్లవానికిఁ బిడుకదాలి
నన్నమును వండిపెట్టెడు నమ్మకలదె?
మేకులను బోలు తప్పెల మెతుకుఁబెట్టి
పొట్టఁబెంతురు తల్లులు ముందెఱుఁగక. ౧౯

గీ॥ అందమారోగ్యమును గూడునట్టు లెన్నొ
పద్ధతులఁ బెట్టినార లాభరణములును
బసుపు కుంకుమ పూలును స్వర్ణరత్న
హారములు వాని ధరియింపనగును దెలిసి. ౨౦

54. స్వాతంత్ర్యము

19—2—40

విజయవాడ స్త్రీలసభ

క॥ స్వాతంత్ర్యంబన నెయ్యది
ఖ్యాతిగఁ బురుషులును స్త్రీలు గాంక్షింతురు ము
న్నే తెలుఁగు దాని కిపు డెది
భూతలమునఁ గలిగె వివరముగ రూపింతున్. ౧

గీ॥ స్వపదమారయ బ్రహ్మావాచకమటంచుఁ
దత్త్వవేత్తలు పల్కు స్వాతంత్ర్యమనఁగ
ధర స్వతంత్రులనఁగఁ జెప్పఁదగినవారు
బ్రహ్మభావం బహో! దానిఁ బడయువారు. ౨

గీ॥ బమ్మ బొమ్మలఁ జేయంగవలసెఁ గలువ
ఱేఁడు తమ్ములఱేఁడును రేయుఁబవలు
వేళదప్పక వినువీధి వెడల వలసె
బన్నములు పడిపడి హరి బడలవలసె. 3

గీ॥ అయవారంపుఁ బునుక దిగంబరంబుఁ
బాఁపపేరులు సామేనఁ బడఁతిఁ దాల్చి
కొండకోనల బూచులపిండుతోడ
నుండవలసెను గాదె మృత్యుంజయుండు. ౪

గీ॥ కర్మతంత్రంబునందు జగంబు దగుల
[illegible]న్నది స్వాతంత్ర్య మించుకేని

నలుఁడు రాముఁడు వసుదేవనందనుండు ౫
తాముఁ దమవారుఁ జింతలఁ దగులుకొనరె ?

గీ॥ భరతఖండంబునందునఁ బ్రజలు బిక్క-
చిక్కియుండంగ నెట్లుండిరొక్కొ యితర
దేశములను స్వతంత్రులై లేశమేని ౬
కొఱఁత లేకుండ నున్నారొకో యరయఁగ.

గీ॥ సీత ద్రోవది దమయంతి శీలవంతు
లరయ సులభయు, మీరు వెంగమ్మ నేయి
పాలు ద్రావిరె పండిరె పూలలోన ౭
నింతు లెంతటి వారయ్యు నేమిగారు.

గీ॥ వేదశాస్త్రీల నమ్ముచు విభులఁ గొలిచి
భారతాంగన లిట్టులఁ బడిరె చెడిరె
యుత్తమామల గురువుల నరయకుంట ౮
లాఁతి సీమల నతులవిభూతిఁ గనిరె.

గీ॥ అతిథి యభ్యాగతియును గృహంబు గురువు
లనక తిరిగెడి వారు భాగ్యంబు గనిరె
సతులు పతిదైవతంబులు సచ్చరిత్రి ౯
లిలను జెడిపోయిరే పెఱలెలమిఁ గనిరె.

గీ॥ ఎవరి ధర్మంబు వారికి నెక్కుడగుట
నొకరి కృత్యంబు లొకరు చేయుటయుఁ దగదు
చిన్న బుద్ధులు మనవౌట శ్రేయమెదియొ ౧౦
హేయమెద్దియొ వేదంబులే వచించె.

గీ॥ వేదశాస్త్రీల గురువుల వెఱ్ఱివాండ్రు
నమ్మినారని వానిఁ బోనాడి యాడి
స్వైర మార్గంబులందుఁ బాశ్చాత్యులేమి ౧౧
వారుకున్నారొ తగదె నేఁడరయంగ.

గీ॥ ఎవరి లోపంబు వారికే యెఱుఁగరాదు
పరులు దెలిపిన యందాక, గురులు వేద
ముల నెఱిఁగి కాదొకో ధర్మములు వచించు
టాది మధ్యాంతముల నరుఁ డరయఁగలఁడె. ౧౨

గీ॥ లాభమని చేసి నష్టంబులను గణించి
మాను మానవుఁడు పశుసమానుఁ డనిరి
శంకరులు మున్ను సూత్రి భాష్యమున బుధుఁడు
ధర్మమనిచేయు మాను నధర్మమనుచు. ౧౩

గీ॥ పుణ్య మని దుర్ఘటంబులు పూనిచేసి
రఘ మని త్యజించి రెట్టి మోహములనేని
పాపమని పుణ్యమని భగవంతుఁ డనుచు
బ్రిదికి తరియించి కూర్చిరి భద్రమనుచు. ౧౪

గీ॥ వేద మనుమాట లేనట్టి వెంగలులకుఁ
బాప మనుమాట లేనట్టి పామరులకు
దేవుఁ డనుమాట లేనట్టి తెంపరులకు
నాచరింపంగరాని కృత్యంబు కలదె. ౧౫

గీ॥ అర్థకామంబులకునై యహంకరించి
గ్రామ సింహంబు లట్ల సంగ్రామము లొగి
సలుపుచున్నార లకట పాశ్చాత్యు లిప్పు
డార్తరక్షణకై చేయ రాహవములు. ౧౬

గీ॥ ధర్మ మన్నది లేనిచో ధరణి హద్దు
పద్దు లెటులుండు నెవనికి బలముకలుగు
నర్థకామంబు లాతఁడే యనుభవించు
నియమములు వోవఁ జెడునుబో నీతి జాతి. ౧౭

గీ॥ ధీరులై కూల్చుచున్నారు దేవళముల
బంధములఁ దీయుచున్నారు సాహసమున

కాపురముమాని విడివిడిగాఁ జరింతు
రడ్డములుదోసి కుడిచెద రన్నికూళ్లు. ౧౮

గీ॥ దేవుఁ డొనరించునవి కొన్ని తెలివిమాలి
మనము గావించునవి కొన్ని మనలఁ జెఱచు
శాసనంబులు గొన్నింటి సాహసంబు
లన్ని చెఱపంగ మర్యాద లన్నియుఁ జెడె. ౧౯

గీ॥ సహగమనముల సల్పిరి, సన్న్యసించి
నియమమున నింటఁ గాలంబు నెట్టి రబల
లయ్యుఁ, బతిదైవతములు గార్హస్థ్య విధుల
నిర్వహించిరి ధర్మంబు నిలిపినారు. ౨౦

గీ॥ ఎఱిఁగి చెప్పిన నామాట లింతులార
వీనులొగ్గుచు వినుఁడల్ల వేదవిహిత
మార్గమునకన్న లేదింక మార్గ మొండు
సంసృతినిదాఁటి సుఖయింప సతుల కెందు. ౨౧

గీ॥ శంకరులఁజేసి భర్తల శక్తులైరి
అమ్మలై పోసిచి రందఱ కన్నమిడుచు
సంప్రదాయంబు పోషింతు సతులు మున్ను
నేఁ డికెటు పోవుచున్నార లాఁడువారు. ౨౨

---

55. రా జ మ హేం ద్ర వ ర ము

ఆంధ్రయువతీ సంస్కృతకళాశాలా సాంవత్సరికోత్సవమున
అధ్యక్షత వహించినవుడు
ది 17—4—1936

శ్లో॥ రాజతే రాజ్ఞ్మహేంద్రస్య రాజధానీ సదా నవమ్
అధునాచ పురా యస్యాం భారతం భారతీ శుభా. ౧

శ్లో॥ లక్షణంచ తథాలక్ష్యం యత్రాభూ దాంధ్రవాసినామ్
భాషాయాః ప్రథమం తస్మై క్షేత్రరాజాయ తే నమః. ౨

ఉ॥ భావము లెన్నియోఁ గలుగు స్వాంతమునందున నాకు నేఁడు గో
దావరితీరమందు విబుధప్రకరంబులు స్నానసంధ్యలన్
పావనదీక్షలన్ వివిధశాస్త్రవిమర్శల సాధుపూజలన్
బావనులాట నాయెదుట నాటకమట్టులఁ గాన నౌఁగదా. ౩

శా॥ శ్రీగోదావరితీరవాసమును వాసిం జేసి పూతాత్ములై
రాగద్వేషములన్ ద్యజించి సతతబ్రహ్మానుసంధాన స
ద్యోగం బూని భవాబ్ధి గోష్పదముగా నుంకించి లంఘించుచున్
వాగర్థైక్యవిమర్శ సేయు ఘనులన్ బ్రహ్మణ్యులన్ గొల్చెదన్. ౪

క॥ యోషామణు లాద్యంబగు
భాషం ద్రైలింగ్యభాషఁ బ్రాజ్ఞత వడయన్
భాషాయోషామణులై
భూషింతురు భారతీయభూమిన్ భూమిన్. ౫

ఉ॥ ఎంతకు వచ్చునేని చెడనీయక విత్తన మెట్టు లెట్టులో
కొంతకుఁ గొంతయే నిలిపికొన్నది గౌతమి యార్యవిద్యలే
ప్రాంతమునందుఁ బండితులఁ బ్రాజ్ఞులఁ బెద్దలఁ గోనసీమనున్
స్వాంతమునన్ భజంతును సభన్ వినుతింతును భక్తి నెంతయున్. ౬

శా॥ ద్రాక్షారామ మనంగ మోజుపడి గ్రంథంబందు భీమేశుఁ బ్రి
త్యక్షంబుం బొనరించు నాంధ్రకవితాధౌరేయు శ్రీనాథునిన్
వీక్షింతున్ గవిసార్వభౌముని మనోవీథిన్ జగన్నాథ హా
ర్యక్షున్ బండితరాయనిన్ బులుసువిద్యారణ్యులన్ శ్రౌతులన్. ౭

క॥ ఢిల్లీని వారణాసిని
దెల్లని విఖ్యాతిఁ గన్న ధీరులఁ గనునో
తల్లీ! గోదావరి! నీ
పిల్లల దీవించి జ్ఞానభిక్ష నొసఁగుమా. ౮

చ॥ తిరుపతివేంకటేశకవిధీయులఁ గృష్ణకవీశ్వరేశునిన్
వరవసురాయకవిన్ వరదవాక్ప్రభున్ నరసింహసత్కవిన్

దరతమముల్ గణింప కెదఁ దత్పరతన్ భజియింతు నెంతు మఱిన్
సరసత యెందుః గల్గువట శారద నాకుఁ గనంగ నిచ్చుటన్. ౯

క॥ ఇరుగడలఁ గళాశాలల
నిరువురు చదువంగ బురుషు లింతులు గోదా
వరి! పోషింతు విరువురన్
పరమతులై యుంటకా శుభంబు జగతికిన్. ౧౦

గీ॥ విత్తకారణంబు విద్యయనాట నిజంబు
వినయమును వివేకమును స్వధర్మ
దీక్ష చిత్తశుద్ధి మోక్షమందు నపేక్ష
సాధు సేవ దాని సత్ఫలములు. ౧౧

క॥ బ్రదుకుటకా చదువుట? యీ
చదువులు బ్రదికింపఁగలవె చెప్పెదువానిన్
సదసద్వివేచనంబున
వెదకుట సుమి ఫలము వేదవీథుల నజునిన్. ౧౨

శా॥ రాజుల్ పోయిరి రాజ్యముల్ చనియె ధర్మం బెల్లెడన్ మాసె హా
బూజుల్ వట్టెను విద్య లన్నియును సంపూర్ణుల్ గనన్ రారు స
త్తేజం బించుక తాల్చు వారి కెచటన్ దిక్కన్నదే లేమిచే
నేజాడన్ వెలయంగ లేరు జడులై హీనపరిభావంబునన్. ౧౩

మ॥ తమధర్మంబె బలంబుగా నిలిచి రీ ధాత్రీతలంబందు ని
క్కముగా వైశ్యులు సర్వసంస్థలను సాంకంబూని యీ తెల్గుదే
శములో నాశము నారివంశ మది ప్రాశస్త్యంబునుం గాంచె నెం
దమరున్ సద్గుణ మద్ది చెప్పఁదగుఁ గాదా సాధు సద్గోష్ఠిలోన్. ౧౪

గీ॥ ఒక్క లక్ష యిచ్చె యువతీజనంబులు
సంస్కృతంబు నేర్చుశాల కవుర!
రామలింగసెట్టి ధీమంతుఁడౌ నిట్టి
దక్షుఁ డెందుఁ గలఁడు దాతలందు? ౧౫

ఉ॥ కోమటులందు సత్కవులు గొందఱుఁ గానఁగవత్తు రందులో
దోమకులుండు గుప్త వినుతుల్ గనె నాళము కృష్ణరాయఁడున్
గోమలమైన సత్కవితకుం గుదురైన బుధుండు ముందుముం
దేమహితుండు నేమహిళ లెప్పుడు పైకిఁగనంగవత్తురో. ౧౬

క॥ కామాక్షికృపన్ బత్తుల
కామాక్షమకబ్బె నాంధ్రకాంతామణులన్
ధీమతులఁ జేయు సుకృతము
సామాన్యమె యిదియు పూర్వజన్మఫలంబే. ౧౭

ఉ॥ లోకముఁ జూచి యించుకయు లోగక సర్వము బ్రహ్మమంచు నా
లోకన సేయఁగల్గెడి సులోచన మీఁగల జ్ఞానవిద్యలన్
సాఁకెడువారు లేమిని విషాదము పుట్టును భారతావనిన్
లౌకికవిద్య లేడఁ బ్రబలంబగుచుండెఁ గలిప్రసక్తిచేన్. ౧౮

ఉ॥ స్త్రీలను బాగుజేయు టది దేశము నంతయు బాగుసేయుటా
శీలము ధర్మమున్ బలముఁ జేడెల కయ్యవి నిల్పుకున్న నె
క్కాలము నార్యసంతతికిఁ గల్గునె సేమము లాభ మింతకున్
మూలము స్త్రీలు వారి పరిపూర్ణత పూర్ణత జాతికంతకున్. ౧౯

---

56 హిందూసుందరి పత్రికాశీర్వాదము

శా॥ హిందూసుందరి హిందుసుందరుల కెంతే బుద్ధియున్ విద్య లా
నందంబున్ సమకూర్పఁగా జరుపు యత్నం బాంధ్రదేశంబులో
నం దీక్షం గొని ముప్పదేండ్లుగ స్వతంత్రంబైన మార్గంబునన్
జిందా లిచ్చిన నీయకున్న నెటులో సైరించి యిక్కట్టులన్.

మ॥ వరబాలాంత్రిపువంశదీపకుఁ డనన్ బ్రఖ్యాతుఁడై నట్టి సుం
దరరామాఖ్యుని చెట్టఁబట్టి పలువిద్యల్ నేర్చి యా ప్రోడ హి
చ్చురికన్ జేయఁగ శేషమాంబిక కళాసంపత్తితోఁ జారుచా
తురితో ముప్పది యేండ్లుగా నడుపు హిందూసుందరిన్ విందుగన్.

చ॥ మగువల కొక్క పత్రిక సమంచితరీతిని నిర్వహించునే?
మగువ యొకర్తు వట్టి నగుమాటలఁగాక స్వధర్మబోధకం
బగునటు లార్యతత్త్వము మహర్షులమార్గము లాంధ్రభాష కిం
పగునటు శేషమాంబిక పరాంబిక సత్కృప నెట్టు లెట్టులో. ౩

చ॥ అల, పులుగుర్త లక్ష్మినరసాంబిక చూడమ సీతమాంబయున్
జెలులయి తోడుగాఁ బనులుసేయ నమేయవిధాన మూని బా
లల కొక పాఠశాల, సకలప్రకటాంధ్రనిలింపపుస్తకం
బుల కొకశాల, దీక్ష నడపున్ బురి శేషమ యాత్మతృప్తికై. ౪

గీ॥ బాల్యతారుణ్యములు దాఁటి ప్రౌఢ యయ్యె
బేలతన మేగె భూరివివేక మొదవె
శ్రద్ధయును భక్తి పరమార్థబుద్ధి కలిగె
హిందుసుందరి విందగు డెందమునకు. ౫

ఉ॥ చిన్నతనంబునన్ గడచె శ్రీహరిసత్కృప సాధుసేవచేఁ
దిన్నని భావముల్, నిగమదేశికదేవబుధాళి మెచ్చఁగా
వన్నెగఁ బల్కుసుందరి నవంబగురీతి మనోహరంబుగా
మున్ను మహామహుల్ పలుకుబోధనముల్ బ్రతిమాసమాస్థతోన్.

ఉ॥ భారతభారతీమహిమపారము సిద్ధికిఁ గర్మరాశికిన్
సారము తారకం బనుచు సారసనేత్రల కెల్లఁ జాటఁగా
భారము హిందుసుందరికిఁ బైఁబడియున్నది సర్వసత్కళల్
గూరిచి యార్యధర్మములకున్ స్థితియున్ గతి నిల్పఁగాఁదగున్. ౭

సీ॥ గుజ్జనగూళ్లతో గోటిముద్దలతోడఁ, జిల్కపందిరితోడ గిల్కతోడఁ
జిన్నయన్నలతోడఁ జెల్లెళ్లతో,నాట,పాటలతో ముద్దుమాటతోడఁ
జదువుసంధ్యలతోడ,సాధుసేవలతోడ,వడుగుపెండ్లిండ్లసందడులతోడ
బుద్ధిచెప్పుటలతో బుజ్జగించుటలతో,నుపచారములతోడనోర్పుతోడఁ,

గీ॥ దల్లి పిల్లలఁ దన్ను విధంబుగాఁగ
లలితపద్యంబులకు వ్యాసములనుగూర్చి

చిత్తమలరించి పోషించి శివము పెంచి
హిందుసుందరి లాలించు నెల్ల ప్రజల.

మ॥ అనుభూతిన్ సకలంబునున్ దెలిసి యాద్యంతంబు రాగాదికం
బున నెప్పట్టుననైన బొంకని మహాపుణ్యాత్ములాప్తులా
డిన మాటల్ పరమప్రమాణ మని రూఢిం జాటి యీయాంధ్ర
మిని భామామణులన్ స్వధర్మమునఁ గూర్మిన్ నిల్పఁబెట్టందగు॥

57. కాకినాడ విద్యార్థినీ సమాజ వార్షికోత్సవ సందర్భము

ఉ॥ అర్థిను లుండు రెయ్యెడల నాభరణాలకుఁ గాకినాడ వి
ద్యార్థినులీ సమాజమున నాంధ్రిమునన్ సురభాషఁ గాంతు రి
ర్వార్థములన్ సతీమణుల కార్యుల పద్ధతు లిష్టమైనచో
సార్థకమౌను జన్మములు సత్యము భారతభూమిలోపలన్.

చ॥ పురుషులలోనె సంస్కృతము పూజ్యతఁ గాంచఁగఁ గాకినాడవ
రరుచుగ బాలికామణుల కాదరమొప్పఁగ దేవభాషలోఁ
జొరవ కుదుర్చుచుండు టది చూడఁగ నిద్ధర బీజధర్మ మీ
శ్వరుఁ డెటనో యెటెట్టొ పరిపాలన చేయుట గానవచ్చెడిన్.

శా॥ కోకా వెంపటి వంశ్యసన్మణులు వాక్కుం జేయి సాయంబు నీ
నేకార్యం బవలీలఁ జేయుచుఁ గడున్ వృద్ధత్వమందేనియున్
జీర్ణై యుండినవేళలం దయిన నీ శేషాంబ ధైర్యంబుగాఁ
బ్రోచున్ సిద్ధిఁ గనున్ సమాజమున విశ్వాసంబుతో నన్నిటన్

శా॥ కన్నుల్ కాలును గేలు చక్కఁబడె వీకం దా సభామధ్యమం
దున్నిల్వంబడి పత్రికం జదువఁ గాంతున్ శేషమన్ దూరమం
దున్నన్ నామది, మాటకేమి! యిటు లత్యుత్సాహముం బూని
యున్నన్ ముప్పదివత్సరాల్ శతాధిక విద్యాసేవకుం జాలిరే?

శా॥ తా నెట్లోయటు నెచ్చెలుల్ కడఁగి విద్యాసేవలన్ బూనఁగాఁ
దా నెట్లో యటు సాధులందఱును విద్యన్ దేల్చఁగా బిడ్డలన్
దానెట్లో యటు లార్యధర్మములఁ జిత్తంబుంచ విద్యార్థినుల్
తా నీ నేలకు మేలుబంతి యటు బాలాంత్రింపు శేషాంబయా. ౫

---

58. శ్రీమతి బాలాంత్రపు శేషమ్మగారి షష్టిపూర్తిప్రశంస

ఉ॥ ఒంటిఁగ ముప్పదేం డ్లిటుల నోర్చున నేర్పున మానపత్త్రికన్
దంటలమారి కాలమునఁ దద్దయుఁ బూనిక నిర్వహించు నీ
వంటి మఱొక్కతెన్ గనము పల్కుట చుల్కన, శేషమాంబ వా
ల్గంటుల మేలుబంతి వని కాంతురు నిన్నునె కార్యదీక్షులన్. ౧

ఉ॥ మోదముతోడఁ బెంచెదవు పుత్త్రికఁ బత్త్రిక నొక్కరీతి సం
పాదకురాలవై కళలఁ బొండితి వ్యాససమృద్ధిఁ గూర్చి నీ
మాదిరి సంస్కృతంబును గుమారికలం జదివించువార లి
మ్మేదిని లేరు నీ కెపుడు మేలు దలంచెద శేషమాంబికా! ౨

శా॥ ప్రాచీనోక్తుల నీదుపత్త్రికల నిల్పంజూతు మేలేర్చి య
ర్వాచీనోక్తుల గూర్తు, సద్గురుల ధీరస్వాంతవై కొల్చి, యి
వ్వీచీమధ్యమునందు నిల్వఁబడి సంవేద్యంబు రూపింతు నీ
దా చాతుర్యము శేషమాంబిక ప్రశంసార్హంబు లోకంబునన్. ౩

మ॥ కలిసంపర్కము దుర్నివార మది కల్గన్ గల్గు నెన్నేనిఁ; బె
ద్దల బోధంబున *దానిఁ ద్రోచి, పరమార్థప్రాపకంబైన బు
ద్ధులతో హద్దులనుండు సాధ్వులకుఁ జేతుల్ మోడ్తు నీ భారతీ
యుల రక్షింతురు, వారి కీడెవరు లేరో శేషమాంబాసతీ! ౪

క॥ కాలప్రవాహమునఁ బడి
కాలూనఁగలేక యెట్టిఘనులున్ జారన్
స్త్రీలకుఁ బత్త్రిక నడపుచు
శీలము నిలుపం గడఁగెదు శేషమ దలఁతున్. ౫

---

* దాని = ఆ సంపర్కమును.

క॥ భారము వేణీభారము
నారీజనమునకు నేఁడు నానాటికి నే
భారంబు సైపుదురు సం
సారంబే భార మనెడు సమయము వచ్చెన్. ౬

క॥ మనువులకె మనువు లయ్యెన్
జనుగుడుపన్ మనవియయ్యె సంతతికేర్విన్
జననిగ నుంటకె మనవులు
వనితల కే మిట్లు వచ్చె భారతభూమిన్. ౭

క॥ ధవు మాధవుఁ గొలువక భువి
వివిధములగు వృత్తులందు వెలఁది వెలఁదియై
శివ! శివ! పడమరఁ దిరుగుట
శివమెత్తఁగఁజేయునకట చేడెల కెందున్. ౮

క॥ బోనంపుఁబెట్టెకూటికి
మానిను లాసించి వంట మఱచుచు నుండం
గా నాతిథ్యము లెక్కడ
నీ నాఁటికి ముందు ముందు నెట్టివి యగునో. ౯

క॥ సులభంబు పెండ్లి మానుట
సులభలు గావలదె వట్టి సోయగమునకా?
సులభంబు తలలు పెంచుట
సులభమె వెంగమ్మ లగుట సుదతుల కెందున్. ౧౦

క॥ మీఱుంగవచ్చు నానల
మీరా లయ్యెదరె? ప్రేమమీఱ సతతమున్
గౌరీవిభు చెలికాని న
హర్నిశలు గొలుచుచుండు నుత్సాహముతోన్ ౧౧

సీ॥ విభులు పతితులైన వెలఁదులు తమ శీల
మాహాత్మ పటిమఁ బట్టి మునుఁగనీక

యుద్ధరించుచుండ నొకకొంద టీనాఁడు
మునిఁగి మగలఁగూడ ముంతు రకట. ౧౨

క॥ తెనుఁగుందేశపు వేసము
తెనుఁగుంబాసయును జదువఁ దెనుఁగుం గృతులున్
దెనుఁగుంబాటలరుచులున్
దెనుఁగుపురంధ్రులకుఁ గూర్చు దెసలన్ యశమున్. ౧౩

మ॥ సతి బాలాంత్రపు శేషమాంబ యను విశ్వఖ్యాతి నేఁ డబ్బె; ను
న్నతనారీమణి కింతకంటెఁ గలదా ? నానాఘముల్ తోడనే
సతినిన్ గన్న నడంగిపోవు నని శాస్త్రంబుల్ వచించున్ సమ
స్కృతికిన్ లింగము నీడుఁ జూడరుగదా యెన్నండునుం బండితుల్.

శా॥ స్త్రీలై యుండి సతీత్వముం గనిన సాధ్వీరత్నముల్ బూరుషుల్
చాలం బూజ్యు లటంచు వేదములఁ దెల్పంగా వృథాభేద మిం
కేలా చేయుదు రేరియందు గుణముల్ వృద్ధిం గనున్ వారలే,
ఱాలో? స్త్రీలో? గుఱాలో? యేవయినన్ రత్నంబు లౌదుర్గదా!

---

59. భర్తృవియోగదుఃఖితయగు సతి శేషమాంబగారికి

ఉ ప దే శ ము

ఉ॥ అమ్మరో! ముందువెన్కలై ప్రయాణము సిద్ధము నేఁడో? రేపో? దే
హ మ్మది నశ్వరమ్ము, పరమార్థమె శాశ్వత మెంతవారలున్
బొమ్మలు కర్మసూత్రమునఁ బోవుచు వచ్చుచునుందు రెందు స
ర్వమ్మును బ్రహ్మ, మన్యము ప్రపంచమునందు నొకండు లేదహో!

శా॥ భావింపంగ జగమ్ము లన్నియు నగున్ బ్రహ్మమ్ము జీవాళియున్
బోవున్ వచ్చు తరంగపాళి యటు లంభోరాశిలో పౌరుషం
బా వాగీశముఖామరాళికె యసాధ్యం బేను నీ వేడ? సం
సేవింపందగు సద్గురూక్తుల నిఁకన్ శ్రీశేషమాంబాసతీ! ౨

శా॥ ధన్యత్వంబును గన్న జీవితము మాతా నీది, నీ తాల్మి సౌ
జన్యంబుల్ దయ తేటమాటయును విశ్వాసంబునుం జెల్మియుల్
మాన్యుల్ మెచ్చిరి; హిందుసుందరి జగన్మాన్యం బహో! లేరు నీ
కన్యుల్ స్త్రీయులు నెల్ల రొక్కటియె సుమ్మా, శేషమాంబా సతీ! 3

శా॥ సౌందర్యంబును సాధుసేవయును విశ్వాసమ్ము దాతృత్వ మా
నందంబుల్ సహజమ్ముగాఁ గలుగు నీనాథుండు ని న్వీడిపోఁ
గుందుల్ లోకమె నీమదిన్ గలుగు గర్గో లెన్నఁగానౌనె? యా
నందంబౌ నల బ్రహ్మచింతనమె కృత్యం బక్క నిత్యం బిఁకన్. ౪

శా॥ సన్న్యాసం బది వచ్చెఁ బూర్ణముగ నీ చారిత్రమందుల్ సతీ
త్వన్యాయంబున నెల్లవారలకు సద్ధర్మమ్ముఁ దెల్పన్ మహో
పన్యాసంబులఁ బత్రికల్ నడపి విశ్వశ్రేయముల్ గూర్చుమా
యన్యంబుల్ కలిచోదితంబులు సహస్రారంభముల్ దంభముల్. ౫

శా॥ నీకున్ సేవయొనర్చి ధన్యతఁ గనున్ నీయల్లుఁడున్ గూఁతురున్
నీ కంచంబున నీదుపిల్లలుగ సాన్నిధ్యంబునం బెర్గి సు
శ్లోకత్వంబును గన్న యెల్లరును సంశుద్ధాంతరంగంబులన్
నీకై యూఁతగ శేషమాంబ! నిలుతుర్ నిర్నిద్రభద్రార్థులై.

శా॥ ఆధివ్యాధులు లేక జీవితము శేషాంబా! యిఁకన్ ధ్యానమున్
బోధంబున్ జపమున్ దపంబు శుచి సంపూర్ణత్వమున్ గాంచ దు
ర్మేధన్ దిద్దుచు నాశ్రితావళికి సద్వృత్తంబు గల్పించుచున్
సాధింపందగు సద్గురూక్తులను మోక్షం బాస్తికోపాస్తిచేన్. ౭

హిందూ సుందరికి

శా॥ తల్లిం దండ్రియు నేఁడు తల్లియగు శ్రద్ధం బూని శేషాంబ రం
జిల్లున్, నేఁడు దివానిశంబు మృదుసంసేవల్ పౌనర్పంగఁ బో!
చెల్లున్ నీదు ఋణంబు సుందరి భవచ్ఛ్రీలున్ గళల్ శక్తియు
దనలావణ్యములా మెమూలమునఁజూ తాల్చెన్ బుధుల్ మెచ్చఁగన్.

60. కాశ్యకూరి మహాలక్ష్మి సుందరమ్మ నిర్యాణము

19—7—41

గీ॥ నీ పరిమాణబుద్ధి నీ త్రికరణశుద్ధి, నీదుశక్తియుక్తి నీ మృదూక్తి
నీ విరక్తి రక్తి నీ పతిభక్తియు, స్త్రీలలామములకు మేలుబంతి. ౧

చ॥ ఇరువదియైదు వర్షములకే శతమానము నిండె నీకు సుం
దరి వరలక్ష్మి శారద ముదంబునఁ గొల్వఁగఁ జెల్వుమీఱు శాం
కరిఁ బురుడించుచుర్ సిరియు జ్ఞానము శక్తియుఁ గల్గి వెల్గుచున్
హర హర మండి యారితికదా! జగ మంతయు మున్గఁ జీఁకటిన్. ౨

మ॥ కలిలో నాలవపాలు ధర్మమని వక్కాణింతురి, నీ పాలిటన్
వెలయర్ ధర్మము నాల్గుపాళ్ళనుచు విద్వేషించి నీ యాయువున్
గలియే మ్రింగెను బంకజాతములు గందంబోవునే యెందునేర్
దొలిజామే జలజాప్తుఁ డాకసమునందుర్ ముందె వెల్గన్ దగన్. ౩

క॥ మిన్నేటి మన్ను వెన్నయు
వెన్నెల తెలివియును గళలు విన్నాణముగా
నన్నలువ కలిపి సుందరి
ని న్నిర్మాణమ్మొనర్చె నిజధీగరిమన్. ౪

ఉ॥ అంతరమందు బాలను నిరంతరముర్ భజియించువారు బా
లాంతరులై త్రిలింగవసుధామహులందుఁ బ్రసిద్ధికెక్కినా
రెంతయు సుందరాంబ జనియించెను వారలలోన స్వాంత మ
త్యంతము శ్రీసదాశివ పదంబుల మోదమునొంద విందుగన్. ౫

61. పొణకా కనకమ్మగారికి

ఓదార్పులు

ఉ॥ ధీరత నీఱుఁజేయు; నతిదీనత మాంద్యముఁ జిత్తమందుఁ జే
కూరుచు ధీప్రచారము వికుంఠితమౌ స్వవచఃప్రవృత్తి ని
స్సారమగుం గనం గనఁగ సర్వజగత్ప్రళయంబు దోఁచు హా!
కూరిమిబిడ్డడైన వెతఁ గుందెదు నిన్నెటు లూరడింతునో! ౧

చ॥ వగవకుమంచు నెట్లకట! వ్రాయఁగనేర్తును? బిడ్డపోక కా
పగవలెఁ బొఱలుశోక మెటు లాపఁగనోపును? శాస్త్రయుక్తు లె
వ్వగ వగ మాన్పఁజాలు? నల పాండవమధ్యముదుఃఖ మా పదా
ఱుగురచరిత్ర మించుకయుఁ ద్రోయఁగ నో కనకమ్మ, చాలనే? ౨

చ॥ కలుగక కల్గ కొక్కటియ కల్గెను గన్నియ నీకు దాని భూ
తలమున నిల్పఁ డా విధి వృథా! కనకమ్మరొ పౌరుషమ్మవౌ!
కలిమియు లేమియున్ మఱి సుఖంబును దుఃఖము దైవదత్తమై
కలుగును జీవకోటి; కని కాంతురు ధీరులు చిత్తశాంతినిన్. ౩

ఉ॥ చచ్చెడువార లెల్లరును సత్యము! నిత్యము బ్రహ్మ మొక్కఁడే
నచ్చెదుగా యథార్థము జనంబున కో కనకమ్మ! శాంతితో
సచ్చరితుల్ మహామహులు సర్వ మెఱింగియుఁ జచ్చినట్లుగాఁ
బుచ్చెద రీ జగాన నెటో ప్రొద్దులు సద్గురుబోధ మెంచుచున్. ౪

క॥ భోగము రోగము ప్రియులవియోగము యోగమ్ముఁ గల్గుచుండును దానై
రాగంబేలా ? యీశ్వర భోగాయతనము శరీరముగఁ గనకాంబా!

సీ॥ తానుదానైనయందాక దైవతంబు తానుదానైనయప్పుడు దైవతంబు
జీవుఁడే జాడఁ జూచిన దైవతంబు తల్లి! తద్ధ్యానమవుత! నీధర్మ మెప్పుడు.

62. మా పద్మిని

14—9—39

క॥ కొలిచినది తల్లిదండ్రులఁ
గొలిచిన దత్తింటివారిఁ గొలిచెఁ దయితున్
గొలిచెను సాధుల గురువులఁ
గొలిచిన పద్మినికి నీడగుదురే ముదితల్ ? ౧

క॥ లోపము పాపము తాపము
మా పద్మిని జన్మమందు మందునకైనన్
జూపఁగలే దనవరతము
శ్రీపతి భజనమ్ము సలిపి శ్రీపతిఁ జేరెన్. ౨

క॥ నీలాలక బాలికవై
లోలాకులు దూల భజనలో జయదేవున్
దాళము తప్పక పాడెడు
నీ లీలలు దగులు పద్మినీ మది నేఁడున్. ౩

క॥ నీ పాటయు నీ పద్దెము
నీ పతిభక్తియును రక్తి నీగురుదేవ
శ్రీపదపూజయుఁ బద్మిని
నీపోలిక లెచటఁగాన నిజము జగానన్ ౪

క॥ కవులున్ బండితులున్ సా
ధువు లలరఁగఁ బద్దెములఁ జదువుచున్ వినుచున్
గవనముఁ జెప్పుచుఁ బాడుచు
భువిఁ బద్మిని! మెఱసి యెందుఁబోయితి తల్లీ! ౫

క॥ కనకకృతకందరామా
యణమున్ సౌందర్యభవనమందున సభ్యుల్
విని మెచ్చఁగఁ బాడిన ప
ద్మిని చనులకు సాధులెంత దిగులొందెదరో. ౬

క॥ నినుఁగని కన రొరులను బ
ద్మిని! నీ తలిదండ్రు లిపుడు దీను లగుచు నీ
చనుటకు వాపోవుదు రే
మని వారిని దేర్పవచ్చు నమ్మా చెపుమా. ౭

క॥ అనుకూలుం డనురక్తుం
డనురూపుఁడు సచ్చరిత్రుఁ డగు నీ నాథుఁ
గనిమైన నిలువకీ మే
దినిఁ బద్మిని! యెందుఁబోయితివి విధివశతన్. ౮

క॥ పద్మిని, పద్మిని, పద్మిని,
పద్మిని యని నీ విభుండు పలవించుట కా
పద్మాప్తజుండు కరుగఁడు
పద్మిని పద్మజుని వ్రాఁతఫల మెట్టిదియో. ౯

---

63. విజయనగర స్త్రీలసభ

శా॥ ప్రీతిన్ శ్రీ విజయాఖ్య పట్టణ పురంధ్రీరత్నముల్ నన్ను నీ
రీతిన్ మన్ననఁ జేయ వారి కిదె యర్పింతుం బ్రణామమ్ముఁ బ్ర
ఖ్యాతల్ సర్వకళావిచక్షణలు పూజ్యల్ గల్గ విద్యావతుల్
నాతో నయ్యెడిదేమి కీర్తి యది పుణ్యంపున్ ఫలంబౌఁ గదా. ౧

శా॥ ధీరస్వాంతలు వీరమాతలును సాధ్వీరత్నముల్ యోగినుల్
గారే భారతనారు లిప్పటికి దుష్కాలంబునన్ మాత్ర నా
తీరెల్లన్ సతులార యెన్నటికి నీ దేశంబుతో సాటిరా
వే రాజ్యంబులు పై మెఱుంగుకద యెందేమున్న దాసింపఁగన్? ౨

ఉ॥ క్రొత్తొక వింతగా జరగెఁ గొన్ని దినంబులు పోవఁబోవ నీ
వత్తును మేలులేదుసరి! సత్యము ధర్మము నిష్ఠ నీమమున్
జొత్తుగఁ బోయె నేఁటి పరబోధలు బాధలు సాధ్వులార! స
ద్వృత్తము మీఁదు పున్నెమున నేకద? నిల్చెను గర్మభూమిలోన్. ౩

ఉ॥ ముద్దని నేర్పినంతఁ బరబుద్ధులు సుద్దులు వేషభాషలున్
హద్దులు దాఁటుచుండి రకటా! మనబిడ్డలు నేఁటి కెద్దియున్
వద్దనఁ గద్దనన్ గలదె భారతభూమిని నూత్నభావముల్
దద్దయులాగు దిక్కు కలదా? యిఁకఁ బెద్దలు పూనకున్నచో. ౪

చ॥ చెలియలికట్ట శీలమది స్త్రీలకుఁ గాలము గర్మ మెంతగాఁ
గలఁచిన దాని దాఁటరది కానని యన్నల దేమొ పగ్గగాఁ
దలఁచెద రన్యదేశముల దారిని మాఱుపుసేయ ముగ్ధలున్
దెలియక వారి త్రోవఁ జని తెచ్చెద రెంతయుఁ గొంపమీఁదికిన్. ౫

చ॥ మగలకు నాండ్రకుం గలుగు మక్కువ తక్కువగాక యుండు నా
బిగువెడలింపఁ ద్రెంపఁ జనువీరులు శాసనముల్ పొసర్పఁగాఁ
దగుదు మటంచు వత్తురుగదా! పతగంబులు మింట సూత్రిముల్
దెగి యెటువ్రాలునో యెఱుఁగ దేవుని కేనియు సాధ్యమానొకో?

ఉ॥ దేవుఁడు వేదముం గలుగు దేశమునం దవి రెండుఁ బోయినన్
జీవులకుం బ్రమాణ మెది సేయఁగ మానఁగ నెట్టులెట్టులో
భావతరంగమాలికలపైఁ బడి కొట్టుకపోయిపోయి యే
రేవునఁ బట్టునో యెవఁడెఱింగెడి నేసుడి నేడ మున్గునో. ౭

మ॥ కలివచ్చెన్ సకలంబు పోవునని పల్కంబోలదారా! మహా
ప్రళయంబందునఁ గాశికాపురము భద్రింబోఁగదా యెంతయున్
దలకిందైనను జ్ఞానబీజములు సద్ధర్మంబులీ భూమిలో
నిలుచున్ వంతులు పోక నిల్వఁడొగిఁ దన్వీరత్నముల్ పూరుషుల్.

—

64. చి॥ చుండూరు వేంకటరెడ్డిగారి జన్మదినోత్సవ సందర్భము

శా॥ 'ఆయుష్మంతుఁడుఁ గీర్తిమంతుఁడును విద్యావంతుఁడున్ దక్షుఁడున్
శ్రేయోదాయకుఁ డాప్తపాళి' కని యాశీర్వాదముల్ భూసురుల్
సేయన్, వేంకటరెడ్డి సాధుగురు సంసేవావిలోలాత్ముఁడై
శ్రీయున్ బుత్త్రులఁబౌత్త్రులన్ బడసి,యుర్విన్ మించుధన్యాత్ముఁడై.

మ॥ మమతాహంతలుమాని, సద్గురుల సమ్యగ్రీతి ధ్యానించి వి
త్తమునుం బేర్చి, స్వధర్మరక్షకుల కాస్థన్ శాంతమున్ గూర్చి చి
త్తములోఁ గోర్కెలు దుంచి, విష్ణుపదచింతం బెంచి భక్తాళి ను
త్తముఁడై వేంకటరెడ్డి వర్ధిలు శతాబ్దంబుల్ త్రిలింగంబునన్.

మ॥ గురుభక్తుండవు భాగ్యవంతుఁడవు నీకున్ సాటి యెవ్వార లీ
ధరలో సద్ద్విజమాన్యవర్తనుఁడవై ధర్మంబుఁ దత్త్వంబు నే
మర కెల్లప్పు డుపాధిదోషములు గ్రిమ్మల్ బ్రజ్ఞతో నెట్టి శ్రీ
గురు పీఠంబున సాధువృత్తిఁగొన్ని మాకుం బ్రీతిఁ గావింపుమా.

శా॥ వైరుల్ చూడఁగలేక నీ ప్రతిభ దుర్వారంబుగా దూరఁగా
ధీరత్వంబున ధర్మదీక్ష దృఢభక్తిన్ దాల్చినా వార! నీ
ప్రారంభంబులు సత్ఫలంబు లగు నీ భాండారముల్ నిండు నీ
వారల్ నీవు సుఖింతురి నిర్భయముగా భాగ్యోన్నతిం గాంచుచున్.

శా॥ పూజాభాజనమా నవస్థ తన తెంపున్ సొంపునుం గాదటం
చోజల్ సెప్పిరి రామచంద్రునకు నా యోజన్ జనుం డెంచుచో
నేజాడన్ గనఁ డుబ్బు దైన్యమును దానే లేఁడు తత్తే సుమీ
యీ జీవుండు జగత్తు నీశ్వరుఁడు రెడ్డీ తత్త్వముల్ గాంచుమా.

శ్రీరామస్తుతి

ఉ॥ జన్నముగాచినన్ జనకజన్ గయికొన్నను గన్నవారు ము
న్నన్నది నిల్పినన్ వని సురారులఁ గూల్చిన వాలి రాల్చినన్
వెన్నడివచ్చు లక్ష్మణు విభీషణుఁ బ్రోచిన నాజిఁ బంక్తికం
ఠు న్నురుమాడినన్ బలమెటుల్ దృఢధర్మమె రామమూర్తికిన్.

శా॥ చెంతన్ సేవయొ దూరమందుఁ దపమో శ్రీకాంత ని ప్రీతియాఁ
గాంతన్ ద్రుంతువు మంతు సాధ్వికయి యక్కాంతారమందెంతయో
భ్రాంతుండైతి కఠోరగర్భవతి డింపంబంపి తక్కానన నీ
స్వాంతంబున్ గుహుఁడున్ జతుర్థమునియున్ సాంతంబుగాఁ జూచిరే.

శా॥ పెట్టెం బుట్టిన నేలపట్టి యఁట నీపెండ్లామిఁ కా లంకలోఁ
బుట్టుంగాంచినవారు వైరులఁట యబ్ధుల్ దాఁటు నీబంటు తాఁ
బుట్టెం గాలికిఁ బుట్టెయుంగ కఖిలంబు న్నీవయా రామ యా
పుట్టంబుట్టువు పుట్టతేనెవలె జీవుల్ ద్రావఁ బాడె న్నినున్.

మ॥ పురుషుల్ లెక్కయె నిన్ ఋషుల్ గనియు సమ్మోహంబునం గాంత్రు సుం
దరరామా! నిను వీడ లేకకద సీతాకాంత నీవెంట దు
ర్భరకాంతారముఁ జొచ్చె నాయమకునై వారాశి బంధించి ము
ష్కరు, దైత్యున్ దునుమాడి లోకములకుం గల్గింతు వానందమున్.

స్వస్తి

క॥ ఈ తోమాలియ నీకున్
జేతః ప్రీతిగ రచింతుఁ జిరతరమగు ప్ర
ఖ్యాతిన్ నీకున్ నాకున్
నీతిన్ బాలకుల కొసఁగు నీరజనయనా. ౧

శా॥ నీవున్నావని యెన్న కెన్నఁడొ రులన్ నిర్భీతి వాక్రుచ్చితిన్
భావంబందునఁ దోఁచినట్టి విలసద్భావుల్ ప్రహర్షింపఁగాఁ

శేవల్ దీరిన యాతతాయులను శిక్షింపం గటాక్షింప నో
దేవా! నీవాకరుండె దక్షుఁడను కీర్తిగ నిల్పునో శ్రీపతీ. ౨

ఉ॥ మెచ్చులకై తగాంధ్రము మెరమెచ్చుల దాతలయాత్రఁజూచు కొం
చచ్చులఁగూర్చి పాడెద రహఃచిటిగీతలు, సచ్చరిత్రముల్
నచ్చవు నేటికుర్రలకు నవ్యపథంబుల భావవీధిలో
గ్రుచ్చెద రార సూత్రములకుగ వెలిగాంగ నభఃప్రసూనముల్. ౩

శా॥ ఎన్నే భంగుల నుండు వాక్కుడవె నీదేగాదె యీలీల శ్రీ
మన్నారాయణ! నీప్రచోదనమునన్ మర్యాద పద్యాలలో
విన్నాణంబును గూర్చఁ దెల్పితిని; యీ విశ్వంబు నందేని నే
నెన్నన్ రాదది మంచిచెడ్డ యని స్వామీసైపుమా పూనికన్. ౪

చ॥ తెలియనిదాననై మనసు దేవరపాదములందుఁబెట్టి నేఁ
బలుకకయున్న మాధవ ప్రబంధములెన్నియొ మన్ముఖంబునగ
బలికితి పల్కుచుంటి వికఁ బల్కఁగనుంటివి కాళి దాసుఁడై
పలుకదె మున్నదెన్నటికి భక్తియొశక్తిగ దాసురాలికిగ. ౫

శ్లో॥ పద్యమాలా మహామాలా రసామోదానురంజితా
శ్రీపతే! రచితేయం తే హేమసూత్రసమన్వితా. ౬

గద్యము

ఇది శ్రీమదమృతానందనాథగురునాథ బోధసుధాబ్ధికన్యాధవ పదాబ్జ
సేవాజనితోభయ భాషాకవితా భూషాలంకృత విద్వత్కవితిలకాయ
మాన కనక కవితా విశారదావిర్భూతతోమాలియాఖ్య
ప్రాస్తావిక పద్యమహామాలామహాకావ్యంబు
సర్వము సంపూర్ణము.

ఓమితి శివమ్



శ్రీ కృష్ణానదీతీరమున

నింద్రకీల పర్వతపాదతలంబున

శ్రీ కనకదుర్గాంబా కటాక్షరక్షిత మహాక్షేత్రంబున

శ్రీ విజయవాటికాపుటభేదనంబున

శ్రీ తిరుమల శ్రీనివాస

త్రిలిఙ్గ మహా విద్యాపీఠప్రాసాదమున

పంచాయతనాంగి యగు కలినాయకుండు

శ్రీ తిరుమల శ్రీనివాస దేవరాయని

ప్రవేశము

కలిగతాబ్దములు ౫౦౪౩

శాలివాహన శతాబ్దములు ౧౮౬౪

స్వస్తిశ్రీ చిత్రభాను సంవత్సర శ్రావణ బ॥ ౩

రాత్రి 2 గం. 10 నిముసములు

29—8—1942.

శ్రీభాష్యాయనమః

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యా పీఠ
నూతన ప్రాసాద ప్రవేశ మహోత్సవ సందర్భమున

కవితిలక కవితావిశారద కాంచనపల్లి కనకాంబగారిచే రచింపఁబడినవి

చ॥ విజయము చేసినాఁడిచట వేంకటనాథుఁడు స్వీయసౌధ మం
దు, జయ మితోధికంబుగఁ గనుఁ గురుపీఠము ధర్మబీజముల్
విజయునివాడనుండి పృథివీతల మెల్లెడఁ జల్లఁగాఁ బను
సుజనులు కార్యదీక్షఁగొని శోభను గూర్పుఁడు కర్మభూమికిన్.

ఉ॥ ప్రాణము లుండుదాక తినరా? మఱికట్టర? నిద్రపోవరా?
మానిన దేది? కాలములు మంచివికావని స్వీయధర్మముల్
మానుటెకాని ప్రాణములు మానము నప్పన సేసియైన స్వ
స్థానము వేషభాషలును ధర్మము శాస్త్రము నిల్పఁగాఁదగున్.

ఉ॥ గడ్డి యదెంతకోసికొని గంపలు మోసుక పోయి రేనియున్
గడ్డ గదల్పలేరొరులు గానగరాని యమూల్యరత్నముల్
బిడ్డల కిచ్చు దల్లి పృథివిన్ మన భారతభూమి నమ్మినన్
దొడ్డతనంబు వచ్చును బుధుల్ మణులౌదురు దీప్తిబోధమున్.
—("మణిదీపములెల్ల భూమికిన్" అని పాఠాంతర

మ॥ అగు నిత్యోత్సవ మిద్ది బ్రహ్మమున కిందా మేళ్ళుకీళ్ళెన్ని యో
యగు క్రీడల్ మఱి పీడ లజ్ఞులకు నీ వ్యాపారమం దెంచుకేన్
దగులంబోక స్వధర్మనిష్ఠగొని యాత్మారాము లీ కర్మభూ
మిఁ గృతుల్ సేయుదు రార్యసమ్మతముగా మేల్గాఁగ శిష్టాళికిన్.

ఉ॥ నూరు గజాల కాల్వ నొక నూలును వెల్తిగ దాఁటనీళ్ళలో
జారు నిఁకెచ్చుతగ్గుల విచారణ నేమగు? ధర్మదీక్షలో
ధీరుఁడు నెగ్గుఁ దగ్గుదురు దీనులు, ధర్మము ధర్మసూక్ష్మమున్
నేరుపఁ గృష్ణసద్గురుఁడు నిల్పెను ధాత్రిఁ ద్రిలింగపీఠమున్.

ఏతన్మహోత్సవాంతఃపాతి

కృష్ణాష్టమిని

శ్రీమతి కనకాంబగారు చెప్పినవి.

శా॥ నీ పుట్టొందిననాఁడు పుట్టుట యిఁకన్ నీపీఠ మందున్కియున్
నీపేరింటగురున్ భజించుట కదున్ నీ బోధ మందాస్థయున్
నీపై ధ్యానము నిచ్చలున్ గలిమి నీ నిర్వ్యాజకారుణ్యమా
నాపై శ్రీపతి నీదు బిడ్డనయి యున్న బేమియున్ నే గనన్.

ఉ॥ కాలము కర్మమెట్లయిన గావను బోవను జాలియున్న గో
పాలుఁడు పక్కతోడగుచు భక్తులకుండఁగ జీవ నీ కిఁ కే
జోలియు నేల? ధ్యానలయశోభనుగాంచుము తోలుబొమ్మకై
యేల భయం బెరుంగవాకో యిట్టివి పుట్టఁగ గిట్టనెన్నియో.

ఉ॥ గాలికిఁ బోవుమాట కలకాలము నిల్చును బీర మొండ్లకై
వేలుపులన్ యజించుటయుఁ బెద్దలసేవయు మానుకొందు రే
చాలగ దొంగలుందు రని సస్యము నాటరె కర్షకుల్ స్వభా
వాలవి మాఱ వెన్నటికి భవ్యుల కేని యభవ్యపాళికేన్.

శా॥ తాదాత్మ్యం బిదు సంతతంబు నది కాదా నీదు పాదాబ్జముల్
నీ దాస్యంబును దర్శనంబు మఱియున్ నీయాటలున్ బాటలున్
నీ దివ్యామృతబోధమున్ వినఁ గనన్ నిత్యంబుఁ గల్గింపు నా
కో దేవా మది నిన్నె నమ్ముకొని యిట్లున్నాను నీదాననై.

చ॥ నరునకు దత్త్వమున్ రణగుణాధ్వను లెల్లెడ మ్రోగుచుండఁగా
గురుఁడయి తెల్పియుంటి హరి! క్షోభము లెన్నియు నున్ననేమి ని
బ్బరముగఁ దత్త్వ మారయుచుఁ బండితుఁడుండును యుద్ధమున్నవం
గరమొకో కామ ముఖ్యరిపుకాండము గెల్చు టె, మృత్యువాగుచే.

శ్రీ. తి. శ్రీ. త్రి. మ. విద్యాపీఠము.



సీ. కలియోగ్యమంతటఁ గర్మార్హమైనట్టి
మర్త్యలోకంబె సమ్మాన్య మందుఁ
దత్త్వాంధమై యున్న ధరణికిఁ బెనుదివ్వె
గా వెల్గు భారతఖండమందు
వద్యాత్మవిదులు సదాచారఘనులచే
దీపించు నీ యాంధ్రదేశమందుఁ
గలివాయతుండు వేంకటనాథుఁడుండు స
ద్ధామంబు శేషభూధరమునందు

గీ. భోగిరాడ్భూషణాంచితమ్మను దిరుమల
శ్రీనివాస త్రిలింగాభిధానపీఠ
మిది మహావిద్యఁ గాంక్షించు నెల్ల భక్త
వరులు సేవింపఁ దగినట్టి పరమపదము.

శ్రీ భాస్యాయ నమః

తోమాలియ - అనుబంధము

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహా విద్యాపీఠములో

అమృతానంద నాథ జయంతి సందర్భమున

మహామహోపాధ్యాయ కళాప్రపూర్ణ ఆంధ్రవ్యాస కవిసార్వభౌమ

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు చెప్పినవి.

మ॥ అజరుండై యమృతుండునై యమలుఁడై యానందనాథుండునై
యజరుదాంచితకృష్ణభూషణమునై హార్వ్యాంధు బ్రహ్మంబునై
త్రిజగద్వంద్యపదాభిషిక్తుఁడగుచున్ దీపించు మా దేశికున్
నిజహృత్పద్మమునందు నిల్పి సతమున్ సేవించి భావించెదన్. ౧

చ॥ తన వరసౌధమందు గురుదైవసమంచితసత్యపీఠముం
మునిజనసంప్రదాయమును బోహణఁజేసి గురూక్తపద్ధతిం
బొనరిచి మూఁడుపొద్దులను బూజలొనర్చుచుఁ బుణ్యవిగ్రహం
బనఁదగి ధన్యయైన కనకాంబ కెసంగుఁ జిరాయువున్నతుల్. ౨

శా॥ ప్రత్యూషంబున లేచి స్నానమును దేవబ్రాహ్మణారాధన
ప్రత్యాహారవిహారముల్ సలుపుచుం వ్యక్తిత్వముం గాంచనై
నిత్యైశ్వర్యముఁ గొన్న మేటియయినన్ నిర్లిప్తయై జీవునిం
సత్యాన్వేషణచేయు మా కనకమన్ వర్ణింతు బ్రహ్మంబునాన్. ౩

చ॥ కనకమయింటిపేరఁ గనకమ్మ తనర్చు నిజాహ్వయంబునన్
గనకము చిత్తశుద్ధిఁ గనకమ్మ గుణమ్మున నాగనొప్పు మా
కనకమ సత్కవీశ్వరులకంఠవిభూషణమై మహోన్నతిం
వనజదళాయతాక్షునికృపన్ మనుఁగావుత నూఱువర్షముల్. ౪

క॥ గీతాశాస్త్రము వెనుకం, సీతారామాంజనేయచిరసంవాద
ఖ్యాతగ్రంథం బిపుడీ, భూతలమున జీవయాత్రఁ బోలుం బొగడం. ౫

ఉ॥ పద్యము లెల్ల హృద్యములు పండితపామరవేద్యముల్ పవి
త్రోద్యమబోధకంబు లన నొప్పెడు నెప్పుడు నాత్మచింతయే
విద్య యటంచుఁ జెప్పు గుణవిశ్రుతురాలల కాంచనాంబ, కా
వ్యాద్యముగా రచించిన మహత్తరతత్త్వము జీవయాత్రలోం. ౬

కింకవీంద్ర ఘటాపంచానన కళాప్రపూర్ణ, మహాకవి

బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు, శతావధాని.

మ॥ తన సౌధమ్మునఁ బీఠము న్నిలిపి నిత్యం బేడుసారుల్ కృపా
ఖని శ్రీ వేంకటనాథు నర్చితునిఁగాఁ గావించుచున్ వేంకటా
ద్రినివాసున్ స్ఫురియింపఁజేసెడి కృతార్థీభూత సత్కావ్యవ
ర్ధని శ్రీమత్కనకాంబ భక్తి మిగులన్ ధన్యంబు కామేశ్వరీ. ౧

మ॥ గురువాక్యంబుల సారమున్ సకలముం గ్రోడీకరించెన్ గవి
త్వరసం బొండొక తోడుచేసి భగవద్దాస్యంబుతో విద్వదా
దరముం బూని యొనర్చు సత్కృతులతో దంభానపేతంబుగా
జరపున్ మా కనకాంబ జీవితము మెచ్చన్ జెల్లుఁ గామేశ్వరీ. ౨

శా॥ తాతాశాస్త్రియు దెందుకూరి కులవిద్వన్మౌళి శ్రీపాదవి
ఖ్యాతశ్రీనరసింహశాస్త్రి మఱియున్ గవ్యగ్రణుల్ పీఠపున్
ఖ్యాతిం జెప్పఁగలార లీ బుధుల నాకారించి నూతార్థచే
నీ తన్వీమణి గారవించె వినియుంటే తల్లి కామేశ్వరీ. ౩

మ॥ పలువు ర్పండితు లేగుదెంచి కనకాంబాసౌధరాజమ్ము నం
దలి శ్రీవేంకటనాథుసన్నిధిని శాస్త్రంబుల్ ప్రసంగించు న
య్యోలమిన్ గాంచిన గద్దువాలపురసాదృశ్యంబు నా నెమ్మదిన్
గలయంబ్రాకి స్ఫురించె నద్దికద భాగ్యం బన్నఁ గామేశ్వరీ. ౪

మ॥ కవితల్ సెప్పెడి స్త్రీలు మున్నె కల రక్కాంతల్ కవిత్వమ్మనన్
స్వవివేకమ్మనె చూపి రీ కనకమాపాండిత్య మల్లంతఁ బో
క విశేషించి విచక్షణత్వమునకుం గాణాచియై సర్వమా
నవకల్యాణము గోరి వర్తిలుట ధన్యంబయ్యెఁ గామేశ్వరీ. ౫

శా॥ యావజ్జీవము విద్వదర్చనకు శ్రీహర్యంఘ్రిపద్మార్చకున్
దావై మా కనకాంబసౌధము ప్రసిద్ధంబౌత మం చే నిదే
దీవింతున్ జననీ "తథా" స్తనుము నా దీవించుటల్ సార్థక
శ్రీవాసించుత నింతమాత్ర మిడుమీ చేయూఁత కామేశ్వరీ. ౬

ఉ॥ పాత్తము లెన్నియో గల వపూర్వవిశేషములందు నందు వి
ద్వత్తములైన వారలకుఁ దద్దయు బోధ్యము లౌచునుండు నీ
విత్తముగల్గు పాత్తములు పృథ్విని మృగ్యము లౌట దీనికిన్
విత్తములైనవారలు వివేకమునై నతి సేయుటొప్పగున్. ౭

గీ॥ పేరు జీవయాత్ర ధోరణిసరళంబు, తప్పు గానరాదు తత్త్వమెల్ల
యెడల వేద్య మిట్టి యెడఁద యే సాధ్వికిఁ, గలుగుఁ బున్నె మెంతొ సలుపకున్న. ౮

ఉ॥ ఈయన పాండితీగరిమ మీఱుచు జ్ఞానవిశేష మీపుహా
ధీయుతరాలి ప్రస్తక విశేషపర మెఱా[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
ధీయుగు నీ కృతిం గనఁ దెల్లముగాఁ [illegible] [illegible].

ఉ॥ [illegible] విస్తరింపక [illegible] [illegible] [illegible]
దాతృప్రలకున్ ముదంబిడును భాగ్య[illegible] భాగ్య[illegible]మై
యీవిప్రులన్ యశమ్ము గని [illegible] [illegible] యీ
శోవిదురాశిపుష్టిఫ్రనుపున్ [illegible] మధ్యేడింగారేఁ బూర్ణమై. ౧౦

గీ॥ ఇట్టి దుర్భిక్ష కాల మందాపదో ప్రార్థ్య, మఃపనివర్తుల వినఁబడు సువిదల తల
మానికంబును బోలిన మగుడ యొకతె, ప్రశ్నె పున భారతీయులపుణ్య మనఁగ.౧౧

ఉ॥ కలిమికిఁ బానకంబయిన కాంచనపల్లి కులంబునందుఁ గాం
తల తలమానికంబయి తనర్చెడి రంగమకున్ మహాతపః
కలితుఁడు రంగనార్యునకుఁ గాదిలికూఁతురుగా జనించె జ్ఞా
నులకును నక్కజంబు మది నాల్గెనవేదము వెలసె నేరమిన్. ౧౨

విమర్శ కాగ్రేసర బ్రహ్మశ్రీ నాగపూడి కుప్పుసామయ్య గారు.

క॥ అమ్యులపద్యముల ట్లన,పద్యములై సుకవినికరవంద్యములై నీ
పద్యము లాస్వాద్యములై, హృద్యములై ముదముఁగూర్చు నెంతయు నింతీ! ౧

క॥ భవ్యంబై లలితపద, స్తవ్యంబై పదజలు సుజనసంసేవ్యంబై
దివ్యంబై పండితసం,భావ్యంబై నీకృతులు మహిఁ గన కాంబా! ౨

చ॥ విమలములైన భావములు విశ్రుతమై తగురీతు లార్యవం
ద్యములగు వృత్తులున్ నయనిధానములైన గుణంబులున్ మనో
జ్ఞములగు వాగ్విలాసములు చక్కనికాంతులు సొంపుమీఱు న
త్తమసతిలీల నీదు కవితాసతి చెన్నలరారు నమ్మరో! ౩

క॥ నీరీతిఁ గవితచెప్పెడు, నారీతిలకముల నేఁ గనన్ గనకాంబా
హారియశోవిభవంబులు, మారమణుని దయను జెందుమా మహిలోనన్. ౪

సీ॥ బొండుమల్లియపూలదండలో సంతాన, కుసుమంబు లందందుఁ గూర్చినక్రియ
నచ్చంపుఁదెలిముత్తియపుఁబేరులో మానికంబుల నెడనెడఁ గలపుకరణి
శర్కరాయుతపాయసంబునఁ దీపారు.పనసతొనలఁ జొంపిలఁజినట్లు
కమనీయధవళచేలమునఁ దళుకుల పైఁడి, జలతారురేఖలు నిలిపినగతి

తే॥ గంధరసగంధ్రవస్తువులందు నంటనంటు, దేవభాషావిస్మృత దేవతాస్త
నాంచితశ్లోకములు కొమరారు నీదు, విపులకవితారసాలంబ, కనకమాంబ! ౫

ఆ॥ ఘనభక్తియు వైరాగ్యము, ఘన లలితముగాఁగ నిందుఁ బొలుపారుటచే
వనితామణి! నీకావ్యము, ఘనతంజెందగలుగాక విప్రవరులకున్ ౬

ఆ॥ మధురము భక్తివిషయము, మధురతరము నీదు పలుకు మంజులవాణీ
మధురతమము నీగానా, మధురము నీకావ్య ముత్తమంబయి వెలయున్. ౭

క॥ ఇప్పగిదిని నీ కబ్బముఁ దప్పక పఠియించి మరల మోదం బగుచో త్త
జెప్పితి హృద్గతభావముఁ, గుప్పస్వామ్యార్యనామకోవిదహితుఁడన్ ౮

అభినవతిక్కన, సాహిత్యస్థాపక, బ్రహ్మశ్రీ దూర్భా సుబ్రహ్మణ్యశర్మగారు,
తెల్లారు.

మ॥ కవయిత్రీమణి! కంచుమిన్నుఁ బొగడంగా వత్తునో లేక బ్రి
హ్మవిదగ్రేయుఁడు కృష్ణభూషణుని శిష్యంగాఁ బ్రశంసింతునో
చవి బాల్యంబుననుండి సత్కవిత నిచ్చన్ గొన్న నీ బుద్ధి వై
భవ మగ్గింతునొ? తోఁపలేదు కనకాంబా, సాధుపూజాప్రియా!

చ॥ అతిగహనమ్ములైన పరమార్థములన్ విశదంబు సేయు ధీ
చతురత, శంకరార్యవరు సాటియనం దగు నొజ్జ త్వత్పురా
కృతసుకృతైకపాకమున నెట్టు లభించె, మహామి వింత నీ
కృతులు తదీయబోధసుధ నిల్లెడఁ జిల్కు ననన్ యశస్విని.

మ॥ అతిలోకప్రతిభుండు లోకనుతిగర్వాల్ రెండు తుల్యంబుగా
మతి భావించిన తత్త్వవేత్త యుపమామార్గంబునన్ భక్తసం
తతికిన్ గల్ కుటిలోఁ దొలంపఁగల విద్యాశాలి మీయొజ్జ వా
క్తతి నేఁడున్ వను ముగ్ధఁ జేయు సుచరిత్రా! నెమ్మదిన్ బల్కినన్.

చ॥ పదిపదునైదువర్షముల పాటి కొలర్చిన నెయ్య మున్న నే
యదనున వైనఁ జెప్పుకొనఁ దయ్యె నికొన్నకథార్థదీక్ష, న
య్యది యిపు డెట్టులో విదిత మయ్యెను దావక "జీవయాత్ర"చే
నుదతిరో! ధాత్రి నీగురుయశోవిముఖత్వ మెఱుఁగంటిమే.

ఉ॥ అచ్యుతుని పాదపారసము అంటిన శిష్య వటంచు తద్గురూ
క్తము నుపదేశసారసుధ ధాత్రికిఁ బంచిన ధన్య వంచు, నె
య్యమున నీకు నెల్లమఱియంతికతన్ 'గృహలక్ష్మి' పూజనం
బమరుచుఁ జేరఁ జెప్పె నిది యాత్మఁ దలంచు గభీరంపు ధీమతీ!

సింహపురి బాలికాపాఠశాలోపాధ్యాయ పదవి వదలికొని మద్రాసున కాలేజి విద్యాభ్యాసము సేయఁబోవు కనకాంబగారికి

వీడ్కోలు పద్యములు

బాలికల పక్షమున

అభినవపండిత, దుర్భా సుబ్రహ్మణ్య శర్మగారు రచించినవి

1913

సీ॥ తన బోధనమహిమ నే తరుణి కష్టంపుఁ బాఠములను సులభసాధ్యములఁ జేసె
తన ప్రవర్తనల నే తల్లి చెప్పఁగరాని సద్గుణములు మాకుఁ జేకూరఁజేసె
తన శేముషీమాహాత్మ్యమున నే జనయిత్రి యాంధ్రసాహిత్యమ్ము నందఁగలిగె
తనతోడి యమ్మలఁ దినయుపదేశములఁ జిత్తముల నే తన్వి సంతసిలఁజేసె.

తే॥ అట్టి కనకాంబ యాప్త విద్యాభివృద్ధిఁ, గోరుచు మము వీడి యుల చెన్నపురికిఁ బోవు
నను సుసంపదమ్ముల స్వాంతమ్ములందు మాకుఁ, జింతయును హర్షమును దారసిల్లఁజేసె.

మత్త॥ నాలుగేండ్లనుండి మమ్ముఁ గూడి యనంతకీర్తుల మా కొసఁగె
మేలుగానర్చనలిడ్డ నే క్రియ మేము విస్మరియింపఁగాఁ
జాలువార మిఁకెట్లు నెచ్చెలిఁ జాలఁ దేరియు నీసు యీ
ప్రోలికే యరుదెంచి యుండుము పొందు గాంచి మహోన్నతిన్.

తే॥ సత్యమును శాంతికళలయుఁ జాలఁగల్గి, ఓర్పునకుఁ బట్టినిల్లయి నొప్పుపట్టి
నధికసామర్థ్యమును జూపునట్టి నిన్ను, మఱవఁగఁ జాలనే! మా కెన్ని మార్గములైన.

ఉ॥ తెనుఁగున నేవిధంబునను ధీరత నీ వలరించుకొంటివో
వినుతగుణాఢ్య! యవ్విధిని విశ్రుతమౌ నల యాంగ్లభాషయం
దును సముదారశక్తి యని తోఁచెను నీ కొనఁగూడ నుండునే
కనుఁగొన సూక్ష్మశేముషి యొకండెగదా! కళ లెన్నియైనను౯.

మ॥ జననీ! నీపయనంబు సౌఖ్యకరమై సంధిల్లి నీపోవు బో
టనితాంతంబు జయంబు కల్గుటయు వేడ్కన్ నీ కనారోగ్య మెం
దును జూపట్టక యుండుటన్ మనములందున్ బూర్ణభావమ్ముతో
ననయం బీశ్వరు సంస్మరించెదము! నెయ్యంబుంచుమీ మాయెడన్.

కోరాడ రామకృష్ణయ్యగారు, యం. ఏ.

మద్రాసు విశ్వవిద్యాలయమునందు ప్రధానాంధ్ర పరిశోధకులు

క॥ కనకాంబా విరచితకృతి, వినుతానందరససార విఖ్యాతిని బొం
దునుగావె ముముక్షువు లెల్లనుగ్రోలరె కావ్యరసము బ్రహ్మము మట్టన్. ౧

మధ్వ శ్రీ శతావధానులు, సాహిత్యస్థాపక, కాశీ కృష్ణాచార్యులుగారు

ఉ॥ కాంచనపల్లివంశతిలకంబగు నో కవికాంత! నీ కృతిన్
గాంచితి దానిలో రసము గాంచితి నీవర నిష్ఠకెల్లన్
గాంచిన కాంచనాంగులను గాంచుట సుష్ఠుటమంచు నిన్నితిన్
గాంచితి నీవు భక్తికి నఖండవిరక్తికి నిత్యపుష్టిగాంచితిన్.

బ్రహ్మశ్రీ కురుగంటి సూర్యనారాయణశాస్త్రిగారు.

ఉ॥ తూచిన పోతన కృతి సరితూగురసం బది కాంచనమార నేఁ
జూచితి జీవయాత్ర పరిశోధనగాఁ బ్రతిపద్య మెంచఁ దా
ర్ద్ధచమ స్వస్వరూప మవలోడన సేయు తదైక్యభావనా
మాచన లింపులొంగ సకసూక్తులు ముక్తికిఁ దావలంబగున్. ౧

ఉ॥ కాంచనపల్లివంశమునఁ గాంచినమౌక్తికరత్నమాల యీ
కాంచనగాత్రి ధీపరమ కాంతి తమోహరమౌచు జీవదే
వాంచితసచ్చిదైక్యరమ వర్ణన సేసిన జీవయాత్ర పా
పంచిక ముంచు దాశఁ గమువాసిగ మంచులఁ గీర్తిఖ్యాపిలన్. ౨

క వి తి ల క బి రు ద ము

అగ్రాసనాధిపతి, బ్రహ్మశ్రీ శతావధాని చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు.

మ॥ జననంబందితి సత్కులీనకులమునన్ సత్సేవ గావించి పెం
చిన కైతన్ పరమార్థసాత్కృతిగ వాసిన్ సర్వ మర్పించి స
జ్జనమాన్యత్వము గాంచి శాశ్వతయశస్సంతాన మార్జించి తో
కవకాంతా! సకలంబు నీ కుసుమ కంబందు తే చెందువేన్. ౧

శా॥ కాశీవాసనివంశదీపకుఁ డనంగా నెందుఁ బెంపొందు నా
గేశుం డేమను శ్రీపదాన్వయుఁడు శ్రీకృష్ణుండులోనా శుద్ధి
దైశంపాయనులట్లు నీదు కవితన్ వర్ణించు వాఁ డిచ్చు నా
యాశీర్వాదము చాలదే సుకృతి బ్రహ్మానందమున్ బొందఁగన్. ౨

క॥ తలిదలఁ దిలకముకన్నన్, బ్రవిమలభూషణము లేదు పాత్రిభ్రముననన్
దవుల దని నీకుఁ బోసి, "కవితిలకము" కైతి చాత్మకశ్యాణము గాన్.

శతావధాని దోమా వేంకటస్వామి గుప్తగారు.

శా॥ కాంచనపల్లిప్రకాశము నిరేక్ [illegible] కాంచనపేమ పల్లిలో
ఖ్యాతిచితుగాలి పత్ప్రాప్తి సమంచితోజ్జ్వలము నిక్షయించఁగా
సంచితుఁ డెంచు [illegible] కాకృతి వేంకట పత్యాభిముఖ్యుడే
మించె నీకీర్తి జెంగిల మెల్లీశసంబుధ సందియుంబాకో.

క వి తి ల క ప్ర శ ం స

విద్వాన్ మధురకవి దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు.

మ॥ కవితల్ చెప్పినఁ బాడినేర్చిన వృథా కష్టంబె చిత్తంబు త
త్త్వవిచారంబొనరించు భాగ్యమె యలక్ష్యంబైనచో బాపురే!
కవనం బంతయుఁ దత్త్వచింతకె సమగ్రప్రజ్ఞ వెచ్చించు భా
గ్యవిశేషం బలరారె నీకు, కనకాంబా! యెంత ధన్యాత్మవో! ౧

చ॥ అమృతమయంబు నీ హృదయ మార్తజనావనవిద్య నీకు ని
త్యము సహజమ్ము ప్రాజ్ఞపదకంజసమర్చ్య యనన్ నిసర్గహా
సమలగుణమ్ము లెల్ల నొకఁడై నినుఁ జేరఁగఁ బోలునమ్మ యు
త్తమ మగు వర్తనమ్మున మహాకృతి నీ చరితంబు చిత్రమా. ౨

సీ॥ కావ్యకల్పనఁజేయఁ గల కళాభిజ్ఞత, యనువాద మొనరించునట్టి నేర్పు
తత్త్వమ్ము గుఱుతింపఁ దగిన విజ్ఞానంబు, తెలిసినయంత బోధించు ప్రతిభ
జంకు గొంకునులేని స్వాతంత్ర్య సంపత్తి, పండిత వినుత సంపత్సమృద్ధి
సత్కారములఁ బొందఁజాలిన యోగ్యత, సత్కారములు చేయఁజాలు శక్తి
నేటి కవితాప్రపంచాన నీకె చెల్లె, నీవు గడియించినట్టి నిర్నిద్రకీర్తి
యరయ త్రిలోకమునను జయధ్వజంబు, కమ్రసుగుణావలంబ! శ్రీ కనకమాంబ! 3

క॥ పరదూషణ పరభూషణ, పరరేఖ గవనంబు వ్యర్థపరుపక పరమే
శ్వరచరణ స్మరణమునకె, గురిచేసెన్ గనకమాంబ గురుకరుణాప్తిన్. ౪

సంగీతసాహిత్యచక్రవర్తి, ఆదిభట్ట నారాయణదాసః

14-6-41

శ్లో॥ శ్రీగోలకొండ వ్యాపార, మహీసురకులోద్భవా,
కాంచనపల్లీ కనకాంబా, ప్రత్యక్షసరస్వతీ.

—• తరువోజ •—

కాంచనపల్లి కన్నమ్మ యమపరికన్నాకు మిగుల చక్కని తెల్గుపల్కు
లెంచిమూర్పుగఁ జాలునెంతేని పేల్పునెల్లప్రథమం గొల్పు నెఱుఁగదు టెక్కు
మంచిపదుపడికి మచ్చువర్తనమాటికి హాయిగా మనఁ గోరుచుందు
మించునామెకు కలిమికా వందయేండ్లు మేర నాదీవనం బొంపొందుగాత.

—• వి ది బం ధి •—

మాటలన్నెరుఁగెరు మైలాగుసేరు,
పెట్టినపోఁడు లీపెకు మంచిపేరు.

నాటకచక్రవర్తి, విద్వత్కవి, మల్లాది అచ్యుతరామశాస్త్రిగారు.

పోతనామాత్యుని పావన భక్తిలోఁ, బ్రౌఢతా యుపించు పట్టు లోకట
తిక్కన మంత్రి యీ తెలుఁగు తేటగ కాంతి, వ్యాసెనా యుపించురచన లోకట
బాణువినోటిలోఁ బడక డాగినశబ్ద, జాలమా యిది యను (సరణు) స్థలము లోకట
బ్రహ్మసూత్రార్థతాత్పర్యమందలి సార, సరణు లింతియు యను స్థలము లోకట
సమరియున్నవి గనుఁగొన్న హంసవిజయ, రూపకంబున హంసస్వరూపమనుచు
చెప్పవచ్చును నిక్కంబు సిద్ధగురుని, మహిమ గాకున్న కృతియింత మహము గనునె.

శారదాసత్కృపాపారపార మనఁగ, చెలఁగి చెలువొందుగాదె మీ జీవయాత్ర
గుమతులంబునఁ గ్రిమకిఁ గఁ జిచియున్న, శిష్యసంతతి గనదె సజ్జీవయాత్ర.

బ్రహ్మశ్రీ శ్రీరాముల సచ్చిదానంద శాస్త్రి కవి గారు

౧. అమృతానందపదైక చిత్తవయి దివ్యాత్మాన్వ పాత్రంబులం
దమృతానందరసంబులన్ వివిధవేద్యం బొనటుల్ చేసి లో
కము మన్నింపఁగ శీలసంపదలఁ బెన్గా సద్గురు ప్రాప్త త
త్త్వ మహాభాగ్యము గన్న యోగవరమూంశా తేర్చుమా ధర్మముల్.

కవయిత్రీమణి గుడిపూడి ఇందుమతీదేవిగారు, విజయవాడ.

[illegible] లో ప్రసిద్ధమైనది దలంప
[illegible] గనక, కల్పలత బుధసాళికిఁ గావె నీవు.
[illegible], [illegible] గంభీరగతిఁ
[illegible] వంబులను [illegible] నొసగన్.
[illegible] వేంకటేశ్వరుని [illegible], [illegible] బ్రోదిసేయ
[illegible], వరలఁ గనకాంబ యాచంద్రతారకముగ

పండిత పులుగుర్త లక్ష్మీనరసాంబగారు, కాకినాడ.

హం స వి జ య ద ర్శ న ము

తే॥ పరిమళించు మేల్ బంగరు పలుకుఁగముల, నైహికాముష్మికఫలంబు లందఁ జేయు
హంసవిజయంబుఁ గంటిద్వితీయకృతిగఁ గంటి, నలవియగు నంత చిత్సుధ నానుకొంటి.

చ॥ చిగురులఁ బూలఁబండ్ల బహుజీవహితంబగు భూజరాజము
ల్లగణిత ధర్మబోధనల హంసజయం బగు నీదు సత్కృతిన్
దగిలి రసానుభూతి సుఖదంబుగ సత్కవిరాజ సంతతుల్
గగనము ముట్టఁజేయు కలగానము వింటిని దృక్శ్రవంబులన్.

ఉ॥ అద్దిర మేలు ! నీపరమ హంససుశీల విశారదత్వముల్
విద్దెలు దిద్దుబాటులును వింతలు వేషాలు జీవలీలలున్
అద్దముఁబోలు నీ విజయహంసమునం గని విశ్వరూప ము
ల్లిద్దియుఁ జేయ నోడితి నికేమని చెప్పుదు నీదుసత్కృతిన్.

తే॥ సకల భారతసోదరీ సంఘమందు, నాంధ్రసోదరీ ప్రతినిధివై వెలుంగు
నీకు నీ బహుసత్కృతి నిచయమునకు, నెల్లశుభములు శ్రీరాముఁ డిచ్చుఁగాత.

సాహిత్యస్థాపక వాజపేయాజుల రామసుబ్బారాయుఁడుగారు

ఉ॥ నీవు కలంబుచేతఁగొని నేర్పెసఁగంగఁ గవిత్వతత్త్వ సు
శ్రీ విలసిల్ల బ్రాజ్ఞగుణరీతులు చిక్కఁ రచింతు వెంతయున్

దావి జనించు నీదు కవనంబున నింతటి భాగ్య మబ్బఁగా
నే వరమందినానొ గణియింపఁగ శక్యమె యేకవికైననున్.

ఉ॥ దేవనదీప్రవాహము గతిన్ విమలంబగు నీమనంబు నీ
భావములన్ గుణంబులును పావనమైన చరిత్రయున్ మహా
భావులు మెచ్చు దానమును భక్తియుతంబగు తత్త్వశీలమున్
జైవదితీర్థముల్ దలఁపఁ ద్వాదృశు లేరి ధరాతలమ్మునన్.

మ॥ పలుకోట్లన్ వినుచుంటి నీదగు గుణవ్రాతంబు సత్కీర్తియున్
విలసత్పాభవ వైభవోన్నతులచే వేవేగ వర్ధిల్లుమా
యెలమిన్ సత్కవితాసరస్వతివియై యేపార మాంధ్రావనిన్
గలుగున్ నీకు చిరాయురున్నతులు నెక్కాలమ్ము శ్రీరత్నమా.

బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటసుబ్రహ్మణ్య దీక్షితులుగారు, విద్వాన్.

తే॥ తత్త్వబోధ రహస్యముల్ దఱచి తఱచి, తేట తెల్లంబుగా ముద్దు తెలుఁగునుడుల
నిలిపి యవతార సాఫల్యంబు నిలుపుకొన్న, అమ్మ! కనకాంబ! సాష్టాంగమమ్మ నీకు.

కవితాకళానిధి బ్రహ్మశ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారు.

చ॥ కవిజనలాంఛితంబయిన కాంచనపల్లి కుటీరమందు భా
ర్గవి కొలువుండి కోడలు సరస్వతి గాన కవిత్వముల్ త్రయీ
వివిధరహస్యముల్ నడుమ వింత ముముక్షులు గొల్వ సంతతో
త్సవములతోడ నారవిసుధాకరతారకమున్ రమించుతన్.

బ్రహ్మశ్రీ పండితరాజ దండు సుబ్బావధానులవారు.

ఉ॥ పుట్టితి నందబాలకుఁడు పుట్టినవాఁడ మహానుభావవై
పట్టితి సద్గురూత్తముల పాదము మోదముతోడ మున్ మునుల్
ముట్టిన మోక్షసత్పథముఁ బొందితి విద్దర బొందితోడ నీ
పుట్టువు సార్థకంబని కత్తుల్ కొనియాడ కనకాంబ నింతదే.

శ్రీభాష్యాయ నమః

తోమాలియ



ఆమోదము

శ్రీ తోమాలియ యను ప్రాస్తావికగ్రంథమును రచియించిన కవయిత్రీమణి కవితిలకాయమాన యగు కాంచనపల్లి కనకాంబగారు. నానావిధ పత్ర పుష్పములతోఁ గూర్చిన మహామాలికను "తోమాలె" యందురు.

అట్లే యాయా ప్రస్తావములయందుఁ గవయిత్రి రచించిన పద్యమాలికలలో రచించిన మహామాలయే యీ 'తోమాలియ' యను పాత్రము.

కైసేత = కూర్చుట. తోమాలియను గట్టుట.

పద్యములకు లఘు టీక

1. తాను గూర్చిన తోమాలియ లక్ష్మీనాయకునకుఁ గవయిత్రి సమర్పింపఁగా నది ధీమంతులగు భక్తులు ప్రసాదముగాఁ గంఠమున ధరింతురనియు దాని వాసనలు బుధులకు సంతోషమును గలుగఁజేయు ననియు నీ పద్యమందలి భావము.

2. అందుపుట్టువులకుఁ బుణ్యవశమునఁ గాని విద్య లభింపదు. అట్టి విద్య యల వడిన వారు వినయముతో గురువులను సేవించుట యరిది. గురువుల భజించినను సత్కావ్య రచనా సామర్థ్య మబ్బుట దుర్లభము. అట్టి సత్కావ్యము భగవదర్పిత ముగా నిర్మించి మహనీయులకుఁ గాన్క పెట్టుటను గుఱించి యింకేమి వచింపనగును? ఇట్టి యసాధారణసంపదలు గల కవయిత్రి 'నీరజేక్షణా విజ్ఞాలు దీవన సేయ నెట్టులో నెట్టుచునుంటిఁ గాలము' నని చెప్పుకొనుట ప్రపత్తిలక్షణము. "పుట్టితి నాఁడుదాన నయి" అని వ్రాయుటచేఁ బుట్టువుచేఁ దాను స్త్రీయయ్యు బాల్యమందే తటస్థించిన వైధవ్యరూపమగు సన్న్యాసము చేకూరుట నాఁడువారికిఁ జెప్పఁదగిన సాంసారిక సంపద యేదియు లేదనియు, విద్యాసంప్రాప్తి, గురుదర్శనము, కావ్యరచనము మొదలగు నవియే విశేషములుగాన నవియే వర్ణింపఁబడినవనియు భావము.

1. అంబాస్తవము.

కీ. శే. మంగు రామానుజరావుగారు. వీరు కొంతకాలము బందరులోఁ గొంత కాలము నెల్లూరులోను న్యాయవాదిగా నుండిరి. ఆంధ్రగీర్వాణములయందుఁ జక్కని సాహిత్యము గలిగి కవితాసందర్భములు ఛందస్సు నెఱింగినవారుగా నుండిరి కనకాంబగారికి బాల్యమునఁ బొలుత నాంధ్రభాషాలక్ష్య లక్షణములు నేర్పిన యాప్తులు వీరు.

డ్రిన్ డేలు:—ఈ యాంగ్ల యువతీమణి చెన్నపురిలో బ్రాహ్మణ వితంతు శరణాలయము స్థాపించి యందు మతాచారానుసారముగా నేర్పాటులు గావించి కవయిత్రి బంధుగుల యనుమతిఁ బడసి యం దీమెను బ్రవేశపెట్టి యాంగ్లవిద్యఁ జెప్పించినది.

3. నృసింహాచార్యపండితుఁడు:—మహాభాష్యసింహాసన మను నన్వర్థనాముగల విద్వద్వంశమున నవతరించిన యీ మహనీయులు చెన్నపురిరాజధాని కళాశాలలో నలుబది సంవత్సరము లుపాధ్యాయవృత్తి నుండిరి. చెన్నపురి శ్రీ పార్థసారథిస్వామి సన్నిధి వీథిలో వీరు తొంబదియేండ్లు జీవించి పరమపదించిరి. కవయిత్రి సంస్కృతసాహిత్యసంప్రదాయము వీరియొద్దనే యభ్యసించెను.

4. విజ్ఞానసంఘములు:—విజ్ఞానచంద్రికాగ్రంథమాల యను పేర నొక సంఘము జ్ఞానప్రచారమునకై యాంధ్రదేశమునఁ గనకాంబగారి బాల్యమున నెలకొల్పబడి యుండెడిది. ఆసంఘము పురుషులకు స్త్రీలకు వైజ్ఞానికపరీక్షలు నెఱపి యందుఁ బ్రథమస్థాన మలంకరించిన వారిని బహూకరించి ప్రోత్సహింపుచుండెను. ఆ పరీక్షలలో కవయిత్రి యగ్రగణ్యగా నుత్తీర్ణురాలగుటచే నొక సంవత్సరము రెండు నూటపదార్లు, నాలుగు [illegible] పతకములు సంఘమువారొసంగిరి.

ఆంగ్లేయవిద్య నింటనుండియే మెట్రిక్యులేషను పరీక్షవఱకుఁ జదివి యప్పటికే యుదయించిన నివృత్తిమార్గేచ్ఛచేఁ గవయిత్రి విద్యాభ్యాసోద్యమమును విరమించుకొని పరమార్థసాధనకై [illegible] మార్గ మవలంబించుకొనుట యెఱింగి డ్రైసు డేలు దొరసాని యిట్లనిరి.

“నీ కొలఁది కెంతయో శ్రమపడి యాదర్శప్రాయమగు విద్య నభ్యసించి [illegible] సాక్షమంతయు వ్యర్థముచేసి నీవు విద్యాభ్యాసము మానుట నా కెంతయు [illegible]కరము!” “[illegible]విజ్ఞానము కన్న నాంగ్లవిజ్ఞానమున విశేషములు లేవు. నా [illegible] స్వధర్మాను[illegible] విరుద్ధమగు పరిస్థితులలో నుండు టిష్టములేదు. నేను సన్యాసినిగా [illegible] తత్త్వవిచారముతోఁ గాలము గడపెద నని కవయిత్రి చెప్పెను. అందుల కా దొరసాని యేమియుఁ జెప్పలేక ‘మా పాఠశాలలో నుపాధ్యాయినిగా నైన నుండుము. నీ సాధన కది యంత విరోధముగా నుండదు. నాకును గొంత సంతోష మొదవఁగలదు.’ ‘[illegible]భ్యంతరము లేదుగాని సేవకావృత్తి శ్వవృత్తియని మావారి యభిప్రాయము. అయాజ్ఞ [illegible] నిషిద్ధ’మని కనకాంబగారు బదులు చెప్పిరి. అంత డ్రైసు డేలు నిన్ను గౌరవముగాఁ జూచునట్లును, నీమతాచారములకు విరుద్ధ[illegible] గలుగకుండునట్లును నీకు నిర్బంధము లేకుండునట్లును [illegible] యొప్పించి కవయిత్రిని లేడీ విల్లింగ్డన్ [illegible] నుపాధ్యాయినిగా నేర్పఱచెను. అచటఁ గోలేటి [illegible] ప్రధానోపన్యాసకురాలుగఁ గవయిత్రి [illegible] పరీక్షలకుఁ బాఠ్యగ్రంథములు [illegible]

మునందు సభ్యురాలుగాఁ బనిచేయుచున్నారు. చెన్నపురాంధ్రోస్మానియా విశ్వవిద్యాలయములందుఁ బరీక్షాధికారిణిగాఁ బనిచేయుచున్నది.

ఆ పద్యము :—

కవయిత్రి తన పన్నెండవయేట [illegible]శతకము నెల్లూరి శ్రీరంగనాయకులపై రచియించెను. ఈ విషయము నెల్లూరి విద్వత్కవి సాహిత్యస్థాపక అభినవ తిక్కన దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారిట్లు వర్ణించిరి.

“సీ॥ తన శేముషీమహత్త్వమునవే జనయిత్రి యాంధ్రవాక్సాహిత్య మందఁగలిగె.”

గీ॥ తెనుఁగున నేవిధంబునను ధీరత నీ వలరించుకొంటివో
విహితగుణాఢ్య యక్కృతిని విశ్రుతమౌ నల హూణభాషయం
దును సముదారశక్తి యతిశోభనె నీ కొనఁగూడెనందునన్నె?
కనుఁగొన సూక్ష్మశేముషి యొకండెకదా! కళ లెన్నియైననున్.

కవయిత్రి చెన్నపురి వితంతుశరణాలయమున నాంగ్లభాష ప్రారంభింపక మున్ను నెల్లూరులో నాల్గవతరగతి కుపాధ్యాయురాలుగా నుండి యది విరమించుకొని చెన్నపురి హూణవిద్యాభ్యాసమునకుఁ బోవు తరుణమున జరిగిన వీడ్కోలు సభలోఁ జెప్పఁబడిన పద్యము లివి.

1936 సం॥ పిఠాపురంబున మొల్లజయంతిలోఁ గనకాంబగారికి సన్మానము జరిగినసందర్భమున నా దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారే చెప్పినపద్యము.

మ॥ కవయిత్రీమణి వంచు నిన్నుఁ బొగడంగావత్తునో లేక బ్ర
హ్మ విదగ్రేయుఁడు కృష్ణభూషణుని శిష్యంగాఁ బ్రశంసింతునో
చవి బాల్యంబుననుండి సత్కవిత కిచ్చున్ గొన్న నీ బుద్ధివై
భవ మగ్గింతునొ? తోఁపలేదు గనకాంబా! సాధుపూజాప్రియా!

బాల్యంబుననుండియుఁ గవయిత్రీమణి నెఱింగిన శర్మగారతి బాల్యంబునఁ గవితాప్రసక్తి గల కవయిత్రి గుణమును ‘చవి బాల్యంబున నుండి’ యని విశేషముగా వర్ణించినారు. పత్రికలలోఁ గనకాంబగారి పద్యములు వ్యాసములుఁ జూచి బుద్ధి చాతురికి విముగ్ధులై కాకినాడ మహిళాసంఘమువారీమెను నారీసభాగ్రాసనమునకు వరించిరి. సభాసమయమునకుఁ గనకాంబగారు వచ్చి బండి దిగుటతోడనే వారెల్ల ‘సధ్యక్షురాలింత చిన్నపిల్ల యగునా’ యని యచ్చెరువడిరి. అట్టులయ్యు సభాకార్య నిర్వహణములో నాశుకవితాప్రదర్శనము మొదలగు నామె వైదుష్యము నొద్దికయుఁ జూచి మహిళామణు లెల్ల నామోదముఁ జెందిరి.

అమృతవల్లి. ఇది యొక యరవనవల కనువాదము. ఈ అమృతవల్లికే రాధ యను నామాంతర మీయఁబడినది. కవయిత్రి విద్యాభ్యాసకాలములోఁ జెన్నపురిలో నరవపిల్లలు వినోదముగాఁ జదువుకొనుచుండఁగా విని యా గ్రంథమున కప్పటికప్పుడు రచించిన తెలుఁగిది.

అటుపిమ్మట నమృతానందనాథస్వామివారిదర్శనము. గుర్వాజ్ఞనుబొంది తదీయ బోధములెల్లఁ బ్రబంధములుగా రచించుటయు నవ్వానిని మహాకవులెల్ల రామో దించుటయుఁ గవయిత్రి 'కవితిలక' యను బిరుదప్రదానమున సమ్మానింపఁబడుటయుఁ దటస్థించినది.

1. ఏనుఁగుపైనెక్కి:—'కింకవీంద్ర ఘటాపంచానన కళాప్రపూర్ణ మహాకవి ప్రభృతి బిరుద విరాజమానులు జగత్ప్రసిద్ధులైన తిరుపతి వేంకటేశ్వర కవులలో నొకరగు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రులవారు. (తఁనాత్మకూరు సీతారామభూపాలుఁ డేన్గు నెక్కించి యూరేగఁజేసె.)

2. వీరు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు. శ్రీకృష్ణభారతరచనాధురీణులు. విజయవాడలో నీ మహామహోపాధ్యాయునకు గజారోహణ మహోత్సవము నృపాలక పరిషత్సన్మానము నితరనగరములయందు స్వర్ణాభిషేకము కవిగండపెండేరము మొదలగు విశేషసపర్య లొసంగఁబడినవి.

3. వీరు నాగపూడి కుప్పుసామయ్యగారు. ఆంధ్రగీర్వాణభాషలో నీ మహామహుఁడు విద్వత్కవి. శ్రీశృంగేరీస్వాములవారి శిష్యులు. వీరి కొమరులు న్యాయాధికారమునం దున్నారు. చెన్నపురి విశ్వవిద్యాలయ పరీక్షాధికారులలోఁ బరిషత్తులలోఁ జిరకాలమునుండి గ్రాంధికభాషాగౌరవముఁ బ్రతిష్ఠింపుచుఁ గొలఁదికాలము క్రిందటనే కీర్తిశేషులైనారు. కవితిలక కవిత్వమునందు వీరి కెంతయో గౌరవము.

4. వీరు మధ్వశ్రీ కాశీ కృష్ణాచార్యులవారు. వీరు తెలుఁగు సీమలోఁ దార్కికచక్రవర్తి యని ప్రసిద్ధి గాంచిన గుమ్మలూరి సంగమేశ్వరశాస్త్రిగారిశిష్యులు. అవధానిశిరోమణులు. సాహిత్యస్థాపకులు. గీర్వాణభాషాప్రచారకులలో నగ్రగణ్యులు. వీరు సంగీతసాహిత్యములందే కాక యితర కళలయందు శిల్పముల యందును బ్రవీణులైనవారు.

5. జీవయాత్ర కవయిత్రి రచియించిన గ్రంథములలో నగ్రగణ్యము. ఈ జీవయాత్రా ప్రబంధముపై మహాకవు లందఱు గొప్ప యభిప్రాయము లిచ్చి కవయిత్రిని చెన్నపుర మహాసభలో 'కవితిలక'మను బిరుదుచే సమ్మానించిరి. (1925) అప్పటి నుండి రచించుచున్న గురుబోధములు శ్రీ గురువుగారి దీక్షానామ మమృతానందనాథ స్వామి యగుటచే నా పైక దేశముగ నమృతసార మనియు, నానందసార మనియుఁ బ్రకటించిరి.

7. పద్యము:—పండిత గమ్యమాటుమ......

జీవయాత్రా వ్యాఖ్యాన సాపేక్ష మగుటచే, నందలి యితివృత్తము బోధము, [illegible]ముగ నాటకముగ రచింపుమని కవయిత్రి కాజ్ఞాపించి యమృతానంద గురుస్వాములు [illegible]. (1932)

తరువాత రెండేండ్లకుఁ గవయిత్రి కేరళావనిలోఁ జల్లదనమునకైఁ గుర్తాలమునకు వెళ్ళినపు డకస్మాత్తుగ నామెకు గుండెజబ్బు వచ్చినది. సంపూర్ణవిశ్రాంతిని దీసికొమ్మనియు, గ్రంథరచన మేధాశ్రమముఁ గలిగించుననియు వైద్యులును, నాసమయము తనకు గండమని జ్యోతిష్కులును ఎన్నివిధములఁ జెప్పినను జీవయాత్ర నాటకము రచింపుమన్న గుర్వాజ్ఞను నిర్వహింపనైతినను పశ్చాత్తాపముచే నన్నాటకరచనమునఁ గవయిత్రి నిమగ్నయై యొక్కొక్క యంకము పూర్తి యగుకొలఁది నామె క్రమక్రమముగా స్వస్థతఁగాంచి కావ్యము పూర్తియగు నంతకు సంపూర్ణారోగ్యముఁ బడసినది. చెంతనున్న కన్యాకుమారిని సేవించి యమ్మహాశక్తి యనుగ్రహమున గండము గడచుటయు, గ్రంథము పూర్తియగుటయుఁగూడ సంభవించినది. ఈ విషయము పొగడపూలను కావ్యమున సవిస్తరముగ వర్ణింపఁబడినది.

ఉ॥ చేసితి జీవయాత్ర కవిశేఖరు లెల్లను సంతసిల్ల నో
హో సులభంబు గాదదియు సర్వజనంబుల కెల్లఁ దెల్లహా
బాసను నాటకంబుగ రచించిన హంసజయంబు పేరటన్
జేసి తరింపఁ జేయు మిఁక జీవుల దేశికదత్తభావులన్.

చ॥ అని గురుఁ డానతిచ్చి చనె నక్కట! నే నది చేయనైతి నీ
తను వది శాశ్వతంబె! పరతత్త్వము చెప్పిన సద్గురూక్తి చే
సినఁ గద సార్థకంబు జని చేతికి నడ్డము రాకుఁ డింక నా
పని కవిరోధమౌ నటుల వైద్యము చూపుఁ డటంచుఁ బల్కుచున్.

ఉ॥ హంసజయంబు వ్రాసెఁ గనకాంబ గురూక్తిని నిర్వహించె నా
కంసవిరోధిసత్కృపను కన్యకసత్కృప భక్తకోటికిన్
సంశయ మేల? నమ్మినను శక్తియె సర్వము గూర్చునన్న సా
రాంశము దేలె నీయమ మహాద్భుతచిత్రచరిత్ర మారయన్.

2. మొల్ల జయంతి.

వర్ధమానశోభాలసదార్యగోష్ఠి, (Progressive union) అను పేరుతో నెల్లూరు పురమునఁ బ్రసిద్ధిఁజెందిన భాషాసంఘ మిది. భాషాలలనాసపర్యలన సరస్వతీదేవి పూజ లనియు, విదుషీమణులసత్కార మనియు గ్రహింపనగును. మొల్లజయంతి సలుపు సందర్భమున శ్రీ గృహలక్ష్మీపత్రికా సంపాదకులు డా॥ కె. యన్. కేసరిగారు ఒక మహాసభ గావించి యందు శ్రీమతి చిల్కపాటి సీతాంబాకవయిత్రీమణికి గృహలక్ష్మీ కంకణప్రదానము చేసిరి. ఆసభకుఁ గనకాంబగా రధ్యక్షత వహించిరి.

౧. పద్యము: బాల అనగా బాలాత్రిపురసుందరి యని యర్థము.

౨. ఇందుఁ గవయిత్రి వినయోక్తి. నెల్లూరు కనకమ్మగారని ప్రసిద్ధిఁ గనుటచేఁ

దన పుట్టినింటఁ దనయుం దావరముచేఁ దన కాఁడుబిడ్డ గౌరవము సలుపుటయేగాని అధికార మున్నదని కాదని యర్థము.

౩. కవయిత్రి తండ్రిగారు కీ॥ శే॥ కాంచనపల్లి రంగరావుగారు భూస్వాములుగ నుండియు, విద్యావైదుష్యముచేతను వితరణముచేతను వ్యవహార దక్షతచేతను మిక్కిలి ప్రసిద్ధి చెంది రైల్వేకంట్రాక్టరుగ బహు ధనమార్జించి, దానధర్మములు జేసి ప్రథమ వయస్సులోనే 32 యేండ్లకుఁ గవయిత్రి నెలల బాలికయై యుండ దివంగతులైరి.

౪. కవయిత్రి తాతలు పలనాటిసీమలో మాచర్ల, దాచేపల్లి, మొదలగు ప్రదేశములలో (జాలకీర్తిప్రతిష్ఠలు గాంచి జమీందారులవలె విలసిల్లిరి. ఆప్రాంతములలో నేటికిని గాంచనపల్లి వారి పేరు ప్రసిద్ధమే.

౫. కవయిత్రి మాతామహులు పంగనామాల బాలకృష్ణరావుగారు జగ్గయ్యపేటలోఁ దాసీలుదారుగ నుండి ప్రతిశుక్రవారము కరణములతోఁ గాళ్లకు గజ్జెలు గట్టుకొని తంబుర పట్టుకొని భజనలు చేయుట వేదాద్రిక్షేత్రమునకుఁ బోయి యచ్చట వారోత్సవము నియమముగ జరుపుచుండెడివారఁట.

౬. ఆ నృసింహక్షేత్రమందు రాజ్యలక్ష్మీదేవి సన్నిధి జీర్ణమైయుండఁగా వీ రుద్ధరించి రనియు, నా దివ్యదంపతులపై ననేకగీతము లాయన స్వయముగ రచించి గానము చేసెననియు, నేటికిని వారిపేరు వేదాద్రిలో వినఁబడుచున్నది.

౭. పంగనామముల రంగరావుగారు కవయిత్రికి బావగారు. అనఁగా నామె యక్కగారి భర్త. ఈ రంగారావుగారు బాల్యమునం దామె విద్యాభ్యాసమునకుఁ బ్రోత్సాహము నొసంగిరి.

౮. తన వంశాదికమును గీర్తించిన పిమ్మటఁ గవయిత్రి సభారంగమగు సింహపురిని వర్ణింపఁజొచ్చెను. అందు విద్వత్కవికుంజరు కీ॥ శే॥ వేదము వేంకటరాయశాస్త్రిగారిని వర్ణించినది.

౯. ఇందు బ్రహ్మశ్రీ తూములూరి శివరామయ్యగారి ప్రశంస యున్నది. న్యాయవాదులలో నగ్రగణ్యుఁడు, సంపన్నగృహస్థుఁడు, నాటకకళాపోషకుఁడు, రసికుఁడు కీ॥ శే॥ ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావుగారికి వీరొక గృహదాన మొనర్చిరి. స్థానికులగు వారికేఁ గాక పరస్థలములనుండి వచ్చిన పండితోత్తములకుఁ గూడ వీ రండదండలై సింహనగరంబున కలంకారమై వెలయుచున్నారు.

౧౦. ఇందు నేటితిక్కన, అభినవతిక్కన యను బిరుదువహించిన దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారి ప్రశంస యున్నది. వీరు కృష్ణస్తోత్రప్రియులు. శ్రీకృష్ణ భూషణ [illegible] అమృతానందనాథస్వామివారికి గుణకీర్తనము చేయుటయందు

మిక్కిలి ప్రీతిగలవారు. త్రిలింగ పరమాన్నాన్నములు—ఆంధ్ర విశ్వకళాపరిషత్తువంటి బూజ్యులు. సద్వస్తూపాసనాలసులు. ఈశ్వరోపాసనము నేకేచ్ఛ గలవారు.

౧౧. మొల్లకవయిత్రి తండ్రి ఆతుకూరి కేసయ్య. పరమ శైవుఁడగు కుమ్మరి సెట్టి మొల్లను పుణ్యచరిత్రలలో నగ్రగణ్య యనియు, వనితల కెందఱకు నాదర్శ ప్రాయ యనియుఁ గవయిత్రి యభిప్రాయము.

౧౨. ధర్మవ్యత్యాంతములు :—ధర్మశాస్త్రమునందు నిర్వచించిన లక్షణము లకు లక్ష్యములు మహాత్ములు. అట్టివారు లేకున్నచో మానము పోయి న్యాయమోహమునం దగుటకనకి భగవంతుని కీర్తించుటయే యీ యుగములకు ఫలముగాని పట్టి వేదాం తికై స్త్రీ పురుష లొక్క యెడ గుణగణములు కాదని యుంచలి అభిప్రాయము.

౧౩. శ్రీమతి చిల్కపాటి సీతాంబ సరస్వతీదేవి ముంజేత నున్న చిలుకపాటిది. ఇంక నామె వైదుష్యమునకుఁ గవిత్వమునకు నేమిలోప మని ధ్వని. లక్ష్మి గృహ లక్ష్మి నామైకదేశము. లక్ష్మి కంకణము నిచ్చినది. గృహలక్ష్మి కంకణము. అత్త కోడళ్ళగు లక్ష్మి సరస్వతులకు మాటలు కుదురుటయే కష్టము. కంకణము నిడునె? ఎట్లో కోడలిపై ననుగ్రహించినను, కోడలి సంబంధురాలికిఁ గంకణ మొసంగుట మఱియు నాశ్చర్యము.

౩. తి క్క న జ యం తి.

౧. మహారాజశ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు సింహపురంబున నేఁటేట జరుగు తిక్కన జయంతినాఁడు తమ తండ్రిగారైన కీ॥ శే॥ లక్ష్మినరసారెడ్డిగారి పేర నేఁటేట నూటపదార్ల కవిసన్మానములు జరుపుచుఁ బ్రథమ బహుమానము 1936 సం॥లో కనకాంబగారి కొసఁగిరి. పూర్వసత్కవులయొక్క పేరు జనములకెక్కఁ జేయు ఘనసంఘ మనుటలో జనులలో వ్యాపకముఁజేయు గొప్పసమాజము, Nellore Progressive union సూచింపఁబడినది.

౨. కవులు ఋషితుల్యులు. కవి యనఁగా బ్రహ్మమను నర్థమును గలదు. కావునఁ గవులచే రచింపఁబడిన కావ్యములు తత్ప్రతిపాదకంబులు. అనఁగా బ్రహ్మ మును గుఱించి చెప్పునవి. ఈకవికాలమందు దేవతాగురు నమస్కారమునందు విశ్వాస ములేని పిన్నకవు లెంత పెద్దఱికముఁ దాల్చి సంభ్రమించుచున్నను సత్కవులప్రబంధ రాజముల తాత్పర్యము లన్నిటికి నొక్క భగవంతుఁడే యగుటచే సాధువులు కవు లను పూజించుచుందురు.

౩. సులభము

౪. ఆంధ్ర విజ్ఞానమే యొకసముద్రము. అందొక్కొక్క మహాకవి ప్రబంధ మొక్కొక్క మహానదివలె వచ్చి కలియుచున్నది. నదీసాగరసంగమము పుణ్య క్షేత్రమై సేవ్య మైనట్లుగా నొక్కొక్క మహాకవిజయంతి పర్వమనియు, నమ్మహా

కవి కవితావాహిని యాంధ్రవిజ్ఞానాంభోనిధిలోఁ గలియుటగా భావింపఁబడిన స్థలమే సుక్షేత్ర మనియు నిందలి యభిప్రాయము. నెల్లూరు మండలము తిక్కన జన్మ స్థాన మగుటచే నెల్లూరునఁ దిక్కనజయంతినాఁడు కవితాగోష్ఠిలోనుండుట తిక్కన కవితావాహిని యాంధ్రవిజ్ఞానసాగరముతో సంగమించినచోటఁ బర్వదినమందు స్నానము చేయు పుణ్య మొసంగునని తాత్పర్యము.

౫. వేదము శ్రుతి. ఆవేదార్థమును బ్రతిపాదించు భారతము లేఖ్యామ్నాయము. వ్రాయఁదగిన వేదము, భారతము పంచమవేదమని ప్రసిద్ధి. నన్నపార్యుని మార్గము లక్ష్య లక్షణముల ననుసరించిన సపర్యాభావన. భారత రచనమే భగవదారాధన మనుకొని తిక్కన కవిభారతీవిభుఁడు = కవిబ్రహ్మ. మనుమసిద్ధి రాజ్యసిద్ధి గలిగి యుండి వైదిక సంపత్తి నొంది పంచమవేదము రచించెనని భావము.

౬. తిక్కన జయంతి నెల్లూరిలో జరపుచుండిరి గాని యీ పద్యము రచించు నాటికి రాజమహేంద్రవరములో నన్నయజయంతి జరపుటలేదు. కాకతాళీయముగా నీ పద్య ప్రకటనమైన పిదప నొక యుపసంఘ మేర్పడి రాజమహేంద్ర వరమున నన్నయ జయంతి జరప నారంభించిరి.

౭. తిక్కవరపు రామిరెడ్డిగారు తిక్కన మహాకవి జయంతికిఁ గవి సన్మానము జరుపుట వింతగా నున్నది.

౯. కృష్ణభారత రచయిత శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు. 2 శతవధాన ఖ్యాతిగల కవిసింహములు తిరుపతి వేంకటేశ్వరులు. 3. ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావుగారు. 4 బ్రహ్మాండపురాణకర్త జనమంచి శేషాద్రిశర్మగారు.

౧౦. ఈ పుట్టింట: కవయిత్రి నెల్లూరు కనకమ్మగారను ఖ్యాతినొందిన కవన. కాంత అయోధ్యనుం బలెఁ ఇచట ద్వితీయ.

౧౧. తిక్కనమహాకవి యింటిపేరు పాటూరివారనియు, నావంశస్థులు నేటికిని నెల్లూరి సమీపమునఁ దెంపొందుచున్నారనియు, వారి యిండ్లలోఁ దిక్కన భారతము రచించిన ఘంటము పూజింపఁబడుచున్న దనియుఁ దిక్కన జయంతి జరపుటకై వా [illegible] సాన్నిధ్యము గల్పించిరనియు నెల్లూరునఁ గల యైతిహ్యమిం దన్వయించు [illegible]

4. కనక కంకణతారావళి.

... గృహలక్ష్మి సంపాదకులు డాక్టరు కె. యన్. కేసరిగారు - మొల్లజయంతి నాఁడు కవయిత్రీమణుల కొసంగఁబడు స్వర్ణకంకణము నుజ్జగించి శ్రీ కనకాంబగారు చేయుచున్న పండిత సత్కారాది దానముల కుపకరించునట్లుగా [illegible] చే [illegible] సమ్మానించిరి. కేసరిగారి యింటిపేరు కోటవారు. వదాన్యకేసరి అన్నగా

౩. ఉత్తముల వెదకి తెచ్చి సమ్మానించుట కృతయుగధర్మము. వెంటఁబడిన పండితుల వెడలనడచుట కలియుగధర్మము. నోటితో లేదనకుండఁ జేతితో లేదను వాడే యనుమగ నున్నారు.

౪. సింహాప్రసంబున నేనుఁగులఁ గన్నుమూసినఁ బ్రాణాపాయము నొందునని ప్రసిద్ధి. ఈ యూరి కవిసింహులముందు ధీరవేదండములు అనఁగాఁ బండితు లను నేనుఁగులుకూడ నేమరుపాటునఁ గనుమూసినఁ బ్రమాదమునొందుదురు. పరాభవము నొందుదు రని ధ్వని. ఇట్టిచోఁ బెద్దలు మెచ్చఁబల్క నాకు సాధ్యమేయని ప్రశ్న. అది సాధ్యముగాదని వినయోక్తి. సాధ్యమే- అవధారణము, సాధ్యమగు ననుట. కారణము క్రిందిపద్యమున నున్నది.

౫. కవయిత్రి చిన్నతనంబున నెల్లూరనుండి యామె పెక్కు బహుమానములను, బిళకములను బొందెను. ఆ యూరివారు మహాసభలు సలిపి యామెను సన్మానించిన యుదంత మిచ్చుట స్మరించునది.

విజ్ఞానచంద్రికవారి ప్రశంస

ఆచంట లక్ష్మీపతి,
బి. ఏ. ఎం. బి. సి. ఎమ్,
మేనేజరు, విజ్ఞానచంద్రిక ఆఫీసు.

మదరాసు,
చింతాద్రిపేట,
ది 14—9—1912.

అమ్మా,

తా మీ సంవత్సరము విజ్ఞానచంద్రికా పరిషత్తునం దందఱికంటె నెక్కుడు గుణములు సంపాదించి యీ క్రింది బహుమానములను బడయఁగల్గితి రని తెలుపుటకు మిక్కిలి సంతసించుచున్నాము.

రొక్కముగా రు 216-0-0 లును, ఆఱు సువర్ణపతకంబులును దమకు బహుమానముగా నియ్యఁబడును. ఆంధ్రనారీరత్నములలోఁ దమబోటి విద్యావతి యింత జయమును గాంచినందుల కాంధ్రలోకమంతయు గర్వపడవలసియున్నది. ఇంకను దమబోటి నారీరత్నముల నీ భారతవర్షమున జన్మింపఁజేయ భగవంతుని సదా ప్రార్థించుచున్నాము.

చిత్తగింపవలయును,

ఇట్లు

(సంతకము) వేమూరి విశ్వనాథశర్మ, ఎం. ఏ.,

కార్యదర్శి.

శ్రీమతి కనకాంబగారి బహుమానములు

వివరము

1. మొదటి బహుమతి మండలివారిది	రు 116-0-0
2. స్త్రీలలో నన్నిటియందు మొదటి బహుమతి శ్రీ పిఠాపురము రాణీగారిది	రు 100-0-0
3. సాహిత్యములో మొదటి బహుమతి శ్రీయుత వెమలి పట్టాభిరామారావుగారిది	బంగారు పతకము
4. చరిత్రములో మొదటి బహుమానము శ్రీ రాజా నాయని వెంకటరంగారావు బహద్దరుగారిది	బంగారు పతకము
5. ప్రకృతిశాస్త్రములో మొదటి బహుమతి శ్రీ రాజా పానుగంటి రామారాయనింగారు	బంగారు పతకము
6. స్త్రీలలో సాహిత్యమునందు మొదటిబహుమతి కృష్ణాజిల్లాలో నొక జమీందారుగారిది	బంగారు పతకము
7. స్త్రీలలోఁ జరిత్రమునందు మొదటి బహుమానము కృష్ణాజిల్లాలో నొక జమీందారుగారిది	బంగారు పతకము
8. స్త్రీలలో శాస్త్రమునందు మొదటిబహుమతి కృష్ణాజిల్లాలో నొక జమీందారుగారిది	బంగారు పతకము

"సాఁకెం జిన్నతనాన సత్సభలలో సన్మానముల్ సత్కృతుల్
[illegible] పింఠాపురఁబుమూర్తి యిది జన్మస్థానమే కాన"

కనకాంబ[illegible] యీ బహుమానములు పొందునాటికి వయస్సు పదునెన్మిదేండ్లు. తన లోగడ మూడు సంవత్సరములకు ముందు నరసాపురము పరీక్షలో స్త్రీలలో ప్రథమురాలై [illegible] బంగారుపతకము పొందినది. సభనుండి బహుమానములతో [illegible] సంతోషముగా నింటి కేగుచున్నప్పుడు [illegible] దారుణాగ్ని విసరిరి. ఇరువది దినములు జ్వరపడి [illegible] జీవించినది. కాని యంతకుఁ బూర్వ [illegible] గ్రంథములు [illegible] కొంత తగ్గినదని యామె [illegible] చెప్పుచుందురు.

౯. పరిచయ సత్కృతులు - సత్కృతుల్ గాపాడంగఁ గడంగుటల్

"[illegible] మహా[illegible] కవయిత్రి గ్రంథములఁ గొనియాడుట [illegible] గ్రంథములను [illegible] మహా[illegible]

7. ఈ పండుగలు, జయంతులు భగవంతుని స్మరించుటకు మహోత్సవములఁ బూజించుటకు మహా పవిత్రములు స్మరించుటకు నవకాశ మొసంగుననుట.

8. 'నామము నిల్పి ప్రపంచమునందె భగవన్నామము మను నామ మఱుగిపోకుండ నిల్పుటకని యర్థము. శ్రీరామజయంతి, శంకరజయంతి, నృసింహజయంతి మొదలగునవి జయంతులు. ఒక్కొక్క జయంతి యుత్సవముల ముచ్చటలు మఱచిపోవుచుండగా మఱియొక జయంతి వచ్చుటచే నామము శాశ్వతముగా నంతరించకుండుననుట.

9. కుమ్మరివారియింట నుండుటచే నేకులమునందైనను స్త్రీజన్మము సమ్మానార్హమైనదని తాత్పర్యము. కుండతో నీరుపట్టి పవిత్రముగాన మొల్ల భక్తియను ఘటముతో సంసారసాగరమును దాటగాఁ జేసెనని ధ్వని. "బ్రహ్మైవ తేలాలవత్ ... బ్రహ్మాండభాండోదరే"

11. కొందఱు దారిలోఁ గంపఁగొట్టి – శాస్త్రప్రసిద్ధమైన యాదర్శమును జౌకఁజేసి యసన్మార్గములను బోధించుచు సన్మార్గమునఁ బోవువారి నడ్డగించుచుందురనుట.

12. "దొల్ల సమస్తమున్" లోకమున నన్నియు నిస్సారములు. బుడగల వంటివి.

14. రెంటను రెండు త్రోవలు. పాశ్చాత్యుల మార్గము వ్యతిరేకము. మన దేశము (ప్రాచ్య) మార్గము. రామునివలె సంచరించి ధర్మము, కీర్తి, శాంతియుఁ గాంతురనుట అన్వయ మార్గము. రావణునివలె సంచరించి యధర్మము నపకీర్తి, యశాంతి గాంచుట వ్యతిరేక మార్గము.

ధర్మార్థ కామ మోక్షములను పురుషార్థ చతుష్టయమును సంపాదింప యత్నించి కృతార్థులగుట యన్వయమార్గము. ధర్మమోక్షముల విడనాడి యర్థకామములఁ దగిలి యశాంతితోఁ గొట్టుకొనుట వ్యతిరేకమార్గము. పాశ్చాత్యుల మార్గము. "వీనిలో నుండెను సారమున్ గురుబిమూర్తి నెఱింగి వచింపున్" మూఢ విశ్వాసముతోఁ బల్కుదాననుగాను. రాజధానిలో రాజభాష యగు నాంగ్లమును నేర్చి తద్ద్వారా పాశ్చాత్య విజ్ఞానము నెఱింగి ప్రాచ్యపాశ్చాత్య విజ్ఞానపరిపూర్ణు లగు నమృతానంద నాథులవారి సూక్తులు వినుటచే సర్వ సంశయము లణంగఁగాఁ బలుకుచున్నాను గనుక నా మాటయందుఁ బ్రమాణబుద్ధి మీ రుంచఁదగి యున్నదనుట.

15. మీరాబాయి, సక్కు, సుశీల, మొదలగు వారు గృహిణులుగా నుండిరి, వారి భక్తిని బరీక్షించుటకు భగవంతుఁడు వారిభర్తలను వ్యతిరిక్తుల నొనర్చెను. వీరు రాండ్రగుటచే వారి భక్తిని మానక శాశ్వతయశము నొందిరి.

సులభ:—భారత శాంతిపర్వమునం దీమె కథగలదు, ఈమె వాదమున జనకుని మెప్పించినది. తఱిగొండ వెంగమ్మ వింతతువుగా నుండియు భక్తురాలై పలువురచే నిందఁబడియు సిద్ధిం బ్రసిద్ధింగన్న యాంధ్రయోగిని.

18. స్త్రీలను బురుషులను సమానముగాఁ గని పెంచువారలు స్త్రీలు. అట్టిచో నేటి కాలమునఁ బ్రచారములో నున్న పురుషద్వేషము స్త్రీలకుఁ దగదనుట.

21. పురుషులయందు గంటె స్త్రీలయందు ధర్మదీక్ష దృఢతరంబై యుండు "విభుఁడు పతితుఁడైన వెలఁది పాతివ్రత్యమహిమఁ బుణ్యుఁజేసి మనుపవలయు" నను న్యాయమునఁ బురుషులను గూడ ధర్మమున నిలువఁబెట్టువారు స్త్రీలు. పిల్లలను బెంచుట, తలకట్టుఁ బెంచుట, ధర్మమును బెంచుట, తులసి మొదలగు పావన వృక్షములు, మల్లె మొదలగు లతలు పెంచుట స్త్రీలకు సహజము. నేటి తెగువలు సాహసములు వారిని కోతులఁజేసెను. వికారపుఁ జేష్టలు చేయుదానిఁగాఁజేసెను. 'నిఘంటువులో కోతి యన వారి యను నర్థమున్నది. ఆ పదము నేటివారి కుపయోగపడుటకై నిర్మింపఁబడినదని పరిహాసోక్తి.

21. అధర్మంబైన మార్గంబులన్ – ధర్మవ్యతిరేకము లయినవి. అనఁగాఁ గాని కోర్కెలు–అవస్థల్ మాటిఁగా– సమిష్టి కుటుంబములు చాలవఱకు నేటికాలమున నంతరించుటచే ననాథలైన స్త్రీలు జీవనార్థము శ్వవృత్తిలోనికి దిగవలసి వచ్చుచున్నది. ఆపద్ధర్మమున వారీమణులు లే వృత్తి నవలంబించినను, దమయంతి, ద్రౌపది పండిత [illegible] మొదలగు వారివలెఁ దమతమ శీలములను గాపాడుకొనవలయు నని సూచన.

23. సత్య శౌచాది గుణములు లేకయే యట్టి చదువులు వ్యర్థము అనుట.

24. పతివ్రతలగు సతీమణులు తమ గుణములచే లీలలచేఁ గాంతుల సంతోష పెట్టుచు సమయము గని పెట్టి ధర్మోపదేశముఁ జేయుదురనుట. అట్టి నేర్పు సిద్ధమగుటచేఁ గావ్యములు కాంతలవలె ధర్మము నుపదేశించు నను యశము కలిగినది.

26. కవయిత్రీమణి సన్మానము జరపిన వర్ధమానసంఘము (Progressive Union) [illegible]నగరమున నధివసించి తత్కాలమందుఁగూడ రు 116-0-0 లచే నా యనుమతి [illegible]ించిన వారు కోటాల పట్టాభిరామరెడ్డిగారు. ఈ పద్యమున వారి ఆశీర్వాద మున్నది

గురుజయంతి 1935.

(పుట 13) ౧. శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహా విద్యాపీఠమున నొసంగఁబడిన సత్కృతానందనాథ పారితోషికము [illegible]మున బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారికి సమర్పింపఁబడినది. [illegible] నన్నయభట్టారకుండు శ్రీపాదవారియింటఁ గృష్ణమూర్తి యను నామధేయముతో జన్మించి మొదటి పుట్టువునఁ [illegible] భారతము [illegible] పూర్తి గావించెనని భావము.

[illegible] శ్రీపాదకృష్ణ [illegible] ఆంధ్రభారత [illegible]

3. భారతరచన ప్రాణము తీయునని ప్రవాదము. శ్రీపాద కృష్ణమూర్తికవి తాను బ్రతికినను కొడుకును బలినియ్యక తప్పినదికాదు. గజారోహణాది ఘనగౌరవముల నొందిన మహాకవులుగూడ శ్రీకృష్ణకవి పాదసేవకులే, అనఁగా శిష్యులే.

౬. శక్తిలేక నూటపదియారు లిచ్చుట గాని కోటికోట్లకైన మీరు తగుదురు. ఇది కనకార్చనముగా మీరు భావింపఁ దగునని భావము. కనకాంబ యను పేరు గల్గిన కవయిత్రిమణి గావించు నర్చనము కనకార్చనముగా మీరు గ్రహింపవలె నని భావము.

శ్రీ గురు జయంతి 1936.

(పుట 14)

రెండవ యమృతానందనాథ పారితోషికము బ్రహ్మశ్రీ అమ్నాయార్థవాచస్పతి వడలి లక్ష్మీనారాయణశాస్త్రిగారు పొందిరి. వీరు పిఠాపురసంస్థానమందలి విద్వాంసులు. ఈ సభకు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రుల వారధ్యక్షత వహించిరి. ఆరుమొగములు గలిగిన కుమారస్వామి తన యైదుమోములను నెమ్మిని అనఁగా తన వాహనమైన నెమలిని విడచివచ్చి శ్రీ లక్ష్మీనారాయణశాస్త్రిగారి రూపమును ధరించి వేదార్థము చెప్పినట్లుండెనని తాత్పర్యము. అధ్యక్షులు కృష్ణమూర్తిశాస్త్రిగారు కృష్ణనామమును ధరించిన వేదవ్యాసుఁడే యగుటచే భారతమంతయు సమగ్రముగ రచియింపఁ గల్గెనని భావము.

౫. కృష్ణుఁడనగా వాసుదేవుఁడు. కృష్ణుఁడనఁగా కృష్ణద్వైపాయనుండగు వ్యాసుండు. కృష్ణుఁడనఁగా శ్రీపాద కృష్ణమూర్తికవి. గీతలు రచించిన వాఁడొకఁడు, గీర్వాణ భారతమును బొందుపఱచిన వాఁడొకఁడు, ఆంధ్రభారతమును బొందుపఱచినవాఁడు మఱొకఁడుగ గన్పట్టుచున్నను కృష్ణుఁడొకఁడే యిన్ని రూపములు ధరించెనని సూచన.

పద్య కుసుమాంజలి

(16 పుట) ౧. శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠము నమృతానందనాథ స్వామివారు స్థాపించిరి. వీరే కవయిత్రికి బ్రహ్మవిద్యాగురువులు. పీఠము యొక్క కృత్యము క్రింది పద్యములలో వివరింపఁబడినది.

3. వేంకటేశపంచాయతనము. ఆదిత్యుఁడు, అంబిక, విష్ణుఁడు, గణనాథుఁడు, మహేశ్వరుఁడు- వీరు పంచాయతన దేవతలు - ఇందు వేంకటేశ్వరుఁడు విష్ణువుగాఁ బ్రధాన దైవతముగాఁ బ్రతిదినము-త్రికాలముల నర్చింపఁబడును. ఇతర దైవతముల కొక్కొక్క సహస్రనామార్చనము తత్తన్మంత్రానుష్ఠాన పూర్వకంబుగఁ గావింపఁబడును. ఆర్ద్రచిత్తముల భక్తిరసము నిండిన డెందములతో మోక్ష మర్థించు భక్తులు సలిపెద రనుట.

౫. సంపుసూరి—పామరసమూహమును గూర్చుకొని యెట్టి యధర్మ ప్రచారమున కైనను చాలుపడి యల్లరిపడి విచారపడనేల? ఈ జగమెల్లఁ దదధీనము. తత్తనఁగా బ్రహ్మము "మనుజులు సేయనెవ్వరు సమస్తము నీశ్వరునాజ్ఞ చెల్లెడుఁగా", అని విశ్వసించుట, తరించుటకు మార్గము.

౬. వినోదాలకు వింతలకుఁ బరమార్థము లభింపదు. వాక్కుఁగట్టి—మౌనము ధరించి, ఈ కాలపు టుద్యమములు పరిహాసపాత్రములు ఉభయభ్రష్టత్వ సంప్రాప్తి హేతుకములు, వ్యవహారమున లాభమును, బరమార్థమున మోక్షమును సంపాదింపలేని యడావుడులు.

౭. వేత్తల్ విత్తులు – అనఁగా జ్ఞానబీజములు పండితులవలననే పండి విజ్ఞానఫలము నిచ్చును. ధర్మరహితమైన భాగ్యము దౌర్భాగ్యమే యగును. కావుననే భాగ్యవంతులైన నవనాగరికులు కత్తులుకత్తులు కలుపుకొని పోరాడి చచ్చుచున్నారు.

౮. ఇక్కడ వేమె చిక్కనని = ఇక్కడ భరతఖండమున సర్వసమన్వయము కాంతి చిక్కనని.

౯. నవీన శాస్త్రము – సంశయాత్మకమైన పాశ్చాత్య ప్రకృతిశాస్త్రము – ఋషుల సిద్ధాంతములు – సార్వకాలికములు – భవతారకములు.

౧౦. నేటివారికి గ్రహణశక్తి కొంత యున్నట్టున్నను ధారణశక్తి పూర్ణముగా లోపించినది, వేదశాస్త్రపాఠకుల కున్న ధారణ – జ్ఞాపకశక్తి ఆంగ్లేయ శాస్త్ర పాఠకులకు లేదు. ఆసువారము – ప్రాణపంచకము నిల్పుటయె భారమైనది. స్వప్రజ్ఞ లేమియును లేవు. ఈపద్యమున నిట్లు సవరించుకొనునది. సువస్తు వౌగదా! భారమౌ నేటివారి కసువారము నిల్ప ననారతంబహో.

౧౧. అసచ్ఛాస్త్రిల్ – నాస్తిక శాస్త్రవాదులు ఛత్రముదాల్చి – జయోన్నతులఁబొంది – వీరు భక్తిగలవారియొక్క విశ్వాసమును ఖండింతురు. వీరికిఁ బామర తుష్టియే పుష్టి.

౧౨,౧౩. దేవునితోడ వేదము–నిగమముఁ బుట్టెననఁగా ననాదియనుట• మతిలేని దేశములనఁగా నిత్యానిత్యవస్తువివేకములేని దేశములు, దేవుని సమాన విభూతివి గాంచిరి. అహంబ్రహ్మాస్మి–తత్త్వమసి మొదలగు మహావాక్యముల యనుభవముగలవారై కర్తుమకర్తు మన్యథా కర్తుం సమర్థాః' అనునట్లు షడ్గుణైశ్వర్య సంపన్నులై భగవంతునితో సమానులైయుండిరి. ఉన్నతభావములందును యోగాది సిద్ధులచేఁ గలిగిన ప్రభావమునందు నార్యులే యందఱికంటె ముందుగాఁ బరిపూర్ణులైనారు. ప్రపంచము – లోపల భరతఖండముగాక తక్కిన మ్లేచ్ఛదేశములు నిద్రలేచి – నాగరికులై [illegible] త్రికాలాబాధ్యము, అనఁగా మారునదికాదు. ఎల్లయెడకి [illegible] సిద్ధాంతములు. తఱుచు మారు స్వభావము గలవియనుట.

౧౫, ౧౬. ప్రాణములు కంఠగతము లగుచుండినను యవనభాష - మ్లేచ్ఛ భాష యుచ్చరింపఁగూడదని శాస్త్రముండినను, వైదయోగిముఖ్య యవనులు మన దేశమునకు వచ్చి పాలకులైనప్పుడు వారి భాష రాకపోవుట వ్యవహారమునకు హానియని కొంత వఱకు మ్లేచ్ఛభాషయు నేర్చుకొనుటకు ప్రారంభమునైన యప్పకవియు ననుమతి యిచ్చినాఁడు.

"క్షితి మ్లేచ్ఛభాష శ్రుతి గర్హితమగు నట్లయిన విధింత్రిని దానిన్
మతిఁ గోసి విడువఁగూడదు, సతతము వ్యవహారహాని సంధిలకతనన్."

ఆంధ్రకవితా పితామహుండు అల్లసాని పెద్దన మొదలు శిష్ఠు కృష్ణమూర్తికవి పండితాఖండలుని వఱకుఁ బారసీక భాషలు తమ కవిత్వమునందు వాడుటకూడ నప్పకవిమతము సమ్మతించునే కాని యవనభాషలో విశేషముగాని పరమార్థముగాని యున్నదని కాదు.

నేటి కాలమున భారతీయు లల్పసత్త్వులగుటచే యవనభాషను వ్యవహారమునకు మాత్రము వాడక యందే స్వర్గము, మోక్షము నున్న వనుకొని పాశ్చాత్య భాషతోఁ బాటు భావములు పద్ధతులు నలవఱచుకొని కొంపలు ముంచుకొనుచున్నారు.

౧౫. పద్యమునఁ బాఠభేదము.

"ప్రాణమ్ములు పోవునట్టి తఱిణమ్మున నేఁ బరభాష లన్నిషేధమ్మొనరింపె."

౧౭. మను లంద అనుభవించిన యానంద మంతట పండిగ నిండియున్నది. ప్రాణము లనిత్యములు గాన గురుదేవతోపాసనాదులు మాని వట్టిమాటల మఱిగినఁ బ్రమాదము.

(18 పుట)

౧౬ వ పద్యము- "స్వేచ్ఛాసముద్భవ దుస్తంత్రములందు మార్చి" అని చదువ వలయును.

౨౦. బాల్యమున మనసు పూర్ణము- అనఁగా శుద్ధము. కపటములేనిది. భౌతిక శరీరపుష్టి స్వల్పము. వయస్సు వచ్చినకొలఁది దేహమున రక్తమాంసాదులు వృద్ధియై బలుపేర్పడును గాని మనశ్శాంతికిఁ గొఱంత కల్గును. అనఁగా నరిషడ్వర్గమునకు మనస్సులోఁ దావు స్థిరపడి యశాంతి ప్రబలి మొదటి చిత్తవిశ్రాంతికి క్షైణ్యము కల్గును. భారతవర్షము తొలుదొల్త సర్వసంపత్సమృద్ధమైయుండి రాను రాను భౌతిక పుష్టి సన్నగిలి మానసికశాస్త్రము లేక ఆత్మశాస్త్రము ప్రాధాన్యము వహింపఁ బ్రమోదనిలయమైనది. నేటి నవనాగరికు లీ విషయము గ్రహింపనేరక యది దుస్థితి యని కలఁగుచున్నారు. ఆత్మపరిపూర్ణత లేక మాంస మీమాంస మాత్రి మొనరించు పాశ్చాత్యదేశములు పెరుగుచున్నవి. వాని యీ పెరుగుట కండలు పెరుగుట వంటిదే యని తెలియునది. పాఠాంతరము- "బాలత్వంబునఁ జిత్త మచ్ఛమగుఁ గాపట్యంబు లేకుండు. ప్రాచి - ప్రాగ్దేశము - భారతఖండము.

౨౧. పౌండ్రకవాసుదేవులు-వేషధారులు-పురాణప్రసిద్ధుఁడు నాఁడు వాసుదేవునివలె శంఖ చక్రములు ధరించుచుఁ దానును వాసుదేవుఁడ నైతి నని విఱ్ఱవీగుచుఁ బరాభూతుఁ డయ్యెను. పండితబ్రువు లిట్టివారే.

౨౨. కలఁచెక్క గలిరెంటిని – కలిపురుషుఁడు రాజులు పాలింపఁదగిన స్థూలధర్మమును, గురువులు పాలింపఁదగిన సూక్ష్మధర్మమును రెంటిని జీర్ణాపహ చేసెనని తెలియునది.

౨౩. ఏమెుసరింప నేమియగు . నవీనసంస్కారు లేమిచేసినను నిష్ప్రయోజన మనుట. ప్రపంచములో భారతీయులే తప్ప మఱి యే జాతివారును వన్నెకెక్కలేని కళలయందును శిల్పములందుఁ దత్త్వజ్ఞానమునందు మనకు నాఁడెము నిల్పఁబెట్టుటయే తగినపని.

౨౪. ధర్మతత్త్వముఁ దెల్పు పెద్దలను గొలువక చిన్నలగువారు పెద్ద వేసములు వేయుచుఁ దమ కలవడిన దురాచారములను ఖండింపలేని యెద్దెగుంపును సభాభవనము లందుఁగాక పశువులనువలె దొడ్లయందు నిల్పఁబెట్టి "కల్పములేని జల్పముల" వేదశాస్త్రప్రమాణములేక మనసునకుఁ దోఁచిన ట్లెల్లఁ బ్రసంగింపుచు జట్టుగట్టుకొని నీచమగు సిద్ధులకై ప్రయత్నింతురు.

పోటీలఁబడి యొకరినొకరు నిందించుకొనుచు మందిని గట్టుకొనుచు బురసాలు శాది సంఘములలో సభ్యత్వమునకై ప్రయత్నించుటవంటి స్వల్పసిద్ధు లిందు సూచింపఁబడినవి.

౨౫. ప్రపంచమున కంతకు నుపదేశము చేయఁదగిన వారిలో మొదటివా రాంగిలేయు లని వారి వేషభాషల నవలంబించిరి. వారి తరువాత బెంగాలీయులఁ జూచి వారి ననుకరించిరి. జాతి దొరలవలె లాగులు చొక్కాలు దొడిగి టోపీలు పెట్టుకొనుట కొంతకాలము, బెంగాలీబాబులవలె ధోవతులు గట్టుకొని చొక్కాలు దొడిగి జుట్టుఁ గత్తిరించుకొని యుత్తరీయములు లేకుండఁ దిరుగుటతోఁ గొన్నాళ్ళు గడచినవి. సంస్కృతాంధ్ర గ్రంథములు [illegible] యాంగ్ల గ్రంథములు చదువుటతోఁ గొన్నాళ్ళు, బంగాళి గ్రంథము [illegible] కనువదించి [illegible]తోఁ గొన్నాళ్ళు నడచి [illegible] వారికి [illegible] గ్రంథములు [illegible] [illegible]

౨౬. [illegible] సంస్కృతమునఁ బురాణము[illegible]యు వ్రాయఁ [illegible] ననుసరించినదని నన్నయాదులు త్రిలింగభాషలో గ్రంథ[illegible] నేటివా రదియు దెలియలేక గ్రాంథికభాషలయందు ద్వేష[illegible]లవారై గ్రామ్యవాదమును జేయుచున్నారు.

౨౯. నన్నయభట్టు ఆంధ్రశబ్దానుశాసనుఁడు. ఆంధ్రవ్యాకరణము సంస్కృతమున వ్రాసినవాఁడు. బాలవ్యాకరణకర్త తెలుఁగునఁ దెలుఁగు వ్యాకరణము వ్రాసినవాఁడు. నన్నయ మొదలు చిన్నయ వరకు కాలపరిమితి 800 (ఎనిమిదివందల) ఏండ్లు. ఈమధ్యకాలము వారు నియమవంతులై యుండిరి. ఇటీవల వారు కట్టుబాటులు తొలఁగించుచున్నారు.

౩౦. ఆచారమునందు విధినిషేధములను బ్రహ్మభావసంపన్నులైనవా రతిక్రమించి నట్లే నిరంకుశులైన మహాకవులు ఋషికల్పు లౌటచేసి వ్యాకరణపు హద్దులను దాటినను నవి సహృదయులు లోపముగఁ గాక యోగ్యము లని శిరసావహింతురు. “రసో వై సః” అను శ్రుతివాక్యముఁబట్టి తమ మహాకావ్యములయందు బ్రహ్మానందరసమును బ్రతిపాదించుటచేఁ దద్రసలుబ్ధులైన పండితులెల్లరుఁ బరమానంద మనుభవించిరి. నిస్సారమగు తొక్కుడుగడ్డి హెంకముగ మోపులు కట్టినట్లు సారవిహీనమైన రచనలను జూడఁ జక్కనగు పుస్తకములుగఁ గుట్టి కట్టి సభలలోఁ బ్రకటించుట పామరతుష్టికే గాని సాధుసమ్మతము కానోపదు.

అమృతానందనాథ పారితోషిక ప్రదానము.

(పుట ౨౧)

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యా పీఠస్థాపనాచార్యులును దమతు గురువర్యులును నగు శ్రీమదమృతానందనాథస్వామివారి పేరుతో నమృతానందనాథ పారితోషికమును గవయిత్రీమణి త్రిలింగదేశమునం దుత్తములైన పండితప్రకాండులకు సగౌరవముగ సమర్పించుట కేర్పాటుచేసిరి. ఆంధ్రదేశ పండితవీరులైనవా రందఱు నీ పారితోషికముచే బహూకరింపఁబడినవారే. వివరము లాయాపండితుల ప్రశంస సమయములందుఁ గాననగును.

విజయవాడ శాఖ

పద్యము ౧ - ఫణీంద్రకలాపు- త్రిలింగపీఠము నాగభూషణ గురువరేణ్యునిచే స్థాపింపఁబడిన పీఠము, పరాశక్తియగు దుర్గ బెజవాడలో స్థాపించె ననుట.

౨. ఆనాఁడె శ్రీకృష్ణభారతకర్త యగు శ్రీపాదకృష్ణ కవిసార్వభౌముఁడు శ్రీత్రిలింగపీఠమువారి ప్రోత్సాహమున విజయవాడపౌరులచే రు 1116-0-0 సన్మానము పొంది యేనుఁగునెక్కి యూరేగివచ్చి యేతత్త్రిలింగ మహావిద్యాపీఠమును మిక్కిలి ప్రశంసించెను.

౩. కవులు కవులను సన్మానించుట సోమయాజినాఁడు కృష్ణరాయలనాఁడు నుండె నని వినుటయేకాని కవిపండితభూయిష్ఠమైన త్రిలింగపీఠము వా రా ఘన కార్యము నిర్వహించుట యీనాటి కనన్యసాధారణముగ నున్నది.

శ్రీ గురు జయంతి 1937.

పుట ౨౨ స్వాగతము పొందిన దెందుకూరి నరసింహశాస్త్రిగారు శ్రీపాద లక్ష్మీనరసింహశాస్త్రిగారును (శ్రీ పిఠాపురం మహారాజావారి ఆస్థాన పండితులు.)

దెందుకూరువారు మైసూరుదేశము వెళ్లి వేదాంతశాస్త్రమును సమగ్రముగ సాధించి యాంధ్రదేశమునకు వచ్చి విద్వాంసులలో నుత్తమ ప్రచారము గావించిరి. శ్రీపాదవారు తర్కశాస్త్రమందు గడుంగడు ప్రసిద్ధి వహించిరి. ఈ త్రిలింగపీఠము వారు గురుజయంతికి బూర్వమీ పండిత ద్వితయమునకు జెన్నపురిలో మహాస్వాగత మొసంగిరి. ఆ సభకు ఆంధ్ర ప్రముఖులు ధర్మరత్న బిరుదాంకితులు ఉన్నత రాజోద్యోగులు నగు మహారాజశ్రీ రావుబహద్దూరు మంత్రిప్రగడ నరసింహాం పంతులు గారధ్యక్షత వహించిరి. ఈ పండితద్వితయమువలెనున్న "మహామహోపాధ్యాయ" తాతా సుబ్బరాయశాస్త్రి గారికిని కవయిత్రియగు శ్రీమతి కాంచనపల్లి కనకమ్మ గారు "అమృతానందనాథపారితోషికములచే" గురుజయంతినాడు సన్మానించిరి. చెన్నపురి రాజధానియగు మదరాసు పట్టణమున జరిగిననాటి మహాసభ మహారాజాధి రాజులతో న్యాయాధిపతులతో బురప్రముఖులతో నిండియుండి దేవేంద్రుని సభవలెం గన్పట్టెను.

పుట ౨౮ — ౧౦, ౧౧, ౧౨ పద్యములందు ఏ విద్వాంసులకు ముప్పురకు త్రిలింగపీఠమువారిచే నియ్యంబడిన బిరుదములు వర్ణింపంబడినవి.

దెందుకూరువారికి — వేదాంత సార్వభౌమ అనియు
శ్రీపాదవారికి — తార్కిక చక్రవర్తి అనియు
తాతావారికి — వైయాకరణ సమ్రాట్టు అనియు
బిరుదు లొసంగంబడినవి.

(పుట ౨౮ పద్యము ౧౪)

"తనమది పంకతయంబుదుప" ఈ పద్యమునందలి భావము కవయిత్రిచే రచింపం బడిన హంసవిజయ నాటకమున ద్వితీయాంకమున విద్యాగోష్ఠిలోం జక్కగ వివరింపం బడినది.

శ్రీ గురుజయంతి 1938.

(పుట ౨౯ పద్యము ౧)

"గురుప్రకాశయేత్" — గురుమూర్తియొక్క ఖ్యాతిని బ్రకటించుట శిష్యుల ధర్మము కావున నస్మద్గురువర్యుల సుగుణస్తోమమును బండితులు వినునట్లు వర్ణించెద ననుట,

పద్యము ౨. ఆశ్రయించిన శిష్యులను దిద్ది తీర్చిన వారికి దత్త్వము తెలుపుటకును గృతజ్ఞులైన [illegible] గౌరవముల్లు "సభాపూజ, అమృతానందనాథ పారితోషిక [illegible] మున్నగు సత్కారముల ద్వారా నిలుపుటకును అస్మద్గురువర్యులచే న [illegible] స్థాపింపబడినది.

[illegible] శ్రీ [illegible] శ్రీ [illegible] లైన శ్రీ శంకర [illegible]

౫. "శ్రుతేరివార్థం స్మృతి రన్వగచ్ఛత్" – శ్రుతియనఁగా వేదము. స్మృతి యనఁగా మనువు పరాశరుఁడు మొదలగువారిచే రచింపఁబడిన ధర్మశాస్త్రములు.

వేదములయొక్క యర్థములు ధర్మశాస్త్రములు ప్రచారము చేసినట్లుగా మేమును మతత్రయవ్యాసులకు నమస్కరించితిమి వారి యాశయమును దేశమునందుఁ బ్రచారించుట కనేక మార్గముల నవలంబించుచున్నాము.

పద్యము ౯. పాశ్చాత్య వ్యామోహమునఁ గన్నులు కప్పఁబడి ధర్మమార్గము తెలియంగకున్నారు. ఎదురుగాలికిఁ బోవువారికి వెనుకనుండి పిలిచినవారి కేక వినబడ నట్లుగా నవనాగరకత యను పడమటిగాలి కెదురుపోవువారికిఁ బూర్వులు చెప్పిన మాటలు చెవికెక్కుటలేదు. పుణ్య పాప విచారము లేకుండఁ బొట్టనింపుటయుఁ బ్రొద్దు గడపుటయు నొనర్చుచున్నారు. విషయాహమునఁ దృష్ణచే నోరెండిపోగా నొక్క చుక్కయైన బోధామృత వర్షము లభించుటలేదు. వాడిపోయిన శాస్త్రములను తోఁటలను మంచిమొక్కలను కాపాడుట యెట్లో కదా?

౧౧ ప – సద్యోనిర్వృతి = వెంటనే యానందము కల్గునట్లు. అర్వాచీనుల = నేటివారల మదిలోని దురభిప్రాయములు మాఱునట్లుగాఁ బండితులు సంతసించునట్లుగా.

పౌర్వాపర్యము = వెనుకముందులు చూచి గ్రంథమును చెప్పితిననుట.

౨౫ ప – ఘనాఘనాంతరాళములు మాఱుమ్రోగిన శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగార్ల విద్యావివాదమిందు సూచితమైనది. మీయంతట మీరు శమింపవలయునే కాని యొరులు మీకుఁ జెప్పఁగలవారు లేరనుట.

౨౭ ప – బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారి సాన్నిధ్యమున బాలకులు కూడ కవిత్వము చెప్పుట ప్రసిద్ధము. వారి దర్శన ప్రభావముచేతను వారి గ్రంథపఠనముచేతను పలువురు పద్యములు చెప్పువారైరి. ఇట్టి ఏకలవ్య శిష్యులు మాకెందఱో కలరని శ్రీ వేంకటశాస్త్రిగారనుచుందురు.
(పుట ౨౯)

గురుజయంతి 1939.

(పుట 29)

పద్యము ౧ – నైమిశారణ్య వృత్తాంతము దేవీభాగవత ప్రసిద్ధమిందు సూచితము. బ్రహ్మ మనోమయమైన చక్రమొకదానిని దేవతలకిచ్చి యది దొలుపుకొనుచుఁ బోఁగాఁ బోగా నది యెందుండి పడిపోవునో యది సత్రయాగము సలుపుట కుచితమైన చోటు. మానస చక్రము విశీర్ణమగుట యనఁగా మనోవృత్తులు నశించుట. అచ్చోట సత్రయాగము సలిపిరి. అట్లే మేమును శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ పీఠమును బ్రతిష్ఠించుటకై మానస చక్రము నక్కడక్కడఁ దిరుపతి, తుంబూరు (సువర్ణముఖరీతీరము, నెల్లూరు మండలము) కోదూరు (విరజానదీతీరము

కడపజిల్లా) చెన్నపురి మొదలైన చోటులం ద్రిప్పి కడ కీ విజయవాడయందు మనస్సు అయించుటచే నిక్కడం బ్రతిష్ఠచేసినామని యర్థము.

"ఈ స్థానము కృష్ణనామమునం దా విజయం బిడు" ఈ కృష్ణానదీతీరము, కృష్ణామండలము కృష్ణభూషణగురువులకు జన్మస్థానము, కవయిత్రికి జన్మభూమి, గుంటూరీ నాఁడు ప్రత్యేకముగా వ్యవహరింపఁ బడుచున్న ను నదియుం దొలుతం గృష్ణా మండలాంతర్గతమే. శ్రీలింగ పీఠ ప్రధాన భక్తులకును జన్మభూమి. కృష్ణుఁడనఁగా విజయుం డను నామాంతరముగల వాఁడిచటం దప మొనరించి పాశుపతాస్త్రముం బడయుటచే నిది విజయవాడయై సకల ధర్మోద్యమములకు విజయము నొసంగునది యగుటచే నో మనము లిక్కడ నిల్పినవి. కావునం ద్రిలింగ పీఠము నిందే నిల్పితి మని యర్థము.

౨. శ్రీ తిరుమలకొండ మీదనున్న శ్రీనివాసమూర్తిని సద్గురుమూర్తి యను కల్ప వృత్తమున కంటుగట్టి యాశాఖను శ్రీత్రిలింగ పీఠ మను కుండలోనికి దించి స్థలాంతర ము దానిఁగాపాడుకొనుచు వచ్చి యీ విజయవాడ యనుకుదుటిలోఁ బ్రతిష్ఠించితిమి. (౩౦ వ పుట)

౩. ఏటికి రెండుమాటలుంన్, శుష్కప్రియము లెండుల కని యర్థము. ఇందలి రీతము 'శూన్యవాస్తము'లను లోకోక్తిని సూచించును.

౪. ద్విజోత్తములు = ద్విజులలో శ్రేష్ఠులు.

జంకి—"తేషాం నిత్యాభియుక్తానాం, యోగక్షేమం వహామ్యహమ్' అను భగవద్వచనమును నమ్మి స్వధర్మమున నుండుటకు జంకి.

౫. పాపులు—నాలుగు జాతులవారును వారివారి ధర్మమును వీడుట యను పాప మొనర్చిరే యున్నారు. ధనమే ప్రధానముగా నెంచుచున్నారు.

౬. దుర్మాత్రులు భరతఖండములోని మంచి భావముల నెఱుంగక పాశ్చాత్య నాగరికతలనం గలిగిన దుష్టభావములవారు, లోకమును దమదారికే త్రిప్పు యత్నించు చున్నారు. అట్టిలో ననహ్యపడు ధీరులకుం బండితులకు దేవుఁడే దిక్కు. సంఘము, తెలిసిన పండితులను గౌరవింపదనుట.

౩౧ వ పుట,

౭. శ్వపచవృత్తికి - మాల మాదిగలు చేయు వెట్టిపనివంటి మానరహితమైన కార్యములకొలకు భేదము పెట్టుకొని కలిపింపరాదు.

౧౦. పరవస్తువారు పెద్దపండితులు. ఆచార్యపురుషులు. వారిలో రంగాచార్యులు [illegible] లిక్కి త్రిగాంచిరి. "[illegible]వాన్ ఆచార్యః" అను బిరుదము వారికిం జెల్లినది. [illegible]ములోఁ బరవస్తువారి పుస్తకభాండారము అర్షపుస్తకభాండాగారము, [illegible]ంచినది. ఆ పరవస్తువారి వంశమందును రామానుజస్వామిగా రవ్వృతా

(౩౧వ పుట ౧౭వ పద్యము ౧౯వ పద్యము)

ఇందు వర్ణింపఁబడినవారు శ్రీ తెనాలివాస్తవ్యులు బ్రహ్మశ్రీ శ్రీరంగం బాల సుబ్రహ్మణ్య అయ్యరుగారు. వీరు శ్రీశృంగేరి శ్రీవిద్యోపాసకులగు నృసింహ భారతీస్వాములవారి శిష్యులగు శ్రీ కాశీ ముదాశివశాస్త్రిగారి శిష్యులు. గురువాజ్ఞ శిరసావహించి శ్రీశంకర భగవత్పాదాచార్యులవారి గ్రంథము లన్నియు సమగ్రముగా నచ్చువేయించిరి. ఇంకను దక్షిణదేశమునఁగల యమూల్యమగు సంస్కృత గ్రంథముల నెన్నిటి నచ్చువేయించిరి. శ్రీరంగపట్టణమందు వీరొక శంకరమందిరమును స్థాపించి యందు శ్రీ శంకరులవారియొక్కయు, తమ గురువగు శ్రీ నృసింహ భారతీస్వామివారి యొక్కయు, శ్రీ మహాత్రిపురసుందరి అమ్మవారియొక్కయు శిలావిగ్రహము మనోహరముగా నొక విమానమునఁ బ్రతిష్ఠించిరి.

శ్రీ అమృతానందనాథ గురుజయంతిలో నొకనాటి సభకు వీ రధ్యక్షులుగా వరింపఁబడి యమృతానందనాథ వారితోషికముచేఁ బూజింపఁబడిరి.

౧౮ పద్యము. బ్రహ్మశ్రీ వావిలాల శివావధానులవారు త్రిలింగదేశమునఁ బ్రసిద్ధులు. కవయిత్రియందును వారి గ్రంథములయందు హెచ్చు గౌరవముగలవారు. వీ రాంగ్లాంధ్ర సంస్కృతములయం దపార ప్రజ్ఞగలవారు. శ్రీ శివ్యాసిన్యాచరిత్ర. బ్రహ్మసూత్రసారము మొదలగు గ్రంథము లనేకములు రచించియున్నారు.

౧౯ పద్యము. శ్రీ రామచంద్రారెడ్డిగారు బెజవాడ వంశసంభూతులు. కవయిత్రియందుఁ గవయిత్రి గ్రంథములయందు మిక్కిలి సానుభూతికలవారు. కవయిత్రి గ్రంథములను నెల్లూరుమండలమునఁ బ్రచారముగావించిరి. ఈ గురుజయంతినాఁడు ప్రత్యేకముగ నెల్లూరునుండివచ్చి శ్రీ త్రిలింగపీఠమును బ్రశంసించిరి. శ్రీ రామచంద్రారెడ్డిగారు జమీందారులు. శాసన సభాధ్యక్షులు. ఆంగ్లమునం దాంధ్రభాషయందుఁ బారంగతులు. కవులు, నాటక కళాకోవిదులు. సంస్కృత సాహిత్య రసాస్వాదన లాలసులు. అట్టివారు గుణగ్రహణ పారీణులు, ధీరులు పూనుకొన్నచో నార్యవిజ్ఞాన బీజములు తప్పక నిల్చునని కవయిత్రి యాశయము.

గు రు జ య ం తి 1940.

(౩౨ పుట)

పద్యము ౧ - శ్రీ విజయవాడ కనకదుర్గ సువర్ణవృష్టి కురిపించినదని పెద్దలందురు. ఆ తల్లి యనుగ్రహమువలన శ్రీ త్రిలింగ పీఠముద్వారా ధర్మప్రచారమయి పండితులకుఁ దుష్టి, పుష్టి ధర్మము, తపము, నైహికమున కుపయోగపడు కనకవర్షము నాముష్మికమునకు సుధావృష్టి బ్రహ్మానందామృత వృష్టియులభించుఁగావుత మనిభావము

పద్యము ౨- "సకలాంధ్ర భూమి కిదియాకర గుండియ" కళలతోఁ గూడిన వారు సకలులు, పండితులు, పండిత రంగమున కీ పీఠము గుండియ యనగా హృదయము, ఉత్తమపండితులయొక్క యాశయము లిందుఁ గానఁబడు ననుట.

పద్యము 3 – కీ. శే. బ్రహ్మశ్రీ మల్లాది రామకృష్ణ చయనులుగారి జన్మస్థానము కృష్ణాతీరమందలి అమరావతి. వీరు మహీశూరు (మైసూరు) దేశమున బ్రహ్మశ్రీ సుందరశాస్త్రిగారి యొద్ద వేదాంత శాస్త్రము నేర్చినారు. ఉపన్యాస ధోరణిలోను గంభీరముగా మధురముగా సయుక్తికముగా భాష్య ప్రవచనము గావించుటలోను వీరగ్రగణ్యులు. శ్రీ త్రిలింగ మహా విద్యాపీఠమున నీ పండిత ప్రవరుడు తన చరమదశయందు పీఠమువారి యాదరణమున రెండు సంవత్సరము లవిచ్ఛిన్నముగ శ్రీపీఠసన్నిధిలో భాష్యప్రవచనము గావించిరి. వీరు నమ్మిన ధర్మమును ధీరతతో నాచరించి యెట్టి కష్టమైనను జంకక చివరవఱకు ధర్మలక్షణమునకు లక్ష్యభూతులై యుండిరి.

కర్మిష్ఠులు, చయనాంతము క్రతువులు గావించి సత్సంతానముఁ బడసి పుత్రుల నాంగ్లవిద్యల పాలుచేయక స్వధర్మ ప్రచారకులగు పండితులఁ గావించిరి.

ఆచారము, ప్రజ్ఞ, సాహిత్యము, తత్త్వజ్ఞానము, కర్మశ్రద్ధ ధర్మప్రచారము శ్రీరామ కృష్ణచయనులగారి యందు సమరసభావము పొంది మిక్కిలి ప్రకాశించినవి.

(పుట 38)

పద్యము ౮ శ్రీమతి గుడిపూడి ఇందుమతీ దేవి, మహారాజశ్రీ గుడిపూడి రామారావుగారి సతీమణి. ఆంధ్రపురంధ్రీ రత్నము. స్వస్థానవేష భాషలతో వెలుంగుచున్న విదుషీమణిని శ్రీ త్రిలింగ పీఠమువారు "కవయిత్రీమణి" యను బిరుదమిచ్చి సన్మానించు సందర్భమున శ్రీ కనకాంబగారు చెప్పిన పద్యమిది.

౯. పద్యము "పండితరాజ" రాజేశ్వరశాస్త్రిగారు. ఈ మహనీయులు కాశీ నగరమున సాంగవేద పాఠశాలకుఁ బ్రధానాచార్యులు. అమృతానంద నాథజయంతి కర్తృత్వముగా దయచేసిరి. జగత్పండితులగు నీ ధీరవరునకు శ్రీ త్రిలింగ పీఠమువారు "సర్వతంత్ర స్వతంత్ర" బిరుదము నొసంగి పూజించిరి. ఆ తరుణమున గురుభక్తాగ్రేసరులగు శ్రీ చుండూరు వెంకటరెడ్డిగారు శ్రీవారికి రెండు నూట పదారులు నొక రజత కుంభమును సమర్పించి యర్చించిరి. బెజవాడలో శ్రీమదమృతానందనాథ జయంతికి నీ సర్వతంత్ర స్వతంత్రులొసంగు గీర్వాణ భాషోపన్యాసములు వేలకొలది జనులు నాడు దినము లాకర్ణించి వాన కురియుచున్నను లెక్కసేయక శ్రీవారి వాఙ్మాధుర్యమును గ్రోలిరి.

ఆ మహాసభలో శ్రీ కనకాంబగారు శ్రీవారి యానందమునకై సంస్కృతమునఁ జెప్పిన శ్లోకమిది. శ్రీ కనకాంబగారి గీర్వాణకవిత్వ మతి మనోహరము. [illegible] శ్లోకము అందరు [illegible]యందొప్పారు. కీ. శే. [illegible] గుడిపూడి కుప్పుస్వామయ్యగారు కవయిత్రి సంస్కృత కవిత్వము విని [illegible].

...ండమరైయ భూలదండలో

... వి. వెల్లటు. కీ. (...)

౯. శ్రీశైలము "శ్రీశైలశిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే", శేషశైలము తిరుపతికొండ "కలౌ వేంకటనాయకః" అని ప్రసిద్ధిగాంచిన వేంకటేశ్వరునికి నివాసము. కృష్ణా గోదావరీ నదులును త్రిలింగ దేశమునందు భూతలమునందు పవిత్రమైన వని ప్రసిద్ధిం జెందినవి.

౧౦ పద్యము. కృష్ణరాయలు, త్యాగరాయలు, పండితరాయలును త్రిలింగ దేశమువారయ్యు లోకపూజ్యులు.

ఎల్లలోకములకు పూజ్యమైన వేదమునకు భాష్యమువ్రాసిన విద్యారణ్యులవా రుద్భవించుటచే నీ త్రిలింగ దేశ మగ్రగణ్యమైనది.

౧౧ పద్యము — సుగమము.

౧౨ పద్యము — రాజేశః = రాజేశ్వరశాస్త్రిగారు

ప్రాజ్ఞరాజేశః = పండితరాజుల శిష్యగుఁడు

సురేశ గురుసన్నిభః = ఇంద్రుని గురువగు బృహస్పతితో సమానుఁడు, సర్వతంత్ర స్వతంత్రుఁడు.

రాజరాజేశపూజితః = మహారాజాధిరాజులచేఁ బూజింపఁబడినవాఁడు.

రాజరాజు = కుబేరుఁడు, అతనివలె ఈశుఁడు సమర్థుఁడై చుండూరు వెంకట రెడ్డిగారిచే రెండు నూటపదారులచేఁ బూజింపఁబడినవాఁడని ధ్వని.

సాహిత్యస్థాపక దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు.

(౩౮ పుట)

నెల్లూరుమండలమున పెక్కేండ్లుగా ఖ్యాతి నార్జించియున్నారు. ఘనులు = వేదము వేంకటరాయశాస్త్రులవారు సుబ్రహ్మణ్యకవిగారి పద్యధోరణిఁజూచి సభాముఖమున వారి "నభినవతిక్కన"యని ప్రశంసించి రని ప్రతీతి.

(౩౯ పుట)

కవిపుత్రుఁడు = వీరిపుత్రుఁడు కవి - కవిగురుండు = వీరిశిష్యులు కవులనేకులు గలరు.

కృష్ణగురుమిత్రుండున్ = కృష్ణభూషణుం డను నామాంతరము గల యమృతానందనాథస్వామివారికి మిత్రుఁడు. వీరి పద్యములు గురుపరంపర వ్యాఖ్య చివర చూడనగును.

గురుజయంతి 1941.

గురుపరంపర

౧. నారాయణుఁడు బాలకుఁడై మఱ్ఱాకున బండియుండి పరాశక్తిచే "సర్వం ఖల్విదమేవాహం నాన్యదస్తి సనాతనమ్" అను నర్ధశ్లోకభాగవతము నుపదేశింపఁబడినట్లు దేవీభాగవతమునఁ బ్రసిద్ధము.

౨. బ్రహ్మ రెండవగురుఁడు. భాగవతమున ద్వితీయ స్కంధమునందుఁ బ్రసిద్ధమైన గాథ యిది. తామర తూఁ డరయలేక తనస్వరూప మెఱుంగలేక "తప తప" యను రెండుమాటలు వినంబడిన పిదప తపమొనరించి బ్రహ్మ వైకుంఠమును దర్శించి నట్లున్నది.

౩. సర్వ సంపత్ప్రదమగు వసిష్ఠుని హోమధేనువును విశ్వామిత్రుఁ డిమ్మని యడుగుటయు నందుల కతఁ డంగీకరింపక యుండుటయు, విశ్వామిత్రుఁడు తన క్షాత్త్రబలముతో వసిష్ఠునిఁ దాఁకి బలవంతముగా నా హోమధేనువును గొంపోవఁ గడంగియు నాతఁడు బ్రాహ్మణబలముముందుఁ దన క్షాత్త్రబలము చాలకపోవుట యెఱింగి చింత నొంది ఘోరతపం బొనరించి బ్రహ్మర్షియైన వృత్తాంతము పురాణప్రసిద్ధము.

౪. వసిష్ఠుని కుమారుఁడు శక్తి, శక్తి కొడుకు పరాశరుఁడు. పరాశరుని బాల్యమందే తండ్రి స్వర్గమున కేగెను. బాలుఁడు తనతండ్రి యేడని తల్లినడిగెను. నాయనా! అంతటి భాగ్యమా! నీ తండ్రి స్వర్గమునకుఁ బోయెనని యనెను. నేను నాతండ్రిని చూచి తీరవలెను. చూపెదవా లేదా? అని తల్లిని బాలుఁడు బలాత్కరించెను. నాయనా! నీవు నీతాత నడుగుము. అతఁ డేదేని యుపాయముఁ జెప్పు ననియెను. అంత పరాశరుఁడు తాతయొద్దఁ బంచాక్షరీ మహామంత్ర ముపదేశమయి దాని బలంబున దివికేగి తన తండ్రినిఁ జూచివచ్చెను. దివికిఁబోయిన తన్ను శరీరముతో వచ్చిచూడ శక్తిగలిగిన పరాశరుఁడను సుతుని గనిన శక్తి గలవాఁడు "శక్తి" యని యర్థము. ఈ శక్తి నాల్గవ యాచార్యుఁడు. ఆ పరాశక్తినామము కేవల మీరీతి ధరించినవాఁడు మఱియొక్క గురుఁడు లేఁడు.

(౩౭ పుట)

౫ పద్యము పల్లెపిల్ల సత్యవతి. ఈమె వసురాజు కూతురు. దైవయోగమున దాశరాజువింటఁ బెరుగుచుండెను. పరాశరమునీశ్వరుం డీ చిన్నదానియందుఁ దన తేజంబునుంచి వ్యాసునిఁ బుట్టించి యామె కన్యాత్వము దూషింపఁబడ కుండునట్లు వర మొసంగెను.

౬. కలిసియున్న వేదంబుల చిక్కులం విడఁదీసి నాలుగుగాఁ బంచెను. విభజించెనని యర్థము. పుత్త్రునికై తపమ్మొనర్చి వరంబుఁ గాంచి వ్యాసమహర్షి వివాహము లేకయే శుకునిఁ గుమారునిగాఁ బడసెను. శుకరూపము ధరించిన ఘృతాచి యను నప్సరసచ్చెకంటినిఁ జూచిన బాదరాయణునిమనస్సు చలించి రేతస్స్ఖలనముగాఁగా సంభవించె శుకుఁడని పురాణ ప్రసిద్ధము.

౭. సమాధినిష్ఠుఁడగు శమీకునిపై నలిగి యాతని మూఁపుపై భుజగశవంబుఁ జైచి [illegible] శృంగి వలన నేఁడు దినములలోఁ జచ్చునట్లు శపింపఁబడి ప్రాయోప [illegible] కై తపించు పరీక్షిన్నరేంద్రు ననుగ్రహించి శ్రీమద్భాగవతం బుపదేశించి [illegible] మోక్షసిద్ధి గలిగించిన మహామహిమాన్వితుఁడు శుకమహర్షి. లింగ [illegible] విడిచి [illegible] వేల్పుఁ జెలువలఁ [illegible] [illegible] రెండవ [illegible]

౮. శుకమహర్షికిఁ దరువాత గురుండు గౌడపాదాచార్యులవారు. వీరు గౌడపాదకారికలు రచించిరి.

౯. గోవిందయోగీంద్రు లెవ్వఁడు బాహ్యవిహారము చేసియెఱుంగరు. గుహాయందుండియు జగద్గురుం డగు శంకరునకు సంపూర్ణతత్త్వము నుపదేశించిన మహనీయుఁడు గోవిందయోగివిభుఁడు. "సర్వమూర్తిత్వ్యసదయోగిత్వం విభుత్వమ్", గుహను గూర్చుండియుఁ దన విభుత్వముచే లోకమంతయు నాకళింపఁగలవాఁడు గోవిందయోగి యనుట.

౧౦. శ్రీ శంకర భగవత్పాదులవారు దిగంతవిశ్రాంతయశోవంతులు. వారి మొదలు స్వగురుపర్యంత మగు నాచార్యపరంపర పూజ్యమైనది శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహా విద్యాపీఠస్థాపనాచార్య లగు నచ్యుతానందనాథస్వామి వారు కవయిత్రికి గురువులు.

౧౫ ప. ఆతతాయిగిరిజంభారాతి - శత్రువు లను కొండలకు దేవేంద్రునివంటి వాఁడనఁగా ఱెక్కలు కత్తిరించువాఁడు. వీరి ప్రతాపమున కోర్వలేక యనేకులు మాంత్రికులు వీరిపై ప్రయోగములు సేయుచుండెడివారు. వారి యభిచారములకుఁ బ్రత్యేక ప్రతిక్రియలు చేయనక్కఱలేక యేయొక మాఱొక జపమాల మంత్రించి యచ్యుతగురువులు ద్వారమునకు బయట వ్రేలఁగట్టుచుండువారు. ప్రబలమైన శత్రుప్రయోగమున కొక్కొక్క పూస పగిలెడిది. గురువులు సంతతము శివభక్తిపూజాపరులైయుండిరి. షట్ప్రయోగములు మంత్రశాస్త్రప్రసిద్ధములు.

౧౬ ప. మల్లాడిబిరుదు - మల్లులలో మొదటివాఁడనుట. దీనికొక గాథ కలదు. తన మేనగోడలి యింటిపెరటిలో శత్రువులు ముగ్గులుపెట్టి నిమ్మకాయలు కోసి యేమేమో చేయుచుండఁగా నామె భయపడి వచ్చి శ్రీవారితో విన్నవించుకొనియెను. అంతట శ్రీవారువచ్చి రహస్యముగా నింటి పంచలోనుండి యాతతాయులైదుగురు వచ్చి ముగ్గులు పెట్టుచుండఁగా నయ్యైదుగురి నొక్కమాఱుగా జుట్టులు కలిపి పట్టుకొని పాతరక్షప్రయోగముచే దేహశుద్ధిచేసి శరణాగతులైనంత వదలిరి. పశుజనుల పట్ల షణ్మంత్రప్రయోగములకన్న నీతిశాస్త్రమందలి పంచతంత్రములనే యమ్మహనీయుఁడు ప్రయోగించువాఁడు.

ప్రబలదీక్షు నచ్యుతుం వన - దీక్షనుండి చ్యుతియనఁగా జారుపాటు లేనివాఁడగుట నచ్యుతుఁడు. రాముఁడు - బ్రహ్మయందు రమించువాఁడు, భక్తులను రమింపఁజేయువాఁడు. అచ్యుతరామ గురుమూర్తి నామసార్థక్యము నిరూపించుచు శ్రీవారి శిష్యులు యోగానందనామాంకితులు కోరాడ నాగేశ్వరశాస్త్రి గారిట్లు గురుస్తవ మొనరించిరి.

శ్లో॥ శ్రీయోగినం సదానంద మచ్యుతం రామమాశ్రయే
లభ్యతే హి యతో జ్ఞానం తారకం భవనాశకమ్.

కవయిత్రియు నదే నామవిభాగ మవలంబించినది.

౧౭. కోరాడ రామచంద్రశాస్త్రిగా రాధునిక సంస్కృత కవులలో నగ్రగణ్యుఁడు. ఘనవృత్తము, శృంగార సుధార్ణవము, కుమారోదయము, దేవీవిజయము మొదలగు నుత్తమగ్రంథము లొక శతము రచించినారు.

౧౮. సురభాషా కవిచంద్రులయిన కోరాడ రామచంద్రశాస్త్రిగారి ధారణ యసాధారణము. తెల్లవారుజామున వారు కాలినడకను బొలములు దిరిగివచ్చు సమయమునఁ బద్యములను నూటికిఁబైఁగా ధారణపట్టియుంచి యింటికివచ్చి తమ యనుష్ఠానము దీర్చుకొని తీరి కూర్చుండునపుడా పద్యములన్నియు వరుసను వ్రాయుచుండువారు. ఇట్లు వారు రచించిన గ్రంథము లొక నూటికిఁబైఁగా ముద్రితములు, నముద్రితములును బ్రహ్మశ్రీ కోరాడ రామకృష్ణయ్య ఎం. ఏ., గారి యింటనున్నవి. రామకృష్ణయ్యగారు మదరాసురాజధాని విశ్వవిద్యాలయ పరిశోధనశాఖయం దాంధ్రమున బ్రధానోపన్యాసకులుగ నున్నారు. వీరు శ్రీరామచంద్ర కవికులతిలకుని పౌత్రులు.

౧౯. శిష్టుకృష్ణుని - శ్రీ శిష్టు కృష్ణమూర్తి శాస్త్రిగారిని గోరాడ రామచంద్ర శాస్త్రిగారు మున్ను శ్రీకృష్ణునిఁ గృష్ణుఁడు (అర్జునుఁడు) కొలిచినట్లు కొలిచెను. రామచంద్రశాస్త్రిగారి సాహిత్యగురువులు శిష్టు కృష్ణమూర్తిశాస్త్రిగారు. ఆ గురుశిష్యుల యోగముచూచి పండితులందఱుఁ బరమానందము నొందుచుండిరి. సమకాలికుల యందేమి ముందేమి ? వెనుకేమి ? శిష్టు కృష్ణమూర్తి కవిచంద్రుని సాహిత్యమువంటి సాహిత్య మితరులయందుఁ గని విని యెఱుంగము.

వైదికుఁడు, సర్వశాస్త్రవేత్త, మహావైణికుఁడు, సంగీతశాస్త్ర పారంగతుఁడు, సకల లోకమునందు సకల రాజాస్థానములయందు మన్ననగన్నవాఁడు. ఆంధ్రదేశమున నేటికిని బురాణముఁజెప్పు సంప్రదాయ మా కృష్ణకవిచంద్రుని యనుకరణమే. ఆకాశపురాణ మను ప్రజ్ఞావిశేష ప్రదర్శన మీ మహాత్ముఁడే ప్రారంభించెనని తోఁచుచున్నది. ఏ గ్రంథమైనఁ గొన్ని పుటలు దొలగించి యా సాహిత్య చక్రవర్తి కిచ్చిన వారిఁ డా గ్రంథముఁ జదువుచు లోపించిన పద్యముల నున్నవానినే చదువుచున్నాఁడా యనిపించునంత తొందరగా గ్రంథకర్త కవితాధోరణికిఁ దులఁదూగు శైలితో నూతన శ్లోకము లల్లి పురాణము చెప్పుచుంటఁజూచి యతండు పుమాకార సరస్వతి యని చూచినవా రనుకొనుచుండిరి. వీణావాదన కౌశలమునుగూర్చి యమ్మహనీయుఁడు రచించిన మాలిక యనుపమానము. గురజాడ శ్రీరామమూర్తిపంతులుగారు రచించిన యాంధ్రకవుల చరిత్రమున నీ కవివరేణ్యుని చరితలోని కొన్ని యంశములు గలవు. పిండిప్రోలు లక్ష్మణకవి యీతని సమకాలికుఁ డగుటచేఁ గొంత ప్రశస్తి గాంచెను. పాండిత్యమునందు లక్ష్మణకవి కృష్ణమూర్తికవికిఁ జాలఁడని చెప్పుకొనుచుండ చరిత్రకారు లందు రన్ని మాటలలో నతఁడు కృష్ణమూర్తికవిని మించిన శ్లేషో కొన్ని గాథలు ప్రకటించిరి. అవన్నియు లక్ష్మణకవికిఁ బ్రఖ్యాతి గూర్చునవియే కాని కృష్ణకవి కపకర్ష గలిగింపనోపవు. శిష్టు కృష్ణమూర్తిగారి 'హరికారికలు' 'కంకణబంధము' వారి పాండిత్యశక్తి నాచంద్రతారకముగా తెలియించుచున్నవి. వారి శిష్యపరంపర

యేకత్వాంగీన కవితాశారదత్వము ఖండించుచున్నది. ఒకప్పుడు దొంకకవి తాను రచించిన పద్యము శ్రీకవిరాయనికిఁ జూపెనఁట. నేను కవిత్వము నిర్గర్వమున్న గర్వముతో నతఁడు 'బాబూ! ఎంతసేపు చూచుచున్నారు? తప్పులా?' యని యడిగెనఁట. దానికిఁ గృష్ణమూర్తిగారు 'లేదు నాయనా! ఒప్పులే వెదకుచున్నా'నని సమాధానము చెప్పెనఁట. 'తప్పులేమి! నప్పుడ్డిగా నున్నవే. ఒప్పులకొఱకే యింతసేపు చూచుచున్నా' నని దీని యర్థము. 'నీవెవరాలా?' అని అడిగినదానికి సమాధానముగా కృష్ణమూర్తిగారు 'ఔ మాదిగా' యన్నారఁట. ఇట్టి ప్రత్యుత్పన్నమతి గల కృష్ణకవిచంద్రుని మాటల చంటుతన మడుగవలెనా?

౨౦. బ్రహ్మశ్రీ ఇంగువ రామస్వామిశాస్త్రిగారు మంత్రదీక్షా గురువులు. రామస్వామిశాస్త్రిగారు సకలశాస్త్రములు తెలిసినవారనియు. మహాశక్తు లెంద ఱేని వారి యనుగ్రహమునకొఱకు తమతమ కార్యములయందు సిద్ధిబడయు చుండి రనియుఁ బ్రసిద్ధి లోకమం దున్నది. ఇట్లు శ్రీ దేవుఁ కృష్ణగురువులను గురించియు, రామస్వామి గురువులను గూర్చియు శ్రీరామచంద్రశాస్త్రిగారు తమ శృంగార సుధార్ణవము నందును, కుమారోదయ మందును శ్లోకములు రచించియున్నారు.

శ్లో॥ యదీయాన్నాయశ్రీప్రథిమనిజతో౽భూజ్జలజభూః
పితుర్జాడ్యాశఙ్కీ చకిత సకలాశాస్త్రతముఖః
సమూచః ప్రాంచో యత్ప్రతికృతి జనుషః ప్రత్యలకలా
స్స విద్వత్కోటీరో భువి జయతి కృష్ణాఖ్య బుధః.

శ్లో॥ యేన స్వైర మకారి సాహసరసాం వేదాంతసంశక్తిభి
ర్యాప్యాదాత్మ సరస్వతీ స్వజనితాం సీతా పరం ప్రాణితా
సత్కాలాదకళా౽భవత్కృతపరిష్వంగేవ గాంధర్వికా
మీమాంసాసరణౌ పదాని మృదితా న్యశ్రాంత మశ్రాంతితః.

శ్లో॥ తాదృక్ భిక్షుకుల ప్రకాశకకర శ్రీరక్తి నిత్యోత్సవః
స్వాచ్ఛందం వసుదేవపోషణమనాశ్శృంచత్కలాభావుకః
దృష్ట్యత్పూర్వబుధప్రధావ్రతి లసత్సౌందర్యన శ్రీకరః
శ్రీకృష్ణప్రమన శ్శిరోమణి రరాకామి ప్రసూనుః పరమ్.

శ్లో॥ మంథానక్షోణిభృత్సంక్షుభిత శరధిరాడ్గర్భ గర్భాయమాణా
దభ్రోద్యద్భంగ భంగ ప్రతిఘటన ససంరంభఫంగీ ప్రగల్భాః
సంవర్తానేహ సాధ్వ్యస్మృద సలిలవహ వ్యూహనిష్ఠ్యూత ధారా
పారంపర్యాద్భటోత్పాటన పటుతర సద్విభ్రమాస్థాన వాటాః.

శ్లో॥ యద్వాగ్గుంభాశ్శుభుంభు ర్భుజగపరిబృఢాక్షీణసంక్షోభభావో
త్ప్రేక్ష ప్రత్యర్థి దృష్యత్కనకధరలసచ్ఛృంగభంగాధిస్పష్టా
ప్రోద్యజ్జంఝానభస్వద్భ్రమణ గణలసద్గుంభ శుంభత్స్వగర్భాః
ప్రావృడ్ధారాధరౌఘోద్భవ దశనిసమార్చ్ఛట్యధిక్షేప దక్షాః.

శ్లో॥ శరద్వ్యాకోచాంభోజనివనవిహారోన్మదసిత
చ్ఛదక్రేంకారారావాంకృతి హృతి కలాకల్పకలనాః
ప్రియాలోకోల్లాసి స్మర తదభికాకర్షణ మనః
కురంగాక్షీపాదాంగద మధుర శింజాసహచరాః.

శ్లో॥ తదనుగ్రహ వారితాజ్ఞతా జనితాంచత్కవితావతారకః
కృతి గుంభిత మాధురీధరో వరకౌండిన్య శుభాన్వయోదయః.

శ్లో॥ తపశ్చర్యాయత్తీకృత పరమ దేవీ వరకృపా
ఝురీధారాధౌతాధిక జడిమ జంబాల విమలైః
స్ఫుటీకుర్వ ద్విస్ఫ్వంసకల సుకలారామవిహృతౌ
బుధేంద్రైస్సాకల్పి రుచిర కలకంఠాఖ్య బిరుదమ్.

శ్లో॥ తాదృక్కోరాడ వంశే సముపగత జనిర్లక్ష్మణార్య స్సుమిత్రా
నంద శ్శ్రీరామ పాదాంబుజ భజన సమాయత్తచేతః ప్రవృత్తిః
తత్పుత్రః కృష్ణకృష్ణేట్పరిచరణ లసద్భవ్య వాగ్గుంభ భార
స్సుబ్బాంబా గర్భసింధోరివ మణి రభవ ద్రామచంద్రస్సుధీంద్రః.
(శృంగార సుధార్ణవే)

శ్లో॥ శ్రీరాజచ్ఛిష్ట హింగ్వన్వయ జలధి సుధా దీధితీ కృష్ణమూర్తి
శ్రీ రామస్వామి సూరీ విస్తృతతర మహాభాష్య షడ్దర్శనీకా
విఖ్యాతౌక్ష్ణప్త నానాకృతి కృతి నిచయాత్ తీవ్రచర్యైస్తపోభిః
శుశ్రూషయాస్సమాధే ర్యో మనుజగృహతుః పుత్రవాత్సల్యలక్ష్మ్యై.
(కుమారోదయే)

౨౧ ప. యోగానంద దీక్షానాముఁ డగు గురువరుఁడు శ్రీరామచంద్ర సద్గురువుల కుమారుఁడు శ్రీ దుర్గా నాగేశ్వరశాస్త్రిగారు. అతి శాంతుఁడు, సర్వకాలముల యందు సమముగా నుండువాఁడు. ముని, మౌనముతోఁ దుల్యమగు మితభాషి. సాధిత సర్వార్థుఁడు. సమస్తమైన ప్రయోజనములను సాధించినవాఁడు. పరమ ప్రయోజనమగు మోక్షమును సాధించినవాఁ డనుట. 'సర్వం ఖల్విదం బ్రహ్మ' సర్వమనఁగా బ్రహ్మమని యర్థము. సర్వమను నర్థము సర్వార్థము. బ్రహ్మమను నర్థము, దానిని సాధించినవాఁడు ఏకాంతుఁడు- గోష్ఠియందు విముఖుఁడు; మహాముద్రాధారియై యుండువాఁడు. రామచంద్ర పరిచర్యోత్సాహి, దుర్గా నాగేశ్వరశాస్త్రిగారి నిద్ర గాఢమైనది. వీథిలో వలుఁగుమీఁదఁ బరుండి శివగంగోత్సవ కోలాహలము సన్నిహితమైనను మేల్కొనవాఁడు. లోపల నుండి తండ్రిగారు 'అబ్బీ' యని పిలువఁగానే 'ఆ' యని లేచి వారి చెంతకరిగి తత్కాలోచితోపచారము చేసి వచ్చుచుండువారు. ఆద్య యోగులు - మొట్టమొదటి తపసులగు సనకసనందనాదులు మెచ్చుకోఁదగు చిత్త ప్రవాహము గలవాఁడు.

౨౨. మాగురుదేశికుండు - కవయిత్రికి గురుండైన యమృతానందనాథస్వామికి గురువులైన నాగేశ్వరశాస్త్రిగారు పిల్లనాసివలెఁ బిచ్చివానివలెఁ పిశాచమువలెఁ గానఁబడుచు నవధూతలు తమ నిజతత్త్వమును దాచెదరన్నమాట కీయుందుఁ జెల్లును. అనిమేషులై కన్నులు తెఱచుకొనియుండియు నంతర్ముఖ్యమైన జ్ఞానము, బాహ్యప్రపంచమును గుర్తింపక, తాదాత్మ్యము ననుభవించుచు బాహ్యనిబంధనముల దాఁటి యెల్లయెడలఁ దానై బ్రహ్మానందము ననుభవించుచుండిరి.

౨౩. ఒకమారు చెన్నపురిలోఁ దన కీఁగాలునందు లేచిన వ్రణమును మత్తుమందు లేకుండఁ గోయవలయునని నాగేశ్వరశాస్త్రిగారు వైద్యులకు సూచించిరి. ఈ వృద్ధుఁడింత దారుణమైన కోఁతను భరింపఁగలఁడా యని శంకించియు శ్రీవారియందుఁగల గౌరవముచే వైద్యులాతనికి శస్త్రము చేయుట కుపక్రమించిరి. శాస్త్రులవారు కన్నులు తెఱచుకొనియే బల్లపైఁ బరుండిరి. కత్తులు, కత్తెరలు, కాఁకలు వినియోగపఱచి కోయవలసిన కోఁతయంతయునై కట్టుగట్టి మందుముద్దఁ బరుండఁబెట్టుటకుఁ దమయొద్దకు వచ్చిన వారిఁజూచి నాగేశ్వరశాస్త్రిగారు "ఇంకను ప్రారంభింపరేమి?" యని యడిగిరి. వైద్యులు శ్రీవారి స్థైర్యము యోగసిద్ధియుఁ జూచి యాశ్చర్యపడిరి.

౨౪. మంత్రివాది సూర్యనారాయణశాస్త్రిగారు మహావిద్వాంసులు. వీరిది నూజివీడు సంస్థానము. మంత్రివాది శ్రీరామశాస్త్రిగారి కుమారులు, శ్రీరామశాస్త్రిగారి వ్యాకరణపాండిత్య మనన్యమగుటయేగాక వారి వాక్సిద్ధి జగత్ప్రసిద్ధమైనది. రాజసభలో నధికారమత్తుఁడొక మహాపండితగోష్ఠిలో "వేదములన్నియు బ్రాహ్మణులు తమ కనుకూలముగా వ్రాసికొన్న గ్రంథములుగాని యపౌరుషేయములుగావు" అని యధిక్షేపించుచుండెనఁట. శ్రీరామశాస్త్రిగారొకటి రెండు మాఱులు సైరించిరి. మూఁడవమాఱుకూడ నట్టులే యాతఁడనువఱకు "వేదము నిందించినవానినోట పుండు పుట్టదా!" యని శాస్త్రిగారన్నారనియు నటులనే మండలము దినములలోపుగా నాతనికా స్థితి కలిగినట్లు లైతిహ్యము శిష్యులలో నేటికిని వినఁబడుచుండును.

వాక్సిద్ధిఁగన్న పండితుఁడని తపస్వియని మంత్రివాది శ్రీరామశాస్త్రిగారినిఁ జూచిన ప్రభువులు ప్రజలు భయభక్తులతో మెలంగుచుండిరి.

మంత్రివాది సూర్యనారాయణశాస్త్రిగారు మహాభాష్యాంతము వ్యాకరణ మసంఖ్యాకులగు శిష్యుల కధ్యాసనము చేసిరి. శ్రీమాన్ పరవస్తురంగాచార్యులవారికి శాస్త్రిగారు సమకాలికులు. ఒక్కనాఁ వ్యాఖ్యముల్లోఁ బరవస్తు రంగాచార్యులవారిని వీరు నిరుత్తరులఁగాఁ జేసిరఁట. అచటనున్న సభ్యులలో నొకరు "శ్రీరంగాచార్యులవారి కన్యభాషలుగూడ వచ్చు" నన్నారఁట. అందుపై సూర్యనారాయణశాస్త్రి గారు "అవి నేఁ జదువలేనుగాని ఇందులో నెంతో యందులోఁగూడ నంతే" యన్నారఁట. ఇందులో గెలిచినట్లే యన్నిటిలో నేను గెలుచువాఁడనే యని వారియభిప్రాయము.

శ్రీకోరాడ నాగేశ్వరశాస్త్రిగారు శుక్రవారము రాత్రి బందరు బయలుదేరి శనివారము నాఁడుదయమునకు నూజివీడువచ్చి శని, ఆదివారములు సూర్యనారాయణ

శాస్త్రులవారియొద్ద వ్యాకరణశాస్త్రముఁ జదివి యాదివారమురాత్రి బయలుదేఱి సోమవారము బందరువచ్చి నోబులుకాలేజిలోఁ దమ యుద్యోగమున కందుకొనుచుండువారఁట. ఈప్రకారముగా నైదువారములు నూజవీడు వచ్చి యంతలోనే వ్యాకరణశాస్త్రము సమగ్రముగా నిస్సందేహముగా నాగేశ్వర శాస్త్రులవారు గ్రహింపఁ గల్గిరఁట. ప్రతిభావంతుల శక్తి ప్రతిభావంతులకే విదితముకదా!

౨౭. రామచంద్రియమని యొక పత్రిక నెలకొల్పి నాగేశ్వరశాస్త్రిగారు తమ తండ్రిగారి గ్రంథములు కొన్ని యచ్చుఁ గూర్చిరి. కొన్నిటికి వ్యాఖ్యానములు రచియించిరి. భాష్యార్థములను గావ్యములఁబోలె నవలీలగా బోధించిరి. ఒకరి నాశ్రయించుటగాని యనుకరించుటగాని నాగేశ్వర శాస్త్రిగా రెఱుంగరు. ఈశ్వర దత్తమైన లబ్ధితో ఘనముగా జీవించుటకు వారే నిదర్శనము.

౨౮. గోవింద యోగీంద్రులవంటి యంతర్ముఖులు నాగేశ్వర శాస్త్రిగారు. శంకరాచార్యులవంటి ధర్మ సంస్థాపకులు శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ సంస్థాపనాచార్యు లగు నమృతానందనాథస్వాములు.

39 పుట: పద్యము ౨౯.

కుశాగ్రబుద్ధు లందని వినువీథిఁబట్టి, - ఎంత బుద్ధిసూక్ష్మము కలవారును నందుకొనలేని విహంగమార్గ మవలంబించి.

౩౦ వ పద్యము. మూఁడవ పాదము. "చదివితె మేలు మేల్పయిన సాగఁగనిమ్మను" ఈరీతిగాఁ జదువవలయును. శాస్త్రులవారి యనుజ్ఞ చేతనే తమకు శాస్త్రబోధము కలుగఁగలదని యమృతానందులవారి విశ్వాసము. మహాభాష్యపాఠ మారంభింపుమని చెప్పి నాగేశ్వరశాస్త్రిగారు నిద్రపోవువారు. 'ప్రారంభింపు'మని యాజ్ఞదక్క విరమింపుమని యాజ్ఞ యుత్తరువు లేనందున శిష్యు లట్లే చదువుచుండువారు, శాస్త్రులవారు నిద్రలేచి "మీరింకను జదువుచునే యున్నారా!" యని యడుగఁగా 'విరమింపు'మని యాజ్ఞలేనందునఁ జదువుచున్నామని శిష్యులు బదులుచెప్పిరి. మేలు పైనఁ జాలు సాగని"మ్మని గురువులు చెప్పిరి. ఇట్టి గురుశిష్యుల యేకాంతానుభవము "ఆజ్ఞాపుజ్ఞనే చదువులఁ బాదుకొల్పెదరు ఛాత్రుల మానసమందు సద్గురుల్" అను నర్థాంతరన్యాసమునఁ గవయిత్రి స్పష్టపఱచెను.

౩౧. శ్రీకంఠుఁడే - సర్వజ్ఞుఁడైనను వాదమునందు గెల్చునని భావము. దగ్గఱ త్రోవ గురుమంత్ర దేవతావిశ్వాసమే. పామరు లది యెఱుంగలేక "యేదో దగ్గఱ త్రోవ యుండవలెను. మన కది తెలియ"దని యనుకొనుచుండువారు. మహామంత్రానుష్ఠానపరుల యెదుట 'సర్వవిచ్చ జడతి" సర్వజ్ఞుఁడుకూడ జడునివలె శోభింపఁడు.

౩౨. ఆత్మప్రకాశమున కహంకారమే అడ్డము. గురుసేవచే నహంకార మడఁగినవారి కంతయుఁ బ్రకాశమే. వారికి శాస్త్రాధ్యయనము నిమిత్తమాత్రమే. మహాభాష్యముఁ జదువుచుండఁగా నొకనాఁడు నాగేశ్వరశాస్త్రులవారు "అహంకార మడఁగిన [illegible] యడ్డములేక యర్థమగు" నని రఁట. గురుమూర్తి యీ మాట యన్న

తోడనే యంతటిం బూర్ణము [illegible] [illegible] శ్రీకృష్ణ [illegible] [illegible] [illegible] [illegible] సహకరించు [illegible] [illegible] భావము [illegible].

38. ఒకనాఁడు శివరాత్రినాఁడు కృష్ణభూషణస్వామి [illegible] జాగరణ సంకల్పించి శివకైవల్యక్షేత్ర [illegible] [illegible] [illegible] ప్రవేశించెను. అప్పటికి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తెచ్చిన నారికేళ [illegible] [illegible] [illegible] [illegible] ముగ కృష్ణభూషణస్వామి [illegible] [illegible] [illegible] "[illegible] గురవే నమః" శివగురు [illegible] [illegible] [illegible] 'శివోఽహమ్' అనుకొనచుఁ దత్పరతత్త్వ అను శబ్దము వలన స్ఫురింపఁజేసెను. [illegible] [illegible] కృష్ణభూషణుం దైకాగ్రత్వము [illegible] నటుచేఁ గవయిత్రి సర్వము శివమయముగ వర్ణించినట్లయినది.

39. కృష్ణభూషణస్వామి ప్రియమహాకావ్య సీతారామ [illegible] [illegible] [illegible] ముగ మానస [illegible] [illegible] [illegible] [illegible] మూఁడు నాలుగు సంవత్సరములు మహోన్నతమైన [illegible] [illegible] [illegible] ఆర్షక్షేత్ర [illegible] యగు [illegible] కవయిత్రి [illegible] వర్ణింపఁబడినది.

40. ఉండు దండిగన్ - కృష్ణభూషణస్వామి గృహస్థాశ్రమమును విడనాడి నాటినుండి 12 సంవత్సరములు వివాహము మాటయే తలఁపక మంత్రయోగ సన్నిధిలో నుండి తమ్ముఁడైన సత్యనారాయణశాస్త్రి వివాహము చేసి "తాను త్రిదండి నయ్యెద" నని అనఁగా "సన్యసింతు" నని నిశ్చయించుకొని యుండఁగా హఠాత్తుగా సోదరుఁడు పోవుటయు వంశవిచ్ఛేదము సహింపఁజాలక తల్లిగారు దుఃఖించుటయు, వివాహము చేసికొని మాతృశోక పరిహారము చేయవలసినదని శాస్త్రులవారు ఆజ్ఞాపించుటయుఁ దటస్థించుటచే భూషణస్వామి యిది యంతయు దైవికమని నిశ్చయించి 'బ్రహ్మశ్రీ రాళ్లపల్లి సన్యాసయ్యగారి కుమార్తె యగు శ్రీమతి సుప్రసన్నమ్మ' యను సాధ్వీమణిని పెండ్లియాడి యామె వలన రాముఁడు, సోముఁడు నను హరిహరాత్మక నామంబు లుంచఁబడిన సుతులను గాంచిరి. కృష్ణభూషణస్వామి గృహస్థాశ్రమమున నతిథి పూజకు లోటులేకుండ దండిగ నుండెను. అనఁగా గొప్పగ నుండెను. ఆయన అంతరంగమున దండిగన్ (దండము ధరించినవాఁడు - సన్యాసివలె) సంసార లేప మేమియు నంటకుండునట్లు సంచరించి రని భావము.

"ముని ర్న వ్యామోహం భజతి గుణదీక్షాక్షతతమాః" అను శాంకరవచనమునకు భూషణస్వామి లక్ష్యముగా నుండెను.

ఈజయంతి సందర్భమున బ్రహ్మశ్రీ సాహిత్యస్థాపక దుర్భా సుబ్రహ్మణ్య శర్మగారు స్వామివారిని గూర్చి రచించిన పద్యములు క్రింద పొందుపరుపఁబడినవి.

అ మృ త సం స్మృ తి

సీ॥ 1 ప్రథితి నెయ్యదనఁ గోరఁడుగాక కోరిన, విశ్వవిఖ్యాతుఁడై వెలయకున్నె?
2 వాఙ్ముఖకలన కొప్పఁడుగాక యొప్పిన, నెనయకయున్నె వాగీశసంజ్ఞ?
పరిభులసన్నిధినిఁ జేరఁడుగాక చేరిన, సచివమూర్ధన్యుఁడై చనకయున్నె?
అడిగినఁగాని చెప్పఁడుగాక చెప్పిన, జ్ఞానసుధ 3 సమోర్విఁ జల్లకున్నె?

గీ॥ ఉన్నవని లేవనియుఁ జూపనొల్లఁడనియుఁ, బరిచితులుభక్తులొక్కరొక్కరువచించు
సిద్ధులకు దవ్వయి నిజాత్మసిద్ధిగన్న, పూర్ణపురుషుండు శ్రీకృష్ణభూషణుండు.

సీ॥ ఒకమాట చాలు నాటుకయున్న బహుజన్మ [illegible];
నొకలీల చాలు వారక బ్రహ్మవిదుని చేష్టితము లిట్లుండునన్ మతిదల
నొకనవ్వు చాలు [illegible]గతులగువారి దుర్దైవయాతనన్ దులిపివైవ;
నొకగర్జ చాలుఁ బాయక యొంతవైరినే, విపథంబునకుఁ బాపి వినతుఁజేయ;

గీ॥ నొక్కక్రంటిచాలు నితఁడెవ్వఁడో,మహాత్ముఁ,డరితిమనతోడమాటాడెననిగ్రహింప
నప్రమేయుఁడు వళిగమ్యుఁ డార్ద్రబుద్ధి, పుణ్యచరితుండు శ్రీకృష్ణభూషణుండు.

సీ॥ "రాజ్యరాజ"ఖ్యాతి వఱలిన శిశ్రితునిఁ బం,డితరాజుఁ జేసిన వితతదయుఁడు;
"శ్రీమాత"గాఁ గాలుధీమతినిఁ బావనతత్త్వవేత్రిఁ జల్పినఘనుండు,
"ఆనందనాథ" విద్యా సంప్రదాయంపుఁ, జరమదీక్షను గొన్న శాక్తవీరుఁ
దక్షిణ భారతభవిష్యద్భాగ్య కలన కేతత్పీఠి నిలిపిన ధర్మనిరతుఁ

గీ॥ డనురగురునకుఁ దగిన ప్రజ్ఞాతిశయము, బ్రహ్మవిదుని స్వత్వంబైన భయరహితత
కడఁగినూర్తి ధరింపనేర్పడిన వ్యక్తి, పూజ్యపూజ్యుండు శ్రీకృష్ణభూషణుండు.

మ॥ ఎవఁడే శాస్త్రమునం బ్రవీణుఁడొ యెవండే విద్యయందాఢ్యుఁడో
యెవఁడే యే కళలందు శిక్షితుఁడొ తా వీక్షించి తత్తన్మతి
వ్యవసాయంబున కుద్దిగాఁ బయి రహస్యార్థంబు లందిచ్చు గా
రవమింకే కడఁ గందుమ య్యమృతవాగ్వ్యాప్తంబులన్ దక్కఁగాన్.

చ॥ గణితము కాదు జ్యోతిషము కాదు నిరుక్తము కాదు కాదు త
ర్కణములు వృత్తి యేదయినఁగాని సమస్తము నిర్మలోరుద
ర్పణమున నెట్లొ యట్లె గురువర్యుని చిత్తమునందుఁ దోఁచు; "భూ
షణ మఖిలజ్ఞుఁడా" యనెడి శంకసుమ్మ్రత్తి కంకురింపఁగాన్.

---

1 యశము. 2 ఉపన్యాసము. 3 సమోర్వి = సకలభూతలమునందు

ఉ॥ ఆంగల మందు సంస్కృతమునందుఁ దెలుంగున యుండువారి పా
రంగత యెట్టిదో తెలియరాదు లఘుస్తులు సూత్రికంబులై
“కొంగున బంగరన్” స్మృతి హేలముల్ దెలుంగరు మున్నుదాఁ బ
త్సంగతి నెట్టి నట్టియిన ధన్యుఁడగున్ గవిసత్ప్రశంసకున్.

శా॥ సామాన్యోక్తుల నెల్లరుం దెలియ దృష్టాంతంబులన్ హేలగాఁ
బ్రేమం జెప్పని యట్లు జెప్పెదవు గంభీరంపుఁ దత్త్వార్థమున్
స్వామీ! తావృగనన్యసాధ్యపటుదీక్షానూత్నశక్తిన్ మిమ్ముఁ బ్రే
క్షామాన్యుల్ నవశంకరుండవని సంశ్లాఘించిరం డెల్లడే!

చ॥ పలికినపల్కు లాగమనిషంబులుఁ జూచిన చూపులెల్లఁ జే
తులకరుణామృతార్ద్రములు సల్పినలీలలు తత్త్వవిజ్ఞతం
బులకు మనోజ్ఞముల్ వృథాభాషణ నిన్ మఱవంగ వచ్చునే
యొలసి క్షణార్ధమేని భవదుజ్జ్వలబోధము విన్నవారికిన్.

చ॥ ఒకతఱి మౌనదీక్ష మఱియొక్కతఱిన్ బహుయోగదీక్ష వే
ఱొకతఱి ధ్యానదీక్ష మఱియొక్కతఱిన్ బరియాచకంబు బా
లకతతితోడ, నిందొకటి లాఘవముల్ మఱి యొండుగౌరవం
బౌరా! యఖిలాత్ముఁడౌ తనికి యోగ్యవినోదనలీల లన్నియున్.

ఉ॥ ఏదశ నున్న నెప్డయిన నే స్థలి నున్న వినీతులైన శి
ష్యావళి సంశయాళిఁ దెగటార్చుట జీవికయయ్యె మీకు నా
పై దయ కల్మి మీరు తొలివానికిఁ జేసినబోధకున్ భవ
త్పాదములన్ సభన్ దలఁచు భాగ్యము నేటికిఁ గల్గె ధీనిధీ.

మ॥ చిరకాలంబు భవత్పదాబ్జముల సంసేవించి యా వెన్క నీ
సరణి న్విదుజయంతులన్ జరపు యుష్మచ్ఛిష్యబృందంబు మీ
కరణిన్ జ్ఞానసమృద్ధమై జగతికిన్ గల్యాణమున్ గూర్చుతన్
మఱి నా కిట్లు లభించుఁ గాతఁదఱిఁ బ్రేమన్ మిమ్ముఁ గీర్తింపఁగన్.

శా॥ నీయాపీఠము ధర్మమేఘమయి పూర్ణిక్కాన్ శాంతిపీయూష మే
చాయన్ జిల్కును గాత దేశమున శాస్త్రంబుల్ కళల్ వేదముల్
నీ యాశీస్సునఁ జేసి తొంటివలె శాంతిం బర్వెడుం గాత దే
వా! యుష్మద్దయ మాకుఁ జేకురుత బ్రహ్మాత్మైక్యవిజ్ఞానమున్.

౪౧-వ పుట. ఇనుగంటి సరస్వతీదేవి, జమీందారిణి.

“సాధ్వి నిమ గంటి శ్రీసరస్వతినిగంటి”— బ్రహ్మలోకమునుండి కవులు రచించిన గ్రంథములను దాఁ బరోక్షముగా వినుచుండియు సరస్వతీదేవి సమస్త సత్కారములు వారికి దాతలద్వారా కలుగఁజేయుచున్నది. ఇనుగంటి సరస్వతీదేవిగారు కూడఁ దాను శుద్ధాంతమున నుండియుఁ ద్రిలింగపీతపరిచారశ్రవణమాత్రమున నే వారి

యాస్థానవిద్వాంసులద్వారా సన్మానము పంపిరి కావున శ్రవణమాత్రమున సన్మానము జేయునో సాధ్వీ, నినుఁగంటి రెండవదానిని శ్రీసరస్వతిని గంటియనియును సాధ్వీని-ఇనుగంటి సరస్వతిని గంటిననియు సభంగశ్లేష.

౪౨ పుట. ప్రవీణుఁడవౌదు - పెద్దవీణవాయించగల వైణికుఁడ వగుదు వను శబ్దార్థముకూడ నీతనిపట్ల నిక్కము - లోకములో లాక్షణికార్థమే. ఉ. - కుశల ప్రవీణాది శబ్దములు.

౪౨వ పుట.

"చాక్షుషమైన యజ్ఞమని సత్కవి చెప్పెను మున్ను"
"దేవానా మిద మామనయంతి మునయః కాంతం క్రతుం చాక్షుషమ్"

ఉపవాసవ్రతము, ధూమము, దర్భలు మొదలగు రూక్షోపకరణములతో యజమానునకు దేవతలకుఁగూడ శ్రౌతయజ్ఞములు విధివిహితము లగుటచే గ్రాహ్యము లగుచున్నవే గాని నాట్యములు మాత్రము శ్రవణములకు నయనములకు నుత్సవము గలిగించుచు రసపారవశ్యమున నానందప్రదము లగుటచే నాక్రతువులకంటె భరత యజ్ఞములు దేవతలకు కాంతమ్—మనోహరమైన యజ్ఞముగాఁ గాళిదాసు మహాకవి తన మాళవికాగ్నిమిత్ర మను నాటకమునందు నిరూపించినాఁడు.

శ్రీ కృ ష్ణ స్త వ రా జ ము

౪3వ పుట:

౨వ పద్యము "శిష్టులఁ గాఁచి" యని చదువవలెను. మొదటి "శి" వర్ణము అచ్చులో లోపించినది "నూరునిండవా?"-దుష్టులకు ఆయువు తీరలేదా? లేక, శిశుపాలునికి వలె నూఱుతప్పులు పూర్తి కాలేదా? సర్వశక్తిమంతుఁడు గూడఁ గాలము కూడివచ్చుడే దుష్టశిక్షణమునఁ గడంగినట్లు కానవచ్చుచున్నది. ఉదా॥ శా॥ వేధోదత్త వరప్రసాదగరిమన్ వీఁ డింతవాఁడై మిముం బాధం బెట్టుచు నున్న ....నేసాధింపన్ దక్తి గాదు.....................మీఁదటన్ సాధింతున్

(సప్తమస్కంధము -- భాగవతము)

౪వ పద్యము. రాముఁడై - రాముఁడవై, ఎంతచేసినను నరులను సంతుష్టి పఱచుట దుర్ఘటమని రామావతారమున నిర్ణయించినవాఁడ వగుటచేఁ గృష్ణావతారమున సాధువృత్తులగు గోవ్రజముతో సహవాసము చేయుచుంటివా యని భావము.

౫వ పద్యము. మూరిదండుకుఁడున్ - శిశుపాలుఁడు శ్రీకృష్ణుని నిందించుట [illegible] కారణముగా బాగవే కాని తల యుండినచోఁ దిట్టుచునుండువాఁడే [illegible]

[illegible] "[illegible] లేక ఊరంచీత్" రాత్రి విరమించెను గాన సీతారాముల సర్వసంభాష [illegible] [illegible] వెడలిరే.

"కరణ మేల తెనఁడు కనఁపులో నున్న ట్టి శక్తిమాంసమున్న దానిపైన దయకలిమిని గాదు దంతాలు రానియ్యే కాపగంటుంచు దీనులంద్రం.

౪౪ వ పుట.

వంశమునఁగా వెదురు – ధనుస్సుని ఉపయోగించుననియే శ్రీరామునిచేత నిలిచి చెప్పినట్లు శిక్షపొంది రామబాణముని ప్రసిది గాంచినట్టి వంశములోఁ బుట్టినదగుటచే మురళిని (వెదురుగొట్టమును) శ్రీకృష్ణుఁడు చేపట్టి లాలించుచున్నాఁడనుట. ఇందలి యర్థాంతరన్యాసము మనోహరము. మొదట శిక్షనలొంగినవారు లాలింపఁ బాత్రులు గాని శిక్షకు లొంగని వారు లాలింపఁదగరు.

౮ వ పద్యము. ప్రావరణము – కప్పుకొనుము – నా హృదయమున నీవు ప్రవేశించినచో నేను గనకమ్మ నగుటచే నీకుఁ బ్రావరణ మగుదును. నీవు కనక చేలుఁడ వగుదు వని భావము.

౯ వ పద్యము. మహనీయుల సాహస మెంతయు గాని పామరులు వారి మాహాత్మ్యము గ్రహింప లేరనుట. నీ రూపము – నీ స్వరూపము, నిర్ రూపము – నిరూపము, రూపము లేకుంట యెఱుంగలేను. నిరూపము ఇది నిరంధ్రిమువంటి ప్రయోగము.

౧౦ వ పద్యము: గోపికలను సనకాదుల నొక్కతెరగతిలోఁ జేర్చుటకుఁ గారణము గోపికలుగా నున్నవారు తొల్లింత ఋషులే యని యితిహాసము.

౧౧ వ పద్యము: "యత్ర యోగేశ్వరః కృష్ణః" యను శ్లోకము నిచట నన్వయించుకొనునది. యాగసంరక్షకుఁడను కీర్తి శ్రీరామునకుఁ జెందినది. విశ్వామిత్రుఁ డనుగ్రహింపఁబడినవాఁడు పోలె నున్నాఁడు. భారతమునఁ గీర్తి కిరీటిది. కృష్ణుఁడు కేవలము బండితోలువాఁడు. గురుశిష్యుల మర్మము గురుశిష్యులకే తెలియును గాని భేదబుద్ధి గలవారు పెద్దలజాడ లెఱుంగలేరనుట.

౧౨ వ పద్యము: "కృష్ణ" యను పేరర్జునునియందు, ద్రౌపదియందుఁ గూడఁ గానవచ్చుటచేఁ దన పేరుగలవారియందుఁ దన కభిమానము. సభిలో నొకనాఁడు "ధర్మరాజు సోదరుల భక్తిగొప్పదా? శ్రీరాముని సోదరుల భక్తిగొప్పదా?" యను విచారణ వచ్చినప్పుడు శ్రీకృష్ణరాయలవారు "పాండవుల మైత్రి గొప్పదన్నారఁట. అచట వింజామరము వీచు చాకలివాఁ డొకఁడు "మహాప్రభూ! అవతారము మాటీనను నభిమానము మాఱలే"దన్నాఁడఁట. ఈ కథ నిందుఁ బొందుపఱుపఁదగును.

౧౪ వ పద్యము: "వెన్నల వెన్నెలన్ బసుల" యని చదువవలెను. రెండును వెన్నలయని యచ్చు తప్పుపడినది.

౪౫ వ పుట

౧౭ వ పద్యము చల్ల చేసితివి – చల్లఁబడునట్లు చేసితివి, చల్ల చేసితివి, మథించితివి కలంచితివి యని యర్థద్వయము చెప్పుకొనవలయును.

౧౫ వ పద్యము: ప్రమదారత్నమూలక్షా మహర్షుల - గోపికా రూపమున ధరించిన మునులను వేంగమ హృత్కైరవసోము - వేంగమ యను యోగినిహృదయమను కలువను వికసింపఁజేయు చంద్రుఁడు శ్రీ కృష్ణుఁడు.

సుధానామ - అమృతప్రాయమైన నామముగలవాఁడు - వేంగమకై శ్రీకృష్ణ పరమాత్మ తానే వచ్చి ప్రబంధము రచించెనని ప్రతీతి. శ్రీ జయదేవుఁడు, పోతరాజు మొదలగు భక్తులనుగూడఁ బరమాత్మ యట్లే యనుగ్రహించె నని యితిహాసము.

౧౯ వ పద్యము: పిల్లవానితోఁ బాటు వాని యాటలకు వినియోగపడు గిలక పండ్లు, బంతులు మొదలగునవి తెచ్చునట్లు నీకుఁ బ్రియమైన యమునాదులు నేఁ దేఁజాలను.

౨౩ వ పద్యము: వశుల్ - జితేంద్రియులు.

౨౪, ౨౫ పద్యములు: "వారి చరిత్ర వ్రాయ మొదలుపెట్టిన భారతాలు భాగవతాలు నగు" నను లోకోక్తి నిం దనుసంధానము చేయవలయును.

౨౯ వ పద్యము: రమ్మని వ్రాసిన జవరాలు- శ్రీ రుక్మిణీదేవి. తొల్లింటి భక్తులకై నీ వెంతో శ్రమపడవలసివచ్చినది. నాకు నీ ధ్యానము మాత్ర మొసంగినఁ జాలునఁట,

౩౧ వ పద్యము: శృంగారసన్న్యాస దీక్షలు - శృంగారమువలె బాహ్యార్థమునఁ దోఁచుచున్నను, నిందు బ్రతిపాదింపఁ బడినది యుత్తమాధికారికిం దగిన తీవ్రసన్న్యాసమే యని యెఱుంగఁదగును.

౩౫ వ పద్యము: "ఒక్కరాత్రియే జననంబు నొందినాము" అని చదువ వలయును. అచ్చులో యతిభంగమైనది. బాదరాయణ సంబంధము— ఇంటికి వచ్చిన యతిథి తన భర్తచుట్టమని భార్యయుఁ, దనభార్య చుట్టమని భర్తయు ననుకొని గౌరవించి వానికి భోజనము పెట్టుచు వచ్చిరి. దంపతుల రేకాంతంబున నాతఁ డుభయుల బంధుఁడు కాఁడనియు, వంచకుఁడనియుఁ దేలినది. అంతట "నీకు మాకు నేమి సంబంధ" మని యింటివా రడుగఁగా మీ దొడ్డిలో బదరీవృక్షము (రేగుచెట్టు) న్నది. నేమువచ్చిన బండికి రేగుకఱ్ఱచక్రము లున్నవి గాన మనకు బాదరాయణ మనియెనఁట. అందుచే లోకమున నేదేనియున్నదో లేనిదో యొక స్వల్ప సంబంధము గల్పించుకొని బాంధవ్యమును బ్రకటించుట బాదరాయణసంబంధ మనఁబడుచు వచ్చెను. దైవికముగాఁ గవికిని శ్రీకృష్ణునకును జన్మదినము, గవి చేలని జన్మదినము నొక్కటియే యగుటచే నిదియే బాదరాయణసంబంధ మని గ్రహించి నన్ననుగ్రహింపుమనుట. అదిగాక "వ్యాసో నారాయణో హరిః" యనుటచే వ్యాసునకుఁ గృష్ణునకు నభేదమగు సంబంధము. అదిగాక - వ్యాసునకుఁ గృష్ణుఁడని పేరు. ఆతఁడు నీ చరిత్రము వ్రాసినాఁడు. ఆ చరిత్ర భక్తురాలనగు నేను చదివినదానను. వ్యాసుఁడు బాదరాయణుఁడు. కావున నాకును నీకును బాదరాయణసంబంధము కలదనుట మహాప్రౌఢమైన యర్థమున్నది. శ్రీకృష్ణ జయంతినాఁడే గురుగారు జన్మించుట దైవానుగ్రహమని యెఱుంగఁదగును.

48 వ పుట.

౩౯ వ ప. తక్కిన యవతారములవలెనే ప్రత్యేకకృత్యమునకై రాక పోవుటయు నాశ్రితుల కనురూపముగ సంచరించుటయే కాని తన కోర్కె యభిమానము లేక పోవుటయు నెందును వాసనలేక తత్త్వమూర్తియై యర్థుల కుపదేశించుటయు సర్వధర్మములు పరిత్యజించి నా శరణముఁ బొందుమని తా నుపదేశించినయట్లు తానును సర్వ ధర్మ కర్మ పరిత్యాగము చేసిన యవధూతస్థితిలో నుండుటయుఁ బట్టి మాప శ్రీకృష్ణుని మాత్ర మవతారములోఁ బరిగణనము సేయఁజాలను. “విష్ణో ర్దశావతారేషు గానే దృష్ట్వా మహాసంకటే” దశావతారము లనుసరణ్యమున విష్ణుమూర్తి సంకటపడినట్లున్నది' తన్నైకర్మమంటని బ్రహ్మమై యున్నమూర్తి కృష్ణమూర్తి.

“మూర్తిత్రయాత్మకృష్ణో హై పృథక్ స్థితో ఽవ్యవికృతః. సచ్చిన్మయోనీలిమా'
అవతారాణా మంతర్యామీ ప్రవర్తకః కృష్ణః. —శ్రీ శంకరః

౪౪ వ పద్యము. శబ్ద స్పర్శ రూప రస గంధము లను పంచేంద్రియములద్వారా ప్రపంచమునఁ గాంచి యాత్మ నిన్నుఁ గాంతు—అనఁగాఁ బ్రపంచమునే నిన్నుఁగాఁ గాంతును. “ హరియని సంభావించును” అను భాగవతవచన మిట ననుసంధేయము.

౪౬ వ పద్యము.

అంతరంగైక్య ముభయులకుఁ గలదు. అది యందఱకుఁ దెలియదని బహిరంగములయందలి విభేద మొండొరులు వస్త్రములు ధరించుట చేఁ బోఁగొట్టిరి.

౪౯. సకల బంధుఁడవుఁ గృపాసముద్రుఁడవునైన నిన్ను మఱచి యీ పాపి, బాంధవులు హితులను మోహపాశముచేఁ గట్టఁబడి సంసారమను కూపమునఁ గూలుచున్నాఁడు. అట్టి విపద్దశనుండి నన్ను రక్షింపుము.

౫౩. సాధుసంతానచైత్రమ్—సాధువులను కల్పవృక్షములకు వసంతర్తువై వికాసము కలుగఁజేయువాఁడు. పుష్పవన్నేత్రమీడే—పుష్పవంతులు నేత్రములుగాఁ గలవాఁడు. అట్టివానిని స్తుతించుచున్నానని యర్థము. పుష్పవంతులు - సూర్యచంద్రులు.

౫౬. బంధుభ్రాంతిగలవారికి భగవంతుఁడు గానరాఁడు. భగవత్సాక్షాత్కారముగలవారికి బంధుభ్రాంతి యుండదు.

౫౭. మిత్రునకుఁ బుత్త్రమరణము గల్పించితివి - ఆ కడుపుమంట చల్లార్చుటకుఁ గవ్వము క్రింది మజ్జిగ నిచ్చితివా? తాను గవ్వపుఁగొండను మోచినవాఁడగుటచే బోధామృతము నిచ్చితివా యని ధ్వని.

౬౦. ‘అనన్యల్ గారెనీ వారహో’ “నన్నె కాని యన్య మెన్నఁడు నెఱుఁగని వారి విడువ నెట్టివారికైన” అనుపద్యార్థ మిచ్చుట ననుసంధేయము.

౬౨. ప్రపంచము నీపై తోఁచు - అఖండమైన దిక్కు ఒక్కటయ్యును వృక్షమో స్తంభమో ఆధారముగఁ జేసికొని దశదిక్కు లేర్పడినట్లు బ్రహ్మమునందు

అహంభావముచే భిన్నభావము లేర్పడు చున్నవి. అయ్యహంభావము పోయిన నంతయు బ్రహ్మముగనే తోఁచునని యిందలి భావము.

౬౨. ఇందుఁ గవయిత్రి యాత్మ నివేదనమున్నది. "పుట్టితి" సర్వజనసామాన్యమైన జననము కలిగిన పిదప గురుండు ప్రబోధ మొసంగువఱకుఁ జెప్పఁదగిన విశేషము లేమియు లేవనుట ఆ గురు ప్రబోధమున మోక్షసత్పథము గల్గుఁగావున దానిని గట్టిగ నిలుపుమని ప్రార్థన. జననముతోఁబాటు మరణ మనివార్యమైనచో "ప్రమాదం వై మృత్యు మహం బ్రవీమి" అను సనత్సుజాతీయభాష్యము ననుసరించి యట్టి ప్రమాద ముఖమునఁ బడనీయకుమని భావము.

కవితానుభవము

౫౨ వ పుట.

౧ వ పద్యము. కలవారలకు – డబ్బుకలవారలకుఁ గవితానుభవ ముండదనుట.

౫౩ వ పుట.

౨ వ పద్యము. ఘూకవి-ఘూకమను పక్షి -గుడ్లగూబ. అట్లే కాకవి - కాకమను పక్షి.

౩ వ ప. కవిచేతఁ బసవేది కలదనుట.

౪ వ ప. కృష్ణరాయఁడు, పోతరాజు, శ్రీనాథుఁడు, భీమకవి, పిల్లలమఱ్ఱి పిన వీరభద్రకవి అల్లసాని పెద్దన మొదలగు మహాకవులు అయా వర్ణనముల కుదాహరణము లగుదురు.

ఈశులౌటచేన్ – సమర్థులగుటచేత, తత్పరులు – బుషులగుటచే బ్రహ్మతాదాత్మ్యము నొందినవారు.

౫ వ ప. సుహృత్తులు-మనసులోని యోజనలు, 'రవి గాననిచోఁ గవి గాంచునేకదా'.

ఈశుతో పైన— "ముదియంగా ముదియంగ".

"మోక్షం బిచ్చిపొమ్మన్న నీ శ్రీభాండారములోఁ గొఱంతపడునా శ్రీకాళహస్తీశ్వరా!"

"కదలు మిటుమాని దివిజగంగాభవాని" కవికిఁ జాలినమిత్రుఁడు — అప్త్రేఢు మాన్యుఁ డనిధ్వని.

౫౪ వ పుట.

౧ వ పద్యము. పుటి—చెన్న పుటి.

౨ వ పద్యము. శ్రీకాళహస్తియందు మాణిక్యందునది సత్యము. "సత్యజ్ఞాన మనన్తం బ్రహ్మ" అట్టి సత్యము బ్రహ్మపదార్థ మొక్కఁడే.

౩వ పద్యము. వాగీశుల్ కవుల్ - ఆంధ్రకవులు కేవలము పద్యము లల్లువారు మాత్రము కారు. దేవాసుర గురువులగు బృహస్పతి శుక్రాచార్యులతో సమాన మత్రపాగల్భ్యము గలవారనుట. విద్యారణ్యులు శాయన మాధవాచార్యులవారు. ఇట నరణ్యశబ్దము సన్న్యాసుల కుచితమగు బిరుదము, రాయ లిన్యారు—కృష్ణ రాయలు, పండితరాయలు. ఒకఁడు విద్వాంసుఁడై ప్రభుఁడైనవాఁడు. ఒకఁడు విద్వాంసులలోఁ బ్రభుఁడైనవాఁడు. భాస్కరరాయలు, త్యాగరాయలు మొదలగువా రెందఱో కలరు. త్రిలింగదేశమున సంగీతముకూడ యోగులచే నిర్మింపఁబడినది. ఉదా: త్యాగరాజయోగి కృతులు, నారాయణతీర్థుల తరంగములు.

౫వ పద్యము. దానవ డింభకుఁడు – ప్రహ్లాదుఁడు.

౬వ పద్యము. కవుల కాలనిర్ణయమునకై వివదించుటకంటె వారి కృతుల లోని భావమును గ్రహించుటమేలు. చవాకులవాకులు - వ్యర్థప్రలాపములు.

(జాతీయము)

౭వ పద్యము. విజ్ఞుల సేవయే సిద్ధిప్రదము — అదిమాని కేశకాలము లను కూలింపలేదను వారధములు.

౮వ పద్యము. ఆయువే అన్నము నొసంగునని పెద్దలు భరతఖండమునఁ దమ యోగక్షేమములు పరమేశ్వరునకు వదలి తాము స్వధర్మనిష్ఠులై యుందురు. నేఁడా ధైర్యము తగ్గిపోయినదని సూచన.

౯వ పద్యము. పరమార్థశూన్యమైన చదువులు, సంపదలు, యుద్ధకౌశలములు పడమటిదేశములవారికి ఆనంద మొసంగఁజాలవే. ఆ సుఖము బహుదుఃఖమిశ్రమే. అచట స్త్రీలు పురుషద్వేషిణులై, పురుషులు సంసారభారము నొల్లక తిరుగఁ బోతులై నిమిత్తమాత్ర ప్రసక్తులు కలవారై యుండుటయే మిగిలె. తూర్పుదేశమున ఋషులు కనిపెట్టిన ధర్మములే సుఖప్రదములు.

౧౧వ పద్యము. ఇరుబాసలు – సంస్కృతాంధ్రములు – మూలము చాలులేని యుద్దండులు. సంస్కృతము తెలియక సంప్రదాయము తెలియక యుందువా రని భావము. ఇది జాతీయము. వీరి దండకములు. ఇది పరిహాసోక్తి. పామరరంజకంబు లగు గంభీరోపన్యాసము లని భావము.

౧౨వ పద్యము. సూరులు – పండితులు. ప్రధానపరిశోధన – ప్రకృతిని బరి శోధించి తత్ప్రవర్తకుడగు పురుషునిఁ బరమేశ్వరు నెఱింగిరని, సూరులకు – ఇది పరిహా సోక్తి. ఇప్పటి పరిశోధకులు ప్రధానవిషయముల విమర్శింపఁజాలక యప్రధానములగు దేశకాలాదుల విమర్శనలతో గొప్పవా రగుచున్నారు. వారిని వారింపఁగల విద్వత్ప్రభువులు లేకపోవుటయే కారణము.

౧౪వ పద్యము. "వీండనుమాట" దీర్ఘాక్షరము మీఁద బిందువు నన్నయ నిషేధించుటయు, వీండు ప్రయోగము నన్నెచోడుఁడు తన కుమారసంభవమున వాడు

టయుఁ జూడ నొక విమర్శకుఁడు నన్నయ్యకంటెఁ బ్రాచీనుఁడు చోడుఁడని పెద్దసిద్ధాంతము నుఁ బ్రతిష్ఠించి సాహిత్యలోకమునఁ బెద్ద కలగుండు పెట్టెను. ఈ ప్రమాదము త్రిలింగ సాహిత్యలోకమును ముప్పది సంవత్సరములు-గా నలయించు చున్నది. నన్నయ దీర్ఘము మీఁద బిందువు వ్యాకరణమున నంగీకరింపలేదే కాని లోకమున లేదని చెప్ప లేదు గదా! దక్షిణదేశమున శూద్రు లందఱు నేటికిని కోంతి వచ్చినది, లేంత కాయ, పాంత బియ్యము, పేండ, చేంట మొదలగు ప్రయోగములు చేయుచున్నారు. వీ రం దఱు నన్నయ్య కేల ప్రాచీనులు కాఁగూడదు? ఇట్టి చర్చ దండుగ. అయుక్తము మునకు హేతువు.

56 వ పుట.

౧౫ వ పద్యము. ఆగ్రహము - తమతమ సిద్ధాంతములందు ననఁగా మాట అందుఁ బట్టుదల యభిమానము ప్రగ్రహశూన్యములు - శాస్త్రముయొక్క మాత్రము లకుఁ గట్టుబాటులకు లొంగని మాటలు. శిష్టులపై, విగ్రహము - యుద్ధము. ప్రవీణులు. ఇది పరిహాసోక్తి. ఇట్టి వారికే నేఁ డాచార్యపదవి. ప్రభు పరిగ్రహము కలిగెననుట.

మంచి మాటలు.

చెన్న రాజధానిక శాల

౪ వ పద్యము. ఎంచకుంటకంటె మంచిలేదు. హరిమయమై జగముండుట నిది మంచి యిది చెడ్డ యని యెంచక యంతయు హరిమయము మనుకొనుటయే నిజముగు మంచి యని భావము.

౫౮-౫౯ వ పుట.

౧౫ వ పద్యము. ఇందు గురుని యావశ్యకము సూచింపఁబడినది. నేటి కాలమున వ్యాపారప్రకటనము లెల్లెడల నానారూపములతోఁ జిత్రించుటకుఁ బ్రకటించుటకుఁ బరమప్రయోజన మెయఁ డేది చూచి యాకర్షింపఁబడి వస్తువును గొనునో యనియేకదా! అట్లే ప్రాచీనులు సర్వస్థలములయందుఁ బాటలు, పద్యములు, చిత్రములు, శిల్పములు పరమార్థబోధకములు రచించుట యేవాఁ డెవ్వఁడు దేనిచేత నాకర్షింపఁబడి కృతార్థుఁ డగునో యనియే.

70 వ పుట.

౧౩ వ పద్యము. మామిడిచెట్టుయొక్క యుత్తమఫలము పండ్లుగాని నీడ కాదు. ఈ పావన భరతఖండమునఁ బుట్టినందులకు నుత్తమఫలమగు తపస్సును బొందక [illegible] క్షుద్రప్రయోజనములతోఁ దృప్తిపడి నిష్ప్రయోజనములు [illegible] తపస్సునా?

71వ పుట.

౨౨వ పద్యము. ఛందస్సు పాదము లనియు కావ్యము ముఖ మనియు వాగీశ్వరి వర్ణింపఁబడిన ట్లు ''మంతవ్యమ్'' - మననము చేయఁదగినది. ''ఆత్మా వారే...... మంతవ్యః'' అన్నట్లాత్మధ్యానము సేయక చిత్తమునకు సంక్షోభము గలిగించు పుస్తకములు వినఁదగినవని యమ్మనఁ గూర్చి పంచిపెట్టుచుండు రనుట.

72వ పుట.

౭వ పద్యము. భరతఖండ సంస్కారములు సంప్రదాయములు సత్కళలు కాలప్రవాహమునఁ బడిపోవుచున్నవి. నేఁడు పెద్దజీతము వహించుచుఁ బత్త్రికలలో ప్రచుర మగుచుండువారల కీ విషయము పట్టదు. ఆర్యవిజ్ఞానము నిల్వఁ బెట్టుకొను వారలకుఁ బ్రభావము చాలదు.

73వ పుట.

౭వ పద్యము. కావ్యమందు రసములు భోగ్యములు కాని లోకమున దుర్భరములు హేయములు. చంద్రమతి దుఃఖమును నాటకమున రూకలు కర్చుపెట్టుకొని పోయి చూచును గాని లోకమునఁ బుత్త్రవియోగమునఁ దుఃఖపడు తల్లి నొక్క నిమిసము చూడలేఁడు. లోకమందుఁ జీఁదగాఁ దోఁచిన దెల్ల కావ్యమునఁ బ్రీతిగాఁ దోఁచును. ధాతృసృష్టి సుఖదుఃఖమిశ్రితముగాని కవిసృష్టి 'హ్లాదైకమయీ' కేవల మానందజనకమే యని యాలంకారికు లనిరి.

75వ పుట.

౧౪వ పద్యము కట్టలో నది యెప్పుడేనిఁ బొంగి పొరలినను సర్వసాధారణముగాఁ దటిని (యొడ్డులుకలది) యను పేరుతో గట్టుల నడుమనే పాఱుచుండును గదా! అట్లే మహాకవుల కవిత శాస్త్రనిబంధనలకు లొంగియే యుండును. ఎప్పుడైన మీఱినచో నది యార్షమని మహాకవుల నిరంకుశత్వమని యందురు. కుకవుల కవితలు శాస్త్రనిబంధములేక వానవఱదలవలె నన్నిటిని ముంచివేయును గాని యెవ్వరికి సంతసముఁ గూర్పవు.

76వ పుట.

౯ వ పద్యము. ఆసురసంపదల్ - రాక్షస సంపదలు. ఆ సురసంపదలెల్లఁ గల్లఁగా - దైవీ సంపదలెల్ల నాశనమగునట్లు.

78వ పుట.

౫ వ పద్యము. కొన్ని పత్త్రికలు ప్రచారము లేకున్నను దమ యున్నచోటనే తమ నోటి కందిన వానిని గఱచి మ్రింగును. అట్టివి కొండచిలువలు. కొండెతాచులు చకచక ప్రచారము చేయుచు నిరుపక్కలఁ దమ నోటి కందిన వానినెల్లఁ గఱచుచు నిందించుచుండు పత్త్రికలు. సహస్రముఖముల - బహుముఖముల విజృంభించి ధర్మమున్నన్ని వైపుల నాదుకొను త్రిలింగవంటి పత్త్రికలు ఆదిశేషునివంటివి.

80 వ పుట.

౬ వ పద్యము. శూరత్వముచేత నీతిచేత రాజ్యములు వచ్చునుగాని హిందీనేర్చుకొని కూర్చున్నరావు. క్రొత్తసంసారమునకు ముందుగా నుప్పు బస్తాలు కొని కాలువ యొడ్డుననే పెట్టి యింటికి వచ్చెనఁట. ఆ రాత్రి వాన కవి యన్నియుఁ గఱిగి పోయినవి. స్వభాషను మఱచి సంస్కృతముఁ ద్రోసి రాష్ట్రముకొఱకు హిందీమాత్రము నేర్చుకొని కూరుచుంట యనుచితమని భావము.

౭ "స్వస్థాన వేషభాషాభిమతా స్సంతః" అని నన్నయ్యభట్టు సూత్రము. ఇప్పు డా దేశభాష లేదు. దేశపువేషము లేదు. రాజకీయావసరములంబట్టి యేవేసము వేసినను మనసున స్వధర్మాభిమానము మానని గొప్పవా రచ్చటచ్చటఁ గలరు.

౧౦ వ పద్యము. పైకి వైదికవేషము కలిగియు నందు విశ్వాసములేక తమ బాలకులకుఁ బరభాషలు నేర్పి వారు పరవేషముఁ దాల్చి ధనము సంపాదించుచుంటఁజేసి మనసులోఁ బొంగుచుండువారు పరిహాసాస్పదులు. స్వధర్మమునకు శత్రువులకంటె నపకారులు.

౧౧ వ పద్యము. పాశ్చాత్య విమర్శామాత్రములనుబట్టి మన శాస్త్రములను బరిశీలించుట తప్పు. ఈ తప్పుదారిని బోవువారి కందుఁ బరమార్థము కనఁబడదు. ఆ కారణంబున వెఱ్ఱి వ్యాఖ్యానములు సేయుదురు. ఈ పిచ్చి వ్రాఁతలకుఁ బొంగిపోవు పిచ్చివారలు పెద్దఁజేసి చేయుదురు.

83 వ పుట.

౪ వ పద్యము. వేయికరముల - వేయిమంది చేతులలో రవీంద్రుని పాత్రము లుండుటచేఁ బాశ్చాత్యుల రవీంద్రకవీంద్రుని కర్తృత్వము లేదనుట.

85 వ పుట.

౧ వ పద్యము. తులాధారుఁడు - ఇతఁడు వైశ్యముని. స్వధర్మానుష్ఠానముచే సర్వజ్ఞుఁడైనవాఁడు. భారతమున నితని కథ యున్నది. 'జాజలి' యను ఋషి యాతనివలనఁ దత్త్వబోధ పొందెను.

[illegible] వ పుట.

౧ వ పద్యము. దూరదృష్టితో దేశక్షేమ మెట్లు కల్గునో యని విచారణ సేయువా రరుదుగ నున్నారు.

౨ వ పద్యము. ఎంతగాఁ బడమటి దేశము ననుకరించినను బ్రయోజన మేమియు లేదని తాత్పర్యము.

3 వ పద్యము. తాంబూల భోయమునకు ముక్కులు మూసికొని జొక్కులలో బ్రాహ్మణుని ప్రచారమే కాని యేకాంతమందుఁ బరమేశ్వరానుగ్రహమునఁ గోరి ముక్కు మూసికొనుట- ప్రాణాయామము చేయుట- మంచిదని యెవ్వరును జెప్పరుగదా!

౪ వ పద్యము. లోక మంతయు వ్యతిరేకమైనను దేశికుని యాజ్ఞపై నిల్వఁబడుట ధీరత్వము.

87 వ పుట.

౫ వ పద్యము. అవధానులు – పండితరాజ బిరుదముచే దంటు సుబ్బావధానులుగారు ది 10-11-1940 వ తేదీన విజయవాడమహాసభలో సత్కరింపఁబడిన నాఁడు కవయిత్రి చెప్పిన పద్యము లివి. పద్యమాలయందు నిరూపింపఁబడిన సులక్షణములకు లక్ష్యమని సూచన. ఆనాఁటి మహాసభలో నవధానిశిరోమణి సాహిత్యస్థాపక కాశీ కృష్ణాచార్యులవా రిట్లు చెప్పియున్నారు.

ఉ. దంటుకులాబ్ధిసంభవుఁ డవధానిపదాంకితుఁ డాంధ్రదేశపుం
బంట కవీశ్వరుండు నవపండితరాయఁడు సుబ్బనార్యు మీ
వంటి రసజ్ఞు లీ విజయవాడ మహాసభ సత్కరింపఁగాఁ
గంటను గాంచి సంతసము గాంచఁగవచ్చితి నేడ కీర్తిజీ.

89 వ పుట.

౧౧ వ పద్యము. ఇప్పటికే జాతిలక్షణములు చాలవఱ కదృశ్యములైనవి. పాశ్చాత్యభావసముద్రమునందు మునిఁగి యన్నియు నదృశ్య మగుచున్నవి. జాతిలక్షణము లెన్నో నిలుపఁదగినవి యుండఁగా వానిపై లక్ష్యముంచక యెంత సుగుణసంపద యెంతశాస్త్ర మెన్నికళలు మునిఁగిపోవుచున్నను గోఁతిపట్టుగా వ్యవహారమే పట్టుకొని ముందఱచేటు గానలే రనుట.

గోఁతిపట్టు—విడువఁదగిన సమయమందును వివేకములేక విడువనిపట్టు.

90 వ పుట.

౨వ పద్యము. గురుమథనంబునం బడి-గురుసన్నిధానమున శుద్ధజీవ మలినజీవుల రాపిడి యను మథనమున రాలిన జ్ఞానమను అగ్నికణమున భక్తి యను గాలితో నూది పెద్దదిచేసి ఆ వెలుఁగున నిర్మింపఁబడిన దీ హంసవిజయాఖ్యనాటకదీపము. రాధాకృష్ణపండితుడు త్రివిక్రమునివలె నొకయడుగు ప్రాగ్భూగోళార్ధమున నొక్కయడుగు పశ్చిమభూగోళార్ధమునఁ బెట్టుచు మహోన్నత వీథి సంచరించుటచే ననఁగాఁ బ్రపంచమంతయు వ్యాప్తికలిగియుండుటచే నట్టి మహోన్నతపురుషుఁడు ఈ దీపమును జేతఁ బట్టుకొనిన లోకమంతకు వెలుఁగు వ్యాపించు నని భావము. అనఁగా నీ గ్రంథమున కుపోద్ఘాతము వ్రాయునిమిత్తమున నెల్లెడలఁ దత్ప్రచారమునకుఁదోడ్పడవలయుననుట.

93 వ పుట.

౩వ పద్యము: వక్తలకు శ్రోతలకుఁ దెలియని వేదాంతమని పాశ్చాత్యదేశపు వారనుకొందురు. వక్తల కనుభవములోనుండి శ్రోతల కనుభవము లోనికి వచ్చునది తత్త్వమనియు గురు బోధలచే జీవత్వము పోగా జీవుఁడే పరబ్రహ్మమని యిచ్చటి పెద్దలు నిరూపింపఁ గలరనియుఁ బ్రపంచ మంతయుఁ జాటఁదగుదు రని భావము.

౬. ధర్మవృక్షమునకు వేదమమూలము. శాఖలు తర్క-వ్యాకరణాదులు. వర్షము వలె వీనినిఁ బోషించువాఁడు లేఁడు. పిందెలు పడుచుండఁగనే - కోతులు-"స్థిరచిత్తము లేనివారలు. పడమటి గాడ్పులకుఁ జెట్టే కదలిపోవు చున్నది. ఇట్లున్నను మొగలి పొగడ మొదలగు పూవులవలె, లతాంతములు- పూవులను బోలిన వేదాంతము, వాడకుండ నీదేశమున నిలిచియున్నది. ఆవేదాంతవేత్తల సాన్నిధ్యంబునఁ దద్వాసన మబ్బిన రాధాకృష్ణ పండితుఁడు, వాడల వాడల-దేశదేశముల వేదాంతవాసనఁ బర్వచేయఁగలఁడనుట.

౭. పరదేశములకుఁ బోయి గౌరవములఁ బొందువారు స్వదేశముననుండి యెన్నఁడు పరదేశమున నడుగుపెట్టని దీక్షగల మహావిద్వాంసుల నచటఁ గీర్తించుట ధర్మము. ఇక్కడ నున్న పెద్దలవద్ద నేర్చుకొని కొంచెముతోఁ బరదేశములయందుఁ పెద్ద గౌరవములఁ బొంది తమ ప్రఖ్యాతికి హేతుభూతులయిన పెద్దల స్మరింపకుండుట ధర్మము కాదని సూచన. ఇటఁ బండితరాయుల శ్లోకము "లీలాలుంఠిత" యనునది సమన్వయించుకొనవలెను.

౮-౯. ధర్మబీజము నిల్పువారు- నట్టి పండితులఁ గళాకోవిదులఁ బోషించు రాజులు - స్వధర్మమును బ్రతిపాదించు సద్గ్రంథములు రచించు కవులు ధీరులు - వారే ధన్యులు - తక్కినవారు పొట్ట పోసికొనువారు.

౧౨-౧౩. బాటప్రక్కనున్న చెట్లకుఁ, దాటిచెట్లకైన లెక్కయున్నది గాని పండితులకు శిల్పులకు లెక్కలేదు. ఇతర జనాభాతో పాటు వీరికి లెక్కనెత్తినచో క్రమ క్రమమున సంఖ్య క్షీణమగుటఁ గాంచినచో గుండెపగులును. గతించినవారి స్థానమున నుండఁదగిన పండితులు ప్రభవించు వసతినిఁ గలుగఁజేయు ప్రభువులు లేరు. సంపన్నులు పైవారియొత్తిడిచే దానము చేయుదురే కాని గుణ మెఱిఁగి యవసరముకని పెట్టి చేయరు. ఆఁకలిగొన్న వాని కత్తరు రాచినట్లు లౌచిత్తి యెఱుంగని దానములు వ్యర్థమనుట. "దానం యదవసరే దత్తమ్".

౧౦౦-౨౩. అధీతి, బోధ, ఆచరణ, ప్రచారణములలో నితరుల సాయ మవసరము లేనివి - ఆత్మాలంబనముచేతనే జరిగినవి. ఆశ్రయించి గురువులయొద్దఁ జదువుకొనుట, యాశ్రయించిన వారికి బోధించుట, యథాశక్తిగ నాచరించుట జరిగినవి. ఇఁక సాఁగవలసిన ప్రచారమునకు సంపన్నుల సహాయము గావలయును గాన శ్రీ త్రిలింగ పీఠమున నే నొనరించు ప్రచారమునకుఁ దోడుపడుఁడని ప్రభువులకు సూచన.

౧౦౨-౫. కొమ్మలపై నాడు కోతులవంటి చపలచిత్తుల నగ్రస్థానములఁ బ్రభుమందిరముల సన్మానముఁ జేసి, రాజులచే సన్మానింపఁదగిన పండితులను శిల్పులను బిచ్చమెత్తుకొనుటకు వీథులలోఁ దోలు దుష్కాలము వచ్చినది. ఇంటి పట్టులు తీపము లేని దివ్వెలు కాకుండ నే కళ యెఱింగిన పండితుని యింటిపట్టున నా కళాపరంపరను నిలఁబెట్టు పండితుని నిల్పఁబెట్టఁ గర్తవ్యము. అట్టి పని చేయలేకపోయినను నోటినిండ నా మాట పలుకుండి యనరాదా!

౧౦౪-౯. "బ్రిధానములం ఒకరక్ష సేయుఁడీ" గృహములోఁ బ్రిధానము లనఁగా నెయ్యి, ఓయ్యము. ధర్మ సంస్థానములందుఁ బ్రిధానము లనగా, శ్రు. స్మృతులు, శూరులు, కవులు, పండితులు, శిల్పులు. దస్తు శిస్తు లేకను ప్రచ్చుకొన్నను దేశమున విద్యల విత్తనములు దేశస్థులు ప్రభువుల సహాయ మున్నను లేకున్నను నిలుప వలెనని భావము.

౧౦౫-౧౫. పాశ్చాత్యనాగరకత యను గాలిదుమారము పడమటినుండి వీచు చున్నది. అందఱుఁ బడమరమొగంబులై నడచుటచేఁ గన్నులఁ దుమ్ముపడి, దారులఁ గానకున్నారు. వెన్క మాటలు వినరావు. ఎదురుగాలికిఁ బోవువానికి వారి వెనుకవా రంతకేకలు వేసి చెప్పినను వినరాదు. పూర్వులు పెద్దలు చెప్పు మాటల నాధునికులు పాశ్చాత్యవ్యామోహంబున వినరనుట. కపటము సుకరము.

౧౧౪ - ౬. తోఁచినట్లెల్లఁ జేయంగఁ జూచు నొకఁడు

౧౧౫ - ౯. తోఁచినటు చేసి చెడియె ముక్కు దోవలఱేఁడు. ఈ రెండు పద్యములు కలిపి చదివినచో భావము స్పష్టపడును. తోవలఱేఁడు-చంద్రుఁడు. తారా శశాంకమే యిట ననుసంధేయము.

౧౧౭ - ౧౩. "పశువులను జేయు రష్యనుపదతులు" ఈ పద్యమును ౧౧౬వ పుటలోని 13 వ పద్యముతోఁ జదివిన భావము స్ఫుటపడును. "పసులమందఁ గాక పరిజల మూఁక".

౧౧౭ - ౬. వాతపిత్తశ్లేష్మములు- వికారమును జెంది జ్వరాది రోగములను గలిగించు, సత్త్వరజస్తమోగుణములు వికారమును బొంది, రాగద్వేషాద్యనంత మానస వ్యథలకుఁ గారణమగును. మొదటిది వ్యాధి - రెండవది ఆధి.

౧౨౨ - ౨. స్వశబ్దము - బ్రహ్మమందు వర్తించునని శాస్త్రమర్యాద. "స్వ" యనగా బ్రహ్మముయొక్క తంత్రము=స్వతంత్రము-ఆబ్రహ్మముయొక్క తంత్రము. "స్వతంత్రము" తన తంత్రముగా నెవనికగునో యాతఁడు స్వతంత్రుఁడు - అనఁగా బ్రహ్మతాదాత్మ్యమును బొందినవాఁడే స్వతంత్రుఁడుగాని పెద్దలను హద్దులను ధిక్కరించువారు స్వతంత్రులు కారనుట.

-౧౩౫. "ఎఱిఁగి చెప్పిన నామాటలు". ప్రాచీనవిద్యల హృదయము గురు సన్నిధానమునఁ గవయిత్రి తెలిసికొన్నది. ఆధునిక నాగరకతలోని గుణదోషము లాంగ్ల విద్యాభ్యాసముచేతను, రాజధానియందు వసించుటచేతను, బాగుగాఁ దెలిసికొని చెప్పు చున్నది గానఁ దనమాట నమ్మఁదగినదని నిరూపించుచున్నది. తనమాట లనుభవములేని మాటలు కావనుట.

౧౩౭-౧౯. ఇంతకుఁ మూలము స్త్రీలు - జాతియుద్భవమునకుఁ గారణ భూతలు. మగవారి నాఁడువారినిఁ బెంచవలసినవారు, గృహము నడపవలసినవారు. వారి పాతము జాతిఘాతము. వారి పూర్ణత జాతికిఁ బూర్ణత.

129 వ పుట.

ఈ హిందూసుందరి పత్రిక చిరకాలమునుండి సతి బాలాంత్రపు శేషమాంబగారి వలన నిర్వహింపఁ బడుచున్నది. శేషమాంబగారు తమపత్రికను బుత్రికను సమముగాఁ బెంచుకొని వచ్చినారు. దైవయోగముచే నాయమ్మ పుత్రికయగు కాళ్లకూరి శ్రీమహాలక్ష్మిసుందరాంబగారు కీర్తిశేషురాలగుటచే నీపద్యముల సూచింపఁబడిన సద్భావముల కంతరాయము కలిగినది. భగవంతుఁడీ కొఱఁత యెట్లు తీర్చునో.

135 వ పుట.

3 వ పద్యము. పాదము మాత్రమే యుండవలసిన ధర్మము నీలో నాలుగు పాదము లుండుటఁ జూచి కలి యోర్వలేక నీయాయువు నాలవపాలుచేసెను. అనఁగా నిరువదియైదు వత్సరములకే నూరేండ్లు నిండించెను. ఆ కాలమున సూర్యుఁడు ప్రకాశించుచుండఁగాఁ బగలు నాలుగు జాములు వికసించి యుండవలసిన పద్మము మొదటి జామే ముకుళించుకొని పోవుట యన్యాయముకదా! అట్లే యాప్తులు పెద్దలు సర్వవిధములఁ దన శ్రేయస్సు కోరుచుండఁగా నిరువదియైదు వత్సరములకే శ్రీమతి కాళ్లకూరి మహాలక్ష్మిసుందరాంబగారు కాలధర్మము నొందుట యన్యాయమని భావము. ఇప్పటి కీయమ కీర్తిశేషురాలై సంవత్సరము ముగిసినది. ఆ సందర్భమున శ్రీకనకాంబగారు తమ సంతాపము నిట్లు వ్యక్తపఱచిరి.

ఇట్టె వచ్చెను దిన మొక యేఁడు గడచె, మా మహాలక్ష్మి సుందరాంబకు నఖండ
శాశ్వత బ్రహ్మలోక వాసంబు గలిగె, నెద భరించును గద యెంతయెంతయైన. ౧

అప్పటికిఁ గ్రొత్తమలు నాఁటి కగుమ్రబాఁత, ప్రియులయెడబాటదెంతటి ప్రీతియున్న
మా మహాలక్ష్మి యెడబాటు మా మనములు, నమలుచున్నది నాఁటికి నాఁడు మలచి ౨

సుకవిగేయంబు సర్వాంగసుందరంబు, శాస్త్రవిహితంబు గురుదైవసమ్మతంబు
భక్తిభరితంబు లలితంబు పావనంబు, శేషమాంబాతనూజాతజీవనంబు. ౩

మా మహాలక్ష్మి యాపాదమస్తకంబు, పెద్దతికమును దాల్చిన ముద్దరాలు
పసుపు కుంకుమ కాటుక పాపటయును, దంతకాంతుల దాగు మందస్మితములు. ౪

ఎంత వినయంబు చదువది యెంత యెంత. సంతసము శాంతమో తల్లి యెంత యెంత
పట్టు విడుదల యెంత సంబర మదెంత, యెంత తెంతల కాయువ దెంత సేవ. ౫

పల్లభునిఁ దల్లిదండ్రుల బంధువితతి, సత్పథమున నిల్పం బెట్టఁజాలు ధీర
ఆచరణచేసి చూపు పుణ్యాత్మురాలు, కోటి కొక్కర్తు సుందరిసాటి లేదు. ౬

పుట్టి రమకొన్న తల్లికి మదిమి నెట్టొ, పుట్టి పెరిగితి పల్లారుముద్దుగాఁగఁ
గన్నవారికి 'చేటి'పై కరతలముల భువనమోహనమై పొల్చు ముత్యమట్లు. ౭

దివ్యయశముల కాలఁ దామరపువ్వుపూల, బాల బాలాంతరులయింట బాల యయ్యొ
చందమామనఁ జందమౌన మన సుందరాంబ, చందమామను మించిన దందు రెందు. ౮

బొమ్మలను జూపి చెప్పితి పూర్వకథల, నల్లిబిల్లిగఁ గట్టితి బుల్లిపాట
పద్యములఁ జెప్పి యర్థ ముపన్యసించి, చెలుల నలరింతు నాటలఁ జేరఁబిలిచి.

పుట్టకయె నేర్చినావేమొ చిట్టితల్లి, తేఁట తెనుఁగులు గాక హిందీయు సంస్కృ
తంబు బాల్యంబునందె యాంగ్లంబు గూడ, బాలవయ్యును బుద్ధులఁ బ్రౌఢ వైతి. ౧౦

ఈడు జోడుగఁ బెఱిగి నా యింటనేమొ, బావనేగాని యొరునిఁ జేపట్ట ననుచుఁ
బట్టుపట్టితి కాశ్లకూర్ శేషమంత్రి, మదినిఁ గైకొన్నవానిని మానుని సతి ౧౧

దిక్పతులను మాని దేవేంద్రుసిరి మాని, మనుజపతినిఁ గోరె మును నొకర్తె
సిరి నెదను ధరించు శేషశాయిని మాని, శేషమాంబపుత్రి శేషుఁ గోరె. ౧౨

సంపదలఁ జక్కఁదనమునఁ జదువులందు, నెక్కుడై, తాను, నన్నింతో మక్కువఁగను
బళ్లెరంబున దినము నాకాళ్లఁ గడిగి, త్రావు సుందరి నా కెళ్లు దక్కు ననుచు. ౧౩

నీ విభుఁడు నాఁడు దుఃఖింప గ్రీవములను, గలుగు, నాప్తులు కన్నీరుఁ గార్పుటరుదె
ఘావములు మాఱె నీ నేటి భావములందు, దేవతలు గారె తలఁపఁ బతివ్రతలిల. ౧౪

కాకినాడ పురంబున గడపదొక్కి, కాశికాపురమున మధ్యకక్ష్య గడచి
సత్కళామందిరంబున స్వామిని యయి, చెన్నపురమున సుందరి చెన్నమీఱె. ౧౫

ఆంధ్ర గీర్వాణములను విశ్వాతిశాయి,యైన విద్వత్తు గలిగి నీ వలరినావు
చదువు రానట్టి కేవలసాధ్విపోలె, వినయమును దాల్చి మెలఁగితి వనితలందు. ౧౬
నేటి విద్యాలయంబులఁ జేటులెఱిఁగి, కలికలుష మెల్లఁ గడిగి ప్రజ్ఞాబలమున
బురదలో నుండి కుమ్మరిపుర్వువోలె, పాఠశాలలలో నుండి బైటఁబడితి. ౧౭

మీరబాయిని మించితి మీఱకుండఁ, జాలకచేసితి సులభ నీ సూక్ష్మబుద్ధి
గార్గి మించితి నీవు జిజ్ఞాసకలనఁ, గబళ మైత్రివి బిడ్డ యా కలికిఁ గలికి. ౧౮

మోమునను దండ్రి సుందరరాముపోల్కి, నెమ్మదిని నెన్న తల్లి శేషమ్మ మాద్రి
వినయసుందరి సుందరి కెనయె యొకతె, ఉన్నఁబోయిన నామెకు నుపమ యామె. ౧౯

నీదు గుణగాన మేఁ జేయ నిన్నుఁ జూడ, వలచు సాధ్వుల కే నేమి పలుకుదాన
సుందరీ! నీవుమో మిందుఁ జూపరాదె, నమ్మకముగల్గ నాదు పద్యమ్ములందు. ౨౦
సచ్చిదానందపద సుధాసారకలన, జీవతను బాసి తద్భావభావనమున
నాత్మతాదాత్మ్యమంది బ్రహ్మానుభూతి, మెఱసి మఱుఁగైతి మబ్బుల మెఱుపువోలె.
జీవయాత్ర నరసి భావంబు బ్రహ్మంబు,నందు మోపి సర్వ మదియ యంచు
సుందరాంబ ధర్మమాత్మ్యంబు నరయుచు, ధవునితోడ నింట ధన్య యయ్యె. ౨౨
అక్కరాల నేర్పుఁ దమ్ముల కదియు మీ,యంతదైనఁ జాలునంచు శేష
మాంబ నిన్ను నాకు నప్పగించిన నీవు, నింతె యాయువంచు నెఱుఁగనైతి. ౨౩

అక్షరాలు నేర్చి యక్షరతత్త్వంబు, నరసి కళలు విద్య లన్ని నేర్చి
నన్ను నిన్నుఁ జూచి నల్వురు మెచ్చ లో,పలనె మాయమైతి భాగ్యమె యిది. ౨౪

అన్ని యిచ్చి యొక్క యాయువు నజుఁడు నీ, కీఁడుగాక నీకు నీ డెవరిల
మూటకట్టుకొన్న ముదుసళ్ళ నటు తోసి, ముం దదేల పోతి సుందరమ్మ! ౨౫

అల్ల కాణాద పాణినీయములు కాపి, లంబు పాతంజలంబు నాలంబమైన
సరససాహిత్య సంపదఁ బరిఢవిల్లు, నిన్ను మఱువంగవచ్చునే కన్నతల్లి! ౨౬

నాల్గుభాషలలో నీవు నాల్గుదిక్కు,లందు ధర్మంబు బోధింతు వనుచు నెంత
సంతసించితినో భగవంతుఁ డెఱుఁగు, సుందరీ! మోస మిది యని సుంత యెఱుఁగ. ౨౭

చదువుగల్గినేని సంప్రదాయము సున్న, సంప్రదాయ మున్నఁ జదువు సున్న
రెండు నుండెనేని దండితనము సున్న, నాయు వగును సున్న యన్ని యున్న. ౨౮

గురులనోటినుండి దొరలిన సూక్తుల, మౌక్తికంబు లట్లు మాలకట్టి
యఱుతఁ దాల్చి మించి యమృతాంశురశ్మిలో, సుందరాంబ యైక్యమంది పోయె. ౨౯

136 వ పుట.

శ్రీమతి పొణకా కనకాంబగారు నెల్లూరు జిల్లా, త్రిలింగదేశమునఁ దన దాతృత్వమునకు స్వార్థత్యాగమునకు దేశభక్తికి మిక్కిలి ప్రసిద్ధిచెందిన వ్యక్తి. ఆమె యేకపుత్త్రిక పోయినపుడు చిన్ననాఁటి సఖ్యమును బురస్కరించుకొని కవయిత్రియాశ్వాసంబున నూరడిల్లి యామె గ్రంథములు శ్రీజీవయాత్రాదికములు విని కలిగిన శాంతితోఁ బరమార్థచింతతో నేఁటికిఁ గాలక్షేపము సేయుచున్నారు.

౨ వ పద్యము. ఆపగవలె - నదివలెఁ బాఱుశోకము నెటుల ఆపగ-నిలుపఁగఁ జాలును, జీవుఁడు - శాస్త్రములోని యుక్తు, లెవ్వగ - ఏరీతిగా, వగమాన్పఁజాలు-దుఃఖము నడంపఁజాలు - అర్జునుని దుఃఖము షోడశరాజుల చరిత్రమును విని శాంతించెనా?

శ్రీపద్మినీ నిర్యాణము.

తన పదునెనిమిదవయేఁట చెన్నపురిలో ఘోషా ఆసుపత్రిలో 14-9-39 తేదీ గురువారము రాత్రి 9-30 గంటలకు శ్రీ పద్మినిదేవి స్వర్గస్థురా లైనది.

137 వ పుట.

శ్రీ [illegible]రాలగు పద్మినిదేవి బ్రహ్మశ్రీ దంటు సుబ్బావధానిగారి యేకపుత్త్రిక. ఈమె తన పదునెనిమిదవ యేటనే భౌతిక శరీరమును విడిచినది. ఈయమను నూజవీడు [illegible] వంశీయుండగు చి॥ పార్థసారథి కిచ్చి వివాహముచేసిరి. వీరి దాంపత్యము మిక్కిలి [illegible]గ సమరూపముగ నుండెను. బాల్యమునుండి యీ బాలిక [illegible] భగవద్భాగవత గోష్ఠిలోఁ దన తండ్రిగారి సత్రయాగదీక్షలోఁ

వెలిఁగినది. శ్రీమతి కనకాంబగారి కంబరామాయణము చెన్నపురిలో సౌందర్య మహాలులో గానముచేసి పండితుల మెప్పుఁగన్నది. శ్రీకనకాంబగారి యొద్దనే యాంధ్ర గీర్వాణభాషా ప్రవేశమును సంపాదించి శక్తి కొలఁది పద్యము లల్లుచుండెడిది. ఐదేండ్ల ప్రాయమునాఁడు శ్రీమాన్ అమృతానందనాథస్వామివారి యంకమున లాలింపఁబడి శ్రీజయదేవగీతగోవిందము నిష్కష్టముగాఁ బాడుచుండెడిది. చెన్నపురమున కేసంగిలోఁ బెట్టు సంగీతపాఠశాలలో సంగీతమునేర్చి త్యాగరాజకృతులు దీక్షితుల వారి కృతులు మనోహరముగా లలితముగాఁ బాడుచుండెడిది. సంస్కృతమునఁ గాళిదాసత్రయముఁ దెనుఁగునఁ బంచకావ్యములు నక్కడక్కడఁ జదువుకొన్నది. కనకాంబగారి ప్రోత్సాహమున నత్తవారి యింటినుండి చిటిపొటి పద్యములు వ్రాసి పంపుచుండెడిది. అందుఁ గొన్ని హిందూసుందరీ పత్రికలో నప్పుడప్పుడు ప్రకటింపఁ బడుచుండెడివి. సాధుసత్కగ్రహముగల యీ గ్రంథరాజమున నామె పద్యము లుండుట యామెకు శ్రేయోదాయక మని యెంచి యిందుఁ బొందుపఱచుచున్నాము.

సాధనకు విషయము లిచ్చి శ్రీకనకాంబగారీ బాలికచేఁ బద్యములు వ్రాయించు చుండువారు. ఇంక నాలుగైదు నెలలకు సర్వము విరమించు ననగాఁ దన స్వీయచరిత్రగాఁ గొన్ని పద్యములు, కొన్ని ప్రత్యేక విషయములను వర్ణించిన చాటువులు చెప్పినది. సహృదయుల చల్లని దృష్టిచే నాయమకు శాశ్వతసౌఖ్య మబ్బుగాక.

గీ. కక్క! నీవు చెప్పు కంబరామాయణ, మ్మొకఁడె నాకుఁ జదువు సకలమయ్యె
ముద్దుచేసి నీవు పద్దె మల్లుమనంగఁ, దోఁచినట్టులెట్టు గీచివైతు.

గీ. పలుకు లింటిపేరు భావంబు నామంబు, కనక మట్టి కక్క కనికరింపఁ
జేయుచుంటి నిట్టి చిటిపొటి పద్దెముల్, తప్పునొప్పు నెఱుఁగఁ దరుణులార.

గీ. పిచ్చి పిచ్చిగీత పిల్లది గీయంగ, నదియుఁ జూచి యలరు నమ్మలట్లు
చాలు మూల లేక బాలిక పాడెదు, గీత లెల్ల వినుఁడు మాతలార.

౧ స్వీయచరిత్ర

గీ. పిన్ననాఁడు నాకుఁ బ్రీతితో *దేవుని, తాత నేర్పె బాడ తాళ మేయ
అమృతహృదయుఁడాత డానందనాథుండు, నన్ను గన్న ధీరునకు గురుండు.

గీ. సత్రయాగమందు స్వామి సన్నిధిలోన, బాల్యమందు నాడి పాడుచుండ
నక్కగార్లు సుందరమ్మ రాజమ్మలు, తోడుగాగ వేడ్క తోడ నాఁడు.

గీ. ఆటలాడఁ దీర దాడ కీడకుబోవఁ, బాట భజన గోష్ఠి పగలు రేయి
చిఱుతవాండ్రు గోరు చిఱుతిండియును నందె, పండొ పిండొ పాలొ పానకంబొ.

గీ. లాలిపాటఁ బాడి సోలి నిద్రింతును, మేలుకొలుపుతోడ మేలుకొందు
స్వర్ణముఖరిలోన స్నానంబు గావించి, స్వామికడను బాడి చలిది గుడుతు.

---

* శ్రీమాన్ అమృతానందనాథ స్వామివారిని దేవుని తాతయని పిలుతురు.

గీ. నన్ను విడువలేక నాతల్లి నావెంట, బడికి వచ్చు నైదు బడులు రాఁగ
బడియు మాని యింట పాటయో పద్దెమో, చెవినిఁబడిన దెల్ల జవురుకొంటి.

గీ. తండ్రి వైద్యరాజు తాతయ్య సాహిత్య, చక్రవర్తి నాదు జనని యన్న
పూర్ణ దంటువారు పుట్టింటివా రత్త,వారు నూజవీటి పేరుగాంత్రు.

గీ. గొప్పయింటివారు కోల్చినవా రత్త,గారు లక్ష్మి మామగారు సుబ్బ
రాయశాస్త్రియో సరస్వతి నాయఁడు,బిడ్డ కమ్మనైన గడ్డ పెరుగు.

గీ. పచ్చవిల్తువంటివాఁడు వెన్నని పేర, బరఁగువాఁడు నాదు ప్రాణవిభుఁడు
శౌరమంత్ర మెంతొ జపియించి జపియించి, నన్నుఁ బడసి తృప్తిగన్నవాఁడు.

గీ. పంతగించి పద్య మెంతగాఁ జదివిన, మెచ్చనట్టి జనకు మెప్పు గంటి
భామినీవిలాసపద్యశతమ్ములు, పారవశ్య మొంది పాడిపాడి.

గీ. చన్నపురము గ్రీష్మ సంగీత శాలలో, కొంతకొంత నేర్చికొంటి వింటి
శంభునూర్చి పాడ * సంబో మగాదేవ, యందు రరవలందు నందమేమొ.

౨ ద్రావిడపురంధ్రీవర్ణన మొదలగునవి

గీ. పట్టుచీరలన్న వాపట బొట్లన్న, రవ్వదుద్దులన్నఁ బువ్వులన్న
నన్న మేటికన్న నరవరలకుఁ దెల్గు, పాటలన్న [1]వెతలపాకులన్న

గీ. మడికిఁ జీరవేఱు తడికిఁ జీరయువేఱు, పగటి చీర వేరు పడకటింటి
చీర వేఱు నాలు చీరలలో మేలు, నూజివీడునందుఁ దేజ మెసగు.

గీ. చదువుపిచ్చబడిన సంసార మండదు, ఇంటిపనులతోడ నేటిచదువు
ఇందు నందు మెఱయు [2]సుందరి తా నెంత, ధన్యురాలొ నుడువఁదరమె నాకు.

గీ. వింత యింతకంటె వేరేమిగల దిలఁ, దల్లి యగుట కైన తరుణమందు
పిల్ల లొందుగుమంతు పెండిలి లేకుండ, పట్నమందు వేఁడు పల్లె లేపు.

గీ. ఎంతవింతవాఁడొ యీట్రిప్లికేనులో, నున్న [3]దేవుఁడట్టె కన్నులరర
పలుకరించువాని పగిది దర్శనమిచ్చుఁ, దనివితీర దెలత తడవుకన్న.

---

* అరవల యుచ్చారణ పరిహసించుట.

1 వెతలపాకులు = వక్క-ఆకులు.

2 శ్రీ మహాలక్ష్మి సుందరాంబగా రప్పటికి జీవించి యున్నారు. ఆమెయందుఁ దమకుఁగల గౌరవ మిందుఁ బద్యము సూచించినది.

3 పార్థసారథిస్వామి; తన భర్త పేరుకూడ నదియే యగుటచే గాఢముగా వర్ణించినది.

సంక్రాంతి

హిందూసుందరి, జనవరి 1937

పర్వమున సాధన పద్యములు

గీ. మనసు కానంద మీ ధనుర్మాసమందు, వేకువనులేచి గబగబ పిల్లలెల్ల
పెద్ద లుత్సాహపడుచు గొబ్బిళ్లపెట్టి, ముగ్గులను పెట్టఁబోదురు మోదములర.

క. పశుపులపండుగ ముందర, ముసలమ్మలు, ముదము లేచి ముగ్గులు పెట్టన్
వాసె వాసి లేవండనుచున్, ఒపిల్లల లేపుచుందురి పరమప్రీతిన్.

క. చలికంకంబుల కటుక, చలిమంటలు, వేసికొనుచుఁ జప్పట లిడుచున్
బిలుచుచు గలగలలాడుచు, వెలయును రోక కొంద అదిగో వీధులలోనన్.

గీ. కల్లుదీయును మాయమ్మ వంకిఁ యెరేక, అమ్మ పెట్టును ముగ్గు గొబ్బెమ్మలోనఁ
జిగురుగొట్టును మాయమ్మ సొంపుగను ద్రేళ్ళఁ, బిండిముగ్గులు మాయమ్మ పెట్టుచుండు.

గీ. ఆవుగోపల దేవతలంద ఉందు, రావుపేడయే శుద్ధి చేయఁగల దెల్ల
ననుట తెలుపఁగ గొబ్బిళ్ళ నమరనుంచి, పసులపండుగఁ జేతురు పరమభక్తి.

ఆత్మనివేదన

హిందూసుందరి, ఫిబ్రవరి 1939

గీ. వేంకటేశ్వర నీ పాదపంకజముల, నాత్మ నమ్మిన నాదు దాస్యమ్ము గొమ్మ
సౌఖ్యముల శుభముల నా కొసంగుమయ్య, పాడుచుండెద నీకథల్ భక్తితోడ.

క. ఈపద్మిని నీపద్మిని, నీ పదపద్మములఁ గొల్చు నిర్మలభక్తిన్
గాపాడుమయ్య దీనిని, బాపాసురనాశ! శ్రీనివాసా! శ్రీశా!

క. పీడించెద వాడించెదను, వేడించెద వాదుల వట్టి వెతలకె జనులన్
వేడింపుము పాడింపుము, వేడుక నీ కొదవ నన్ను వేంకటనాథా.

క. సారంబులేని దీ సంసారం బెవ్వారికేని సామాన్యులకున్
భారమని చెప్పవలెనా ?, వేరా వినుతింతు నిన్ను వేంకటనాథా.

గీ. ఏమిచేసెదొ నీవు నన్నింక మీఁద, నాదు భారము నీదె పన్నగవిభూష
యెటులఁ బ్రోతువొ నాకు నేమేమి యిడెదొ, అబల నీపూజలైనఁ జేయంగఁజాల.

క. ఈవే శాంతిని దాంతిని, నీవే సంతసము సౌఖ్య మీవే వేవే
రావే నా వ్యథ లడఁపవె, శ్రీ వనితాలోల భక్త సేవాలోలా.

138వ పుట.

3వ పద్యము. నిష్ఠ నీమమున్ బొత్తుగఁ బోయె, నేటి పరబోధలు బాధలు — నేటి కాలమునఁ బరులు చేయు బోధలు—పాశ్చాత్యదేశస్థు లొనరించు బోధలు నిజముగా బాధ లనుట.

నీటి పరబోధలు— ఎట్టి పరబోధలును బాధలుగాఁ బరిణమించునవి యనియు జెప్పవచ్చును. భరతఖండమున సదాచారము శీలము స్త్రీలమూలముననే నిలిచియున్న దని తాత్పర్యము.

139 వ పుట.

౬ వ పద్యము. గాలిపడగలవలెఁ గట్టుబాటులు తెగినవార లెందుఁ బడిపోవుదురో దేవునకైనఁ దెలియదు.

౭ వ పద్యము. వంతులుపోక — మగవారు పాచిగుడ్డలతో భోజనమునకు సిద్ధపడుచుండఁగా నాఁడువారు పాచిమొగముతో వంట ప్రారంభించుచున్నారు. ఇట్లే సకలక్రియలయందు వంతులుపోయి ధర్మవిధ్వంసము చేయరాదు.

140 వ పుట.

గురుభక్తావతంసు లగు చుండూరి వేంకటరెడ్డిగారును శ్రీమాన్ అమృతానంద నాథస్వామి శిష్యులు, శ్రీ త్రిలింగపీఠ భక్తులు. వీరి జన్మదినమున శ్రీ పీఠాశీర్వాదము కనకాంబాముఖమున నిట్లు వెలువడిన దని యెఱుఁగునది.

141 వ పుట.

శ్రీరామస్తుతి— నానానావిధ ప్రాస్తావిక పద్యములతో నీతోమాలియను రచించి యందుఁ బతకస్థానమున నున్న కుసుమగుచ్ఛముగా శ్రీరామస్తుతిఁ గవయిత్రి రచించుట యెంతయు సరసముగా నున్నది.

“విశ్రామస్థాన మేకం కవివరవచసామ్” ఎన్నెన్ని వర్ణించినను సత్కవుల వాక్కు రామునియందే విశ్రమించునన్న యభియుక్తోక్తి కిది నిదర్శనము.

“రామో ధర్మభృతాం వరః” అని వాల్మీకి ధర్మశబ్దము శ్లేషించి ధర్మము నాచరించినవారిలోను ధనుర్ధరులలోను శ్రీరామమూర్తి యగ్రగణ్యుఁడని సూచించి యున్నాఁడు. ఆభావ మీ పద్యమునందు విపులముగా నిరూపింపఁబడి యున్నది.

“విశ్వామిత్ర యాగసంరక్షణకు, జానకీకరగ్రహణమునకు, సురారులను గూల్చుటకు, వాలిని రాల్చుటకు, యుద్ధమందు దశకంఠుని సంహరించుటకు శ్రీరామమూర్తి కోదండపాండిత్యమే కారణము. దృఢముగా ధరింపఁబడిన ధర్మము దృఢధర్మము (విల్లు) పితృవాక్య ప్రతిపాలనమందును శరణాగతత్రాణమందును శ్రీరామునకు దృఢధర్మమే బలము. దృఢముగా నాచరింపఁబడిన ధర్మమే బలము.

“చెంతఁ జేరవయో” చెంతనున్న లక్ష్మణునిమీదఁ బ్రీతియో, దూరముననున్న భరతునిమీద ప్రేమయో మే మెఱయఁజాలము. స్త్రీజనమునందు నీ కాదరమో యనాదరమో మే మెఱుంగఁజాలము. తాటకను సంహరించినావు, అహల్య నుద్ధరించినావు, భార్యను గోలుపోయి యంగలార్చెదవు, నిండు చూలాలినిఁ గానలో డింపఁబంపితివి. నీ యంతరంగ మెవ్వఁ డెఱుంగు? గుహుఁ డెఱుఁగునా? శంబూకుఁ డెఱుఁగునా? గుహుని గాఢాలింగనముఁ జేసికొంటివి. శంబూకుని విషయమున నీకుఁగల యనుగ్రహము నల్పు లెఱుంగలేరు. “వనుఁ బాలింప నడచివచ్చితివా?” యన్న ట్లయోధ్యనుండి శంబూకుని కడకు నడచి వెళ్ళితివి.

“పెట్టెంబుట్టిన” అయోనిజ నేలపట్టి—భూపుత్త్రి సీతనస్త్రి నీభార్య; నీశత్త్రులు లంకలోఁ బుట్టినవారు “రక్కసులని సూచన. మర్త్యాసులు వారు. సముద్ర లంఘనము చేసిన నీబంటు గాలికిఁ బుట్టినవాడు హనుమ. “అజాయమానో బహుధా విజాయతే”అన్నట్లు పుట్టువు లేనివాఁడవు నీ వయ్యు బహుముఖములఁ గనఁబడున దంతయు నీవై యున్నావు. అట్టి నీ చరిత్ర పుట్టలోఁ బుట్టినవాఁడు వాల్మీకి పుట్ట తేనియవలె మధురమైన శైలిలో రామాయణమును పాడెనని యర్థము. “మధుమయ ఫణితీనాం మార్గదర్శీ మహర్షిః” తేనెవంటి తీయని పల్కులతోఁ గవిత నల్లుటకు దారిఁ జూపినవాఁడు. రామా! నీ ప్రభావము నేమని చెప్పవచ్చును? నీ ప్రతాపము చేతనే లంకను బుట్టిన రక్కసులను గెలుచుకొంటివి గాక నీ పరివారములోఁ బుట్టు లేను నీభార్య సీత ధూళికిఁ బుట్టినది (భూమిలో) నీబంటు గాలికిఁ బుట్టినవాఁడు హనుమంతుఁడు,నీకవి పుట్టలోఁబుట్టినవాఁడు“క్రియాసిద్ధిః సత్త్వే భవతి మహతాం నోపకరణే.”

“పురుషుల్ లెక్కయె” “పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళమ్” పురుషులు మోహించుట లెక్కయా? వశులైన ఋషులే నిన్నుఁ గని సమ్మోహముఁ జెంది రనుట మిక్కిలి సరసము. ఆ కారణము చేతనే కద మహాలక్ష్మి యనపాయిని యయ్యె.

“లోకములకుం గల్గింతు వాంఛితమున్” “మంగళాదీని, మంగళమధ్యాని, మంగళాంతాని కావ్యాని” యన్న సంప్రదాయము పాటింపఁబడినది.

స్వస్తి

141 వ పుట.

ఈ తోమాలియ సమర్పించిన నాకుఁ బుమ్పుకొన్న నీకుఁగూడ ఖ్యాతిని దెచ్చునదియే. పాఠకులకు నీతి లాభము.

142 వ పుట.

నా కిచ్చిన ప్రచోదనమునుబట్టి విజ్ఞానప్రదమగు నటుల సాహిత్యమర్యాద లను ధర్మమున మర్యాదలు నిరూపించుచు నపమార్గములను నిశ్శంకముగ ఖండించితిని. ఈ ధైర్యము నాసర్వజ్ఞత్వముచేత వచ్చినది కాదు. స్వామీ! నాద్వారా యీ ప్రాస్తావికము ప్రచురింపఁ జేయవలెనను మీసంకల్పమే కారణము. ఈ భావము “నీవున్నావని యెన్నకెన్నఁ డొరులన్ నిర్భీతి వాక్రుచ్చితిన్” ఈ సందర్భమున నాముక్తమాల్యద లోని “నియిచ్చరియె మిన్నక పోవోయి మునిప్రవర నిన్ను నొప్పింతును భూనాయకు సభ నిందులకై, యేయడ్డము వలవ దవల నేనున్నాడన్”.

అనుపద్య మనుసంధానము చేసికొనవలయును.ప్రచోదనా సామర్థ్యంబునఁగొన్నింటిని ఖండించి, కొన్నింటిని మండనము చేయుచున్నట్లు కాన్పించుటయేగాని నిక్కముగాఁ గవయిత్రికిఁగాని తత్త్వసమగ్రిలయిన మఱియెవ్వరికిఁగాని యొక దానిపై ద్వేషమూని ఖండించుట, యొక దానిపైఁ బక్షమూని మండనముచేయుట యభిమతము గాదు. కవయిత్రి తన జీవయాత్రయందు “మంచి యన నెంచకుంటయు, యంచిత

విశ్వస్వరూపుఁ డతఁడై తెలియుఁ డా పరమేశ్వరుఁడు విశ్వస్వరూపుఁడై యుండఁగా వంద అతనిలోనివార. కావున నెంచకుంటయే మంచి" యన్నారు. ఈశ్వరుని విరాట్స్వరూపము వర్ణింపుచు నెన్నధర్మ మన్నారు. ఈ జగన్నాటకమున వారు వారు వారి వారిపాత్రల కుచితముగా నాడుచున్నారు. తనకుఁ బరమేశ్వరుఁడు ప్రసాదించినపాత్ర కనురూపముగాఁ దాను నటించుచున్నట్లు సూచన. నక్షత్రకుని హరిశ్చంద్రు నిరువుర సృష్టించినవాఁడు కవియే కదా? కావునఁ దత్త్వదృష్టితోఁ జూచిన నెవరిని మంచి యెవరిని జెడ్డ యనుట కవకాశ మున్నది."ఈవిశ్వంబునఁదేని నే నెన్నఁగ రాదది మంచి చెడ్డయని" ఈ విశ్వంబునందు ఏని నే నెన్నఁగ రాదు. ఎవరినిగాని యే పురుషునిఁగాని నిందింపరాదు ఎన్నుటకు బ్రశంసించుట యను నర్థ ముండుటచేఁ గీర్తింపను రాదు. సకల మీశ్వరమయ మని భావింపవలె నని తాత్పర్యము.

ఈ విశ్వంబునఁ+దేని నే నెన్నఁగ రాదు. "దేని" స్త్రీలింగమైనపుడే స్త్రీని యెన్న రాదని యర్థము. "దేని" నపుంసకమైనపు డేవస్తువు నెన్న రా దనవచ్చును. ఈ సందర్భమునఁ గవయిత్రి గ్రంథాంతరమున రచియించిన పద్య మనుసంధేయము. "క. ఎన్నెద రెన్నెద రెన్నెద, రెన్నగ నీరూపు విశ్వమేయని తెలియఁగ, బన్నగపతి నగపతి యే, మన్నఁగ గనుగొన్న విన్న నానందంబా" ఎన్నెదరు - లెక్కపెట్టెదరు ఎన్నెదరు - నిందింతురు, ఎన్నెదరు - ప్రశంసించెదరు.

142 వ పుట.

౫ వ పద్యము. "తెలియనిదాననై" నేను నీపాదములయందు మనసు పె నీవు తప్పు మఱి యేమియుఁ దెలియనిదాననైయున్న తరుణమున స్వామీ! నీవే న ముఖమున నెన్నియో ప్రబంధములు పల్కితివి. పల్కుచునుంటివి. పల్కఁగనుంటి అది న్యాయమే. "త్వమేవాహం" అని యనుగ్రహించిన కాళియే "దాసుఁడై దాసుని ముఖమునఁ బల్కఁగా నవియే కాళిదాసకవికృతము లైనవి కదా. అ పరమేశ్వరా! నీకృత్యములే మా కృతు లగుచున్నవి. దేవుని చర్యలే జీవులయం దారో పింపఁబడుచున్నవి.

౬. "పద్యమాలా" చిన్నిచిన్ని దండలు కలిపి చేయు మహామా తో మాలియ. 'రసామోదానురంజితా' - మంచి రసవంతముగా నున్నది. ఆనందమున గంతులు వేయుచున్నది. పక్షాంతరమున మకరందము పూలలో నున్నది, అదియే రసము ఆమోదము-అనఁగాఁ బరిమళము. రసామోదములతోఁ గూడుకొన్నది.

ఓ శ్రీపతీ! హేమసూత్ర పతుమ్నితమైన దీ మహామాల. నీకొఱకు రచింప బడినది. బంగారు జరీతోఁ గల్గు పుష్పములకుఁ బైని జుట్టుట యాచారము. హేమాంబ అనఁగాఁ గనకాంబయను పేరుగల కవయిత్రిచే రచింపఁబడినట్టి సాహిత్యసూత్రము అల్లఁ బడినదని ధ్వని.

శ్రీ భార్యాయ నమః

తోమాలియ పద్యానుక్రమణిక



అ

ఆ

వై

వ్య

వ్యా

శ

శా

శి

శు

శృ

శ్రీ

శ్రీ

శ్రు

స

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠమువారి సాహిత్యశాఖ.

కవితిలకగ్రంథమాల

శ్రీ పీఠస్థాపనాచార్యు లగు నమృతానందనాథస్వామివారి బోధములు

శ్రీమతి కవితిలక, కవితావిశారద

కాంచనపల్లి కనకాంబగారిచే

నాంధ్రప్రబంధరూపమున రచింపఁబడినవి

1. శ్రీ జీవయాత్ర .... 2—8—0
2. అమృత సారము .... 1—0—0
3. ఆనందసారము .... 1—4—0
4. హంసవిజయము .... 1—8—0
   (అద్వైతప్రతిపాదక మహానాటకము. సర్వ సమన్వయ సమర్థము)
5. శ్రీ తోమాలియ .... 1—4—0
   (అపూర్వ మనోహరమగు ప్రాస్తావిక పద్యప్రబంధము)

కవితిలకానువాదము

6. అభిజ్ఞాన శాకుంతలము .... 1—4—0
   (నాటక లక్షణాలతోఁ గూడిన యుపోద్ఘాత మున్నది)
7. కందరామాయణ సంగ్రహము ... 0—4—0
8. రాధ—వచనము .... 0—15—0
   (ఇదియొక కథ. ద్రావిడభాషనుండి ఛాయానువాదము. ఆధునిక ద్రావిడదేశ పరిస్థితులను దెలియపఱచును.)
9. గౌతమచరిత్ర (వచనము) .... 0—10—0